ninadam.in

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

మంగళవారం
25.11. 2025
సంపుటి : 22
సంచిక : 64
పేజీలు : 12 + 24
వెల : రూ. 6/-


Published from Hyderabad and Vijayawada Circulated from TS and AP.. Warangal, Nizamabad, Nalgonda, Mahabubnagar, Khammam, Karimnagar, Hyderabad, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Anantapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

## మరోమారు కుత్సిత బుద్దిని చాటుకున్న చైనా

- అరుణాచల్ యువతికి చైనాలో అవమానం
- పాస్‌పోర్ట్ ఉన్నా..చెల్లదని వేధింపులు



**న్యూఢిల్లీ, (నినాదం):** చైనా మరోమారు తన కుత్సిత బుద్దిని చాటుకుంది. అరుణాచల్ తమదే అన్న వాదన కోసం ఏ చిన్న అవకాశం దొరికినా వదలడం లేదు. తాజాగా ఇలాంటి ఘటన కలకలం రేపింది. చైనాలో షాంఘై పుడాంగ్ విమానాశ్రయంలో భారత మహిళకు వేధింపులు ఎదురయ్యాయి. అరుణాచల్ ప్రదేశ్ ➤ 2వ పేజిలో..



### బాలీవుడ్ దిగ్గజ నటుడు

## ధర్మేంద్ర మృతి

- కొంతకాలంగా అనారోగ్యంతో చికిత్స
- ధర్మేంద్ర మృతికి పలువురు సంతాపం
- సంతాపం తెలిపిన రాష్ట్రపతి, ప్రధానమంత్రి
- స్మశానవాటికలో నివాళి అర్పించిన సినీ దిగ్గజాలు

**ముంబై, (నినాదం):** భారత సినిమా రంగానికి అపారమైన సేవలందించిన బాలీవుడ్ లెజెండరీ నటుడు ధర్మేంద్ర కన్నుమూశారు. సోమవారం ఉదయం ఆయన తుది శ్వాస విడిచారు. ఆయన మరణవార్త తెలుసుకున్న పలువురు సినీ ప్రముఖులు ధర్మేంద్ర నివాసానికి చేరుకుని నివాళి అర్పించారు. 89 ఏండ్ల ధర్మేంద్ర గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. పది రోజుల క్రితం ముంబై లోని క్యాండి ఆస్పత్రిలో చేరి చికిత్స పొందారు. అప్పటినుంచి ఆయన ఆరోగ్యంపై రకరకాలుగా వార్తలు వచ్చాయి. ఇప్పటి వరకూ ధర్మేంద్ర వెంటిలేటర్‌పై ఉన్నారంటూ జాతీయ మీడియాలో వరుస కథనాలు వచ్చాయి. ఆరోగ్యం క్షీణించడంతో తుదిశ్వాస విడిచినట్లు తెలుస్తోంది. 1958లో దిల్ బీ తేరా హమ్ బీ తేరే చిత్రంతో తెరంగేట్రం చేసిన ధర్మేంద్ర, తన కెరీర్‌లో 'షోలే', 'చుప్కే చుప్కే', 'ధర్మ్ వీర్', 'సీతా ఔర్ గీత', 'యాదోం కి బారాత్' వంటి ఎన్నో క్లాసిక్ సినిమాలతో ➤ 2 లో..





### కుటుంబం యూనిట్‌గా

# స్మార్ట్ కార్డు

- అన్ని వివరాలతో అమలకు సన్నద్ధం
- జూన్‌లోగా స్మార్ట్ ఫ్యామిలీ కార్డు జారీ
- ఫ్యామిలీ బెనిఫిట్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ అమలు
- అధికారులతో సమీక్షలో సిఎం చంద్రబాబు

**అమరావతి, (నినాదం):** రాష్ట్రంలో ప్రతీ కుటుంబం ఒక యూనిట్‌గా ఫ్యామిలీ బెనిఫిట్ మేనేజ్‌మెంట్ సిస్టమ్‌ను అమలు చేయాలని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అధికా రులను ఆదేశించారు. కుటుంబ సాధికారిత కోసం ఈ వ్యవస్థను వినియోగించాలని సీఎం సూచించారు. సుపరిపాలనలో భాగంగా ఈ కార్డు ద్వారా అర్హులైన వారందరికీ పథకాలు అందించటంతో పాటు సులభంగా పౌర సేవలు అందించా లన్నదే ప్రభుత్వ లక్ష్యం. కొన్ని పథకాలకు లబ్దిదారుల ఎంపికలో ఎదురవుతున్న సవాళ్లు కూడా ఈ వ్యవస్థ ద్వారా పరిష్కారం అవుతాయని అన్నారు. సచివాలయంలో ఫ్యామిలీ బెనిఫిట్ మేనేజ్‌మెంట్ సిస్టమ్‌పై చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, పౌర సేవల్ని, ప్రభుత్వ శాఖల వద్ద ఉన్న సమాచారాన్ని క్రోడీకరించి పర్యవేక్షించాలని, వచ్చే ఏడాది జూన్‌లోగా స్మార్ట్ ఫ్యామిలీ కార్డును జారీ చేయాలని అధికారులను ఆదేశించారు. రియల్ టైమ్ గవర్నెన్స్ నిర్వహిస్తున్న డేటా లేక్ ద్వారా సమాచార సేకరణ జరగాలి. రాష్ట్రంలోని 1.4 కోట్ల కుటుంబాలకు వచ్చే ఏడాది జూన్ నాటికి క్యూఆర్ కోడ్‌తో కూడిన ఫ్యామిలీ కార్డును జారీ చేయాలన్నారు. 25 రకాల వివరాలతో పాటు పీ4 లాంటి అంశాలను అందులో చేర్చాలి. ఆర్టీజీఎస్ వద్ద ఉన్న సమాచారాన్ని ప్రామాణికం గా తీసుకుని ఇతర ప్రభుత్వ శాఖలు వినియోగించుకోవాలి. స్టాటిక్ డేటా, డైనమిక్ డేటా వివరాలను కూడా ఎప్పటికప్పుడు నమోదు చేసేలా చూడాలి. వాక్సినేషన్, ఆధార్, ఎఫ్‌బీఎంఎస్ ఐడీ, కుల ధృవీకరణ, పౌష్టికాహారం, రేషన్ కార్డు, స్కాలర్‌షిప్, పెన్షన్లు సహా వేర్వేరు ప్రభుత్వ పథకాలు, సేవలకు సంబంధించిన వివరాలన్నీ ఈ కార్డు ద్వారా ట్రాకింగ్ జరిగేలా చూడాలి. కేవలం పెన్షన్లు, రేషన్ వంటి పథకాల వివరాలకు మాత్రమే ఈ ఎఫ్‌బీఎంఎస్ వ్యవస్థను పరిమితం చేయొద్దు. పౌరులకు చెందిన అన్ని వివరాలూ నమోదు చేసేలా ఈ కార్డు ఉండాలని సూచించారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో స్వర్ణాంధ్ర విజన్ యూనిట్ ద్వారా కుటుంబ వివరాలు ఎప్పటికప్పుడు అప్‌డేట్ అయ్యేలా చూడాలి. ఈ ఒక్క కార్డు ద్వారానే అన్ని వివరాలూ తెలిసేలా రూపొందించాలని అధికారులకు సీఎం దిశానిర్దేశర చేశారు. రియల్ టైమ్ గవర్నెన్స్ డేటా లేక్‌తో కుటుంబం, వ్యక్తుల వివరాలను సేకరించాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వ పథకాలు, పౌరసేవల పర్యవేక్షణకు స్మార్ట్ ఫ్యామిలీ కార్డ్ ఒక్కటే ఉంటుందని తెలిపారు. కుటుంబ సాధికారిత కోసం ఈ వ్యవస్థను వినియోగిం చాలని చంద్రబాబు సూచించారు. కుటుంబం ఒక యూనిట్‌గా ఫ్యామిలీ బెనిఫిట్ మేనేజ్‌మెంట్ సిస్టం అమలు చేయాలని సీఎం పేర్కొన్నారు. స్టాటిక్ డేటా, డైనమిక్ డేటా వివరాలను కూడా ఎప్పటికప్పు డు నమోదు చేసేలా చూడాలన్నారు. వాక్సినేషన్, ఆధార్, ఎఫ్‌బీఎంఎస్ ఐడీ, కుల ధృవీకరణ, పౌష్టికాహారం, రేషన్ కార్డు, స్కాలర్‌షిప్, పెన్షన్లు సహా వేర్వేరు ప్రభుత్వ పథకాలు, సేవలకు సంబంధించిన వివరాలన్నీ ఈ కార్డు ద్వారా ట్రాకింగ్ జరిగేలా చూడాలన్నారు. కేవలం పెన్షన్లు, రేషన్ వంటి పథకాల వివరాలకు మాత్రమే ఈ ఎఫ్‌బీఎంఎస్ వ్యవస్థను పరిమితం చేయొద్దని, పౌరులకు చెందిన అన్ని వివరాలనూ నమోదు చేసేలా ఈ కార్డు ఉండాలని ఆదేశించారు. సుపరిపాలనలో భాగంగా ఈ కార్డు ద్వారా అర్హులైన వారందరికీ పథకాలు అందించటంతో పాటు సులభంగా పౌర సేవలు అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. కొన్ని పథకాలకు లబ్దిదారుల ఎంపికలో ఎదురవుతున్న సవాళ్లు కూడా ఈ వ్యవస్థ ద్వారా పరిష్కారం అవుతాయని స్పష్టం చేశారు. ➤ 2 లో..

# దిగివచ్చిన మావోలు

### ఆయుధాలు వీడుతామని ప్రకటన - కూంబింగ్ చర్యలు ఆపాలని షరతులు

**విజయవాడ, (నినాదం):** వరుస ఎనకౌంటర్లు, లొంగుబాట్లు, ఆపరేషన్ కగార్‌ల నేపథ్యంలో మావోయిస్టులు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. నిజానికి 90శాతం దెబ్బతినట్లుగానే భావించాలి. ఈ క్రమంలో ఆయుధాలను వీడటంపై మావోయిస్టులు కీలక ప్రకటన చేశారు. ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్‌లో భద్రతా బలగాలు కూంబింగ్ ఆపరేషన్ నిలిపివేస్తే ఆయుధాలను వదిలే తేదీని ప్రకటిస్తామని తెలిపారు. ఈ మేరకు ఆ మూడు రాష్ట్రాల సీఎంలకు విజ్ఞప్తి చేశారు. మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ ఎంఎంసీ స్పెషల్ జోనల్ కమిటీ అధికార ప్రతినిధి అనంత్ పేరిట బహిరంగ లేఖ విడుదలైంది. దేశం, ప్రపంచంలో మారుతున్న పరిస్థితులను అంచనా వేస్తూ ఆయుధాలు త్యజించడం ద్వారా సాయుధ పోరాటాన్ని తాత్కాలికంగా నిలిపివేయాలని మా పార్టీ కేంద్ర కమిటీ, పొలిట్ బ్యూరో సభ్యుడు కామ్రేడ్ సోను దాదా ఇటీవల తీసుకున్న నిర్ణయాన్ని మేం సమర్థిస్తున్నాం.


2

### ఏలూరు జిల్లాలో డిప్యూటి సిఎం పవన్ పర్యటన

- నరసింహాస్వామి ఆలయం సందర్శన
- పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన



ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఏలూరు జిల్లాలోని కొయ్యలగూడెం, ద్వారకాతిరుమల మండలాల్లో సుడిగాలి పర్యటనలు చేశారు. ప్రత్యేక విమానంలో రాజమండ్రి చేరుకున్న ఆయన అక్కడి నుంచి రోడ్డు మార్గంలో కొయ్యలగూడెం మండలం రాజవరం చేరుకున్నారు.

### పిల్లలకు చదువుతో పాటు

## నైతికి విలువలు

### ఇంటినుంచే తల్లిదండ్రులు నేర్పాలి - విలువలు, విద్యా సదస్సులో మంత్రి లోకేశ్

**విజయవాడ(నినాదం):** బడిలో పిల్లలకు ఆట పాటలు చదువుతో పాటు నైతిక విలువలు అందించాలని మంత్రి లోకేశ్ సూచించారు. అప్పుడే వారి తెలివితేటలు రాణిస్తాయని అన్నారు. ఆటోమిక్ ఎనర్జీని విద్యుత్ తయారీకి వాడితే దేశం అంతా ఘనంగా వెలుగుతుందని.. అదే ఆటోమిక్ ఎనర్జీని బాంబు తయారీకి వాడితే హిరోషిమా నాగసాకిలా తయారవుతుందని అన్నారు. ప్రభుత్వం పుస్తకాలు రూపొందిస్తోందన్నారు. ఇంట్లో నుంచి మార్పు మొదలవ్వాలని.. తల్లిదండ్రులు ఈ బాధ్యత తీసుకోవాలని కోరారు. నైతిక విలువలు, సమాజంలో మార్పుకు సంబంధించి సలహాదారుగా చాగంటి కోటేశ్వరరావును తీసుకున్నామని ➤ మిగతా 2లో..



## వ్యవసాయాన్ని నిర్వీర్యం చేసిన జగన్

### రైతన్నా మీకోసం కార్యక్రమంలో మంత్రి అచ్చన్న

**విజయవాడ, (నినాదం):**గత పాలకులు వ్యవసాయ రంగాన్ని అస్తవ్యస్తం చేశారని మంత్రి అచ్చెన్నాయుడు విమర్శించారు. పంట చేతికొచ్చాక ప్రతి సంవత్సరం తుఫానులు రావడంతో రైతులు నష్టానికి గురవుతున్నారని తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి ఎకరానికి సాగునీరు ఇవ్వాలని ధృడ సంకల్పంతో సీఎం చంద్రబాబు పనిచేస్తున్నారని చెప్పుకొచ్చారు. కృష్ణా జిల్లాలోని ఘంటశాలలో రైతన్నా మీకోసం కార్యక్రమాన్ని మంత్రి ➤ మిగతా 2లో..






## జిహెచ్‌ఎంసి ఎన్నికలకు సిద్దంగా ఉండాలి

### కౌన్సిల్ సమావేశంలో సమస్యలపై పోరాడాలి - గ్రేటర్ కార్పోరేటర్లకు కెటిఆర్ దిశానిర్దేశం

**హైదరాబాద్, (నినాదం):** జీహెచ్‌ఎంసీ ఎన్నికలు ఎప్పుడు పెట్టినా సిద్ధంగా ఉండాలనిబీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సూచించారు. అలాగే మంగళవారం జరిగే కౌన్సిల్ సమావేశంలో బల్దియాలోని సమస్యలు ప్రస్తావించాలన్నారు. ప్రభుత్వ వైఫల్యాలు, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, పారిశ్రామిక భూముల అమ్మకంపై నిలదీయాలని సూచించారు. గ్రేటర్ హైదరాబాద్ నేతలతో కేటీఆర్ సమావేశమయ్యారు. జీహెచ్‌ఎంసీ పరిధిలోని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేటర్లు, మాజీ ప్రజా ప్రతినిధులతో తెలంగాణ భవన్‌లో భేటీ అయ్యారు. మంగళవారం జరుగనున్న గ్రేటర్ మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో అనుసరించాల్సిన వ్యూహం, జీహెచ్‌ఎంసీ ఎన్నికలకు సన్నద్ధతపై చర్చించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్లకు వివిధ అంశాలపై కేటీఆర్ మార్గదర్శనం చేశారు. పది సంవత్సరాల పాటు అధికారంలో ఉండి ఎలాంటి అవినీతికి తావు లేకుండా అద్భుతంగా పదవీకాలం పూర్తి చేసుకోబోతున్నారని పార్టీ తరపున వారికి అభినందనలు తెలిపారు. ముఖ్యంగా రెండోసారి జీహెచ్‌ఎంసీలో గెలిచిన తర్వాత కరోనా వంటి తీవ్ర సంక్షోభంలోనూ అద్భుతమైన సేవలను అందించిన విషయాన్ని ప్రత్యేకంగా ప్రస్తావించారు. రాష్ట్రంలో ప్రజలు పార్టీకి ప్రతిపక్షంగా బాధ్యత ఇచ్చిన తర్వాత హైదరాబాద్ నగరంలో ఉన్న కార్పొరేటర్లు ఎప్పటికప్పుడు ప్రజా సమస్యలపై పోరాటం చేసిన తీరును అభినందించారు. మొన్నటికి మొన్న జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కార్పొరేటర్లు బాధ్యతాయుతంగా ఎన్నికలను పోరాడిన విధానంపై అభినందనలు తెలిపారు. పార్టీ వెంటే నిలబడిన ప్రతి ఒక్క కార్పొరేటర్‌కి భవిష్యత్తులో మరిన్ని పదవులు వస్తాయని హామీ ఇచ్చారు. కార్పొరేటర్లు భవిష్యత్తులో జరిగే ఎన్నికను తమ ఎన్నికగా తీసుకొని పార్టీ అందరినీ తిరిగి గెలిపించుకుంటుందని భరోసా ఇచ్చారు. కార్పొరేటర్లకి రానున్న కాలంలో మహిళా రిజర్వేషన్లు, నియోజకవర్గాల పునర్విభజన వంటి అంశాల నేపథ్యంలో మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. ➤ మిగతా 2లో..

## అన్ని రంగాల్లో పిల్లలు రాణించాలి



- చదువుతోనే ఉజ్వల భవిష్యత్
- కొడంగల్‌లో రూ.5వేల కోట్లతో ఎడ్యుకేషన్ క్యాంపస్
- తెలంగాణ నోయిడాగా కొడంగల్ అభివృద్ధి
- అభివృద్ధికి ప్రజలంతా అండగా నిలవాలి
- గతంలో ఎవరు సిఎం ఉన్నా కొడంగల్‌ను పట్టించుకోలే
- అక్కడి అక్షయపాత్ర ఫౌండేషన్ కిచెన్‌కు శ్రీకారం
- సొంత నియోజకవర్గం పర్యటనలో సిఎం రేవంత్ రెడ్డి

**కొడంగల్, (నినాదం):** మన పిల్లలు అన్ని రంగాల్లో రాణించాలని, అత్యున్నత స్థానంలో ఉండాలన్నదే తన ఆకాంక్ష అని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ నోయిడాగా కొడంగల్ నియోజకవర్గాన్ని తీర్చిదిద్దుతాం అన్నారు. గతంలో ఏ ముఖ్యమంత్రి ఉన్నా ఇటువైపు చూడలేదని, అందుకే మీరిచ్చిన ➤ మిగతా 2లో..

# దిగివచ్చిన మావోలు

కేంద్ర కమిటీ సభ్యులు సతీశ్ దాదా, చంద్రన్న ఇటీవల ఈ నిర్ణయాన్ని సమర్థించారు. ఎంఎంసీ స్పెషల్ జోనల్ కమిటీ సైతం తుపాకులను వదిలేయాలని భావిస్తోంది. అయితే మూడు రాష్ట్రాల ప్రభుత్వాలు మాకు ఫిబ్రవరి 15 వరకు సమయం ఇవ్వాలని అభ్యర్థిస్తున్నాం. ప్రజాస్వామ్య కేంద్రీకరణ సూత్రాలకు మా పార్టీ కట్టుబడి ఉన్నందున ఈ నిర్ణయాన్ని సమష్టిగా చేరుకునేందుకు మాకు కొంత సమయం పడుతుంది. మా సహచరులను సంప్రదించి పద్ధతి ప్రకారం వారికి ఈ సందేశాలు తెలి యజేసేందుకు సమయం కావాలి. ఇంత సమయం అడిగేందుకు ఇతర ఉద్దేశాలేమీ లేవు. త్వరగా కమ్యూనికేట్ చేసేందుకు మాకు వేరే సులభ మార్గాలు లేనందున ఈ వ్యవధిని కోరుతున్నాం. భద్రతా బలగాలు తమ కార్యకలాపాలు నిలిపివేయాలి. పీఎల్‌జీఏ వారోత్సవాన్ని నిర్వహించబోం. మా అన్ని కార్యకలాపాలను నిలిపివేస్తామని హామీ ఇస్తున్నాంఅని లేఖలో పేర్కొన్నారు. ఈ మేరకు ఆయుధ విరమణపై మావోయిస్టు పార్టీ కీలక ప్రకటన చేసింది. ఆయుధాలు వీడేందుకు సిద్ధంగా ఉన్నట్లు స్పష్టం చేసింది. కూంబింగ్ ఆపరేషన్ నిలిపివేస్తే అప్పటి నుంచి ఆయుధాలను వదిలేస్తామని ప్రకటించింది. ఇప్పటికే బస్వరాజు ఎన్‌కౌంటర్ తర్వాత పార్టీ పునర్‌నిర్మాణం, వ్యూహాత్మక మార్పులు అవసరమని గుర్తించి ఆయుధ విరమణపై ప్రకటన చేస్తామని లేఖలో పేర్కొంది. సీసీఎంలో తీసుకున్న నిర్ణయం మేరకు జోనల్ కమిటీలకు సమాచారం ఇచ్చినట్టు మావోయిస్టు పార్టీ లేఖలో వెల్లడించింది. మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్రల్లో ఇంకా కూంబింగ్ ఆపరేషన్ కొనసాగుతున్న విషయం తెలిసిందే. ఆపరేషన్ కగార్‌లో భాగంగా భద్రతాదళాలు అడవుల్లో కూం బింగ్ ఆపరేషన్‌ను నిర్వహిస్తున్నాయి. ఈ క్రమంలోనే మావోయిస్టు పార్టీ ఈ మేరకు లేఖను విడుదల చేసింది. మూడు రాష్ట్రాల ప్రభుత్వాలు, డీజీ పీలు దీనిపై కీలక నిర్ణయం తీసుకుంటే కచ్చితంగా ఆయుధాలు వదిలేస్తామని మావోయిస్టు పార్టీ చెప్పింది. దీంతో ఈ లేఖపై మూడు రాష్ట్రాల ప్రభుత్వాలు ఎలాంటి నిర్ణయం తీసుకోబోతున్నాయో చూడాల్సి ఉంది.

## పిల్లలకు చదువుతో పాటు నైతికి విలువలు

మంత్రి నారా లోకేష్ అన్నారు. సోమవారం తుమ్మలపల్లి కళాక్షేత్రంలో విలువలు, విద్యా సదస్సులో మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం, పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ.. చాగంటికి క్యాబినెట్ ర్యాంక్ ఇచ్చి సలహాదారుగా నియమించామని తెలిపారు. చాగంటి కోటేశ్వరరావు ప్రభుత్వ వాహనం వాడలేదని.. సొంతంగానే తన ఫోన్ బిల్లు చెల్లిస్తున్నారని చెప్పుకొచ్చారు. మహిళలను గౌరవించినప్పుడు సమాజం బాగుపడుతుందని తెలిపారు. వెబ్ సిరీస్‌లోనూ మహిళలను అగౌరవంగా చూపకూడదన్నారు. మగవారు, మహిళలు ఇద్దరు సమానమే అని స్పష్టం చేశారు. పిల్లలను చూస్తే దేవుడిని చూసినట్టు ఉంటుందని.. వాళ్ళని బాగా చూసుకోవాలని పేర్కొన్నారు. డ్రగ్స్‌పై తమ ప్రభుత్వం యుద్ధం ప్రకటించిందని.. దీన్ని అంతా సీరియస్‌గా తీసుకోవాలన్నారు. మార్కులు తక్కువగా వచ్చాయని ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి సరికాదన్నారు. జీవితంలో అవమానాలు సహజమని.. లక్ష్యంతో పనిచేస్తే విజయం సాధించగలమని చెప్పుకొచ్చారు. టీచర్ల సమస్యలు చాలా వరకు పరిష్కరించామని తెలిపారు. కేజీ నుంచి పీజీ వరకు కరికులంలో మార్పులు తెస్తున్నామన్నారు. పుస్తకాల్లో ప్రజాప్రతినిధుల ఫోటోలు.. పార్టీ రంగులు లేవన్నారు. ప్రభుత్వం బాధ్యతగా పనిచేస్తోందని మంత్రి తెలిపారు.తల్లిదండ్రులు పెట్టుకున్న బాధ్యతను పిల్లలు నిలబెట్టుకోవాలని సూచనలు చేశారు. పుట్టపర్తిలో సత్యసాయి బాబా జయంతి కార్యక్రమంలో పాల్గొన్నట్లు తెలిపారు. అక్కడకు వచ్చిన పిల్లలు ఓ చిన్న కాగితం చెత్తను కూడా వేయకుండా జాగ్రత్తగా అన్నింటిని చెత్తబుట్టలో వేయడం చాలా గొప్పవిషయమని కొనియాడారు. ఈ తరహా క్రమశిక్షణ అందరికీ రావాలన్నారు. అన్ని నియోజకవర్గాల్లో నైతిక విలువలపై ప్రసంగాలు చేయాలని చాగంటి కోటేశ్వరరావును మంత్రి నారా లోకేష్ కోరారు. కాగా.. ఈ సదస్సులో విద్యార్థులను ఉద్దేశించి ప్రభుత్వ సలహాదారు, ప్రవచన ప్రముఖులు చాగంటి కోటేశ్వర రావు ప్రసంగించారు. మంత్రి లోకేష్‌తో పాటు ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావు, విద్యాశాఖ కార్యదర్శి సదస్సులో పాల్గొన్నారు.

## వ్యవసాయాన్ని నిర్వీర్యం చేసిన జగన్

అచ్చెన్నాయుడు ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు రైతులతో ముఖాముఖి నిర్వహించారు. రాష్ట్రంలో అత్యంత ప్రాధాన్యత కలిగిన రంగం వ్యవసాయం, వ్యవసాయ అనుబంధ రంగాలు అని తెలిపారు. రాష్ట్రంలో నూటికి 64 శాతం మంది వ్యవసాయం మీద ఆధారపడ్డారన్నారు. రైతులు కష్టాల్లో ఉన్నప్పుడు ఆర్థికంగా ఆదుకోవడం ప్రభుత్వ బాధ్యత అని... ఆ బాధ్యతను తాము నిర్వహిస్తున్నామని వెల్లడించారు. చంద్రబాబు రైతన్నా మీకోసం కార్యక్రమం పెట్టి రైతులను రోడ్డున పడేశారని ఒక వ్యక్తి నిస్సిగ్గుగా మాట్లాడుతున్నారంటూ మండిపడ్డారు. ఎవరైనా ఏమైనా అనుకుంటారేమో నని కూడా లేకుండా మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏదైనా ఒక స్టేట్‌మెంట్ ఇస్తే తాటికాయ అంత అక్షరాలతో పనికిమాలిన టీవీ, పేపర్లో రాస్తారని.. వాటిని రైతులు నమ్మేస్తారని జగన్ అనుకుంటే బాధేస్తోందన్నారు. ఆ వ్యక్తి ఇప్పుడే ఆకాశం నుంచి దిగి రాలేదని.. ఆ వ్యక్తి ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా పాలించారంటూ జగన్ ఉద్దేశించి పరోక్షంగా వ్యాఖ్యలు చేశారు. ఐదు సంవత్సరాలు వ్యవసాయాన్ని గాలికొదిలేసి రైతులను రోడ్డును పడేశారని విమర్శించారు. అలాంటి వ్యక్తి మన సీఎం చంద్రబాబును విమర్శిస్తుంటే బాధేస్తోందని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

## ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సూర్యకాంత్ ప్రమాణం

**– ప్రమాణం చేయించిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము**
**– హాజరైన పలుదేశాల న్యాయమూర్తులు**

**న్యూఢిల్లీ:** భారతదేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు 53వ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సూర్యకాంత్ ప్రమాణస్వీకారం చేశారు. రాష్ట్రపతి భవన్‌లో సోమవారంనాడు జరిగిన కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆయన చేత ప్రమాణస్వీకారం చేయించారు. ఆదివారంనాడు పదవీ విరమణ చేసిన సీజేఐ బిఆర్ గవాయ్ స్థానంలో జస్టిస్ సూర్యకాంత్ బాధ్యతలు స్వీకరించారు. 2027 ఫిబ్రవరి 9వ తేదీ వరకూ ఆయన ఈ పదవిలో కొనసాగనున్నారు. సీజేఐగా బాధ్యతలు చేపట్టిన తొలి హరియాణా వాసిగా జస్టిస్ సూర్యకాంత్ రికార్డు సృష్టించారు. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో తొలిసారిగా భూటాన్, కెన్యా, మలేసియా, మారిషస్, నేపాల్, శ్రీలంక దేశాల చీఫ్ జస్టిస్‌లు వారి కుటుంబ సభ్యులతో కలిసి హాజరుకావడం విశేషం. జస్టిస్ సూర్యకాంత్ 1962 ఫిబ్రవరి 10న హరియాణాలోని హిసార్‌లో ఓ మధ్యతరగతి కుటుంబంలో జన్మించారు. 1984లో రోహ్‌తక్‌లోని మహర్షి దయానంద్ యూనివర్శిటీ నుంచి న్యాయశాస్త్ర పట్టా పొందారు. 2004 జనవరి 9న పంజాబ్, హర్యానా హైకోర్టు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. 2018లో హిమాచల్ ప్రదేశ్ హైకోర్టు చీఫ్ జస్టిస్‌గా నియమితులయ్యారు. 2019 మే 24న సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు. వివిధ ధర్మాసనాల్లో పలు కీలక తీర్పుల్లో ఆయన భాగమయ్యారు. 370వ అధికరణను రద్దు చేస్తూ చారిత్రక తీర్పు ఇచ్చిన ధర్మసనంలో ఉన్నారు. బిహార్ ఎన్నికల జాబితా రివిజన్, పెగాసస్ స్పైవేర్ తీర్పులు కూడా ఉన్నాయి.ఈ కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ, రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, మాజీ సీజేఐ జస్టిస్ గవాయ్, కేంద్రమంత్రులు, ఇతరులు పాల్గొన్నారు.

# బాలీవుడ్ దిగ్గజ నటుడు ధర్మేంద్ర మృతి

అభిమానుల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారు. స్క్రీన్‌పై తన పవర్‌ఫుల్ డైలాగ్ డెలివరీ, మాస్ అప్పీల్, అద్భుతమైన స్టైల్‌తో ఆయనకు అభిమానులు 'హీ–మ్యాన్ ఆఫ్ బాలీవుడ్' అనే బిరుదు ఇచ్చారు. ధర్మేంద్ర నటించిన తాజా చిత్రం 'ఇక్కీస్ విడుదలకు సిద్ధమవుతోంది. ఇది పరమవీర చక్ర గ్రహీత లెఫ్టినెంట్ అరుణ్ ఖేతర్‌పాల్ జీవితకథ ఆధారంగా రూపొందిన చిత్రం. ఇందులో ఆయన హీరో తండ్రి పాత్రలో కనిపించనున్నారు. ఈ చిత్రం డిసెంబర్ 25న విడుదల కానుంది. ఇదిలావుంటే బాలీవుడ్ స్టార్ ధర్మేంద్ర అంత్యక్రియలను అత్యంత గోప్యంగా నిర్వహించారు. ముంబైలోని పవన్ హన్స్ శ్మశానవాటికలో ఆయన అంత్యక్రియలు చేపట్టారు. వార్త తెలిసన వెంటనే ధర్మేంద్ర భార్య , ప్రఖ్యాత నటి హేమామాలిని, ధర్మేంద్ర కుమార్తె ఈషా డియోల్.. శ్మశానవాటికకు చేరుకున్నారు. సోమవారం ధర్మేంద్ర ఆరోగ్యం విషమించడంతో ఆయన కన్నుమూశారు.. సినీ ప్రముఖులు ఆయనకు నివాళులర్పించారు. ఆయనతో ఉన్న అనుబంధాన్ని సోషల్ మీడియా వేదికగా గుర్తుచేసుకున్నారు. ధర్మేంద్ర పార్థివ దేహాన్ని కుటుంబ సభ్యులు అంబులెన్స్‌లో స్థానిక విల్లే పార్లీ శ్మశాన వాటికకు తరలించారు. ధర్మేంద్ర కన్నుమూశారన్న సమాచారం తెలుసుకున్న సినీ, రాజకీయ ప్రముఖులు ఆయన భౌతిక కాయాన్ని కడసారి చూసేందుకు శ్మశాన వాటికకే తరలివచ్చి, నివాళులర్పించారు. ధర్మేంద్ర మృతిపట్ల రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని మోదీ సంతాపం వ్యక్తం చేశారు. 'భారతీయ సినిమాలో ఒక శకం ముగిసింది. తన నటనతో అనేక పాత్రలకు వన్నె తెచ్చారు. ఇది ఎంతో విచారకరమైన సమయం. ధర్మేంద్ర కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా. చిత్ర పరిశ్రమకు తీరని లోటు ' అని రాష్ట్రపతి ముర్ము, ప్రధాని మోదీ ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టారు. ధర్మేంద్ర మృతిపట్ల దర్శక, నిర్మాత కరణ్‌జోహార్ కూడా విచారం వ్యక్తం చేశారు. ఒక శకం ముగిసిందన్నారు. 'మెగాస్టార్, గొప్ప అందగాడు, ఇండియన్ సినిమా లెజెండ్ వన్ అండ్ ఓన్లీ ధర్మేంద్రజీ మిమ్మల్ని ఎంతో మిస్ అవుతున్నాం' అని పేర్కొన్నారు. ధర్మేంద్ర 1935 డిసెంబరు 8న జన్మించారు. ఆయన పూర్తి పేరు ధర్మేంద్ర కెవల్ క్రిషన్ దేవోల్. 1954లో ప్రకాశ్‌కౌర్‌ను వివాహం చేసుకున్నారు. 1980లో బాలీవుడ్ సీనియర్ నటి హేమమాలినిని రెండో వివాహం చేసుకున్నారు. ధర్మేంద్రకు సన్నీ, బాబీ, ఈషా సహా ఆరుగురు సంతానం. బాలీవుడ్ హీ–మ్యాన్‌గా పేరుతెచ్చుకున్న ఆయన నటనకు అనేక అవార్డులు వచ్చాయి. చిత్ర పరిశ్రమకు ఆయన చేసిన సేవలకు గానూ కేంద్ర ప్రభుత్వం 2012లో పద్మభూషణ్‌తో సత్కరించింది. ధర్మేంద్ర రాజకీయాల్లోనూ రాణించారు. 2004లో బికనీర్ నుంచి భాజపా ఎంపీగా గెలుపొందారు. 1960లో 'దిల్ బీ తేరా హమ్ బీ తేరే'తో నటుడిగా కెరీర్‌ను ఆరంభించిన ఆయన 'అన్‌పఢ్ ', 'బందినీ', 'అనుపమ', 'ఆయా సావన్ జూమ్ కే' తదితర చిత్రాలతో నటుడిగా మంచి పేరు తెచ్చుకున్నారు. ఆ తర్వాత 'షోలే', 'ధర్మవీర్', 'చుప్కే చుప్కే', 'మేరా గావ్ మేరా దేశ్', 'డ్రీమ్ గర్ల్' వంటి చిత్రాలు బాక్సాఫీస్ వద్ద ఘన విజయాన్ని నమోదు చేశాయి. ధర్మేంద్ర కెరీర్‌లో దాదాపు 300లకు పైగా చిత్రాల్లో నటించారు. చివరిగా షాహిద్ కపూర్, కృతి సనన్‌ల 'తేరీ బాతోమే ఐసా ఉల్జా జియా' చిత్రంలో వెండితెరపై కనిపించారు.

# అన్ని రంగాల్లో పిల్లలు రాణించాలి

ఈ అవకాశంతో కొడంగల్‌ను తీర్చిదిద్దబోతున్నానని అన్నారు. అభివృద్ధితో వెళతున్న తనకు మీ ఆశర్వాదంతో మద్దతు పలకాలన్నారు. రాబోయే కొన్ని నెలల్లో కొడంగల్ రైల్వే పనులు ప్రారంభ మవుతాయి. నియోజకవర్గంలో సిమెంట్ పరిశ్రమ ఏర్పాటు చేయబోతున్నాం అని అన్నారు. కొడంగల్‌లో ఏ విద్యార్థి ఆకలితో ఉండకూడదన్న లక్ష్యంతో ఏర్పాట్లు చేస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రస్తుతం నియోజకవర్గంలో 28 వేల మందికి ఉదయం అల్పాహారం అందిస్తున్నామన్నారు. దీంతో ప్రభుత్వ పాఠశాలల్లో 5 వేల మంది విద్యార్థులు పెరిగారని చెప్పారు. సొంత నియోజకవర్గం కొడంగల్ పర్యటనకు వెళ్లిన రేవంత్ రెడ్డి.. అక్కడి అక్షయపాత్ర ఫౌండేషన్ కిచెన్‌ను పరిశీలించారు. మిడ్‌డే మీల్స్ కిచెన్ భవన నిర్మాణానికి భూమిపూజ చేశారు. అనంతరం బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. జీవితాల్లో మార్పు రావాలంటే పిల్లల్ని చదివించాలన్నారు. కొడంగల్‌లో రూ.5వేల కోట్లతో ఎడ్యుకేషన్ క్యాంపస్ నిర్మిస్తున్నాం. రాష్ట్రంలో తొలి సైనిక్ స్కూల్‌ను ఇక్కడే ఏర్పాటు చేయబోతున్నాం. 16 నెలల్లోగా కొడంగల్‌ను అంతర్జాతీయ ఎడ్యుకేషన్ హబ్‌గా తయారు చేస్తాం అని ప్రకటించారు. మహిళలు ఆత్మగౌరవంతో బతికేందుకు కృషి చేస్తున్నాం. రాష్ట్రంలోని ప్రజలకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్నాం. మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం కల్పిస్తున్నాం. వెయ్యి ఆర్టీసీ బస్సులకు వారిని యజమానులుగా చేశాం. సోలార్ పవర్ ప్లాంట్లు, పెట్రోల్ బంకులకు కూడా యజమానులను చేశాం అని వెల్లడించారు. అదానీ, అంబానీలతో పోటీపడేలా వారిని ప్రోత్సహిస్తున్నాం. మహిళా సంఘాల ఉత్పత్తులు అమెజాన్‌లో అమ్ముకునేలా ఏర్పాట్లు చేస్తున్నాం అని అన్నారు. మూడు నెలల్లో కొడంగల్‌లోని ప్రతి గ్రామానికి కృష్ణా నీళ్లు అందిస్తాం. లగచర్ల పారిశ్రామికవాడకు అంతర్జాతీయస్థాయి గుర్తింపు తీసుకొస్తాం.త్వరలో సర్పంచ్ ఎన్నికలు రాబోతున్నాయి. 3, 4 రోజుల్లో సర్పంచ్ ఎన్నికలకు నోటిఫికేషన్ వచ్చే అవకాశం ఉంది. అభివృద్ధికి మద్దతుగా ఉండేవారిని సర్పంచ్‌లుగా ఎన్నుకోవాలని రేవంత్ పిలుపునిచ్చారు. ప్రజలకు కోట్ల రూపాయలు ఇవ్వలేనని.. పిల్లలకు అంతకంటే విలువైన చదువు చెప్పించగలనని అన్నారు. చదువు జీవితాలను ఉన్నత స్థాయికి తీసుకెళ్తుందని అన్నారు. అందులో భాగంగా కొండంగల్ లో 5 వేల కోట్ల రూపాయలతో ఎడ్యుకేషన్ క్యాంపస్ నిర్మించుకున్నామని ఈ సందర్భంగా గుర్తు చేశారు. సిఎం పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడంతో కొడంగల్ నియోజకవర్గ అభివృద్ధి పనులకు కొత్త ఊపు వచ్చింది. మొత్తం రూ.103 కోట్ల వ్యయంతో చేపట్టనున్న వివిధ కార్యక్రమాలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం శంకుస్థాపన చేశారు. ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని, పట్టణాభివృద్ధి నుంచి విద్య, సంక్షేమం వరకు అనేక రంగాల్లో ఈ పనులు ప్రారంభమవడంతో స్థానికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా, నియోజకవర్గంలో మొత్తం 28 అంగన్‌వాడీ భవనాల నిర్మాణానికి రూ.5.83 కోట్లు, అలాగే ప్రభుత్వ పాఠశాలల్లో 23 అదనపు తరగతి గదుల నిర్మాణానికి రూ.5.01 కోట్లు కేటాయించారు. గ్రామీణ పరిపాలనను బలోపేతం చేసేందుకు 10 గ్రామపంచాయతీ భవనాల నిర్మాణానికి రూ.3 కోట్లు వెచ్చించనున్నారు. బంజారా భవన్‌లో అదనపు సౌకర్యాల కోసం కాంపౌండ్ వాల్, డైనింగ్ హాల్, నీటి సరఫరా, విద్యుదీకరణకు కలిపి రూ.3.65 కోట్లు మంజూరు చేశారు. కొడంగల్ పట్టణ మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తూ, ప్రొహిబిషన్ / ఎక్సైజ్ స్టేషన్ నిర్మాణానికి రూ.1 కోటి, అగ్నిమాపక కేంద్రానికి రూ.1.30 కోట్లు, స్విమ్మింగ్ పూల్ నిర్మాణానికి రూ.1.40 కోట్లు కేటాయించారు. అలాగే కమ్యూనిటీ హాళ్లు, కిచెన్ షెడ్లు, కాంపౌండ్ వాల్స్ నిర్మాణానికి రూ.4.91 కోట్లు, సీసీ రోడ్లు , భూగర్భ డ్రైనేజ్ (జఉఆ) వ్యవస్థ అభివృద్ధికి రూ.4.45 కోట్లు ఖర్చు చేయనున్నారు. ఇప్పటికే నిర్మించిన అదనపు తరగతి గదులు, అంగన్‌వాడీ కేంద్రాలు, గ్రంథాలయ భవనాల ప్రారంభోత్సవం కూడా ఈ సందర్భంగా జరిగింది, వీటి కోసం రూ.2.95 కోట్లు వెచ్చించారు. కొడంగల్ పట్టణ అభివృద్ధి దిశగా అత్యంత కీలకంగా పరిగణిస్తున్న రోడ్డు విస్తరణ పనులకు ఒక్కటే రూ.60 కోట్లు కేటాయించగా, కొత్త గెస్ట్ హౌస్ నిర్మాణానికి రూ.5 కోట్లు మంజూరు చేశారు. కోస్గి వ్యవసాయ మార్కెట్‌లో చేపట్టనున్న అభివృద్ధి పనులకు రూ.4.50 కోట్లు మంజూరు చేయడం రైతులకు ఉపయోగకరంగా ఉండనుంది. ఈ మొత్తం ప్రాజెక్టులు కొడంగల్ నియోజకవర్గపు సామాజిక, ఆర్థిక అభివృద్ధికి ముఖ్య పాత్ర పోషిస్తాయని, ఈ ప్రాంత ప్రజల అవసరాలను తీర్చడంలో పెద్ద అడుగుగా నిలుస్తాయని అధికారులు పేర్కొన్నారు.

# ప్రభుత్వాసుపత్రుల్లో సౌకర్యాలు మృగ్యం

**- వసతుల కల్పనకు కేంద్రం చర్యలు - సక్రమంగా వినియోగించుకోని రాష్ట్ర ప్రభుత్వం**
**- జమ్మికుంటలో ఆధునిక వైద్య పరకరాలు ప్రారంభించిన బండి**

**కరీంనగర్:** పేద ప్రజలు అత్యవసర చికిత్స కోసం ప్రభుత్వ ఆసుపత్రులను విశ్వసించి వస్తారని, ఆ నమ్మకాన్ని పెంపొందించే దిశలో కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని బండి సంజయ్ తెలిపారు. అయితే రాష్ట్ర ప్రభుత్వం మాత్రం ఈ అవకాశాలను సక్రమంగా వినియోగించుకోలేక పోతుందని ఆయన విమర్శించారు. జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో కోటి యాభై లక్షల రూపాయల సిఎస్సార్ నిధులతో కొనుగోలు చేసిన అత్యాధునిక వైద్య పరికరాలను కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య సేవల బలోపేతంపై పలు కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం ప్రభుత్వ ఆసుపత్రుల్లో సరైన సౌకర్యాలు లేక పేదలకు నమ్మకం తగ్గిపోతున్నదని, ఈ పరిస్థితిని మార్చడానికి కేంద్రం కట్టుబడి ఉందని తెలిపారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో ఇప్పటివరకు సిఎస్సార్ నిధుల ద్వారా ఐదు కోట్ల రూపాయలు అందజేసి ఆధునిక పరికరాలను తీసుకురావడంలో విజయవంతమయ్యామని చెప్పారు. ఆసుపత్రిలో పోస్టుమార్టం రూమ్, ఎక్స్?రే మిషన్‌తో పాటు అవసరమైన ఇతర పరికరాలను ఎంపీ నిధుల ద్వారా త్వరలోనే అందజేస్తామని హామీ ఇచ్చారు. పరికరాల లేమి పేరుతో పేద రోగులను కరీంనగర్ ప్రభుత్వాసుపత్రికి రిఫర్ చేయొద్దని వైద్యులకు సూచించారు. సేవా దృక్పథంతో పనిచేస్తే ప్రజల్లో ప్రభుత్వ ఆసుపత్రులపై మంచి విశ్వాసం ఏర్పడుతుందని అన్నారు.

రాష్ట్రంలోని చెక్‌డ్యాంల నిర్మాణంలో భారీ అవినీతి జరిగిందని బండి సంజయ్ ఆరోపించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం కాంట్రాక్టర్ల వద్ద నుంచి కమిషన్లు తీసుకుందని, ప్రణాళిక లేకుండా చెక్‌డ్యాంలను నిర్మించారని పేర్కొన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఉన్న కాంట్రాక్టర్లు ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంలో కూడా కొనసాగుతున్నారని అన్నారు. చెక్‌డ్యాంలపై విచారణ జరిపించి అవినీతి నిర్ధారణ అయితే కాంట్రాక్టర్ల నుంచి నిధులు రికవరీ చేయాలని డిమాండ్ చేశారు. జమ్మికుంట రైల్వే స్టేషన్‌ను పూర్తిగా ఆధునీకరించేందుకు త్వరలో ప్రపోజల్స్ పంపుతామని, జమ్మికుంటలో స్టేడియం నిర్మాణం కోసం నిధులు కేటాయిస్తామని బండి సంజయ్ ప్రకటించారు.

## మాదాపూర్‌లో గంజాయి, మాదకద్రవ్యాల పట్టివేత

**దాడులు చేసి స్వాధీనం చేసుకున్న ఎస్వోటి పోలీసులు**

హైదరాబాద్ : మాదాపూర్ జోన్ పరిధిలో ఎస్ఓటీ పోలీసులు భారీ ఎత్తున డ్రగ్స్‌ను పట్టివేశారు. సోమవారం మొదట మాదాపూర్ లో 41కిలోల గంజా యి, 15గ్రాముల ఎండిఎంఏ డ్రగ్స్, 1.170గ్రాముల అల్ప్రజోలం నుమాదాపూర్ ఎస్ఓటీ పోలీసులు పట్టుకున్నారు. మూడు చోట్ల డ్రగ్స్ రాకెట్ ను బస్ట్ చేశారు పోలీసులు. ఈ సందర్భంగా మొదటి కేసుకు సంబంధించి డ్రగ్స్ పట్టివేతకు సంబంధించిన వివరాలను వెల్లడించిన మాదాపూర్ జోన్ డీసీపీ రీతిరాజ్.. చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో పది లక్షల రూపాయల విలువ చేసే 1.170 గ్రాముల అల్ప్రజోలం పట్టుకున్నట్లు చెప్పారు. ఈ కేసులో గౌండ్ల బాల మురళి కృష్ణ(38) అనే వ్యక్తి చుట్టు పక్కల దుకాణాల్లో సప్లై చేస్తున్నట్లు గుర్తించి అరెస్ట్ చేసినట్లు చెప్పారు. మరో ఇద్దరు పరారీలో ఉన్నట్లు తెలిపారు. చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో 15గ్రాముల ఎండిఎంఏ డ్రగ్స్ పట్టుకున్నట్లు తెలిపారు. న్యూ ఇయర్ వేడుకల కోసం బెంగుళూరు నుండి తెచ్చినట్లు గుర్తించారు. హరీష్, సాయి కృష్ణ, సాయి మణికంఠ అనే ముగ్గురిని అరెస్ట్ చేసినట్లు చెప్పారు. వారి నుంచి ఒక లక్ష 50 వేల విలువ చేసే 15 గ్రాముల ఎండిఎంఏ స్వాధీనం చేసుకున్నామని డీఎస్పీ తెలిపారు. మూడో కేసులో కొల్లూరు పోలీస్ స్టేషన్ పరిధిలో 41కిలోల గంజాయి పట్టుకున్నట్లు తెలిపారు డీసీపీ రీతిరాజ్. వెస్ట్ బెంగాల్ నుంచి తెచ్చిన గంజాయిని.. హైదరాబాద్ లో బీహార్ కూలీలకు అమ్ముతున్నారని తెలిపారు. వెస్ట్ బెంగాల్ నుండి సికింద్రాబాద్ వరకు ట్రైన్ లో తెచ్చి అమ్ముతున్నారని చెప్పారు. ఈ కేసులో మిథున్ బర్మాన్, సడెన్ రాయ్, రీజుల్ ÷క్ లను అరెస్ట్ చేసినట్లు తెలిపారు. వారినుంచి 21లక్షల రూపాయల విలువ చేసే 41.9కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

## నేడు అయోధ్యలో ప్రధాని మోడీ పర్యటన

**రామాలయంపై పతాకాన్ని ఆవిష్కరించనున్న మోడీ**

**అయోధ్య:** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మంగళవారం అయోధ్యలో పర్యటించనున్నారు. ఇక్కడి రామ జన్మభూమి మందిర్‌ను దర్శించనున్నారు. రామాలయ నిర్మాణం పూర్తయినందుకు సంకేతంగా శ్రీరామజన్మ భూమి మందిర శిఖరంపై పతాకాన్ని ఆయన ఆవిష్కరిస్తారు. ఈ ఘట్టం దేశ సామాజిక–సాంస్కృతిక–ఆధ్యాత్మిక ప్రయాణంలో మరో మైలురాయిగా పేర్కొంటున్నారు. ఇదేరోజు మార్గశిర మాసంలోని శుక్లపక్షంలో వచ్చే పంచమి కావడం, ఇదే అభిజిత్ ముహూర్తంలో సీతారాముల వివాహ పంచమి కూడా కావడం విశేషం. సిక్కుల తొమ్మదవ గురువు గురుతేజ్ బహదూర్ ఆత్మబలిదాన దినోత్సం కూడా ఇదే రోజు వస్తోంది. 17వ శతాబ్దంలో అయోధ్యలో గురుతేజ్ బహదూర్ 48 గంటల సేపు ధ్యానం చేశారు. ప్రధానమంత్రి మంగళవారం ఉదయం 10 గంటలకు వశిష్ట, విశ్వామిత్ర, అగస్త్య, వాల్మీకి, దేవి అహల్య, నిషదరాజు గుహుడు, శబరి మాత మందిరాలతో కూడిన సప్తమందిర్‌ను దర్శిస్తారు. 11 గంటలకు శేషావతార్ మందిర్, మాతా అన్నపూర్ణ మందిరాలను దర్శించుకుంటారు. రామ దర్బార్ గర్భగృహం, రామలీలా గర్భగృహంలో పూజల్లో పాల్గొంటారు. మధ్యాహ్నం 12 గంటల ప్రాంతంలో శ్రీ రామజన్మ భూమి మందిర్ శిఖరంపై కాషాయం రంగు పతాకాన్ని ప్రధాని ఆవిష్కరిస్తారు. ఈ సందర్భంగా రామరాజ్యం ఆదర్శాలు, జాతీయ సమైక్యత, భారతదేశ సమున్నత వారసత్వంపై ప్రధాని ప్రసంగిస్తారు. రామమందిరానికి సహాయం చేసిన దాతలను ఈ వేడుకలకు అధికారికంగా ఆహ్వానించనున్నట్టు ట్రస్ట్ ఇప్పటికే ప్రకటించింది. దేశం నలుమూలల నుంచి సుమారు 8000 మంది ఆహ్వానితులు ఈ ధ్వజారోహణ కార్యక్రమంలో పాల్గొంటారని అంచనా వేస్తున్నారు

# మరోమారు కుత్సిత బుద్ధిని చాటుకున్న చైనా

చైనాదే అంటూ తన భారత పాస్‌పోర్ట్‌ను గుర్తించేందుకు ఆ దేశ అధికారులు నిరాకరించారని ఆమె ఆరోపించారు. ఈ మేరకు జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. ఈనెల 21న పెమా వాంగ్‌జోమ్ థాంగ్‌డోక్ అనే మహిళ లండన్ నుంచి జపాన్‌కు వెళ్లే విమానం ఎక్కారు. అయితే ట్రాన్సిట్ హాల్ట్ కోసం అది చైనా నగరం షాంఘైలో దిగింది. అక్కడ తన పాస్‌పోర్ట్‌ను అధికారులు తనిఖీ చేశారని ఆమె చెప్పారు. అందులో తాను పుట్టిన రాష్ట్రం పేరు అరుణాచల్ ప్రదేశ్ అని ఉందని వెల్లడించారు. అది చూసిన తర్వాత ఇమిగ్రేషన్ అధికారులు తన పాస్‌పోర్ట్ చెల్లదని ప్రకటించారని ఆమె ఆరోపించారు. వారు ఆ ఈశాన్య రాష్ట్రాన్ని చైనాలో భాగమని పట్టుబట్టార న్నారు. ఇమిగ్రేషన్ అధికారులు, చైనా ఈస్టర్న్ ఎయిర్‌లైన్స్ సిబ్బంది తనవైపు చూసి నవ్వారని, చైనీస్ పాస్‌పోర్ట్‌కు దరఖాస్తు చేసుకోమని హేళన చేశారని ఆమె వాపోయారు. చెల్లుబాటు అయ్యే వీసా ఉన్నా కూడా తన పాస్‌పోర్ట్‌ను స్వాధీనం చేసుకున్నారని, జపాన్ వెళ్లే విమానం ఎక్కనివ్వలేదని మీడియాకు వెల్లడించారు. తనను ట్రాన్సిట్ ఏరియాకే పరిమితం చేశారని, మళ్లీ టికెట్లు బుక్ చేసుకోనివ్వలేదని, చివరకు ఆహారం కొనేందుకు కూడా అంగీకరించలేదన్నారు. యూకేలోని ఫ్రెండ్ ద్వారా షాంఘైలోని భారత దౌత్య కార్యాలయాన్ని సంప్రదించిన తర్వాతే తనకు సహాయం అందిందని పేర్కొన్నారు. భారత అధికారుల సహాయంతోనే తాను అక్కడి నుంచి బయట పడినట్లు చెప్పారు. అలాగే దీనిపై తాను ప్రధాని మోదీకి, ఇతర సీనియర్ అధికారులకు లేఖ రాసినట్లు చెప్పారు. ఇదంతా భారత సార్వభౌమత్వాన్ని, అరుణాచల్ ప్రదేశ్ ప్రజలను అవమానించడమేనని ఆ లేఖలో అభివర్ణించారు. ఈ పెమా వాంగ్‌జోమ్ థాంగ్‌డోక్ ప్రస్తుతం యూకేలో నివసిస్తున్నారు.ఈ వ్యవహారంపై అధికారికంగా ఎలాంటి స్పందనా రాలేదు.

## ఏలూరు జిల్లాలో డిప్యూటి సిఎం పవన్ పర్యటన

**ఏలూరు, (నినాదం):** పొంగుటూరు లక్కవరం మధ్య నిర్మిస్తున్న రహదారి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా పలువురు డిప్యూటీ సీఎంకు వినతి పత్రాలు అందించారు. అనంతరం ద్వారకాతిరుమల మండలం ఐఎస్ జగన్నాథపురానికి చేరుకొని సుందరగిరి లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్‌కు అధికారులు, ఆలయ సిబ్బంది పూర్ణ కుంభంతో ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. స్వామివారికి పవన్ కల్యాణ్ పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారి దర్శనం అనంతరం పలు అభివృద్ధి కార్యక్రమాలకు పవన్ కల్యాణ్ శంకుస్థాపన చేశారు. ఐఎస్ జగన్నాథపురం గ్రామం నుంచి సుందరగిరి కొండపైకి వెళ్లే రహదారితో పాటు, ఆలయ ప్రదక్షిణ మండప పనులకు పవన్ ప్రారంభించారు. అనంతరం గ్రామంలో నూతనంగా చేపట్టిన మ్యాజిక్ డ్రైన్ పనులను డిప్యూటీ సీఎం పరిశీలించారు. ఇక, పవన్ పర్యటన నేపథ్యంలో పోలీసులు పటిష్ట భద్రత ఏర్పాటు చేశారు. అయినా పవన్ కల్యాణ్‌ని చూసేందుకు చుట్టుపక్కల గ్రామాల నుంచి ప్రజల పెద్ద ఎత్తున ప్రాంతానికి తరలి వచ్చారు. గత ఏడాది డిసెంబర్‌లో ఐఎస్ జగన్నాథపురం లక్ష్మీ నరసింహ స్వామివారిని దర్శించుకున్న డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మరో మారు స్వామి వారి దర్శనానికి రావడం, ఆలయ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడంతో పాటు గ్రామంలో పలు అభివృద్ధి పనులను చేపట్టడంతో స్థానికులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. పవన్ కల్యాణ్ పర్యటనకు జిల్లా ఇంఛార్జ్ మంత్రి నాదెండ్ల మనోహర్ తో పాటు పలువురు ఎమ్మెల్యేలు హాజరయ్యారు.

## మహిళా స్వయం సహాయక సంఘాలకు 304 కోట్లు

**విడుదలకు ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం**
**అధికారులో డిప్యూటి సిఎం వీడియో కాన్ఫరెన్స్**

హైదరాబాద్,నవంబరు 24(ఆర్ఎన్ఎ): రాష్ట్రంలో మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇప్పటికే మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు రాష్ట్రవ్యాప్తంగా ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పించింది. తాజాగా మహిళా స్వయం సహాయక సంఘాలకు తెలంగాణ ప్రభుత్వం మరో శుభవార్త చెప్పింది. ఈ మహిళా సంఘాలకు రూ. 304 కోట్ల వడ్డీ లేని రుణాలను ప్రభుత్వం విడుదల చేసింది. 3,57,098 గ్రామీణ మహిళా స్వయం సహాయక సంఘాల ఖాతాల్లో ఈ నిధులను జమ చేసింది. సోమవారం హైదరాబాద్‌లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి సీతక్క ఆధ్వర్యంలో జిల్లా డీఆర్‌డీఏ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మంగళవారం రాష్ట్రవ్యాప్తంగా ఈ నిధులను మహిళలకు అందచేయనున్నారు. నియోజకవర్గాల వారీగా కార్యక్రమం జరుగుతుందని డిప్యూటి సిఎం భట్టి వెల్లడించారు. ములుగు జిల్లా పర్యటనలో ఉన్న మంత్రి సీతక్క.. ఏటూరు నాగారం నుంచి ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా పక్షపాతి అని తెలిపారు.ఆడబిడ్డలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు వేల కోట్ల రూపాయల నిధులను సమకూరుస్తున్నామని చెప్పారు. మహిళా సంఘాలకు వడ్డీ భారం లేకుండా ప్రభుత్వమే వాటిని చెల్లిస్తోందని పేర్కొన్నారు. గత ప్రభుత్వం మహిళా సంఘాలకు రూ. 3,500 కోట్ల వడ్డీలను ఎగవేసిందంటూ బీఆర్ఎస్ పార్టీపై ఈ సందర్భంగా సీతక్క మండిపడ్డారు. అంతే కాకుండా స్వయం సహాయక సంఘాల్లోని మహిళల పొదుపు సొమ్మును సైతం గత ప్రభుత్వం కాజేసిందని విమర్శించారు. అక్కా చె÷–లలెమ్మల కష్టార్జితమైన అభయహస్తం నిధులను కూడా ప్రభుత్వం మింగేసిందన్నారు. కానీ తమ ప్రజా ప్రభుత్వం మహిళల సాధికారత కోసం ఎన్నో పథకాలను ప్రారంభించిందని గుర్తు చేశారు. మహిళలకు నిధులను సమీకరించడమే కాదు.. ఈ వడ్డీలను కూడా సకాలంలో చెల్లిస్తున్నామని చెప్పారు. ఆడబిడ్డల కష్టాన్ని కాజేసి కన్నీళ్ళకు కారణమైన బీఆర్ఎస్ పెద్దలకు మహిళా సంక్షేమంపై మాట్లాడే నైతిక హక్కు లేదంటూ ఆ పార్టీ నేతలకు సూచించారు. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ప్రతి ఏడాది రూ. 25 వేల కోట్లు తగ్గకుండా బ్యాంక్ లింకేజీ రుణాలను తెలంగాణ ప్రభుత్వం అందిస్తుందని సీతక్క వివరించారు. ఈ సంఘాలకు క్రమం తప్పకుండా వడ్డీ లేని రుణాలను ప్రభుత్వం అందిస్తుంది. తాజాగా రూ. 304 కోట్లు నిధులను ప్రభుత్వం విడుదల చేసింది. మహిళా సంఘాల ఖాతాల్లో ఈ నిధులు జమ అయినాయి.

## డబుల్ ఇళ్ల పేరుతో వసూళ్లు - మధ్యవర్తిపై ప్రజల ఆరోపణలు

సంగారెడ్డి: సంగారెడ్డి జిల్లాలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇప్పిస్తానని పేదలను నమ్మించి ఓ వ్యక్తి మోసం చేశాడు. అమీన్ పూర్ మండలం కిష్టారెడ్డిపేటకు చెందిన బీహెచ్‌ఈఎల్ ఉద్యోగి ప్రసన్న కుమార్ పై బాధితులు ఆరోపణలు చేస్తున్నారు. జోష్ బ్రదర్ అనే మధ్యవర్తి ద్వారా పరిచయమైన ప్రసన్న కుమార్.. ఒక్కొక్కరి దగ్గర నుంచి రూ. 3 లక్షల నుంచి నాలుగైదు లక్షలు వసూలు చేశాడని పేర్కొంటున్నారు. మొత్తం 69 మంది దగ్గర నుంచి రూ. రెండు కోట్ల 50 లక్షల రూపాయల వరకు మోసం చేశాడని ఆరోపణలు చేస్తున్నారు. అయితే, జోష్ అనే వ్యక్తి ద్వారా డబ్బులను ప్రసన్న కుమార్ దండుకున్నాడు.. 2021 నుంచి నేడు, రేపు ఇప్పిస్తామంటూ ప్రసన్న కుమార్ మాయమాటలు చెప్పున్నాడని బాధితులు పేర్కొంటున్నారు. అయితే, కిష్టారెడ్డిపేటలోని ప్రసన్న కుమార్ ఇంటికి వెళ్తే వాచ్ మెన్, కుక్కలతో దాడి చేయించాడని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో అమీన్ పూర్ పోలీస్ స్టేషన్ లో బీహచ్‌ఈఎల్ ఉద్యోగి ప్రసన్నకుమార్ పై ఫిర్యాదు చేశారు. జోష్‌ను నిలదీయగా ప్రసన్న కుమార్ కే మొత్తం డబ్బులు ఇచ్చానని చెప్తున్నాడు. దీంతో తమకు న్యాయం చేయాలని బాధితులు కోరుతున్నారు. మాకు డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇవ్వకపోయినా సరే, మా డబ్బులు మాకు ఇప్పించాలని

# బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్

BAJAJ FINSERV

నమోదిత కార్యాలయం: బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్, కేరాఫ్ బజాజ్ ఆటో లిమిటెడ్ కాంప్లెక్స్ ముంబయి, పూణె రోడ్, అకుర్ది, పూణె-411035

బ్రాంచ్ అడ్రస్: బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్, ప్లాట్ నెం. 13 14 15 13 89 1 1వ అంతస్తు, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పైన, కోన ప్లాజా బ్యాంక్ కాలనీ, ఖమ్మం, తెలంగాణ-507002

## స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని రూల్ 8 (1)తో చదువబడుతూ అనుబంధం-4 ప్రకారం)

ఇందుమూలంగా తెలియజేయడమేమనగా, **బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్ (బిఎఫ్ఎల్)** వారి అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి రూల్ 3తో చదవబడే సెక్షన్ 13(12) కింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజుల లోపుగా సదరు చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద నోటీసులో తెలియజేయబడిన మొత్తమును తిరిగి చెల్లించవలసిందిగా క్రింద తెలిపిన రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలను కోరుతూ **రిజిస్టర్డ్ పోస్ట్ ("నోటీస్")** ద్వారా డిమాండ్ నోటీస్ జారీ చేయడమైనది. సదరు రుణగ్రహీతలు/తనఖాదారులు/హామీదారులు రుణబకాయి తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 8తో చదవబడే సదరు యాక్ట్ యొక్క సెక్షన్ 13(4) కింద నాకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని క్రింద తెలిపిన ఆస్తిని దిగువ సంతకందారు **భౌతికముగా స్వాధీనము** చేసుకున్నారని రుణగ్రహీతలు/ తనఖాదారులు/ హామీదారులు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయడమైనది. కావున ప్రత్యేకించి రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకమునకు హెచ్చరించడమేమనగా, సదరు ఆస్తులతో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు, ఒకవేళ జరిపినచో **బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్** వారి ఛార్జీకి లోబడి క్రింద తెలిపిన మొత్తము మరియు అంగీకరించిన రేటు వంతున దానిపై తదుపరి వడ్డీ క్రింద వర్తించును.

**సెక్యూర్డ్ అస్తులను విడిపించుకొనుటకు లభించే సమయానికి సంబంధించి సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (8)లోని నిబంధనలను గమనించవల్సిందిగా రుణగ్రహీతలను కోరడమైనది.**

| రుణ ఖాతా నెం./ రుణగ్రహీత(లు)/ తనఖాదారు(లు) /హామీదారు(ల) పేరు | సెక్యూర్డ్ స్థిరాస్తి వివరణ | 13(2) నోటీసు తేది మరియు 13(2) క్రింద నోటీసులోని మొత్తము మరియు స్వాధీనతా తేది |
|---|---|---|
| **LAN: P546PBL13636571, 1. సాయి శ్రీ ఎలక్ట్రికల్స్ ప్రొప్రైటర్ బానోతు సురేష్,** నివాసం: 2-294 వి వెంకటాయపాలెం ఖమ్మం ఖమ్మం అర్బన్ ఖమ్మం తెలంగాణ 507318 సంప్రదించండి-9666342224 ఇ-మెయిల్ ఐడి- saisreeelectrical@gmail.com మరియు నివాసం: ఇ.సం. కొత్త 2-189 పాత సం. 2-62/1 నెం. 226 వి వెంకటాయపాలెం గ్రామంలో ఖమ్మం అర్బన్ మండలం ఖమ్మం 507318 తెలంగాణ. **2. బానోతు బట్రారావు తండ్రి గన్యా బానోతు,** ఇ.నెం. 2-62 వి వెంకటాయపాలెం ఖమ్మం తెలంగాణ 507318, సంప్రదించండి-9666342224 ఇ-మెయిల్ ఐడి: sureshbanothu@gmail.com. **3 బానోతు ఉపశ్రీ భర్త సురేష్,** నివాసం: వి వెంకటాయపాలెం వి వి పాలెం ఖమ్మం తెలంగాణ 507318 సంప్రదించండి-9666342224 ఇ-మెయిల్ ఐడి: sureshbanothu@gmail.com మరియు నివాసం: వి వెంకటాయపాలెం వి వి పాలెం ఖమ్మం తెలంగాణ ప్రింటింగ్ ప్రెస్ దగ్గర ఖమ్మం తెలంగాణ 507318 సంప్రదించండి-9666342224 ఇమెయిల్ ఐడి sureshbanothu@gmail.com. **4. బానోతు సురేష్ తండ్రి బచ్చారావు,** నివాసం: ఇ.నెం. 2-62 వి వెంకటాయపాలెం ఖమ్మం తెలంగాణ 507318 సంప్రదించండి-9666342224 ఇ-మెయిల్: sureshbanothu@gmail.com. | తెలంగాణ, ఖమ్మం-507318, ఖమ్మం అర్బన్ మండలం వి వెంకటాయపాలెం వద్ద గల సర్వే నెం. 226లో కామన్ ఏరియాలలో దమాషా వాటాతో పాటు (ఏరియా విస్తీర్ణము 371.66 చ.గ.లు) కొత్త ఇ.నెం. 2-189, పాత నెం. 2-62/1 గల ఆస్తి యావత్తు. సరిహద్దులు: తూర్పు: 20' వెడల్పు రోడ్డు, పడమర: 40' వెడల్పు రోడ్డు, ఉత్తరం: 10' వెడల్పు రోడ్డు, దక్షిణం: బానోత్ బాబు మరియు బానోత్ దీప్లా యొక్క ఇళ్ళు. | **10.03.2025** రూ. **4278665/-** (రూపాయలు నలభై రెండు లక్షల డెబ్బై ఎనిమిది వేల ఆరు వందల అరవై ఐదు మాత్రమే) స్వాధీనతా తేది **22.11.2025** |

ప్రదేశం: తెలంగాణ, తేది: 25.11.2025 — సం/- అధీకృత అధికారి, M/s బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్ తరఫున



# ఆదిత్య బిర్లా క్యాపిటల్ లిమిటెడ్

ADITYA BIRLA CAPITAL — PROTECTING INVESTING FINANCING ADVISING

రిజిస్టర్డ్ ఆఫీస్: ఇండియన్ రేయాన్ కాంపౌండ్, వేరవల్, గుజరాత్-362266.

బ్రాంచ్ ఆఫీస్: 12వ అంతస్తు, ఆర్ టెక్ పార్క్, నిర్లోన్ కాంప్లెక్స్, హబ్ మాల్ దగ్గర, గోరేగావ్ (ఈస్ట్), ముంబయి-400063, మహారాష్ట్ర.

## స్వాధీనతా ప్రకటన (సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(1)ను చూడుము)

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా జాతీయ కంపెనీ లా ట్రిబ్యునల్-అహ్మదాబాద్ యొక్క **తేది: 24.03.2025** నాటి ఉత్తర్వులు అనుసరించి రికార్డు అయిన ప్రకారం **11.03.2024** నాటి విలీన పథకం ప్రకారం ఆదిత్య బిర్లా ఫైనాన్స్ లిమిటెడ్ మరియు ఆదిత్య బిర్లా క్యాపిటల్ లిమిటెడ్ మధ్య విలీనం సందర్భంగా తనఖా ఆస్తులకు సంబంధించి ఆదిత్య బిర్లా ఫైనాన్స్ లిమిటెడ్ ద్వారా విలీన కంపెనీ అయిన ఆదిత్య బిర్లా క్యాపిటల్ లిమిటెడ్ కు బదిలీచేసి ఈ క్రింద షెడ్యూల్ ఎలో తెలిపిన తనఖా ఆస్తికి సంబంధించి SARFAESI చర్యలను చేపట్టినారు.

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్, యాక్ట్ 2002 (2002 యొక్క 54) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ **ఆదిత్య బిర్లా క్యాపిటల్ లిమిటెడ్ (ఎబిసిఎల్)** వారి అధీకృత అధికారి అయిన ఈ క్రింది సంతకముదారు సదరు చట్టములోని సెక్షన్ 13(2) క్రింద **దిగువ తెలిపిన తేదీన జారీ చేసిన డిమాండ్ నోటీసు** ప్రకారము సదరు నోటీసులో తెలిపిన బకాయి మొత్తము మరియు దానిపై వడ్డీతో నోటీసు స్వీకరణ తేదీ నుండి **60 రోజులలోగా** తిరిగి చెల్లించమని రుణగ్రహీతలు **(పేర్లు మరియు చిరునామా దిగువ తెలుపబడినవి)**ను కోరడమైనది.

కానీ దిగువ తెలిపిన రుణగ్రహీతలు బకాయి మొత్తం చెల్లించుటలో విఫలమైనందున, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8తో చదవబడు సదరు చట్టము యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ ఈ క్రింది సంతకముదారు క్రింద తెలిపిన ఆస్తిని **లాంఛనప్రాయంగా స్వాధీనము** చేసుకోవడమైనదని దిగువ తెలిపిన రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది. కావున ప్రత్యేకించి దిగువ తెలిపిన రుణగ్రహీతలను మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు, ఒక వేళ జరిపినట్లయితే **ఆదిత్య బిర్లా క్యాపిటల్ లిమిటెడ్ (ఎబిసిఎల్)** వారికి చెందవలసిన దిగువ తెలిపిన బకాయి మొత్తం మరియు దానిపై వడ్డీ క్రింద వర్తించును. సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ 8లోని సదుపాయముల క్రింద సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల సమయ లభ్యతను పొందగలరని రుణగ్రహీతల అప్రమత్తతను ఆహ్వానిస్తున్నాము.

| క్ర. సం. | రుణగ్రహీత(లు)ల పేరు | డిమాండ్ నోటీసు తేది & రావలసిన బకాయి మొత్తం | స్థిరాస్తి (తనఖాపెట్టిన ఆస్తులు) వివరణ | స్వాధీనతా తేది |
|---|---|---|---|---|
| 1. | 1. శ్రీ బుచ్చి యాదవ్ పాశం తండ్రి శ్రీ ఆశన్న యాదవ్ పాశం 2. పాశం బుచ్చి యాదవ్ డైరీ ఫామ్ & వాటర్ ప్లాంట్ దాని ప్రొప్రైటర్ ఆశన్న యాదవ్ పాశం 3. శ్రీమతి శశిరేఖ పాశం భర్త బుచ్చి యాదవ్ పాశర్ రుణ ఖాతా నెం. ABFLHYDDSB0000105882 | డిమాండ్ నోటీసు తేది: 08.09.2025 & 08.09.2025 నాటికి రూ. 32,56,271.80 | **ఆస్తి 1:** ఎస్ఆర్ఓ నారపల్లి క్రింద, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, మేడిపల్లి మం॥, బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ క్రింద, చెంగిచెర్ల గ్రా॥ వద్ద సర్వే నెం. 78 లో 164 చ॥గ॥లు లేదా 137.1 చ॥మీ॥ల విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెం. 216 పై ఉన్న ఇంటి నెం. 3-110/216 యావదాస్తి. **సరిహద్దులు: తూర్పు:** ప్లాట్ నెం. 215, **దక్షిణం:** పొరుగువారి ఇల్లు, **పడమర:** 25' వెడల్పు రోడ్డు, **ఉత్తరం:** ప్లాట్ నెం. 217. **ఆస్తి 2:** ఎస్ఆర్ఓ నారపల్లి క్రింద, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, మేడిపల్లి మం॥, బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ క్రింద, చెంగిచెర్ల గ్రా॥ వద్ద సర్వే నెం. 78 లో 150 చ॥గ॥లు లేదా 125.4 చ॥మీ॥ల విస్తీర్ణము కలిగిన ఖాళీ ప్లాట్ నెం. 217 యావదాస్తి. **సరిహద్దులు: తూర్పు:** ప్లాట్ నెం. 214, **దక్షిణం:** ప్లాట్ నెం. 216, **పడమర:** 25' వెడల్పు రోడ్డు, **ఉత్తరం:** ప్లాట్ నెం. 217. ఇప్పటికే ఉన్న నిర్మాణం మరియు భవనంతో పాటు. | 24.11.2025 (లాంఛనప్రాయ స్వాధీనత) |
| 2. | 1. మెస్సర్స్ ఫాలో మీ మెన్స్ అండ్ కిడ్స్ వేర్, దాని ప్రొప్రైటర్ మొహమ్మద్ ఇర్ఫాన్ 2. శ్రీ మొహమ్మద్ ఇర్ఫాన్ తండ్రి మొహమ్మద్ అహ్మెద్ 3. శ్రీమతి రాయీస్ బేగం భర్త మొహమ్మద్ అహ్మెద్ రుణ ఖాతా నెం. ABHYDSTS000000802560 | డిమాండ్ నోటీసు తేది: 11.09.2025 & 08.09.2025 నాటికి రూ. 31,91,825/- | తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్, జహనుమ, బిక చప్మా వద్ద 210.00 చ॥గ॥లు లేదా దానికి సమానమైన 174.40 చ॥మీ॥ల విస్తీర్ణముతో ఇంటి నెం. 19-3-262/12 యావదాస్తి. **సరిహద్దులు: ఉత్తరం:** ఇంటి నెం. 19-3-262/1/ఎ, **దక్షిణం:** 8 అడుగుల వెడల్పు లేన్, **తూర్పు:** 35 అడుగుల వెడల్పు రోడ్డు, **పడమర:** ఇంటి నెం. 19-3-262/1, ఇప్పటికే ఉన్న నిర్మాణం మరియు భవనంతో పాటు. | 24.11.2025 (లాంఛనప్రాయ స్వాధీనత) |

ప్రదేశం: మేడ్చల్-మల్కాజ్‌గిరి/హైదరాబాద్, తెలంగాణ
తేది: 25.11.2025
సం/- అధీకృత అధికారి
ఆదిత్య బిర్లా క్యాపిటల్ లిమిటెడ్


# మహిళల ఆర్థికస్వావలంభనతోనే పేదరిక నిర్మూలన..

ప్రజాప్రభుత్వంలోనే
మహిళల అభ్యున్నతికి పెద్దపీట
రాష్ట్ర మంత్రి దనసరి అనసూయ సీతక్క



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** పేదరికం తగ్గాలంటే మహిళల చేతిలో డబ్బు ఉండాలని, మహిళలు ఆర్థికస్వావలంబన దిశగా అడుగులు వేయాలని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా గోరికొత్తపల్లి మండల కేంద్రంలో గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి మంత్రి సీతక్క పాల్గొని మహిళా సమాఖ్య సంఘాల మహిళలకు ఇందిరా మహిళా శక్తి చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఎదగాలన్నదే ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యమని తెలిపారు. తెలంగాణలో ఆడబిడ్డలకు చీరలు సారె ఇవ్వడం ఆనవాయితీ అని మహిళలు సంతోషంగా ఉంటే ఇల్లు సంతోషంగా ఉంటుందని అన్నారు. ఉక్కు మహిళ ఇందిరాగాంధీ స్ఫూర్తితో మహిళలు ధైర్యంగా, ఆర్థికంగా ఎదగాలని ఇందిరా మహిళా శక్తి అని పేరు పెట్టడం జరిగిందని అన్నారు. మహిళలు ఆకాశంలో సగమని, పురుషులతో సమానంగా అభివృద్ధి సాధించాలని సూచించారు. మన్నికైన నాణ్యత కలిగిన చీరలు పంపిణీ చేస్తున్నామని మహిళా సంఘాల సభ్యులు పరిశీలించి నీలి రంగులు చీరలు ఎంపిక చేసినట్లు మంత్రి స్పష్టం చేశారు. రాష్ట్రంలోని ప్రతి మహిళ మహిళా సంఘాల్లో చేరాలని పిలుపునిచ్చారు. మహిళా సంఘంలో సభ్యులుగా ఉంటే మహిళలకు భరోసా అని తెలిపారు. మహిళలకు వడ్డీ లేని రుణాలు ద్వారా వ్యాపారాలు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. మహిళలు ఆర్థికంగా పరిపుష్టి సాధించాలనే ఉద్దేశంతో ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లు, సోలార్ విద్యుత్తు కేంద్రాలు, పెట్రోల్ బంకులు, ఆర్టీసీ బస్సులు, మీసేవ కేంద్రాలు ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ క్యాంటీన్లు వంటి అంటే అనేక సంక్షేమ పథకాలను మహిళల పేరున మంజూరు చేస్తున్నామని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. మూడున్నర ఎకరాలు ప్రభుత్వ భూమి ఉంటే ఒక మెగావాట్ సామర్థ్యం కలిగిన సోలార్ విద్యుత్తు ఉత్పత్తి కేంద్రం మహిళల పేరున మంజూరు చేయనున్నట్లు తెలిపారు. సోలార్ ప్లాంట్ ఏర్పాటుకు అవసరమైన 6 కోట్ల రుణాన్ని వడ్డీలేని రుణాన్ని అందించనున్నట్లు తెలిపారు. మహిళలు ఈ పథకం ద్వారా ఆర్థికాభివృద్ధి సాధనకు అవకాశం కలుగుతుందని తెలిపారు. కొత్తపల్లి గోరి, చిట్యాల, గణపురం, శాయంపేట మండలాలలో మహిళల పేరున పెట్రోల్ బంకులు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. జిల్లాలో ఇప్పటివరకు 6 బస్సులను మహిళా సంఘాలకు ఇచ్చామని వారికి నెలకు 70 వేల వరకు ఆదాయం వస్తున్నట్లు తెలిపారు. రాజీవ్ యువ వికాసం ద్వారా రుణాలు అందించనున్నామని, రుణాలు సద్వినియోగం చేసుకొని పాడి యూనిట్ల వంటి వ్యాపార యూనిట్లు ఏర్పాటు చేసుకోవాలని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, తహసీల్దార్ లక్ష్మీ రాజయ్య, ఎంపీడీవో రాంప్రసాద్, మార్కెట్ కమిటీ చైర్మన్, సింగిల్ విండో చైర్మన్, మహిళా సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

**మహిళల ఆర్థికవృద్ధిపై ప్రత్యేక దృష్టి : మంత్రి సీతక్క**

మహిళల ఆర్థిక అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని, గ్రామాల అభివృద్ధికి విశ్వత అవకాశమని, పాఠశాలల విద్యార్థులకు ఏకరూప దుస్తులు కుట్టడంతో మహిళా సంఘాల సభ్యులకు ఆర్థిక బలం చేకూరుతుందని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. సోమవారం ములుగు మండలం జగ్గన్నపేట గ్రామంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణితో కలిసి పలు సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, మహిళా సంఘ సభ్యులకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి మహిళా ఆర్థిక అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టిందని, దానిలో భాగంగానే మొట్టమొదటగా మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించినట్లు తెలిపారు. భారతదేశ మాజీ ప్రధాని ఇందిరా గాంధీ భారతదేశానికి చేసిన కృషి పేద ప్రజలకు చేసిన సేవ సాధించిన విజయాలను దృష్టిలో ఉంచుకొని ఇందిరా మహిళ సంఘాలను ఏర్పాటు చేసి వారికి అనేక విధాలుగా స్వయం ఉపాధి అవకాశాలు కల్పిస్తూ బ్యాంకు లింకేజీ ద్వారా వడ్డీ లేని రుణాలను అందిస్తున్నామని అన్నారు. ప్రతి గ్రామం అభివృద్ధి లో దూసుకుపోవాలంటే గ్రామ ప్రజలలో ఐక్యతగా ఉండాలని , గ్రామాలు అభివృద్ధి సాధిస్తేనే దేశం ప్రగతి రథంలో ముందంజలో ఉంటుందని రాష్ట్ర అభివృద్ధిలో ప్రజలందరూ స్వచ్ఛందంగా భాగస్వామ్యం కావాలని కోరారు. జగ్గన్నపేట గ్రామంలోని ప్రజలకు శుద్ధమైన త్రాగునీరు అందించాలని సదుద్దేశంతో రాంకీ ఇన్ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ వారి ఆర్థిక సహాయంతో ఏర్పాటు చేసిన సామాజిక నీటి శుద్ధి కేంద్రంను ప్రారంభించడం జరిగిందని, మెడికల్ క్యాంప్ ను గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ ఈడి తుల రవి, ఏ పి ఎం శ్రీనివాస్, రాంకీ ఇన్ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్, కోటక్ మహేంద్ర ప్రతినిధులు, ప్రజా ప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మానసిక ప్రశాంతత, శారీరక దృఢత్వం ఎంతో అవసరం





## ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**కుత్బుల్లాపూర్, నవంబర్ 24 (నినాదం):** మేడ్చల్ నియోజకవర్గం కండ్ల కొయలో నూతనంగా ఏర్పాటుచేసిన "ఆర్నాల్డ్ జిమ్ 2" ను బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్, మాజీ డిసిసి అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి తో కలిసి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి ఉరుకుల, పరుగుల దైనందిక జీవితంలో మానసిక ప్రశాంతత, శారీరక దృఢత్వం ఎంతో అవసరం అని, ప్రతి ఒక్కరూ నిత్యం వ్యాయామం చేసినట్లయితే ఆరోగ్యంగా ఉండవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కో-ఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు, మేడ్చల్ జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ భాస్కర్ యాదవ్, మాజీ సర్పంచ్ నరేందర్ రెడ్డి, మేడ్చల్ మండల్ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు అశోక్ ముదిరాజ్, జగద్గిరిగుట్ట శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, సీనియర్ నాయకులు రాజేందర్, ఎక్స్ కౌన్సిలర్ కృష్ణ గౌడ్, రాజు, సుధాకర్, రాజశేఖర్ గౌడ్, గుబ్బల లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.


# BRANCH SHIFTING

మా విలువైన కస్టమర్ల కోసం, మా **BANSWADA - NIZAMBAD ROAD** బ్రాంచ్ నూతన ప్రాంగణం లోనికి **25.02.2026** నుండి మార్చబడుతుంది. నూతన చిరునామా క్రింద ఇవ్వబడినది;

**Muthoot Finance Ltd**
Ground Floor, Sevey No: 284,
Banswada, Near BC Hostel Road,
Kamareddy District, Telangana State,
Pin – 503187.
Phone No - 08466-227660,
9995692803, 9188903427.
Email id : mgban3986@muthootgroup.com

"ఏదైనా ఫిర్యాదు ఉంటే దయచేసి 0484 4804074 కు కాల్ చేయండి".

మీ నిరంతర చేయూత మరియు మద్దతును కోరుతున్నాము.

Muthoot Finance
A Muthoot M George Enterprise



# BRANCH SHIFTING

మా విలువైన కస్టమర్ల కోసం, మా **BANSWADA** బ్రాంచ్ నూతన ప్రాంగణం లోనికి **25.02.2026** నుండి మార్చబడుతుంది. నూతన చిరునామా క్రింద ఇవ్వబడినది;

**Muthoot Finance Ltd**
Ground Floor, H.No:1-1-83/15/22,23,24,25,
Banswada, Near Reliance Smart Bazar,
Beside Annapurna Super Market,
Kamareddy District,
Telangana State – 503187.
Phone No - 08466-226660,
9567173489, 9188903410.
Email id : mgban2299@muthootgroup.com

"ఏదైనా ఫిర్యాదు ఉంటే దయచేసి 0484 4804074 కు కాల్ చేయండి".

మీ నిరంతర చేయూత మరియు మద్దతును కోరుతున్నాము.

Muthoot Finance
A Muthoot M George Enterprise



# శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్‌ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్: 6వ అంతస్తు (లెవల్-2), బిల్డింగ్ నెం. Q2, ఆరమ్ Q పార్క్, జెన్ 4/1, టిటిసి, థానె, బేలాపూర్ రోడ్, ఘన్‌సోలి, నవీ ముంబయి-400710.

## లాంఛనప్రాయ స్వాధీనతా నోటీసు

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (సదరు చట్టము) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 (సదరు రూల్స్)లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ వారితో విలీనమై, తదుపరిగా శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ కంపెనీ లిమిటెడ్ పేరు ఇన్‌కార్పొరేషన్ సర్టిఫికెట్ తేది: 13.11.2022 ద్వారా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చబడినది), భారత కంపెనీల చట్టము 1956 ప్రకారం ఒక కంపెనీగా రిజిస్టర్డ్ చేయబడి, నాన్ బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కార్యకలాపాలు నిర్వహిస్తున్న సదరు సంస్థ యొక్క నమోదిత కార్యాలయము: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032 మరియు పరిపాలన కార్యాలయం: 6వ అంతస్తు (లెవెల్ 2), బిల్డింగ్ నెం. క్యూ2, ఆరమ్ క్యూ పార్క్, జెన్ 4/1, టిటిసి, థానె-బేలాపూర్ రోడ్, ఘన్‌సోలి, నవీ, ముంబయి-400710 వారు దిగువ సంతకము చేసిన అధీకృత అధికారి జారీ చేసిన డిమాండ్ నోటీసులలోని దిగువ పట్టికలో తెలిపిన రుణ మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా రుణగ్రహీతలకు డిమాండ్ నోటీసు జారీ చేసినారు. కానీ సదరు రుణగ్రహీతలు రుణ మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, సదరు రూల్స్‌లోని రూల్ 8తో చదువబడు సదరు చట్టములోని సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ దిగువ సంతకముదారు దిగువ వివరించబడిన ఆస్తిని **21 నవంబర్, 2025న లాంఛనముగా స్వాధీనము** చేసుకోవడమైనదని రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

| రుణగ్రహీత పేరు మరియు చిరునామా | డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం |
|---|---|
| **(1) మీర్జా వసీం బేగ్, తండ్రి మీర్జా సత్తార్ బేగ్,** వయస్సు: 39 సంవత్సరాలు, వృత్తి: స్వయం ఉద్యోగి, నివాసం: ఇంటి నెం: 9-11-139/86/ఎ (లేదా) 9-11-139/86/7, మోతీ మహల్, అలీ పాషా నగర్ కాలనీ, ఎలక్ట్రిక్ ప్రభుత్వ కార్యాలయం, గోల్కొండ, హైదరాబాద్-500008, బి/ఓ: "సత్తార్ అండ్ సన్స్" యొక్క యజమాని, నెం. 9-8-390, బడా బజార్, గోల్కొండ, సర్కిల్ 30, హైదరాబాద్, 9100172907. **(2) మీర్జా అజాం బేగ్, తండ్రి మీర్జా సత్తార్ బేగ్,** వయస్సు: 37 సంవత్సరాలు, వృత్తి: స్వయం ఉద్యోగి, నివాసం: ఇంటి నెం: 9-11-139/86/ఎ, అలీపాషా కాలనీ, గోల్కొండ, హైదరాబాద్-500008, బి/ఓ: "సత్తార్ అండ్ సన్స్" యొక్క యజమాని, నెం. 9-8-390, బడా బజార్, గోల్కొండ, సర్కిల్ 30, హైదరాబాద్, 8801019033. **(3) వజిద్ అలీ ఖాన్, తండ్రి ఒమర్ అలీ ఖాన్,** వయస్సు: 34 సంవత్సరాలు, వృత్తి: స్వయం ఉద్యోగి, నివాసం: ఇంటి నెం. 9-8-389, బడాబజార్, గోల్కొండ, హైదరాబాద్-500008, బి/ఓ: "సత్తార్ అండ్ సన్స్" యొక్క యజమాని, నెం. 9-8-390, బడా బజార్, గోల్కొండ, సర్కిల్ 30, హైదరాబాద్, 7993766541. ....రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీత/హామీదారు/చట్టబద్ధవారసులు | రూ. 18,41,615/- (రూపాయలు పద్దెనిమిది లక్షల నలభై ఒక్క వేల ఆరు వందల పదిహేను మాత్రమే |

**MDPTMTF2303300003 - స్థిరాస్తి యొక్క వివరణ:** ఆస్తి హోల్డర్ పేరు: శ్రీ మీర్జా వసీం బేగ్, తనఖాపెట్టిన తేది: 31.03.2023, తనఖాపెట్టిన రిజిస్టర్డ్ డాక్యుమెంట్ నెం. 1908/2023, గోల్కొండ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్టర్డ్ చేయబడింది. హైదరాబాద్, గొల్కొండ ఫోర్ట్, మోతీ మహల్ వద్ద 100 చ॥గ॥లు లేదా 83.61 చ॥మీ॥ల (354-66 చ॥గ॥లలోనిది) విస్తీర్ణముతో ఇంటి మున్సిపల్ నెం. 9-10-467/9/1 (పిటిఐ నెం. 1130901401) యావదాస్తి. **సరిహద్దులు: తూర్పు:** ఎంఓడి ప్రకారం: మోతి మహల్ ఏరియా (ప్రస్తుతం: పొరుగువారి ఇల్లు), **పడమర:** 19'-0" వెడల్పు రోడ్డు, **ఉత్తరం:** పొరుగువారి ఇల్లు ఎండి జామేల్ 9-11-178/1, **దక్షిణం:** ఎంఓడి ప్రకారం: ఇంటర్నల్ లేన్ & ఇంటి భాగము (ప్రస్తుతం: పొరుగువారి ఇల్లు).

ఈ నోటీసు ద్వారా సాధారణ ప్రజానీకాన్ని హెచ్చరించడమేమనగా ఎస్ఎఫ్ఎల్ వారి అధీకృత అధికారి పైన తెలిపిన స్థిరాస్తిని చట్టపరముగా లాంఛనముగా స్వాధీనం చేసుకున్నారు మరియు ఈ నోటీసు స్వీకరణ తరువాత ఎస్ఎఫ్ఎల్ వారి వ్రాతపూర్వక ముందస్తు అనుమతి లేకుండా ఈ నోటీసులో రెఫర్ చేయబడిన పైన తెలిపిన సెక్యూర్డ్ ఆస్తులను అమ్మకము ద్వారా బదిలీ చేయుట, లీజు ఇచ్చుట మరియు ఇతరత్రా లావాదేవీలు నిర్వహించుట/అన్యాక్రాంతం చేయుట నుండి రుణగ్రహీతలు లేదా ఎవరైన వ్యక్తులు నిషేధించబడినారు.

ప్రదేశం: హైదరాబాద్ — సం/- అధీకృత అధికారి
తేది: 24.11.2025 — శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్



# గాయత్రి ప్రాజెక్ట్స్ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీస్: బి1, 6-3-1090, టిఎస్ఆర్ టవర్స్, రాజ్ భవన్ రోడ్, సోమాజిగూడ, హైదరాబాద్ 500 082, తెలంగాణ. టెలి నెం. +91 40 2331 0330/4284/4296, వెబ్‌సైట్: www.gayatri.co.in, ఇ-మెయిల్: cs@gayatri.co.in
CIN: L99999TG1989PLC057289

## 34వ వార్షిక సాధారణ సమావేశం మరియు రిమోట్ ఇ-ఓటింగ్ నోటీసు

గాయత్రి ప్రాజెక్ట్స్ లిమిటెడ్ సభ్యుల 34వ వార్షిక సాధారణ సమావేశం (AGM) డిసెంబర్ 17, 2025 బుధవారం మధ్యాహ్నం 3.00 గంటలకు వీడియో కాన్ఫరెన్స్ (VC)/ఇతర ఆడియో విజువల్ మీన్స్ (OAVM) ద్వారా నవంబర్ 4, 2025 నాటి నోటీసులో పేర్కొన్న వ్యాపార అంశాలను లావాదేవీలు చేయడానికి నిర్వహించబడుతుందని ఇందుమూలంగా నోటీసు ఇవ్వబడింది.

AGM సమావేశ నోటీసును ఎలక్ట్రానిక్ మోడ్ ద్వారా కంపెనీ సభ్యులకు పంపారు, వారి ఇమెయిల్ చిరునామాలు కంపెనీ/డిపాజిటరీలలో నమోదు చేయబడ్డాయి మరియు కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ మరియు సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా జారీ చేసిన సర్క్యులర్ల ప్రకారం భౌతిక ఉనికి లేకుండా సమావేశం నిర్వహించబడుతుంది. AGM నోటీసును మా వెబ్‌సైట్ www.gayatri.co.inలో కూడా అప్‌లోడ్ చేశారు.

కంపెనీల చట్టం, 2013 లోని సెక్షన్ 108 మరియు కంపెనీల (నిర్వహణ మరియు పరిపాలన) లోని రూల్ 20 తో చదవబడిన నిబంధనల ప్రకారం నియమాలు, 2014 మరియు సెబి (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ అడ్మినిస్ట్రేషన్) నిబంధనలు, 2015 లోని రెగ్యులేషన్ 44 ప్రకారం, కంపెనీ భౌతికంగా లేదా డీమెటీరియలైజ్డ్ రూపంలో వాటాలను కలిగి ఉన్న తన సభ్యులందరికీ ఎలక్ట్రానిక్‌గా ఓటు వేయడానికి ఇ-ఓటింగ్ సౌకర్యాన్ని అందిస్తోంది. రిమోట్ ఇ-ఓటింగ్ విధానం నోటీసులో భాగంగా ఉన్న ఇ-ఓటింగ్ సూచనలలో అందుబాటులో ఉంది. చట్టానికి అనుగుణంగా ఇ-ఓటింగ్ ప్రక్రియను న్యాయంగా మరియు పారదర్శకంగా నిర్వహించడానికి కంపెనీ డైరెక్టర్ల బోర్డు మెస్సర్స్ ఎన్. మాధవి & అసోసియేట్స్, ప్రాక్టీసింగ్ కంపెనీ సెక్రటరీలను నియమించింది. ఇ-ఓటింగ్ సౌకర్యం కోసం కంపెనీ కెఫిన్ టెక్నాలజీస్ లిమిటెడ్ (కెఫిన్) సేవలను ఉపయోగించుకుంది మరియు ఇది https://evoting.kfintech.com లో అందుబాటులో ఉంది.

ఎ) అన్ని వ్యాపార లావాదేవీలు ఎలక్ట్రానిక్ మార్గాల ద్వారా ఓటింగ్ ద్వారా నిర్వహించబడతాయి.

బి) కటాఫ్ తేదీ నాటికి అంటే డిసెంబర్ 10, 2025 నాటికి భౌతిక రూపంలో లేదా డీమెటీరియలైజ్డ్ రూపంలో వాటాలను కలిగి ఉన్న సభ్యులు నోటీసులో పేర్కొన్న వ్యాపార అంశాలపై ఎలక్ట్రానిక్‌గా ఓటు వేయవచ్చు. AGM సమయంలో ఇ-ఓటింగ్ మరియు ఓటింగ్ కోసం సభ్యుల ఓటింగ్ హక్కులు కటాఫ్ తేదీ నాటికి కంపెనీ చెల్లించిన ఈక్విటీ వాటా మూలధనంలో వారి వాటాకు అనులోమానుపాతంలో ఉంటాయి.

సి) కంపెనీ అన్ని నోటీసులను ఈ-మెయిల్ ద్వారా పంపడం 2025 నవంబర్ 24న పూర్తయింది.

డి) రిమోట్ ఇ-ఓటింగ్ డిసెంబర్ 13, 2025న ఉదయం 09:00 గంటలకు ప్రారంభమై డిసెంబర్ 16, 2025న సాయంత్రం 05:00 గంటలకు ముగుస్తుంది. ఆ తర్వాత కెఫిన్ ద్వారా రిమోట్ ఇ-ఓటింగ్ మాడ్యూల్ నిలిపివేయబడుతుంది మరియు ఆ తేదీ తర్వాత ఎలక్ట్రానిక్ మార్గాల ద్వారా ఓటింగ్ అనుమతించబడదు. ఒక తీర్మానంపై వాటాదారు ఓటు వేసిన తర్వాత దానిని తరువాత మార్చలేరు.

ఇ) సమావేశం నోటీసు పంపిన తర్వాత మరియు కటాఫ్ తేదీ నాటికి అంటే డిసెంబర్ 10, 2025 నాటికి వాటాలను కలిగి ఉన్న తర్వాత కంపెనీలో సభ్యుడైన ఏ వ్యక్తి అయినా, కంపెనీ వెబ్‌సైట్ www.gayatri.co.in నోటీసును వీక్షించాలి, ఆ వ్యక్తి నోటీసులో ఇ-ఓటింగ్ కింద పేర్కొన్న సూచనలను అనుసరించవచ్చు.

ఎఫ్) VC/OAVM సౌకర్యం ద్వారా AGM కి హాజరై, రిమోట్ ఇ-ఓటింగ్ ద్వారా తీర్మానాలపై ఓటు వేయని సభ్యులు మరియు అలా చేయడానికి నిషేధించబడని సభ్యులు, AGM సమయంలో VC/OAVM ద్వారా KFin రిమోట్ ఇ-ఓటింగ్ సిస్టమ్ ద్వారా రిమోట్ ఇ-ఓటింగ్ సిస్టమ్ ద్వారా ఓటు వేయడానికి అర్హులు.

జి) AGM కి ముందు రిమోట్ ఇ-ఓటింగ్ ద్వారా ఓటు వేసిన సభ్యుడు VC/OAVM ద్వారా కూడా AGM కి హాజరు కావచ్చు కానీ మళ్ళీ ఓటు వేసే హక్కు ఉండదు.

హెచ్) రిమోట్ ఇ-ఓటింగ్ విధానానికి సంబంధించిన ప్రశ్నలు లేదా ఫిర్యాదుల విషయంలో, వాటాదారులు https://evoting.kfintech.com యొక్క సహాయ విభాగంలో అందుబాటులో ఉన్న వాటాదారుల కోసం తరచుగా అడిగే ప్రశ్నలు (FAQs) మరియు వాటాదారుల కోసం రిమోట్ ఇ-ఓటింగ్ యూజర్ మాన్యువల్‌ను చూడవచ్చు లేదా గాయత్రి ప్రాజెక్ట్స్ లిమిటెడ్, బి1, 6-3-1090, టిఎస్ఆర్ టవర్స్, రాజ్‌భవన్ రోడ్, సోమాజిగూడ, హైదరాబాద్ 500 082, తెలంగాణ, ఇండియాలో శ్రీ శశాంక్ జైన్‌ను సంప్రదించవచ్చు లేదా cs@gayatri.co.in లేదా టెలి +91 40 2331 0330/4284/4296 కు ఇమెయిల్ పంపవచ్చు లేదా కంపెనీ RTA అనగా KFin టెక్నాలజీస్ లిమిటెడ్, కార్వీ సెలీనియం టవర్ బి, ప్లాట్ 31-32, గచ్చిబౌలి, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, నానక్‌రామ్‌గూడ, హైదరాబాద్-500032, తెలంగాణ, ఇమెయిల్: prasad.sanapathi@kfintech.com ఫోన్: 040-67161606 / 1602.

బోర్డు ఆదేశానుసారం
గాయత్రి ప్రాజెక్ట్స్ లిమిటెడ్
సం/- టి.వి.సందీప్ కుమార్ రెడ్డి
చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్
DIN 00005573

తేది: 24.11.2025
ప్రదేశం: హైదరాబాద్


# పాఠశాలకు ర్యాకులు బహుకరణ

**మిర్యాలగూడ, నవంబర్ 24(నినాదం):** నల్లగొండ జిల్లా మిర్యాలగూడ మండలం వెంకటాద్రిపాలెం గ్రామపంచాయతీ హామ్లెట్ దుర్గానగర్ ప్రాథమిక పాఠశాల లైబ్రరీ గదిలో విద్యార్థులు పుస్తకాలను భద్రపరచుకోవడానికి ర్యాకులు కావాలని పాఠశాల సిబ్బంది ఫాతిమా ఎన్విరాన్మెంట్ సొసైటీనీ కోరడంతో సొసైటీ అధ్యక్షులు పర్వేజ్ ఆధ్వర్యంలో దాతల ద్వారా విరాళాలు సేకరించి మూడు ర్యాకులను బహుకరించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో మునీర్ అహ్మద్ షరీఫ్, అశోక్ రెడ్డి, అకుమర్తి వెంకన్న, అంజి, రాజు, శేఖర్, శ్రీను, ప్రేమ్, జానీ, ఆశు తదితరులు పాల్గొన్నారు.


# చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

Chola — Enter a better life

కార్పొరేట్ ఆఫీస్: చోళ క్రెస్ట్, సూపర్ బి, సి54 & సి55, 4, తిరు వి క ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600 032, తమిళనాడు.

## డిమాండ్ నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ("ది యాక్ట్") మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 ('ది రూల్స్') నిబంధనల క్రింద

సదరు చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద జారీ చేసిన డిమాండ్ నోటీసు(లు)లోని రూల్ 3తో చదువబడు విధంగా చట్టంలోని సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ **చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్** (ది సెక్యూర్డ్ క్రెడిటార్) **అధీకృత అధికారి** అయిన దిగువ సంతకముదారు సదరు నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోగా సంబంధిత నోటీసులలో తెలిపిన మొత్తాన్ని తిరిగి చెల్లించవల్సిందిగా రుణగ్రహీతలను కోరియున్నారు. డిమాండ్ నోటీసులను స్వీకరించకుండా రుణగ్రహీతలు తప్పించుకుంటున్నారని క్రింది సంతకముదారు సహేతుకంగా విశ్వసిస్తున్నారు. అందువలన నిబంధనల ప్రకారం అతికించడం మరియు ప్రచురణ ద్వారా ఈ నోటీసు అందజేస్తున్నారు. డిమాండ్ నోటీసు(లు)ల సారాంశం దిగువ పేర్కొనబడినవి.

| క్ర. సం. | రుణగ్రహీత/లు & సహ-రుణగ్రహీత/లు ల పేరు మరియు చిరునామా | రుణ మొత్తం | డిమాండ్ నోటీస్ తేదీ & చెల్లించవల్సిన బకాయి మొత్తం | ఆస్తి/సెక్యూర్డ్ ఆస్తి వివరణ |
|---|---|---|---|---|
| 1. | రుణ ఖాతా నెం.(లు).: **LAP3SNG000065544** **1. శ్రీ/శ్రీమతి హేమంత్ కుమార్ శెట్టి 2. శ్రీ/శ్రీమతి శెట్టి అనిత 3. శెట్టి శివలీలా** **చిరునామా:** 8-64, మహేశ్వరం, థియేటర్ దగ్గర, రంగారెడ్డి, తెలంగాణ - 501359. **ఇంకా ఇక్కడ కూడా:** సర్వే నెం. 520 & 521 / ఇంటి నెం. 8-64, ప్లాట్ నెం. 1, మహేశ్వరం, మహేశ్వరం, మహేశ్వరం, రంగారెడ్డి 501359, తెలంగాణ రిజిస్ట్రేషన్ ఆఫీస్ దగ్గర, రంగారెడ్డి - 501359. | రూ. 35,00,000/- | 17.11.2025 & తేది: 17.11.2025 నాటికి రూ. 37,26,013/- (రూపాయలు ముప్పై ఏడు లక్షల ఇరవై ఆరు వేల పదమూడు మాత్రమే) | 1) రంగారెడ్డి జిల్లా, మహేశ్వరం మం॥, మహేశ్వరం గ్రా॥ మరియు గ్రామపంచాయతీ వద్ద సర్వే నెంలు. 520 మరియు 521 లలో 11 చ॥గ॥ల విస్తీర్ణములో ఉన్న ప్లాట్ నెంలు. 98 మరియు 99 భూమి యావదాస్తి. **సరిహద్దులు: ఉత్తరం:** 15-0" వెడల్పు రోడ్డు, **దక్షిణం:** ఇతరుల ప్లాటు, **తూర్పు:** ఉమా శంకర్ ప్లాటు, **పడమర:** 15' వెడల్పు రోడ్డు. డాక్యుమెంట్ నెం. 1870/1997, తేది: 21-07-1997, రంగారెడ్డి జిల్లా, మహేశ్వరం ఎస్.ఆర్.ఓ. కార్యాలయంలో రిజిస్టర్డ్ చేయబడింది. 2) రంగారెడ్డి జిల్లా, మహేశ్వరం గ్రా॥ మరియు మం॥ వద్ద సర్వే నెంలు. 520 మరియు 521 లలో 50 చ॥గ॥ల విస్తీర్ణములో ఉన్న ప్లాట్ నెం. 1 భూమి యావదాస్తి. **సరిహద్దులు: ఉత్తరం:** 15-0" వెడల్పు రోడ్డు, **దక్షిణం:** విజయలక్ష్మి థియేటర్ యొక్క ప్లాటు, **తూర్పు:** సిహెచ్. శివనీల యొక్క ప్లాటు, **పడమర:** సిహెచ్. శివనెక్కు యొక్క ప్లాటు, కొనుగోలుదారు ప్లాటు. డాక్యుమెంట్ నెం. 1278/1997, తేది: 21-05-1997, రంగారెడ్డి జిల్లా, మహేశ్వరం ఎస్.ఆర్.ఓ. కార్యాలయంలో రిజిస్టర్డ్ చేయబడింది. 3) రంగారెడ్డి జిల్లా, మహేశ్వరం గ్రా॥ మరియు మం॥ వద్ద సర్వే నెం. 520లో 205 చ॥గ॥ల విస్తీర్ణములో ఉన్న ప్లాట్ నెం. 1 భూమి యావదాస్తి. **సరిహద్దులు: ఉత్తరం:** 15-0" సబ్ రోడ్డు, **దక్షిణం:** ప్లాట్ నెం. 2, **తూర్పు:** 20'-0" వెడల్పు రోడ్డు, **పడమర:** పొరుగువారి ప్లాటు. డాక్యుమెంట్ నెం. 357/1997, తేది: 03-03-1997, రంగారెడ్డి జిల్లా, మహేశ్వరం ఎస్.ఆర్.ఓ. కార్యాలయంలో రిజిస్టర్డ్ చేయబడింది మరియు రెక్టిఫికేషన్ డీడ్ డాక్యుమెంట్ నెం. 12252/2014, తేది: 05-09-2014, ఎస్ఆర్ఓ ఎల్‌బి నగర్, రంగారెడ్డి ఈస్ట్. |
| 2. | రుణ ఖాతా నెం.(లు).: LAP1KHL000126436 **1. శ్రీ/శ్రీమతి జూలకంటి ప్రసాద్ 2. శ్రీ/శ్రీమతి జూలకంటి సునీత** **చిరునామా:** ఇంటి నెం. 12-60, సిపిఐ ఆఫీస్ రోడ్, సాయి బాబా గుడి వెనుక, మధిర, సాయి బాబా గుడి వెనుక, ఖమ్మం, తెలంగాణ-507203. **ఇంకా ఇక్కడ కూడా:** ఇంటి నెం. 12-60, సిపిఐ ఆఫీస్ రోడ్, మధిర, మధిర, ఖమ్మం, ఆర్ & బి ఆఫీస్ దగ్గర, ఎన్.ఎ, ఖమ్మం, తెలంగాణ- 507203. | రూ. 25,00,000/- | 17.11.2025 & తేది: 17.11.2025 నాటికి రూ. 25,88,621/- (రూపాయలు ఇరవై ఐదు లక్షల ఎనభై ఎనిమిది వేల ఆరు వందల ఇరవై ఒక్కటి మాత్రమే) | మధిర సబ్ రిజిస్ట్రర్, ఖమ్మం జిల్లా, మధిర, మధిర మున్సిపల్ కార్పొరేషన్, స్థలం పేరు, గ్రామం, నగరం, రిజిస్ట్రేషన్ ఉప జిల్లా మొదలైన వాటి సర్వే నెం./విస్తీర్ణము-సర్వే నెం., రెవెన్యూ రికార్డు ప్రకారం - సర్వే నెం. -, మొత్తం భూమి విస్తీర్ణము & భవనము విస్తీర్ణము లేదా ఆ భూమిపై నిర్మించవలసిన భవనము, 33.25 చ॥గ॥లు & 1084.00 చ॥అ॥ల ఇంటి నెం. 12-60 యావదాస్తి. **233.25 చ॥గ॥ల భూమి కొరకు సరిహద్దులు: ఉత్తరం:** రోడ్డు, **దక్షిణం:** పబ్బాటి సుబ్బారావ్ మరియు శ్రీనివాస రావు ల యొక్క ఇల్లులు, **తూర్పు:** యోగీశ్వర రావు యొక్క ఇల్లు, **పడమర:** కూరువెల్ల కృష్ణ యొక్క ఇల్లు. |
| 3. | రుణ ఖాతా నెం.(లు).: LAP3NIR000136762 **1. శ్రీ/శ్రీమతి దమ్మ అర్జున్ రెడ్డి 2. శ్రీ/శ్రీమతి దమ్మ ధరణి** **చిరునామా:** ఇంటి నెం. 3-40, వెంకటాపూర్, నిర్మల్, అంబేద్కర్ విగ్రహం దగ్గర, ఆదిలాబాద్, తెలంగాణ-504106. **ఇంకా ఇక్కడ కూడా:** ఇంటి నెం. 5-22/1/ఏ/1, సర్వే నెం. 485/ఎ1/1/2, వెంకటాపూర్ గ్రా॥, నిర్మల్ మం॥ మరియు జిల్లా, మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, బిసిపి దగ్గర, వెంకటాపూర్, నిర్మల్, నిర్మల్, తెలంగాణ-504106. | రూ. 25,00,000/- | 17.11.2025 & తేది: 17.11.2025 నాటికి రూ. 25,99,252/- (రూపాయలు ఇరవై ఐదు లక్షల తొంభై తొమ్మిది వేల రెండు వందల యాభై రెండు మాత్రమే) | నిర్మల్ మం॥ మరియు జిల్లా, వెంకటాపూర్ -నిర్మల్, స్థలం పేరు, గ్రామం, నగరం, రిజిస్ట్రేషన్ ఉప జిల్లా మొదలైన వాటి సర్వే నెం./ విస్తీర్ణము-ఆర్.సి.సి. ఇంటి నెం. 5-22/1/ఏ/1, సర్వే నెం. 485/^ఎ1/1/2, ఏరియా 1212.00 చ॥గ॥ల జి. ఎఫ్. ఆర్. సిసి ప్లింత్ ఏరియా 838.42 చ॥అ॥ల పై నిర్మించబడింది. రెవెన్యూ రికార్డు ప్రకారం - మొత్తం భూమి విస్తీర్ణం & భవనం ఏరియా లేదా దానిపై నిర్మించబడిన భవనం - ఆర్.సి.సి. ఇంటి నెం. 5-22/1/ఏ/1, సర్వే నెం. 485/^ఎ1/1/2, ఏరియా 1212.00 చ॥గ॥ల జి.ఎఫ్.ఆర్.సి.సి ప్లింత్ ఏరియా 838.42 చ॥అ॥లు. **1212.00 చ॥గ॥ల భూమి కొరకు సరిహద్దులు: ఉత్తరం:** అర్జున్ రెడ్డి యొక్క భూమి, **దక్షిణం:** సాదు మారుతి రెడ్డి యొక్క భూమి, **తూర్పు:** 30 అడుగుల వెడల్పు రోడ్డు, **పడమర:** అర్జున్ రెడ్డి యొక్క భూమి. |
| 4. | రుణ ఖాతా నెం.(లు).: LAP1IDD000131085 **1. శ్రీ/శ్రీమతి ముద్దె యాదగిరి 2. శ్రీ/శ్రీమతి ముద్దె పుష్ప** **చిరునామా:** ఇంటి నెం. 2-47, మందపల్లి, చిన్నకోడూర్, సిద్దిపేట మెదక్, తెలంగాణ 502267. **ఇంకా ఇక్కడ కూడా:** ఇంటి నెం. 2-47, సర్వే నెం. 254/ఎ, మెదక్, మందపల్లి గ్రా॥, సిద్దిపేట అర్బన్ మం॥, సిద్దిపేట జిల్లా, మందపల్లి గ్రా॥, సిద్దిపేట అర్బన్ మం॥, చౌరస్తా దగ్గర, సిద్దిపేట జిల్లా, తెలంగాణ రాష్ట్రం-502267. | రూ. 21,00,000/- | 17.11.2025 & తేది: 17.11.2025 నాటికి రూ. 22,39,821/- (రూపాయలు ఇరవై రెండు లక్షల ముప్పై తొమ్మిది వేల ఎనిమిది వందల ఇరవై ఒక్కటి మాత్రమే) | సిద్దిపేట అర్బన్, జిల్లా: సిద్దిపేట ఎస్ఆర్ఓ, మం॥: సిద్దిపేట అర్బన్, సిద్దిపేట అర్బన్, ఆర్.ఎం., మందపల్లి గ్రా॥-స్థలం పేరు, గ్రామం, నగరం, రిజిస్ట్రేషన్ ఉప జిల్లా మొదలైన వాటి సర్వే నెం./ విస్తీర్ణము-సర్వే నెం. 254/ఎ, ఇంటి నెం. 2-47, రెవెన్యూ రికార్డు ప్రకారం - సర్వే నెం. 254/ఎ, ఇంటి నెం. 2-47, మొత్తం భూమి విస్తీర్ణం-210.00 చ॥గ॥లు. **210.00 చ॥గ॥ల భూమి కొరకు సరిహద్దులు: ఉత్తరం:** పాన్యాల ఆగయ్య యొక్క ఇల్లు, **దక్షిణం:** బైరికారకయ్య యొక్క ఇల్లు, **తూర్పు:** ముడికె బాలయ్య యొక్క ఖాళీ స్థలం, **పడమర:** రోడ్డు. |
| 5. | రుణ ఖాతా నెం.(లు).: X0HLHBD00002737932 **1. శ్రీ/శ్రీమతి అందూరి అశోక్ గౌడ్ (అలియాస్) ఎ. అశోక్ గౌడ్ 2. శ్రీ/శ్రీమతి అందూరి లక్ష్మి (అలియాస్) ఎ లక్ష్మి** **చిరునామా:** ఇంటి నెం. 2-32, పటాన్‌చెరువు, భానూర్ గ్రా॥, సంగారెడ్డి జిల్లా, పటాన్‌చెరు, తెలంగాణ-502305. **ఇంకా ఇక్కడ కూడా:** సర్వే నెం. 217, భానూర్ గ్రా॥ మరియు పటాన్ చెరువు, సంగారెడ్డి జిల్లా, భానూర్ గ్రా॥, పెటాన్‌చెరు-502305. | రూ. 20,50,000/- | 17.11.2025 & తేది: 17.11.2025 నాటికి రూ. 21,63,821/- (రూపాయలు ఇరవై ఒక్కటి లక్షల అరవై మూడు వేల ఎనిమిది వందల ఇరవై ఒక్కటి మాత్రమే) | తెలంగాణ రాష్ట్రం, సంగారెడ్డి జిల్లా, పటాన్‌చెరు మం॥, భానూర్ గ్రా॥ మరియు గ్రామపంచాయతీ వద్ద సర్వే నెం. 217 లో 192 చ॥గ॥లు దానికి సమానమైన 160.53 చ॥మీ॥ల విస్తీర్ణములో ఉన్న ఖాళీ ప్లాట్ యావదాస్తి. **యూనిట్ సరిహద్దులు: ఉత్తరం:** రోడ్డు, **దక్షిణం:** సయ్యద్ రియాజుద్దీన్ కు చెందిన ఖాళీ ప్లాటు, **తూర్పు:** రోడ్డు, **పడమర:** పొరుగువారి ప్లాటు. |
| 6. | రుణ ఖాతా నెం.(లు).: HL05IDD000044804 **1. శ్రీ/శ్రీమతి రాములు ఎర్రాల 2. శ్రీ/శ్రీమతి అనిత ఎర్రాల** **చిరునామా:** ఇంటి నెం. 6-56, పెద్దూర్, కరీంనగర్, మెయిన్ రోడ్, కోనరావుపేట, తెలంగాణ-505301. **ఇంకా ఇక్కడ కూడా:** సర్వే నెం. 393/ఇంటి నెం. 6-56 దగ్గర, పెద్దూర్ గ్రా॥, సిరిసిల్ల పరిధి క్రింద, రాజన్న సిరిసిల్ల జిల్లా, ఆర్‌సిసి ఫ్రేమ్ స్ట్రక్చర్ పెద్దూర్ గ్రా॥, సిరిసిల్ల మం॥, రాజన్న సిరిసిల్ల జిల్లా, ప్రభుత్వ పాఠశాల దగ్గర, రాజన్న సిరిసిల్ల -505301. | రూ. 22,50,000/- | 17.11.2025 & తేది: 17.11.2025 నాటికి రూ. 24,03,774/- (రూపాయలు ఇరవై నాలుగు లక్షల మూడు వేల ఏడు వందల డెబ్బై నాలుగు మాత్రమే) | కరీంనగర్, జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయము, సిరిసిల్ల, మున్సిపల్ కౌన్సిల్ మరియు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ పరిధి మరియు తెలంగాణ రాష్ట్రం, రాజన్న సిరిసిల్ల జిల్లా, సిరిసిల్ల టౌన్, పెద్దూర్ వద్ద సర్వే నెం. 396వద్ద ఉన్న 349.24 చ॥గ॥ల ఏరియా విస్తీర్ణము (నిర్మాణంలో ఉన్న ఆర్.సి.సి. (గ్రౌండ్ ఫ్లోర్ ప్లింత్ ఏరియా: 1130.49 చ॥అ॥లు & ఆర్.సి.సి. మొదటి అంతస్తు ప్లింత్: 1130.49 చ॥అ॥లు), నిర్మాణంలో ఉన్న ఇంటి ఆస్తి (జి+1) మరియు డోర్ నెంబర్ కేటాయించలేదు. **సరిహద్దులు: తూర్పు:** రోడ్డు, **పడమర:** మోటం గంగారం యొక్క ఖాళీ స్థలం, **ఉత్తరం:** మోటం గంగారం యొక్క ఖాళీ స్థలం, **దక్షిణం:** కొండపెల్లి లింగం యొక్క ఖాళీ స్థలం. పార్టీ ద్వారా లోటు స్టాంపుల సుంకం కింద రూ. 12,400/- మరియు రిజిస్ట్రేషన్ రుసుము కింద రూ. 2,500/-, యూజర్ ఛార్జీలు కింద రూ. 500/- & హరిత నిధి కింద రూ. 50/-, మొత్తం రూ. 15,450/- చెల్లించబడ్డాయి, ఆన్‌లైన్ చలాన్ నెం. 753బిజిఎస్100822 చూడండి, తేది: 10-08-2022. |
| 7. | రుణ ఖాతా నెం.(లు).: HL21DCH000120208 **1. శ్రీ/శ్రీమతి ఐక్కన్నగారి రవీందర్ రెడ్డి (అలియాస్) ఐక్కన్నగారి రెడ్డి 2. శ్రీ/శ్రీమతి ఐక్కన్నగారి అనురాధ** **చిరునామా:** వరుణ్ హాస్పిటల్, వినోద కన్వెన్షన్ హాల్ ప్రక్కన, మంచాల్ రెడ్డి, భరత్ గార్డెన్, ఇబ్రహీంపట్నం, భరత్ గార్డెన్ దగ్గర, కె.వి. రంగారెడ్డి, తెలంగాణ-501506. **ఇంకా ఇక్కడ కూడా:** ఫ్లాట్ నెం. 504, 5వ అంతస్తు, ప్లాట్ నెం. 279, 280, 289, 290, సర్వే నెంలు. 370/పి, 372/పి, 403/పి, 405/పి, 406/పి మరియు 407/పి, కె. వి. రంగారెడ్డి, ఖల్సా, ఇబ్రహీంపట్నం గ్రా॥ మరియు మం॥, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ, బాలాజీ ఎన్క్లేవ్, ఇబ్రహీంపట్నం, ఇబ్రహీంపట్నం, రంగారెడ్డి. | రూ. 38,00,000/- | 17.11.2025 & తేది: 17.11.2025 నాటికి రూ. 39,38,245/- (రూపాయలు ముప్పై తొమ్మిది లక్షల ముప్పై ఎనిమిది వేల రెండు వందల నలభై ఐదు మాత్రమే) | ఎస్ఆర్ఓ ఇబ్రహీంపట్నం, రంగారెడ్డి జిల్లా, ఇబ్రహీంపట్నం మం॥, ఖల్సా ఇబ్రహీంపట్నం గ్రా॥ - స్థలం పేరు, గ్రామం, నగరం, రిజిస్ట్రేషన్ ఉప జిల్లా మొదలైన వాటి సర్వే నెం./ విస్తీర్ణము- సర్వే నెం. 370/పి, 372/పి,403/పి, 405/పి, 406/పి మరియు 407/పి, రెవెన్యూ రికార్డ్ ప్రకారం: 370/పి, 372/పి, 403/పి, 405/పి, 406/పి మరియు 407/పి, మొత్తం భూమి విస్తీర్ణం & భవనము ఏరియా లేదా ఆ భూమిపై నిర్మించబడిన భవనం:1105 చ॥అ॥లు. సర్వే నెంలు. 370/పి, 372/పి, 403/పి, 405/పి, 406/పి మరియు 407/పి లలోని ఫ్లాట్ నెం. 504 కొరకు సరిహద్దులు: భూమి యొక్క విస్తీర్ణము 40 చ॥గ॥లు 1105 చ॥అ॥ల విస్తీర్ణము: **ఉత్తరం:** స్టెయిర్‌కేస్, **దక్షిణం:** కారిడార్, **తూర్పు:** ఖాళీ ప్రదేశం, **పడమర:** ఫ్లాట్ నెం. 501. **మొత్తం భూమి సరిహద్దులు: ఉత్తరం:** ప్లాట్ నెం. 281 & 288, **దక్షిణం:** ప్లాట్ నెంలు. 278 & 291, **తూర్పు:** 30' వెడల్పు రోడ్డు, **పడమర:** 30' అడుగుల రోడ్డు. |
| 8. | రుణ ఖాతా నెం.(లు).: HL24KHL000162825 **1. శ్రీ/శ్రీమతి షేక్ ఆసిఫ్ 2. శ్రీ/శ్రీమతి షేక్ ఖద్రున్** **చిరునామా:** ఇంటి నెం. 6-1-7/5, చెరువు బజార్, మమతా రోడ్, ఖమ్మం, పార్క్ దగ్గర, ఖమ్మం, తెలంగాణ-507001. **ఇంకా ఇక్కడ కూడా:** ఇంటి నెం. 5-6-170/10/6/ఎ/1, ప్లాట్ నెం. 8 భాగములోని తూర్పు భాగము, పాకబండబజార్, పర్వేన్ రేసిల్ ఇండిపెండెంట్ హౌస్, ఖమ్మం, ఖమ్మం, ఖమ్మం, తెలంగాణ- 507003. | రూ. 28,50,000/- | 17.11.2025 & తేది: 17.11.2025 నాటికి రూ. 29,61,873/- (రూపాయలు ఇరవై తొమ్మిది లక్షల అరవై ఒక్క వేల ఎనిమిది వందల డెబ్బై మూడు మాత్రమే) | ఖమ్మం జిల్లా, ఖమ్మం అర్బన్ మం॥, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, సర్వే నెం. 34/బి, ప్లాట్ నెం. 8 భాగము, ఇంటి నెం. 5-6-170/10/6/ఎ/1, స్థలం పేరు, గ్రామం, నగరం, రిజిస్ట్రేషన్ ఉప జిల్లా మొదలైన వాటి సర్వే నెం./విస్తీర్ణము: 34/బి, పాకబండ రెవెన్యూ, మొత్తం భూమి విస్తీర్ణం & భవనము ఏరియా లేదా ఆ భూమిపై నిర్మించబడిన భవనం: 134.59 చ॥గ॥లు & బిల్టప్ ఏరియా ఆర్‌సిసి గృహము (గ్రౌండ్ ఫ్లోర్: 724.00 చ॥అ॥లు (టాయిలెట్లతో కలుపుకొని). **134.59 చ॥గ॥ల భూమి కొరకు సరిహద్దులు: ఉత్తరం:** 30 అడుగుల వెడల్పు రోడ్డు, **దక్షిణం:** ప్లాట్ నెం. 7, **తూర్పు:** అమ్మకందారు ప్లాట్ నెం. 8 భాగము, **పడమర:** ప్లాట్ నెం. 8 భాగము. |
| 9. | రుణ ఖాతా నెం.(లు).: **HL31BDN000157411 & HL25BNW000110917** **1. శ్రీ/శ్రీమతి కొటారి నాగరాజు 2. శ్రీ/శ్రీమతి కొటారి పద్మ** **చిరునామా:** ఇంటి నెం. 5-34, హన్మాజిపేట గ్రా॥, బాన్సువాడ మం॥, కామారెడ్డి, హనుమాన్ దేవాలయం దగ్గర, నిజామాబాద్, తెలంగాణ- 503187. ఇంకా ఇక్కడ కూడా: ఇంటి నెం. 5-34 మరియు 5-35, హన్మాజిపేట, బాన్సువాడ, హన్మాజిపేట, బాన్సువాడ, కామారెడ్డి, తెలంగాణ-503187. | రూ. 27,00,000/- | 17.11.2025 & తేది: 17.11.2025 నాటికి రూ. 26,94,627/- (రూపాయలు ఇరవై ఆరు లక్షల తొంభై నాలుగు వేల ఆరు వందల ఇరవై ఏడు మాత్రమే) | హన్మాజిపేట జి.పి పరిధి, కామారెడ్డి జిల్లా, బాన్సువాడ మం॥, హన్మాజిపేట గ్రా॥ వద్ద మొత్తం ఏరియా 1359.12 చ॥అ॥లు లేదా 151.01 చ॥గ॥లు లేదా 126.26 చ॥మీ॥లు మరియు తూర్పు వైపు: 32.9 అడుగులు, పడమర వైపు: 32.9 అడుగులు మరియు ఉత్తరం వైపు: 41.6 అడుగులు, దక్షిణం వైపు: 41.6 అడుగులు, కూల్చివేసిన ఇంటి నెం. 5-34 యొక్క ఖాళీ స్థలం యావదాస్తి. **151.01 చ॥గ॥ల కొరకు సరిహద్దులు: తూర్పు:** కొటారి పద్మ ఖాళీ స్థలం, **దక్షిణం:** కె. సామేందర్ ఖాళీ స్థలం, **పడమర:** ఇ. గంగారం ఇల్లు, **ఉత్తరం:** ఇ. గంగారం ఇల్లు. **(2)** టి.ఎస్., హన్మాజిపేట జి.పి పరిధి, కామారెడ్డి జిల్లా, బాన్సువాడ మం॥, హన్మాజిపేట గ్రా॥ వద్ద మొత్తం ఏరియా 912.0 చ॥అ॥లు లేదా 101.34 చ॥గ॥లు లేదా 84.73 చ॥మీ॥లు, కూల్చివేసిన ఇంటి నెం. 5-35 యొక్క ఖాళీ స్థలం యావదాస్తి. **101.34 చ॥గ॥ల కొరకు సరిహద్దులు: తూర్పు:** జిపి రోడ్డు, **దక్షిణం:** జిపి రోడ్డు & కె. సామేందర్ ఖాళీ స్థలం, **పడమర:** కొటారి పద్మ ఇల్లు, **ఉత్తరం:** ఇ. గంగారం ఇల్లు. తనఖాదారుడు ఇప్పటికే టైటిల్ డీడ్ డిపాజిట్ యొక్క రిజిస్టర్డ్ డీడ్ ఆఫ్ ది మెమోరాండం ద్వారా డాక్యుమెంట్ నెం. 63/2024 తేది 06/01/2024 ద్వారా రూ. 17,00,000/- (రూపాయలు పదిహేడు లక్షలు మాత్రమే) బ్యాంకు రుణం పొందాడని, ఎస్.ఆర్.ఓ. బాన్సువాడ వద్ద, ఇప్పుడు అదనంగా రూ. 10,00,000/- (రూపాయలు పది లక్షల మాత్రమే) తీసుకుంటున్నాడని. |
| 10. | రుణ ఖాతా నెం.(లు).: **HL31MOO000185957 & HL25MOO000092580** **1. శ్రీ/శ్రీమతి ఎం శివ రాం రెడ్డి (అలియాస్) ఎం రాం రెడ్డి 2. శ్రీ/శ్రీమతి అవంగపురం రజిత** **చిరునామా:** ఇంటి నెం. 1-95, ఇప్పాలపల్లి, తిమ్మాజిపేట, మహబూబ్‌నగర్, గ్రామ పంచాయతీ దగ్గర, మహబూబ్‌నగర్, తెలంగాణ-509406. **ఇంకా ఇక్కడ కూడా:** ఇంటి నెం. 1-95, ఇప్పాలపల్లి, ఇప్పాలపల్లి గ్రా॥ మరియు జిపి, తిమ్మాజిపేట మం॥, నాగర్‌కర్నూల్ జిల్లా, హనుమాన్ దేవాలయం దగ్గర, మహబూబ్‌నగర్, తెలంగాణ-509406. | రూ. 21,27,308/- | 17.11.2025 & తేది: 17.11.2025 నాటికి రూ. 22,13,346/- (రూపాయలు ఇరవై రెండు లక్షల పదమూడు వేల మూడు వందల నలభై ఆరు మాత్రమే) | తెలంగాణ, కర్నూలు జిల్లా, తిమ్మాజిపేట మం॥ నగర్, ఇప్పాలపల్లి గ్రా॥ వద్ద 266.00 చ॥గ॥ల విస్తీర్ణము, 1332.00 చ॥అ॥ల ఆర్‌సిసి ప్లింత్ ఏరియాతో ఇంటి నెం. 1-95, అసెస్మెంట్ నెం. 95 ఆస్తి యావదాస్తి. **సరిహద్దులు: తూర్పు:** సిసి రోడ్డు, **పడమర:** చిట్టెపు జంగి రెడ్డి ఇల్లు, **ఉత్తరం:** మేరెడ్డి బాల్ రెడ్డి ఇల్లు, **దక్షిణం:** గ్రామ పంచాయతీ సిసి రోడ్డు. |
| 11. | రుణ ఖాతా నెం.(లు).: HL02NIZ000053683 & HL31NIZ000128328 **1. శ్రీ/శ్రీమతి సయ్యద్ సాజిద్ (అలియాస్) సాజిద్ సయ్యద్ 2. శ్రీ/శ్రీమతి ఫిర్దోజ్ బేగం** **చిరునామా:** సర్వే నెం. 401/26, 401/27, ఆర్మూర్, సర్వే నెం. 401/26, 401/27, జిరాయత్‌నగర్, ఆర్మూర్, మసీదు దగ్గర, నిజామాబాద్, తెలంగాణ - 503224. **ఇంకా ఇక్కడ కూడా:** సర్వే నెం. 401/26 మరియు 401/27, ప్లాట్ నెం. 40 భాగము, ప్లాట్ నెం. 41 భాగము, వైడ్ ఎల్పి నెం. 13/2001, సిఎస్ నెం. 2447/2000/హెచ్1, ఇంటి నెం. 1-540/7 దగ్గర, జిరాయత్ నగర్, బాబా మసీదు దగ్గర, ఆర్మూర్ ప్రాపర్, ఆర్మూర్, ఆర్మూర్, నిజామాబాద్, తెలంగాణ - 503224. | రూ. 26,30,000/- | 17.11.2025 & తేది: 17.11.2025 నాటికి రూ. 27,02,302/- (రూపాయలు ఇరవై ఏడు లక్షల రెండు వేల మూడు వందల రెండు మాత్రమే) | రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా ఆర్మూర్ మరియు రిజిస్ట్రేషన్ జిల్లా: నిజామాబాద్, జిల్లా మరియు జిల్లా పరిషత్ నిజామాబాద్, మండల పరిషత్ ఆర్మూర్, జిల్లా పరిషత్ ఆర్మూర్, ఆర్మూర్ ప్రాపర్ మరియు మం॥ వద్ద ఇంటి నెం. 1-5-40/7 దగ్గర, ఎల్.పి. నెం. 13/2001, సి.నెం. 2447 /2000/హెచ్1, సర్వే నెంలు. 401/26 మరియు 401/27 లలో మొత్తం స్థలం ఏరియా 25-0"× 51-0" = 1275.00 చ॥అ॥లు లేదా 141.66 చ॥గ॥లు లేదా 118.45 చ॥మీ॥ల విస్తీర్ణము కలిగిన లేఅవుట్ ప్లాట్ నెం. 41 (భాగము) మరియు ప్లాట్ నెం. 40 (భాగము) లో ఆర్‌సిసి రూఫ్ గ్రౌండ్ ఫ్లోర్ బిల్టప్ ఏరియా: 668.43 చ॥అ॥లు మరియు ఆర్‌సిసి రూఫ్ మొదటి అంతస్తు బిల్టప్ ఏరియా:668.43 చ॥గ॥లు కలిగి కొత్త నిర్మించబడిన ఆర్‌సిసి రూఫ్ (గ్రౌండ్ మరియు మొదటి అంతస్తు) నివాస భవనము మున్సిపల్ డోర్ నెం. (ఇంకా కేటాయించలేదు) యావదాస్తి. **సరిహద్దులు: ఉత్తరం:** ప్లాట్ నెం. 42, **దక్షిణం:** 33'-0" వెడల్పు రోడ్డు, **తూర్పు:** ప్లాట్ నెం. 40 (భాగము), **పడమర:** ప్లాట్ నెం. 41 (భాగము). |

డిమాండ్ నోటీసులను పాటించవలసిందిగా మరియు చెల్లింపు వసూలయ్యే తేదీ వరకు వర్తించు వడ్డీ అదనపు వడ్డీ, బౌన్స్ ఛార్జీలు, వ్యయం మరియు ఖర్చులతో పాటు అందులో మరియు ఇకమీదట పేర్కొన్న డిమాండ్ మొత్తాన్ని ఈ ప్రకటన ప్రచురణ తేదీ నుండి **60 రోజులలోగా** చెల్లించవల్సిందిగా రుణగ్రహీత(ల)కు ఇందుమూలంగా తెలియజేయడమైనది. **చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్** సెక్యూర్డ్ క్రెడిటార్ అని మరియు రుణగ్రహీత(లు) వినియోగించుకున్న రుణ సదుపాయం రుణగ్రహీత(ల)చే తనఖా పెట్టబడిన సెక్యూర్డ్ ఆస్తి(లు) అయినటువంటి వారి స్థిరాస్తి/ఆస్తులపై పొందిన సెక్యూర్డ్ రుణమని రుణగ్రహీత(లు) గమనించవలెను. రుణగ్రహీత(లు) నిర్దిష్ట కాలవ్యవధిలోగా పూర్తిగా రుణ బాధ్యతలు చెల్లించడంలో విఫలమైతే సదరు చట్టం క్రింద మరియు అందులోని నిబంధనల క్రింద అమ్మకం లేదా లభించే ఏదేని ఇతర పరిష్కారం కోరడం ద్వారా దానిని పరిమిత బదిలీ కాకుండా దానితో పాటు సెక్యూర్డ్ ఆస్తి(ల)ను స్వాధీనం చేసుకొనుటకు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అన్ని హక్కులను వినియోగించుకొనుటకు సెక్యూర్డ్ క్రెడిటార్ హక్కు కలిగియుంటారు. అమ్మకం లేదా బదిలీకి గల హక్కులను వినియోగించుకునే ముందు సెక్యూర్డ్ ఆస్తి(ల) **అటాచ్ చేయుటకు మరియు లేదా సీలు చేయుటకు** కూడా సెక్యూర్డ్ క్రెడిటార్ సాధికారత కలిగియున్నారు. సెక్యూర్డ్ ఆస్తి(ల) అమ్మకం తరువాత సెక్యూర్డ్ క్రెడిటార్‌కు చెల్లించవలసిన బకాయిలను కవర్ చేయుటకు తనఖా పెట్టిన ఆస్తుల విలువ తగినంతగా లేనట్లయితే మిగిలిన బకాయిలను రాబట్టుకొనేందుకు విడి చట్టపరమైన ప్రొసీడింగ్స్ చేపట్టే హక్కు కూడా సెక్యూర్డ్ క్రెడిటార్ కలిగి ఉన్నారు. ఏదేని చట్టం క్రింద సెక్యూర్డ్ క్రెడిటార్‌కు లభించే అన్ని ఇతర పరిష్కారాలకు ఈ పరిష్కారం అదనంగా మరియు స్వతంత్రంగా ఉంటుంది.

సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనేందుకు తమకు లభించే సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13(8)ని గమనించవలసిందిగా రుణగ్రహీతను కోరడమైనది మరియు చట్టంలోని తరుపరి సెక్షన్ 13(13) క్రింద సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టిన ఆస్తులను వారి యొక్క ముందస్తు వ్రాత పూర్వక సమ్మతి లేకుండా ఏవేని ఆస్తుల అమ్మకం, లీజు లేదా ఇతరత్ర (సాధారణ కార్యకలాపాలు మినహా) బదిలీ చేయుట లేదా సెక్యూర్డ్ ఆస్తి(ల)ను అమ్మకం లేదా వ్యవహరించుట నుండి రుణగ్రహీత(లు) నిరోధించబడినారు/నిషేధించబడినారు మరియు పైన తెలిపిన వాటిని పాటించకపోతే అది సదరు చట్టంలోని సెక్షన్ 29 క్రింద శిక్షార్హమైన నేరమవుతుంది. డిమాండ్ నోటీసు కాపీ దిగువ సంతకముదారు వద్ద లభిస్తుంది మరియు రుణగ్రహీత(లు) వారు కోరుకుంటే దానిని దిగువ సంతకముదారు నుండి ఏ పని రోజునైన సాధారణ కార్యాలయ పనివేళలో పొందవచ్చును.

ప్రదేశం: రంగారెడ్డి/ఖమ్మం/నిర్మల్/సిద్దిపేట/సంగారెడ్డి/సిరిసిల్ల/కామారెడ్డి/కర్నూల్/ఆర్మూర్, తెలంగాణ — సం/- అధీకృత అధికారి
తేది: 17.11.2025 — చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ తరపున




## సంక్షేమ పథకాలకు ఆకర్షితులై 100 కుటుంబాలు కాంగ్రెస్‌లో చేరిక

**గుండాల, నవంబర్ 24 (నినాదం):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గం గుండాల మండలంలో కాంగ్రెస్ పార్టీ అవలంబిస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పలు పార్టీలకు చెందిన 100 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలోకి భారీ చేరికల కార్యక్రమంలో పాల్గొన్న పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఈ సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి పనులను చూసి ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరుతున్నారని తెలిపారు. గుండాల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వంకుడోత్ బీకోజీ ఆధ్వర్యంలో పలు కుటుంబాలు మరియు మాజీ ఉప సర్పంచ్ దారవత్ ఆల్య, బానోత్ నరేందర్, నూనావత్ నరసింహ, దారవత్ మోహన్, జాటోత్ రవి, సువర్ణపాక కిషన్, తిర్రి సుగుణ, జాటోత్ గణేష్, ముద్ధంగుల వెంకన్న, వంకుడోత్ రాంచంద్రు ఇలా మొత్తం గా 100 కుటుంబాలు. పెద్దఎత్తున నాయకులకు కార్యకర్తలకు కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించిన ఎమ్మెల్యే పాయం ఈ కార్యక్రమంలో ఊకె బుచ్చయ్య, దార అశోక్, పొంబోయిన ముత్తయ్య, చాట్ల పద్మ, వాజిద్, రాజేష్, చంద్రశేఖర్, రవి, రాజేష్, శంకర్, గణేష్, బొబ్బిలి పవన్ కళ్యాణ్,మండల ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## నేలకొండపల్లిలో ఇందిర మహిళా శక్తి చీరల పంపిణీ

**పాలేరు నవంబర్ 24 (నినాదం):** సోమవారం,నేలకొండపల్లి గ్రామ పంచాయతీ నందు, ఇందిర మహిళ శక్తి పేరుగా, మహిళలకు ఉచిత చీరల పంపిణీ,నీ కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టటం జరిగింది,ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా, తెలంగాణ రాష్ట్ర,రెవెన్యూ,గృహ నిర్మాణ,సమాచార శాఖ మంత్రివర్యులు,పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ ఆఫీస్ ఇంచార్జి, తుంబూరి దయాకర్ రెడ్డి డ్రోక్రా మహిళలకు ఉచిత చీరల పంపిణీ కార్యక్రమం చేయుట జరిగింది, ఈ కార్యక్రమానికి నేలకొండపల్లి గ్రామ మరియు,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, మరియు ఇందిరమ్మ గ్రామ కమిటీ సభ్యులు మామిడి సుభద్ర మాజీ సర్పంచ్ రాయపూడి నవీను గుండా బ్రహ్మం వంగవీటి నాగేశ్వరావు డ్వాక్రా మహిళ సభ్యులు,అధిక సంఖ్యలో పాల్గొని, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.



## చట్ట ప్రకారం ఫిర్యాదులను పరిష్కరించాలి

### పోలీస్ కమిషనర్ సాయిచైతన్య

### పోలీస్ ప్రజావాణికి 32 ఫిర్యాదులు

**నిజామాబాద్ ప్రతినిధి, నవంబర్ 24 (నినాదం):** పోలీస్ ప్రజావాణికి వచ్చిన ఫిర్యాదులను చట్టప్రకారం పరిష్కరించాలని పోలీస్ కమిషనర్ సాయిచైతన్య అధికారులను ఆదేశించారు. నిజామాబాద్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారుల నుంచి 32అర్జీలను స్వీకరించారు. ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవలను వినియోగించుకోవాలని తెలిపారు. వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకునేలా, పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని తెలియజేశారు. ప్రజా సమస్యలపై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తూ ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కరిస్తున్నామన్నారు.




## కాంగ్రెస్, బిఆర్ఎస్ తెలంగాణకు తీవ్ర ద్రోహం చేశాయి

### తెలంగాణ రాష్ట్ర రాష్ట్రీయ లోక దళ్ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ కపిలవాయి దిలీప్ కుమార్

**నిజామాబాద్ ప్రతినిధి, నవంబర్ 24 (నినాదం):** కాంగ్రెస్, బిఆర్ఎస్ రెండు పార్టీలు తెలంగాణకు తీవ్రమైన ద్రోహం చేశాయని తెలంగాణ రాష్ట్ర రాష్ట్రీయ లోక్ దళ్ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ కపిలవాయి దిలీప్ కుమార్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్య వైద్యం ఉపాధి వంటి కీలక వ్యవస్థలు రెండు పార్టీల వల్ల పూర్తిగా దెబ్బతిన్నాయని, ఇప్పటికీ కనీసం రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేయాలని అన్నారు. 28 లక్షల వృత్తి నైపుణ్య శిక్షణలు పూర్తి చేయాలని ఇందుకు ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మండిపడ్డారు. ఎస్సీ ఎస్టీ బీసీ వర్గాల ఐక్యతతోనే బహుజనులకు రాజకీయ అధికారం వస్తుందని, రాష్ట్రీయ లోక్ దళ్ యువతను రాజకీయాల్లోకి రాబోయేలా ప్రోత్సహిస్తుందని తెలిపారు. రాబోయే రోజుల్లో ఈ వర్గాలకు అధిక శాతం సీట్లు కేటాయించి అవినీతి రహిత సమాజ నిర్మాణానికి తమ పార్టీ కట్టుబడి ఉంటుందని పేర్కొన్నారు. రిటైర్డ్ ఉద్యోగులకు చెందవలసిన లాభాలను ప్రభుత్వం దారి మళ్ళించడాన్ని తీవ్రమైన అన్యాయంగా అభివర్ణిస్తూ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అప్పు కూడా పొందలేని దశకు చేరడం రేవంత్ రెడ్డి అసమర్థ పరిపాలన కారణమే అని విమర్శించారు. బీసీలకు 42 శాతం చట్టబద్ధ రిజర్వేషన్ అమలు చేసిన తర్వాత స్థానిక సంస్థల ఎన్నికలు జరపాలన్నది ఆర్ ఎల్ డి డిమాండ్ అని తెలిపారు. ఎన్నికల సమయంలో రైతులకు కాంగ్రెస్ ఇచ్చిన హామీలన్నీ విస్మరించిందని ప్రస్తుతం రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బుస్సాపూర్ శంకర్, బిజెపి నాయకులు గౌరప్ప, యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి మడకం ప్రసాద్, దొర రిషబ్, నరసింహారావు, బుల్లెట్ వెంకన్న, కళాబృందం, రాష్ట్ర టీఆర్ఎల్ డి నాయకులు, జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రిజర్వేషన్లు మార్చకపోతే పోరాటం తప్పదు

### బీసీ రిజర్వేషన్‌పై నిరసనగా కలెక్టర్‌కు వినతి పత్రం ఇచ్చిన బీసీ సంఘ నాయకులు



**ఖమ్మం, నవంబర్ 24(నినాదం):** సుప్రీంకోర్టు ఇచ్చిన పిలుపు మేరకు గ్రామ పంచాయతీల రిజర్వేషన్లను మారుస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం బీసీల వర్గాలని అనగదొక్కే విధంగా ఉందని బీసీ నాయకులు మండిపడుతున్నారు. ఖమ్మం నియోజకవర్గ పరిధిలోని రఘునాధపాలెం మండలంలో 37 గ్రామపంచాయతీలో బీసీ వర్గానికి ఏ ఒక్క పంచాయతీని రిజర్వ్ చేయకుండా ఏకపక్షంగా ఎస్సీ ఎస్టీ స్థానాలు పోను మిగిలినవన్నీ జనరల్ స్థానాలుగా ప్రకటించడంని నిరసిస్తూ సోమవారం జిల్లా కలెక్టర్ కు మండల బీసీ సంఘ నాయకులు వినుత పత్రం అందించారు. ఈ సందర్భంగా జిల్లా బీసీ సంఘం నాయకుడు, మండల సర్పంచ్ ల సంఘం అధ్యక్షుడు మాదంశెట్టి హరిప్రసాద్ మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వ్ చేస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం, నేడు బీసీలను రాజకీయంగా అణగదొక్కే విధంగా ఉన్నాయని మండిపడ్డారు. ప్రభుత్వం ప్రకటించిన రిజర్వేషన్లు మార్చకపోతే బీసీ కుల సంఘాలు కలిసి పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల బీసీ నాయకులు తొలుపునూరి.దానయ్య , యసా.రామారావు, చెరుకూరి.బిక్షమయ్య, ,SK.కుందే సాహెబ్ , తోట.వెంకటేశ్వర మండల ఉపాధ్యక్షులు బి ఆర్ ఎస్ , కూరాకుల సత్యం బిసి నాయకులు, సచ్చు. స్రవంత్ కన్న జనసేన మండల నాయకులు, పొన్నం. శేషగిరి శివాయిగూడెం యువ నాయకులు, మలిశెట్టి నవీన్, కోయచలక కాపు యూత్ నాయకులు,రామారావు ,మరికొంత మంది మండల బీసీ నాయకులు పాల్గొన్నారు.

## ఎన్నికలపై ప్రజలకు అవగాహన ఉండాలి

### రఘునాధపాలెం మండల సీఐ ఉస్మాన్ షరీఫ్



**ఖమ్మం, నవంబర్ 24(నినాదం):** రానున్న స్థానిక సంస్థల ఎన్నికలు ప్రశాంతంగా, ఎటువంటి ఘర్షణలకు తావు లేకుండా గ్రామస్తులు పూర్తి సహాయ సహకారాలు అందించాలని రఘునాధపాలెం ఇన్స్పెక్టర్ ఉస్మాన్ షరీఫ్ విజ్ఞప్తి చేశారు. సోమవారం పోలీస్ కమిషనర్ సునీల్ ఆదేశాల మేరకు రానున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి ఘర్షణలు తలెత్తకుండా ముందస్తు చర్యల్లో భాగంగా పువ్వాడ ఉదయ నగర్ గ్రామ ప్రజలతో మమేకమై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ.. ప్రజలు ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకునే విధంగా పోలీస్ శాఖ అండగా ఉంటుందని, ప్రజా రక్షణ, భద్రత పోలీసుల లక్ష్యమని అన్నారు. ఎన్నికల్లో ప్రజలు ఎలాంటి భయభ్రాంతులకు, ప్రలోభాలకు గురికాకుండా తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవడంలో పోలీసు శాఖ ఎల్లవేళలా అండగా ఉ ంటుందని తెలిపారు. గ్రామాలలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవటం జరుగుతుందని హెచ్చరించారు.



## కల్లూరు ఏసీపీగా బాధ్యతలు స్వీకరించిన వసుంధర యాదవ్

**ఖమ్మం ప్రతినిధి,నవంబర్ 24 (నినాదం):** కల్లూరు అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్‌గా కొత్తగా బాధ్యతలు స్వీకరించిన వసుంధర యాదవ్ సోమవారం ఖమ్మం కలెక్టరేట్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టిని మర్యాద పూర్వకంగా కలిసి పూలమొక్కను అందజేశారు.



## యథేచ్ఛగా మొరం తవ్వకాలు

### ఎమ్మార్వోకు సీపీఎం నగర కమిటీ ఫిర్యాదు

**నిజామాబాద్ ప్రతినిధి, నవంబర్ 24 (నినాదం):** నాగారం రాజీవ్ గృహకల్ప అపార్ట్ మెంట్స్ వెనక ఆదివారం రాత్రి నుంచి మొరం తవ్వకాలు జరుగుతున్నాయని సీపీఎం నగర కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మార్వోకు సోమవారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా సీపీఎం నగర కమిటీ కార్యదర్శి సుజాత మాట్లాడుతూ.. దీనివల్ల అక్కడ స్థానికంగా ఉన్న ప్రజలు భయ భ్రాంతులకు గురవుతున్నారన్నారు. గతంలో ఈ మొరం తవ్వకాల కారణంగా ఆ ప్రాంతానికి సంబంధించిన ముగ్గురు పిల్లల ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. అప్పుడు ప్రాణాలు కోల్పోయిన పిల్లల తల్లిదండ్రులకు అండగా సిపిఎం నిలిచి అక్కడ తవ్విన గుంటను మూసివేసే అంతవరకు ఎమ్మార్వో ఆఫీస్ వద్ద ధర్నా చేసి ఆ తవ్విన గుంతని మూసివేసే అంతవరకు సిపిఎం నిరసనలు ఆందోళనను చేసిందన్నారు. ఆ తర్వాత మళ్లీ ఇప్పుడు మొరం కారణంగా మళ్ళీ ఎంతమంది ప్రాణ నష్టం జరుగుతుందో తెలియదని ఎమ్మార్వో ప్రత్యేకమైన దృష్టి పెట్టి మొరం తవ్వకాలు ఆపే విధంగా ప్రయత్నం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నగర కార్యవర్గ సభ్యులు నల్వాల నరసయ్య, అడివాలా అనిత, పార్టీ సభ్యులు ఎస్కే శంషు పాల్గొన్నారు.

## మల్టీ లెవెల్ మార్కెటింగ్ పేరుతో మోసం

### ఇద్దరు నిందితుల అరెస్ట్

### వివరాలు వెల్లడించిన పోలీస్ కమిషనర్ సాయిచైతన్య




**నిజామాబాద్ ప్రతినిధి, నవంబర్ 24 (నినాదం):** ఎల్ జీ (లక్కీ జనరల్స్) ఇండియా జాబ్ మల్టీ లెవెల్ మార్కెటింగ్ పేరుతో మోసం చేసిన ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసినట్లు పోలీస్ కమిషనర్ సాయి చైతన్య తెలిపారు. సోమవారం నగరంలోని పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీపీ మాట్లాడుతూ ఎల్ జీపీ కంపెనీలో 150 మంది పెట్టుబడి పెట్టారని వాటి విలువ దాదాపు 75 లక్షలు ఉంటుందని, మోసపూరిత యాప్ నందు ప్రజలు ఆకర్షితులు కాకూడదని పోలీస్ కమిషనర్ వెల్లడించారు. రెంజల్ మండలంలోని సాటాపూర్ గ్రామానికి చెందిన పిట్ల మధు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారని తెలిపారు. సుమారు మూడు నెలల క్రితం నిజామాబాద్ వివి నగర్ కాలనీ ముబారక్ నగర్ కు చెందిన మేకల జగదీష్, పెద్ద బోయిన భూమయ్య అలియాస్ ప్రేమ్ సాటాపూర్ కు చెందిన వ్యక్తి ద్వారా ఎల్ జీ ఇండియాకు కు సంబందించిన యాప్ లో రూ.25,500 జమ చేయగా ఎల్జీ ఇండియా సంబంధించిన వీడియోలు రోజుకి 16 చొప్పున చూస్తే ప్రతి వీడియోకు రూ.55 రూపాయలు వస్తాయని అలా రోజు దాదాపు 880 సంపాదించవచ్చు అని నమ్మించారు. కంపెనీకి డబ్బులు పెడితే కంపెనీ యాడ్స్ ద్వారా తక్కువ సమయంలో ఎక్కువ లాభాలు పొందవచ్చని అలాగే కంపెనీ నందు తాను లీడర్ గా మారి ఇతరులను జాయిన్ చేస్తే దానికి గాను ఆదనంగా 8 మందికి 4000 చొప్పున 15 మందికి 8000 చొప్పున డబ్బులు వస్తాయని నమ్మించారు. అట్టి ఫిర్యాదుదారుడు ఎల్ జీ ఇండియా యాప్ లో డబ్బులు పెట్టాడు. ఏజెంట్ల మాయమాటలు నమ్మి అతను గాకుండా అతని రక్త సంబందులకు, తెలిసిన వ్యక్తులకు ఎల్జీ కంపెనీ నందు పెట్టుబడి పెట్టించాడు. మొదట్లో ఇట్టి ఆప్ నందు డబ్బులు వస్తున్నట్లు ఎల్ జీ వాలెట్లో జమ ఐతున్నట్లు కనిపించేవి. దానిని నమ్మి ప్రేమ్, మేకల జగదీష్ దాదాపు 150 మంది వ్యక్తులను నమ్మించి ఎల్జీ కంపెనీ నందు డబ్బులు పెట్టించారు. వాలెట్లో ఉన్న డబ్బులు తమ సొంత ఖాతాలకు మార్చుకొని డబ్బులు వస్తాయని అనుకొనగా అట్టి అకౌంట్లు యందు జమ అయినటువంటి ఏక్ అమౌంట్ విత్ డ్రా చేయడానికి ప్రయత్నించగా అవి విత్ డ్రా కాలేదు. అట్టి బ్యాంకు ఖాతాలు ఫ్రీజ్ చేయబడినవి అని తెలుసుకొని తను మోసపోవడమే కాకుండా ఇతరులు కూడా మోసపోయారని తెలుసుకొని ఎల్జి కంపెనీ ఏజంట్లని అడగగా ఇట్టి కంపెనీ ఆపరేట్ ముంబైలో జరుగుతుందని కంపెనీ చీఫ్ రాజు అని చెప్పారు. మీ డబ్బులు మీకు వస్తాయని కొంతకాలం నమ్మించారు తర్వాత అతను మోసపోయానని తెలుసుకొని రెంజల్ పోలీస్ స్టేషన్ లో దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. ఈ విధంగా నిందితులు దాదాపు గా 150 మంది సాటాపూర్ గ్రామస్తులను మోసం చేసినట్టు తెలిసింది. ఎల్జీ కంపెనీ నందు పెట్టుబడి పెట్టినటువంటి డబ్బు విలువ సుమారు 75 లక్షల వరకు ఉంటుందని అంచనా వేస్తున్నాం. కంపెనీకి చెందిన యాప్ పనిచేయడం లేదు. ఎవరు కూడా ఇలాంటి మోసపురితమైనటువంటి మల్టీ లెవెల్ మార్కెటింగ్ చైన్ సిస్టం యందు తక్కువ సమయంలో ఎక్కువ మొత్తంలో లాభాలు పొందాలని ఉద్దేశంతో పెట్టుబడులు పెట్టకూడదని, పెట్టి మోసపోకూడదని ఇలాంటి మోసపూరిత మాటలకు ఆకర్షితులు కావద్దని, ఎవరైనా ఇట్టి కంపెనీ పేరులతో పెట్టుబడి పెట్టాలని చెబితే లోకల్ పోలీస్ స్టేషన్ లో సమాచారం ఇవ్వాలన్నారు.

## డాక్టర్ రమణేశ్వర్‌కు గ్లోబల్ ఎక్సలెన్స్ అవార్డు



**నిజామాబాద్ ప్రతినిధి, నవంబర్ 24 (నినాదం):** న్యూరో విభాగం లో డాక్టర్ రమణేశ్వర్ న్యూరో సర్జన్ ( శ్రీ విష్ణు సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిజామాబాద్) అందిస్తున్న వైద్య సేవలను గుర్తించి గ్లోబల్ ఎక్సలెన్స్ అవార్డు వరించింది. కామన్వెల్త్ మెడికల్ అసోసియేషన్, యుకే లోని గ్లాస్గో రాయల్ కాలేజ్ ఆఫ్ ఫిజిషియన్స్ అండ్ సర్జన్స్ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ గ్లోబల్ సమ్మిట్ తెలంగాణ రాష్ట్ర వైద్య మండలి, తెలంగాణ ప్రభుత్వం ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమాన్ని జూబ్లీహిల్స్ కన్వెన్షన్ సెంటర్లో శనివారం నిర్వహించింది. డాక్టర్ రమణేశ్వర్ కు గ్లోబల్ ఎక్సలెన్స్ అవార్డు ను తెలంగాణ పిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్,రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, గనులు కార్మిక ఉపాధి శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి ల చేతుల మీదుగా ఈ అవార్డును అందజేశారు. ప్రపంచవ్యాప్తంగా ముఖ్యంగా భారతదేశంలోని వైద్యులు శస్త్ర చికిత్స నిపుణులకు కృత్రిమ మేధ సాంకేతికతపై అవగాహన కల్పించడం ఎంతో ఉపయోగకరమని వారిని శక్తివంతంగా చేయడానికి ఈ సమ్మిట్ నిర్వహించారు. ఏ ఐ ఆవశ్యకత భవిష్యత్తు లో వైద్యరంగంలో కృత్రిమ మేధ కీలక పాత్ర పోషించనుందని ఇది సానుకూల ,ప్రతికూల ప్రభావాలు రెండింటిని కలిగి ఉంటుందని తెలియజేయడం జరిగింది ఈ అవార్డు కార్యక్రమంలో ఐఎంఏ తెలంగాణ స్టేట్ ప్రెసిడెంట్ పి.కిషన్, నేషనల్ ఐఎంఏ యాక్షన్ కమిటీ చైర్మన్ డాక్టర్ రవీందర్ రెడ్డి, ఐఎంఏ తెలంగాణ స్టేట్ జాయింట్ సెక్రటరీ రామకృష్ణ, వైద్యులు, మేధావులు పాల్గొని డాక్టర్ రమణేశ్వర్ కు శుభాకాంక్షలు తెలిపారు.





## రాయిగూడెంలో ఇందిరమ్మ చీరల పంపిణీ

### పాల్గొన్న ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు బోయిన వేణు

**పాలేరు నవంబర్ 24 (నినాదం):** నేలకొండపల్లి మండలం రాయిగూడెం గ్రామంలో మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు కానుకగా ఇస్తున్న ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు బోయిన వేణు పాల్గొని మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేశారు..ఈ కార్యక్రమంలో గ్రామ ఇందిరమ్మ కమిటీ సభ్యులు మాతంగి తులసయ్య,లక్క సాంబశివరాణి, కాంగ్రెస్ నాయకులు బోయిన గురవయ్య,లక్క రాముడు, బోయన నరసింహారావు,బోయిన ప్రసాద్ పతానపు నాగయ్య,డేగల రోశయ్య,తీగ వెంకటేశ్వర్లు, గ్రామ సెక్రెటరీ డ్రోక్రా మహిళలు తదితరులు పాల్గొన్నారు.





## ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ఇందిరమ్మ చీరల పంపిణీ

**గుండాల, నవంబర్ 24 (నినాదం):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గుండాల మండల కేంద్రంలో గల ఎంపీడీఓ కార్యాలయం నందు నిర్వహించిన ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు.ప్రజా సంక్షేమ పథకాల అమలులో ఎల్లప్పుడూ ముందుండే మన ప్రజానేత ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సోమవారం మండలంలో నిర్వహించిన ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో హాజరైన సందర్భంగా ఘనంగా స్వాగతం పలికి శాలువాతో సత్కరించి పుష్పగుచ్చం అందజేసిన పొదుపు సంఘాల మహిళలు, మహిళ నాయకులు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు మహిళల అభ్యున్నతి, కుటుంబాల పురోగతికి ప్రభుత్వం తీసుకొస్తున్న పథకాలలో ఇందిరమ్మ చీరల పంపిణీ ఒక ముఖ్యమైన భాగమని, ప్రతి అర్హురాలికి సకాలంలో ప్రయోజనాలు చేరేలా ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటోందని, సామాజిక న్యాయం కోసం తాము అంకితభావంతో పనిచేస్తూనే ఉంటామని తెలిపారు. ఇందిరమ్మ ప్రభుత్వం అమలు పరుస్తున్నటువంటి పథకాలను వివరించారు.కార్యక్రమానికి భారీ సంఖ్యలో మహిళలు హాజరై, ప్రభుత్వ సంక్షేమ పథకాలపట్ల సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ఎస్కె ఖాసీం, ఎంపీడీఓ బాలరాజు, ఎంపీవో రామకృష్ణ, ప్రభుత్వ అధికారులు, మండల అధ్యక్షులు ముఖ్యమాచారి, ఖదీర్, బుచ్చయ్య , అశోక్,పొంబోయిన ముత్తయ్య, మండల ముఖ్య నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన దళితులందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి


### కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు పాపిట్ల సత్యనారాయణ




**పాలేరు నవంబర్ 24 (నినాదం):** తిరుమల పాలెం మండల కేంద్రంలో కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం మండల కమిటీ సమావేశం సోమపొంగు రాము అధ్యక్షతన జరిగింది.ఈ యొక్క సమావేశానికి ముఖ్యఅతిథిగా కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు పాకెట్ల సత్యనారాయణ సంఘం డివిజన్ కార్యదర్శి కొమ్ము శ్రీను పాల్గొని మాట్లాడుతూ పాలేరు నియోజకవర్గంలో 215 దళితవాడలు ఉన్నాయి. నియోజకవర్గంలో సుమారు 30 వేల పైచిలుకు ఓట్లు ఉన్న వీరికి రాజకీయ పార్టీలు వీరిని ఓటు బ్యాంకుగా ఉపయోగించుకుని అభివృద్ధికి ఆమడ దూరంలో వుంచుతున్నారని కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ ఇందిరమ్మ ఇండ్లు రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి పేదవారికి ఇస్తానని రాజకీయ కోణంలో చూస్తూ అర్హత లేని వారికి ఇచ్చి అర్హులైన వారికి ఇవ్వడం లేదని వారన్నారు నిజమైన లబ్ధిదారులకు ప దళిత కుటుంబంలో ప్రతి పేదలకు అర్హత కలిగిన వారందరినీ చూసి ఇల్లు మంజూరు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ యొక్క సమావేశంలో నవంబర్ 26వ తారీఖున భారత రాజ్యాంగ దినోత్సవాన్ని జరపాలని అలాగే నవంబర్ 28వ తారీఖున మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి కార్యక్రమాన్ని వాడవాడలా జరపాలని సంఘం బలోపేతానికి మండలంలోని ప్రతి దళితవాడల్లో గ్రామ కమిటీలు నిర్మాణం చేసుకొని బలోపేతం చేయాలని వారు కోరారు. ఈ యొక్క కార్యక్రమంలో సంఘం మండల కార్యదర్శి దాసరి మహేందర్ అధ్యక్షులు సోంపురం రాము సభ్యులు రావేండ్ల సుందర్ కొమ్ము నాగేశ్వరరావు మునిగంటి యాదగిరి ఏపూరి వరదయ్య స్వామి శ్రీనివాస్ రవి రాజు టీ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# కుటుంబం యూనిట్‌గా స్మార్ట్ కార్డు

**అన్ని వివరాలతో అమలకు సన్నద్ధం**
**జూన్‌లోగా స్మార్ట్ ఫ్యామిలీ కార్డు జారీ**
**ఫ్యామిలీ బెనిఫిట్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ అమలు**
**అధికారులతో సమీక్షలో సిఎం చంద్రబాబు**



**అమరావతి,నవంబర్24(నినాదం):** రాష్ట్రంలో ప్రతీ కుటుంబం ఒక యూనిట్‌గా ఫ్యామిలీ బెనిఫిట్ మేనేజ్‌మెంట్ సిస్టమ్‌ను అమలు చేయాలని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. కుటుంబ సాధికారిత కోసం ఈ వ్యవస్థను వినియోగించాలని సీఎం సూచించారు. సుపరిపాలనలో భాగంగా ఈ కార్డు ద్వారా అర్హులైన వారందరికీ పథకాలు అందించటంతో పాటు సులభంగా పౌర సేవలు అందించా లన్నదే ప్రభుత్వ లక్ష్యం. కొన్ని పథకాలకు లబ్దిదారుల ఎంపికలో ఎదురవుతున్న సవాళ్లు కూడా ఈ వ్యవస్థ ద్వారా పరిష్కారం అవుతాయని అన్నారు. సచివాలయంలో ఫ్యామిలీ బెనిఫిట్ మేనేజ్‌మెంట్ సిస్టమ్‌పై చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, పౌర సేవల్ని, ప్రభుత్వ శాఖల వద్ద ఉన్న సమాచారాన్ని క్రోడీకరించి పర్యవేక్షించాలని, వచ్చే ఏడాది జూన్‌లోగా స్మార్ట్ ఫ్యామిలీ కార్డును జారీ చేయాలని అధికారులను ఆదేశించారు. రియల్ టైమ్ గవర్నెన్స్ నిర్వహిస్తున్న డేటా లేక్ ద్వారా సమాచార సేకరణ జరగాలి. రాష్ట్రంలోని 1.4 కోట్ల కుటుంబాలకు వచ్చే ఏడాది జూన్ నాటికి క్యూఆర్ కోడ్‌తో కూడిన ఫ్యామిలీ కార్డును జారీ చేయాలన్నారు. 25 రకాల వివరాలతో పాటు పీ4 లాంటి అంశాలను అందులో చేర్చాలి.ఆర్టీజీఎస్ వద్ద ఉన్న సమాచారాన్ని ప్రామాణికం గా తీసుకుని ఇతర ప్రభుత్వ శాఖలు వినియోగించుకోవాలి. స్టాటిక్ డేటా, డైనమిక్ డేటా వివరాలను కూడా ఎప్పటికప్పుడు నమోదు చేసేలా చూడాలి. వాక్సినేషన్, ఆధార్, ఎఫ్‌బీఎంఎస్ ఐడీ, కుల ధృవీకరణ, పౌష్టికాహారం, రేషన్ కార్డు, స్కాలర్‌షిప్, పెన్షన్లు సహా వేర్వేరు ప్రభుత్వ పథకాలు, సేవలకు సంబంధించిన వివరాలన్నీ ఈ కార్డు ద్వారా ట్రాకింగ్ జరిగేలా చూడాలి. కేవలం పెన్షన్లు, రేషన్ వంటి పథకాల వివరాలకు మాత్రమే ఈ ఎఫ్‌బీఎంఎస్ వ్యవస్థను పరిమితం చేయొద్దు. పౌరులకు చెందిన అన్ని వివరాలూ నమోదు చేసేలా ఈ కార్డు ఉండాలని సూచించారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో స్వర్ణాంధ్ర విజన్ యూనిట్ ద్వారా కుటుంబ వివరాలు ఎప్పటికప్పుడు అప్‌డేట్ అయ్యేలా చూడాలి. ఈ ఒక్క కార్డు ద్వారానే అన్ని వివరాలూ తెలిసేలా రూపొందించాలని అధికారులకు సీఎం దిశానిర్దేశర చేశారు. రియల్ టైమ్ గవర్నెన్స్ డేటా లేక్‌తో కుటుంబం, వ్యక్తుల వివరాలను సేకరించాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వ పథకాలు, పౌరసేవల పర్యవేక్షణకు స్మార్ట్ ఫ్యామిలీ కార్డ్ ఒక్కటే ఉంటుందని తెలిపారు. కుటుంబ సాధికారిత కోసం ఈ వ్యవస్థను వినియోగిం చాలని చంద్రబాబు సూచించారు. కుటుంబం ఒక యూనిట్‌గా ఫ్యామిలీ బెనిఫిట్ మేనేజ్‌మెంట్ సిస్టం అమలు చేయాలని సీఎం పేర్కొన్నారు. స్టాటిక్ డేటా, డైనమిక్ డేటా వివరాలను కూడా ఎప్పటికప్పుడు నమోదు చేసేలా చూడాలన్నారు. వాక్సినేషన్, ఆధార్, ఎఫ్‌బీఎంఎస్ ఐడీ, కుల ధృవీకరణ, పౌష్టికాహారం, రేషన్ కార్డు, స్కాలర్‌షిప్, పెన్షన్లు సహా వేర్వేరు ప్రభుత్వ పథకాలు, సేవలకు సంబంధించిన వివరాలన్నీ ఈ కార్డు ద్వారా ట్రాకింగ్ జరిగేలా చూడాలన్నారు. కేవలం పెన్షన్లు, రేషన్ వంటి పథకాల వివరాలకు మాత్రమే ఈ ఎఫ్‌బీఎంఎస్ వ్యవస్థను పరిమితం చేయొద్దని, పౌరులకు చెందిన అన్ని వివరాలనూ నమోదు చేసేలా ఈ కార్డు ఉండాలని ఆదేశించారు. సుపరిపాలనలో భాగంగా ఈ కార్డు ద్వారా అర్హులైన వారందరికీ పథకాలు అందించటంతో పాటు సులభంగా పౌర సేవలు అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. కొన్ని పథకాలకు లబ్దిదారుల ఎంపికలో ఎదురవుతున్న సవాళ్లు కూడా ఈ వ్యవస్థ ద్వారా పరిష్కారం అవుతాయని స్పష్టం చేశారు. ఆధార్ సహా అన్ని వివరాలు ఈ ఒక్క కార్డు ద్వారానే తెలిసేలా రూపొందించాలని చెప్పారు. 2026 జనవరి నాటికి పూర్తి సమాచారాన్ని క్రోడీకరించి జూన్‌లోగా కార్డులు పంపిణీ చేసేందుకు చర్యలు చేపట్టాలని సీఎం చంద్రబాబు అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు.

**హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్**
HINDUJA HOUSING FINANCE
హెడ్ ఆఫీస్: "నెం. 167-169", 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట్, చెన్నై-600015.
www.hindujahousingfinanace.com, CIN U65922TN2015PLC10093

**అనుబంధము-IV** **స్వాధీనత ప్రకటన** **(స్థిరాస్తి కొరకు)**

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధన 2002లోని నిబంధన 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలు వినియోగించుకుంటూ **హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (హెచ్‌హెచ్‌ఎఫ్‌ఎల్)** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకముదారు దిగువ తెలిపిన రుణగ్రహీత(లు)/హామీదారు(లు)కు డిమాండ్ నోటీసును(లు) జారీచేసి, బకాయి మొత్తమును సదరు నోటీసు స్వీకరణ తేదీ నుంచి 60 రోజులలోపుగా తిరిగి చెల్లించమని వారిని కోరడమైనది. సదరు రుణగ్రహీత బకాయి మొత్తం చెల్లించుటలో విఫలమైనందున సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని రూల్ 8తో చదవబడు సదరు చట్టంలోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (4) క్రింద అతనికి సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ ఈ క్రింద తెలిపిన ఆస్తిని క్రింది సంతకముదారు స్వాధీనం చేసుకోవడమైనదని రుణగ్రహీత(లు)కు/హామీదారు(లు)కు మరియు సాధారణ ప్రజానీకానికి తెలిజేయడమైనది. మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల లభ్యతకు సంబంధించి సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (8) నిబంధనలు గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది. కావున ప్రత్యేకించి రుణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తులతో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు, ఒకవేళ జరిపినట్లయితే హెచ్‌హెచ్‌ఎఫ్‌ఎల్‌గా వారికి చెందవలసినబకాయి మొత్తం మరియు వడ్డీ క్రింద వర్తించును.

| క్ర. సం. | రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/హామీదారు పేరు/రుణ ఖాతా నెం. | డిమాండ్ నోటీసు తేది మరియు మొత్తం | స్వాధీనతా తేది |
|---|---|---|---|
| 1 | 1. బొప్పూరి ఇస్సాకు ...రుణగ్రహీత, 2. శ్రీమతి బొప్పూరి రిబ్కా ....సహ-రుణగ్రహీత, నివాసం: డి.నెం. 1, మిద్దెబావి కాలనీ, శర్మ స్కూల్ దగ్గర, వినుకొండ, ఆంధ్రప్రదేశ్ - 522647. రుణ ఖాతా నెం. AP-GNT-GNTR-A000000647. | 16/07/2025 రూ. 7,92,834/- | 19-11-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): పల్నాడు జిల్లా, నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, వినుకొండ ఉపజిల్లా, వినుకొండ మండలం, వెంకుపాలెం గ్రామ పంచాయతీ ఏరియా, వెంకుపాలెం గ్రామం, డి.నెం. 58, అసెస్‌మెంట్ నెం. 532లో 96.8 చ॥గ॥ల స్థలం, ఆర్‌సిసి డాబా గృహము యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: గౌస్యకు చెందిన స్థలం, పడమర: శివకి చెందిన స్థలం, ఉత్తరం: కందుకూరి ఇంగయ్యకు చెందిన ఇల్లు, దక్షిణం: పంచాయతీ రోడ్డు. | | |

ప్రదేశం: ఆంధ్రప్రదేశ్, తేది: 25-11-2025 (అధీకృత అధికారి) - హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

# వ్యవసాయాన్ని నిర్వీర్యం చేసిన జగన్

**విజయవాడ, నవంబర్ 24(నినాదం):** గత పాలకులు వ్యవసాయ రంగాన్ని అస్తవ్యస్తం చేశారని మంత్రి అచ్చెన్నాయుడు విమర్శించారు. పంట చేతికొచ్చాక ప్రతి సంవత్సరం తుఫానులు రావడంతో రైతులు నష్టానికి గురవుతున్నారని తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి ఎకరానికి సాగునీరు ఇవ్వాలని ధృడ సంకల్పంతో సీఎం చంద్రబాబు పనిచేస్తున్నారని చెప్పుకొచ్చారు. కృష్ణా జిల్లాలోని ఘంటశా లలో రైతన్నా మీకోసం కార్యక్రమాన్ని మంత్రి అచ్చెన్నా యుడు ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు రైతులతో ముఖాముఖి నిర్వహించారు. రాష్ట్రంలో అత్యంత ప్రాధాన్యత కలిగిన రంగం వ్యవసాయం, వ్యవసాయ అనుబంధ రంగాలు అని తెలిపారు. రాష్ట్రంలో నూటికి 64 శాతం మంది వ్యవసాయం మీద ఆధారపడ్డారన్నారు. రైతులు కష్టాల్లో ఉన్నప్పుడు ఆర్థికంగా ఆదుకోవడం ప్రభు త్వ బాధ్యత అని... ఆ బాధ్యతను తాము నిర్వహిస్తున్నా మని వెల్లడించారు. చంద్రబాబు రైతన్నా మీకోసం కార్యక్రమం పెట్టి రైతులను రోడ్డున పడేశారని ఒక వ్యక్తి నిస్సిగ్గుగా మాట్లాడుతున్నారంటూ మండిపడ్డారు. ఎవరైనా ఏమైనా అనుకుంటారేమో నని కూడా లేకుండా మాట్లాడు తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏదైనా ఒక స్టేట్‌మెం ట్ ఇస్తే తాటికాయ అంత అక్షరాలతో పనికిమాలిన టీవీ, పేపర్లో రాస్తారని.. వాటిని రైతులు నమ్మేస్తారని జగన్ అనుకుంటే బాధేస్తోందన్నారు. ఆ వ్యక్తి ఇప్పుడే ఆకాశం నుంచి దిగి రాలేదని.. ఆ వ్యక్తి ఈ రాష్ట్రానికి ముఖ్య మంత్రిగా పాలించారంటూ జగన్ ఉద్దేశించి పరోక్షంగా వ్యాఖ్యలు చేశారు. ఐదు సంవత్సరాలు వ్యవసాయాన్ని గాలికొదిలేసి రైతులను రోడ్డును పడేశారని విమర్శించారు. అలాంటి వ్యక్తి మన సీఎం చంద్రబాబును విమర్శిస్తుంటే బాధేస్తోందని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

# పిల్లలకు చదువుతో పాటు నైతిక విలువలు నేర్పాలి

**ఇంటినుంచే తల్లిదండ్రులు నేర్పాలి**
**విలువలు, విద్యా సదస్సులో మంత్రి లోకేశ్**






**విజయవాడ,నవంబరు 24(నినాదం):** బడిలో పిల్లలకు ఆట పాటలు చదువుతో పాటు నైతిక విలువలు అందించాలని విద్యాసశ్శాఖ మంత్రి లోకేశ్ సూచించారు. అప్పుడే వారి తెలివితేటలు రాణిస్తాయని అన్నారు. ఆటోమిక్ ఎనర్జీని విద్యుత్ తయారీకి వాడితే దేశం అంతా ఘనంగా వెలుగుతుందని.. అదే ఆటోమిక్ ఎనర్జీని బాంబు తయారీకి వాడితే హిరోషిమా నాగసాకిలా తయారవుతుందని అన్నారు. ప్రభుత్వం పుస్తకాలు రూపొందిస్తోందన్నారు. ఇంట్లో నుంచి మార్పు మొదలవ్వాలని.. తల్లిదండ్రులు ఈ బాధ్యత తీసుకోవాలని కోరారు. నైతిక విలువలు, సమాజంలో మార్పుకు సంబంధించి సలహాదారుగా చాగంటి కోటేశ్వరరావును తీసుకున్నామని మంత్రి నారా లోకేష్ అన్నారు. సోమవారం తుమ్మలపల్లి కళాక్షేత్రంలో విలువలు, విద్యా సదస్సులో మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం, పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ.. చాగంటికి క్యాబినెట్ ర్యాంక్ ఇచ్చి సలహాదారుగా నియమించామని తెలిపారు. చాగంటి కోటేశ్వరరావు ప్రభుత్వ వాహనం వాడలేదని.. సొంతంగానే తన ఫోన్ బిల్లు చెల్లిస్తున్నారని చెప్పుకొచ్చారు. మహిళలను గౌరవించినప్పుడు సమాజం బాగుపడుతుందని తెలిపారు. వెబ్ సిరీస్‌లోనూ మహిళలను అగౌరవంగా చూపకూడదన్నారు. మగవారు, మహిళలు ఇద్దరు సమానమే అని స్పష్టం చేశారు. పిల్లలను చూస్తే దేవుడిని చూసినట్టు ఉంటుందని.. వాళ్ళని బాగా చూసుకోవాలని పేర్కొన్నారు. డ్రగ్స్‌పై తమ ప్రభుత్వం యుద్ధం ప్రకటించిందని.. దిన్ని అంతా సీరియస్‌గా తీసుకోవాలన్నారు. మార్కులు తక్కువగా వచ్చాయని ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి న రి కా ద న్నా ర ు. జీవితంలో అవమానాలు సహజమని.. లక్ష్యంతో పనిచేస్తే విజయం సాధించగలమని చెప్పుకొచ్చారు. టీచర్ల సమస్యలు చాలా వరకు పరిష్కరించామని తెలిపారు. కేజీ నుంచి పీజీ వరకు కరికులంలో మార్పులు తెస్తున్నామన్నారు. పుస్తకాల్లో ప్రజాప్రతినిధుల ఫోటోలు.. పార్టీ రంగులు లేవన్నారు. ప్రభుత్వం బాధ్యతగా పనిచేస్తోందని మంత్రి తెలిపారు.తల్లిదండ్రులు పెట్టుకున్న బాధ్యతను పిల్లలు నిలబెట్టుకోవాలని సూచనలు చేశారు. పుట్టపర్తిలో సత్యసాయి బాబా జయంతి కార్యక్రమంలో పాల్గొన్నట్లు తెలిపారు. అక్కడకు వచ్చిన పిల్లలు ఓ చిన్న కాగితం చెత్తను కూడా వేయకుండా జాగ్రత్తగా అన్నింటిని చెత్తబుట్టలో వేయడం చాలా గొప్పవిషయమని కొనియాడారు. ఈ తరహా క్రమశిక్షణ అందరికీ రావాలన్నారు. అన్ని నియోజకవర్గాల్లో నైతిక విలువలపై ప్రసంగాలు చేయాలని చాగంటి కోటేశ్వరరావును మంత్రి నారా లోకేష్ కోరారు. కాగా.. ఈ సదస్సులో విద్యార్థులను ఉద్దేశించి ప్రభుత్వ సలహాదారు, ప్రవచన ప్రముఖులు చాగంటి కోటేశ్వర రావు ప్రసంగించారు. మంత్రి లోకేష్‌తో పాటు ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావు, విద్యాశాఖ కార్యదర్శి సదస్సులో పాల్గొన్నారు.

# రూ.6వేల కోట్లతో మచిలీపట్నంలో షిప్‌యార్డు

**ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర వెల్లడి**



**మచిలీపట్నం,నవంబరు 24(నినాదం):** రూ.6వేల కోట్ల పెట్టుబడితో మచిలీపట్నంలో ఒక షిప్‌యార్డు పరిశ్రమను ఏర్పాటు చేసేందుకు గోవా షిప్‌యార్డు ముందుకు వచ్చినట్లు రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. కృష్ణా జిల్లా మచిలీపట్నం మండలం ఘంటలమ్మపాలెంలో రూ.75లక్షల నాబార్డు నిధులతో రహదారి అభివృద్ధి పనులకు మంత్రి రవీంద్ర సోమవారం శంకుస్థాపన చేసి మాట్లాడారు. 2026లో మచిలీపట్నం పోర్టు నిర్మాణం పూర్తి కానుందన్నారు. మచిలీపట్నం పరిసర ప్రాంతాల్లో రూ.40 కోట్లతో చేనేత పరిశ్రమ క్లస్టర్ ఏర్పాటు, కెమికల్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయనున్నాం. మచిలీపట్నం-విజయవాడ జాతీయ రహదారిని ఆరు వరుసలతో విస్తరించి అభివృద్ధి చేస్తాం. గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోంది. ఇటీవల విశాఖపట్నంలో జరిగిన పెట్టుబడుల సదస్సుతో ఏపీకి దాదాపు రూ.13.5లక్షల కోట్ల పెట్టుబడులు రానున్నాయి. తద్వారా రాష్ట్రంలో 18లక్షల మంది యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయి. ఘంటలమ్మ పాలెంలో త్వరలో జలజీవన్ పథకం ద్వారా ఇంటింటికీ తాగునీరు అందించేందుకు చర్యలు తీసుకుంటాం అని మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. ఈ కార్యక్రమంలో మచిలీపట్నం మార్కెట్ యార్డ్ ఛైర్మన్ కుంచె దుర్గా ప్రసాద్ (నాని), మాజీ ఎంపీపీ కాగిత వెంకటేశ్వర రావు, గ్రంథాలయ మాజీ ఛైర్మన్ గొర్రెపాటి గోపీచంద్ తదితరులు పాల్గొన్నారు.

## తిరుమల ఘాట్ రోడ్డులో కారు బోల్తా

**-స్వల్ప గాయాలతో బయపడ్డ భక్తులు**



**తిరుమల,నవంబర్24 (నినాదం):** తిరుమల మొదటి ఘాట్ రోడ్డులో ప్రమాదం జరిగింది. బ్రేకులు ఫెయిల్ కావడంతో కారు బోల్తాపడి ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో కారులోని భక్తులు స్వల్ప గాయాలతో బయటపడినట్లు తెలుస్తోంది.తిరుమల మొదటి ఘాట్ రోడ్డులోని రెండో కిలోమీటర్ మైలురాయికి సమీపంలో ఈ ఘటన జరిగింది. కారు బ్రేక్ ఫెయిల్ కావడంతో అదుపుతప్పిన కారు పక్కన ఉన్న డివైడర్‌ను బలంగా ఢీకొట్టింది. దీంతో కారు పల్టీలు కొట్టి తలకిందులుగా పడిపోయింది.కారులో ఉన్న నలుగురు ప్రయాణికులను తమిళనాడుకు చెందిన భక్తులుగా గుర్తించారు. అయితే కారులో వారంతా స్వల్ప గాయాలతో బయటపడ్డారు. ఈ ప్రమాదం కారణంగా ఘాట్ రోడ్డులో భారీగా ట్రాఫిక్ స్తంభించింది. కారు బోల్తా పడి రోడ్డుకు అడ్డంగా ఉండటంతో తిరుమల వెళ్లే భక్తుల వాహనాలకు మరింత ఆలస్యం ఏర్పడింది. ఈ ఘటనపై స్పందించిన అధికారులు వెంటనే ట్రాఫిక్ సమస్యను తీర్చారు. గాయపడిన భక్తులను ఆస్పత్రికి తరలించి వైద్య సేవలు అందించారు. కారు బోల్తా పడింది. బ్రేకులు ఫెయిల్ కావడంతో ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. దీనంతో ఘాట్ రోడ్డు పై భారీగా ట్రాఫిక్ స్తంభించింది. కారులో తమిళనాడు భక్తులు ప్రయాణిస్తున్నట్లు తెలుస్తోంది. కారులోని వారంతా స్వల్ప గాయాలతో బయటపడ్డారు.

## నెల్లూరు మేయర్ స్రవంతిపై అవిశ్వాసం


**నెల్లూరు, నవంబర్ 24(నినాదం):** నెల్లూరు నగర పాలక సంస్థ మేయర్ స్రవంతిపై కార్పొరేటర్లు అవిశ్వాస తీర్మానం నోటీసు ఇచ్చారు. ఈ మేరకు జేసీ వెంకటేశ్వర్లుకు 40 మంది కార్పొరేటర్లు నోటీసు అందజేశారు. మేయర్ దంపతులు అభివృద్ధికి అడుగడుగునా ఆటంకాలు సృష్టిస్తున్నారని కార్పొరేటర్లు ఆరోపిస్తున్నారు. వారి అవినీతితో ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తోందని చెబుతున్నారు. మేయర్ దంపతుల చేతివాటంతో దస్త్రాలు కదలడం లేదని వాపోతున్నారు. ఈమేరకు మంత్రి నారాయణకు ఆదివారం ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలో సోమవారం మేయర్‌పై అవిశ్వాస తీర్మానం నోటీసు ఇచ్చారు. నాలుగేళ్ల క్రితం జరిగిన కార్పొరేషన్ ఎన్నికల్లో నగరంలోని 54 డివిజన్లను వైకాపా కైవసం చేసుకుంది. సార్వత్రిక ఎన్నికల్లో వైకాపాకు జిల్లాలో చావు దెబ్బ తగలడంతో మేయర్ తటస్థంగా ఉంటున్నారు. నగరాభివృద్ధిపై ఆమె దృష్టి పెట్టలేదన్న విమర్శలున్నాయి.

## ధర్మేంద్ర మృతికి పవన్ సంతాపం

**అమరావతి,నవంబర్24(నినాదం):** నటుడు ధర్మేంద్ర మృతిపై ఇండస్ట్రీ మొత్తం సంతాపం తెలియజేస్తుంది. ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ధర్మేంద్ర మృతిపట్ల సంతాపం వ్యక్తం చేస్తూ పోస్టులు పెట్టారు. తాజాగా పవన్ కళ్యాణ్.. ధర్మేంద్ర మృతిపట్ల సంతాపం వ్యక్తం చేస్తూ పోస్ట్ పెట్టారు. 'ప్రముఖ నటులు శ్రీ ధర్మేంద్ర కన్నుమూశారని తెలిసి చింతించాను. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నాను. హిందీ చిత్ర పరిశ్రమలో తొలి తరం యాక్షన్ హీరోగా సినీ ప్రియులను ఆకట్టుకున్నారు. అందుకే ఆయన్ని యాక్షన్ కింగ్, హీమ్యాన్ అని అభిమానంగా పిలుచుకునేవారు. షోలే, చుప్కే చుప్కే, ధర్మ్ వీర్, సీతా ఔర్ గీత, యాదోం కి బారాత్ లాంటి చిత్రాలతో నటనలో తనదైన శైలి చూపించారు. 2004 నుంచి అయిదేళ్లపాటు పార్లమెంట్ సభ్యుడిగా ప్రజా జీవితంలో ఉన్నారు. ధర్మేంద్ర గారి కుమారులు శ్రీ సన్నీ డియోల్, శ్రీ బాబి డియోల్, సతీమణి శ్రీమతి హేమమాలినికి నా ప్రగాఢ సానుభూతి తెలియచేస్తున్నాను' అంటూ చెప్పుకొచ్చారు. ప్రస్తుతం ఈ పోస్ట్ నెట్టింట వైరల్ గా మారింది.

## మార్కులు తక్కువ వచ్చాయన్న బాధ తప్ప

**-జీవితంలో పోరాడి ముందుకు సాగాలి: లోకేశ్**



**విజయవాడ,నవంబర్24(నినాదం):** మార్కులు తక్కువ వచ్చాయని ఆత్మహత్యలు సరికాదుని మంత్రి లోకేశ్ హితవు పలికారు. జీవితంలో ఇదో భాగం మాత్రమేనని, ఓటమిని ధైర్యంగా ఎదుర్కోవాలన్నారు. జీవితంలో అవమానాలు సహజం. లక్ష్యంతో పని చేస్తే విజయం సాధించగలమని అన్నారు. మార్కులతోనే జీవితం అయిపోదని విద్యార్థులు గుర్తించాలన్నారు. టీచర్ల సమస్యలను చాలా వరకు పరిష్కరించాం. విద్యా విధానంలో మార్పులు తీసుకొస్తున్నాం అని లోకేశ్ అన్నారు.విద్యార్థుల భవిష్యత్ కోసమే ప్రవచనకర్త, ప్రభుత్వ సలహాదారు చాగంటి కోటేశ్వరరావు రూపొందించిన పుస్తకాలు అందిస్తున్నామని మంత్రి లోకేశ్ అన్నారు. విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన 'విలువల విద్య' సదస్సులో చాగంటితో కలిసి లోకేశ్ పాల్గొన్నారు. పిల్లల్ని సరైన మార్గంలో పెట్టాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని స్పష్టం చేశారు. పిల్లల్లో మార్పు ఇంటి నుంచే మొదలవ్వాలి. మహిళలను గౌరవించినప్పుడే సమాజం బాగుంటుంది. సినిమాల్లోనే కాకుండా వెబ్‌సిరీస్‌ల్లోనూ మహిళలను అగౌరవంగా చూపించకూడదు.

# ఏలూరు జిల్లాలో డిప్యూటి సిఎం పవన్ పర్యటన

**నరసింహస్వామి ఆలయం సందర్శన**
**పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన**







**ఏలూరు,నవంబరు 24(నినాదం):** ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఏలూరు జిల్లాలోని కొయ్యలగూడెం, ద్వారకాతిరుమల మండలాల్లో సుడిగాలి పర్యటనలు చేశారు. ప్రత్యేక విమానంలో రాజమండ్రి చేరుకున్న ఆయన అక్కడి నుంచి రోడ్డు మార్గంలో కొయ్యలగూడెం మండలం రాజవరం చేరుకున్నారు. పొంగుటూరు లక్కవరం మధ్య నిర్మిస్తున్న రహదారి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా పలువురు డిప్యూటీ సీఎంకు వినతి పత్రాలు అందించారు. అనంతరం ద్వారకాతిరుమల మండలం ఐఎస్ జగన్నాథపురానికి చేరుకొని సుందరగిరి లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్‌కు అధికారులు, ఆలయ సిబ్బంది పూర్ణ కుంభంతో ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. స్వామివారికి పవన్ కల్యాణ్ పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారి దర్శనం అనంతరం పలు అభివృద్ధి కార్యక్రమాలకు పవన్ కల్యాణ్ శంకుస్థాపన చేశారు. ఐఎస్ జగన్నాథపురం గ్రామం నుంచి సుందరగిరి కొండపైకి వెళ్లే రహదారితో పాటు, ఆలయ ప్రదక్షిణ మండప పనులకు పవన్ ప్రారంభించారు. అనంతరం గ్రామంలో నూతనంగా చేపట్టిన మ్యాజిక్ డ్రైన్ పనులను డిప్యూటీ సీఎం పరిశీలించారు. ఇక, పవన్ పర్యటన నేపథ్యంలో పోలీసులు పటిష్ట భద్రత ఏర్పాటు చేశారు. అయినా పవన్ కల్యాణ్‌ని చూసేందుకు చుట్టుపక్కల గ్రామాల నుంచి ప్రజల పెద్ద ఎత్తున ప్రాంతానికి తరలి వచ్చారు. గత ఏడాది డిసెంబర్‌లో ఐఎస్ జగన్నాథపురం లక్ష్మీ నరసింహ స్వామివారిని దర్శించుకున్న డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మరో మారు స్వామి వారి దర్శనానికి రావడం, ఆలయ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడంతో పాటు గ్రామంలో పలు అభివృద్ధి పనులను చేపట్టడంతో స్థానికులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. పవన్ కల్యాణ్ పర్యటనకు జిల్లా ఇంఛార్జ్ మంత్రి నాదెండ్ల మనోహర్ తో పాటు పలువురు ఎమ్మెల్యేలు హాజరయ్యారు.

# అభివృద్ధిని చూడలేక కుట్రలు, కుతంత్రాలు

**జగన్ పాలనలో ఏటా 700 మంది రైతుల ఆత్మహత్యలు**
**జగన్ పాలనా తీరుపై మండిపడ్డ మంత్రి అనగాని**



**అమరావతి,నవంబరు 24(నినాదం):** ప్రభుత్వం చేపట్టే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చూసి అసూయతో జగన్ అండ్ కో రగిలిపోతున్నారని ఏపీ మంత్రి అనగాని సత్యప్రసాద్ దెప్పిపొడిచారు. జగన్ రెడ్డి పాలనలో రైతులకు ఆత్మహత్యలే శరణ్యమయ్యాయని విమర్శించారు. గత వైసీపీ ప్రభుత్వంలో ఏడాదికి సగటున 700 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకువైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పై సత్యప్రసాద్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ అండ్ కోకు కుట్రలు, కుతంత్రాలతో పాటు కుళ్లు, ఈర్ష్య, అసూయలు బాగా పెరిగిపోతున్నాయని ఎద్దేవా చేశారు. సోమవారం త్రి మీడియాతో మంత్రి అనగాని సత్యప్రసాద్ మాట్లాడారు. కూటమి ప్రభుత్వ పాలనలో రైతులు సంతోషంగా ఉంటే ఓర్వలేక పోతున్నారని మండిపడ్డారు. పంచ సూత్రాల పేరుతో తమ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కృషి చేస్తోందని తెలిపారు మంత్రి అనగాని సత్యప్రసాద్. తమ సీఎం చంద్రబాబు తన విజనరీతో రైతులకు పంచ సూత్రాలను అందిస్తున్నారని చెప్పుకొచ్చారు. పంచ సూత్రాల ద్వారా రైతులు తమ ఉత్పత్తులతో ప్రపంచ మార్కెట్‌తో పోటీ పడతారని వివరించారు. నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్ ద్వారా రైతులు రారాజులుగా మారతారని చెప్పుకొచ్చారు. దీన్ని తట్టుకోలేకే జగన్ పంచ సూత్రాలపై పడి పడి ఏడుస్తున్నారని మంత్రి అనగాని సత్యప్రసాద్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

# 5 వేల అంగన్‌వాడీల ఉన్నతీకరణ

**సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి**

**పార్వతీపురం,నవంబరు 24(నినాదం):** రాష్ట్రంలో 5వేలమినీ అంగన్వాడీలను అప్‌గ్రేడ్ చేస్తున్నట్లు ఏపీ మహిళా శిశు, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సం ధ్యారాణి తెలిపారు. దీంతోపాటే మరిన్ని సౌకర్యాలు అందు బాటులోకి వస్తాయని అన్నారు. పార్వతీపురం మన్యం జిల్లాలో 217 మందికి అంగన్వాడీ టీచర్లుగా పదోన్నతి కల్పి స్తున్నామని మంత్రి వెల్లడించారు. అంగన్వాడీ ఉద్యోగుల జీవితాల్లో ఆనందం నింపిన సీఎం చంద్రబాబుకు ధన్యవాదాలు తెలిపారు. బాల్యవివాహాల నిర్మూలనకు అందరూ కృషి చేయాలన్నారు. పిల్లల పోషణ, ఆరోగ్యం, ప్రి స్కూల్ ఎడ్యుకేషన్ సేవలను మరింత బలోపేతం చేయాలని అధికారులకు సంధ్యారాణి సూచించారు. గ్రామీణ ప్రాంతా ల్లో అంగన్వాడీ సేవలను మరింత విస్తృతం చేయాలని నిర్ణయం తీసుకున్నట్లు ఆమె తెలిపారు. చిన్నిపిల్లల ఆరోగ్యం పట్ల మరింత శ్రద్ధ పెట్టాలన్నారు.

## చెవిరెడ్డికి అస్వస్థత..ఆసుపత్రికి తరలింపు

**విజయవాడ,నవంబరు 24(నినాదం):** వైసీపీ కీలక నేత చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి అస్వస్థతకు గురయ్యారు. హుటాహుటిన ఆయనను వైద్య పరీక్షల కోసం విజయవాడ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. గతకొంతకాలంగా వెరికోస్ వెయిన్స్‌తో చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి బాధపడుతున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే చెవిరెడ్డి అస్వస్థతకు గురైనట్లు సమాచారం. ఆస్పత్రిలో ఆయనకు వైద్యం అందిస్తున్నారు. అనంతరం డాక్టర్లు మీడియాకు చెవిరెడ్డి ఆరోగ్య పరిస్థితి గురించి వివరాలు వెల్లడించే అవకాశాలు ఉన్నాయి.కాగా, వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి హయాంలో జరిగిన ఏపీ లిక్కర్ స్కాం వెలుగులోకి వచ్చిన విషయం తెలిసిందే. ఈ కేసులో సంచలన విషయాలు బయటపడ్డాయి. ఈ కేసును సిట్ అధికారులకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అప్పగించారు. ఈ వ్యవహారంలో కీలకంగా ఉన్న వారిని సిట్ అధికారులు అరెస్ట్ చేశారు. సిట్ అధికారులు అరెస్ట్ చేసిన వారిలో చెవిరెడ్డి కూడా ఉన్నారు. ఆయనను పలు దఫాలుగా సిట్ అధికారులు విచారణ చేశారు. ఈ విచారణలో కీలక విషయాలు వెలుగులోకి వచ్చినట్లు వార్తలు వచ్చాయి. మద్యం స్కాం ద్వారా చెవిరెడ్డి, ఆయన కుటుంబ సభ్యులు భారీస్థాయిలో ఆస్తులను కొనుగోలు చేసినట్లు అధికారులు గుర్తించారు. ఈ ఆస్తులను జప్తుచేయాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ నేపథ్యంలోనే అధికారులకు ప్రభుత్వం కీలక ఆదేశాలు జారీ చేసింది.

## తిరుమల భక్తుల విశ్వాసం దెబ్బతీసిన వైకాపా

**-అనాటి బోర్డు అకృత్యాలతో కల్తీలడ్డూ వ్యవహారం**
**-ఎక్స్ వేదికగా వార్తను పోస్టు చేసిన పవన్ కళ్యాణ్**

**అమరావతి,నవంబరు 24(నినాదం):** వైకాపా ప్రభుత్వంలో టిటిడిబోర్డు, అధికారులు భక్తుల హృదయాలను విచ్ఛిన్నం చేశారని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ఆవేదన వ్యక్తం చేశారు. తిరుమల లడ్డూ ప్రసాదంలో కల్తీపై ఓ ఆంగ్ల పత్రికలో వచ్చిన వార్తను ఆయన ఎక్స్ వేదికగా పంచుకున్నారు. అప్పట్లో 20 కోట్ల కల్తీ లడ్డూలు విక్రయించారని ఆ వార్తలో పేర్కొన్నట్లు చెప్పారు. తిరుమల కేవలం ఆలయం కాదు.. మన భక్తికి మూలం. ఎంతో భక్తిభావంతో అక్కడికి వెళ్తాం. 2019-24 మధ్య రోజుకు 60వేల మంది చొప్పున దాదాపు 10.97 కోట్ల మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. వీరిలో రాష్ట్రపతి, ప్రధానితో పాటు రాజ్యాంగబద్ధమైన పదువులు చేపట్టినవారు, వివిధ రంగాల ప్రముఖులూ ఉన్నారు. వారందరి నమ్మకాన్ని గత పాలక మండలి వమ్ము చేసింది. మన విశ్వాసాల్ని విచ్ఛిన్నం చేసిందని పవన్ ఎక్స్ వేదికగా పేర్కొన్నారు.

## ఎస్సీల ఎదుగుదలకు

# అడ్డంకిగా క్రిమీలేయర్ !

సంపాదకీయం

ఎస్సీలలో క్రిమిలేయర్ విధానం అమలు చేయాలని ఇటీవల పదవీ విరమణ పొందేముందు భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయ్ చేసిన సూచన సమాజానికి ఓ హెచ్చరిక లాంటిది. రాజకీయ పార్టీలు దీనిపై చర్చించాలి. పార్లమెంట్ దీనిపై చర్చించాలి. ఎందుకంటే సామాజికంగా ఎస్సీలు అంతా అభ్యున్నతి చెందాలంటే ఇది అత్యావశ్యకం. అప్పుడే ఎస్సీలంతా ఉన్నతంగా ఎదుగుతారు. లేకుంటే రిజర్వేషన్లు ఎన్నేళ్లు పెట్టినా కొందరే తన్నుకుపోతారు. ఇది అమలు కాకపోవడం వల్ల కేవలం కొందరే రిజర్వేషన్ల లబ్దిని పొందుతున్నారు. దీంతో గత 75 ఏళ్లుగా కొందరే ఉద్యోగ, రాజకీయ లబ్ధి పొందుతూ వస్తున్నారు. వారి కుటుంబాలే సమాజాంలో వెలుగొందుతున్నాయి. పదవీ విరమణ పొందిన జస్టిస్ గవాయ్ దీనిని గట్టిగా సూచించి ఉంటే బాగుండేది. కేంద్రం కూడా ఎందుకో ఈ విషయంలో పట్టించుకోవడం లేదు. నిజానికి రిజర్వేషన్లను కొంతకాలం వరకే అమలు చేయాలి. ఒక కుటుంబం రిజర్వేషన్ల పొందిన తరవాత వారు ఉన్నతస్థానం చేరుకున్నాక వారిని క్రిమిలేయర్‌గా గుర్తించి, వారిని దూరం పెట్టాలి. ఉద్యోగాల్లో అయినా రాజకీయాల్లో అయినా ఇది చేసితీరాలి. ఇది లేకపోవడం వల్ల ఒకే కుటుంబానికి చెందిన వారు వారసత్వం గా రిజర్వేషన్ ఫలాలు పొందుతున్నారు. వెనకబడిన తరగతులు, షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ జాతులు, తెగల వారి మధ్యలో రాజ్యం ద్వారా ఈ రిజర్వేషన్ల విధానం సమానత్వం, ఏకరూప అభివృద్ధి సాధించవలసి వుంది. ఇందుకు బదులుగా, రిజర్వేషన్లు పొందిన కొన్ని కులాలు, కుటుంబాలే మళ్లీ మళ్లీ పొందుతూ అసమానతలను, వెనకబడిన వారి మధ్య మరింత వెనకబడిన పరిస్థితులను సృష్టించాయి. రిజర్వేషన్ల అమలు విధానాల ప్రభావాలను సమీక్ష చెయ్యడంలో ఆయా ప్రభుత్వాలు అనుసరించిన అలక్ష్యం, అలసత్వాలు ఈ ఆంతరిక వ్యత్యాసాల పెరుగుదలకు ఉపకరించాయి. హోదాలు, జీతభత్యాలతో సహా, అన్ని రకాల సంపద అవకాశాలూ ప్రతి ఒక్కరికీ పంచాలని రాజ్యాంగం నిర్దేశిరచిన సంగతిని ఈ విద్యావంతులైన సంపన్నశ్రేణి మరువరాదు. సాంకేతిక అంశాలను, సమాజాన్ని గందరగోళంలోకి నెట్టే తప్పుడు వాదనలను, భయాలను, స్వార్థపూరిత దుష్ప్రచారాలను కొనసాగించవద్దు. ప్రతి కులానికీ, జాతికీ, తెగకూ రిజర్వేషన్లలో పంపిణీ న్యాయం జరగటానికి వీలుగా, ఉపవర్గీకరణ చేసి, హేతుబద్ధీకరించాలని నలభైఏళ్లపాటు దండోరా ఉద్యమం జరిగింది. వర్గీకరణ వ్యతిరేకవాదులు ఆటంకాలు కల్పించి, చివరకు ఓడిపోయారు. ఇలా జరక్కుండా, అత్యంత వెనకబడిన అణగారిన కుటుంబాలకు, సమూహాలకు ప్రాధాన్యతలతో కూడిన ప్రాతినిధ్య న్యాయం కల్పించడానికి ఇప్పుడు సంపన్న శ్రేణిలో చేరినవారు ప్రగతిశీల దృక్పథంతో క్రీమీలేయర్ అమలును స్వాగతించాలి. అగ్రకులాల వారిని విమర్శిస్తున్న వారు ఈ క్రిమిలేయర్ గురించి మాట్లాడడం లేదు. ముఖ్యంగా దళితుల్లో చైతన్యం రావాలి. వారే రిజర్వేషన్ను క్రమబద్దీకరించే విషయంలో పోరాడాలి. అప్పుడే అస్సు రిజర్వేషన్లు పొందని వారికి న్యాయం జరగగలదు. ఉదాహరణకు ఓకుటుంబం తరాలుగా రిజర్వేషన్లను అనుభవిస్తోంది. వారు ఉన్నత స్థానానికి ఎదిగారు. పారిశ్రామిక వేత్తులుగా రాణిస్తున్నారు. ఇలా అనేకులు ముందు ఉన్నారు. కేవలం వీరిని ఉదాహరణగా చూపడం తప్ప వీరిగురించి వేరే ఉద్దేశ్యంతో కాదు. పన్న శ్రేణి అంటే క్రీమీలేయర్ విధానం ఎస్సీలలో ప్రవేశపెట్టడం అత్యంతావశ్యకం. జస్టిస్ గవాయ్ చేసిన సూచన ఇప్పుడు దేశవ్యాప్తంగా చర్చ కావాలి. ఎస్సీల్లో ఉపకులాల రిజర్వేషన్ల కోసం ఉద్యమించినట్లుగానే క్రిమిలేయర్ కోసం కూడా దళితులే ఉద్యమించాలి. ఈ డిమాండ్ చాలాకాలంగా ఉంది. అయితే విద్య, ఉద్యోగ రంగాల్లో రిజర్వేషన్ల ద్వారా అత్యధికంగా లబ్దిపొందిన ఎస్సీలు దీనిని వ్యతిరేకిస్తున్నారు. ఇది సరికాదు. ఎస్సీ వర్గీకరణ అనుకూల ఎస్సీ మేధావులు దీనిపై చర్చించాలి. ఈ సంపన్నశ్రేణి విధానం దగ్గరికి వచ్చేసరికి, ప్రగతి నిరోధకంగా వ్యవహరించడం సరికాదు. ఆధిపత్య కులాల వారి సంపదలకు ఏ విధమైన పరిమితులూ విధించనప్పుడు, తమకు మాత్రం ఈ సంపన్న శ్రేణి విధానం వర్తింపజేయాలని కోర్టులు, ప్రభుత్వాలు ఆలోచించడం అన్యాయం అని కొందరు వాదిస్తున్నారు. అయితే ఇక్కడ ఎస్సీలది సమస్య ఆర్థిక సమస్య కాదు, సామాజిక సమస్య. రాజ్యాంగం ప్రసాదించిన రిజర్వేషన్ ఫలాలు అందరికీ అందాల్సిన తరుణంలో కొందరే అనుభవించడం సరికాదు. ఎస్సీల్లో కొందరు మాత్రమే రిజర్వేషన్ల ఫలాలు పొంది ఆర్థికంగా బాగుపడినప్పటికీ, కులపరంగా మిగతా వారు వేదనకు గురవుతున్నారు. ఇదో రకంగా ఎస్సీల్లో దొరతనానికి పరాకష్టగా చూడాలి. ఎస్సీలో కొందరు పెద్ద దొరలు తయారవుతున్నారు. రిజర్వేషన్ల ఫలాలతో ఎదిగిన ఈ వర్గాల్లో చాలామంది అభివృద్ధి చెందిన ఇతర కులాలతో అంటకాగుతూ, తమ వర్గాలను విస్మరిస్తున్నారు. ఈ కారణంగా 90శాతం మిగతా ఎస్సీల్లో ఇప్పటికీ ఆధిపత్య కులాల సంపన్నులతో పోటీపడలేకపోతున్నారు. రిజర్వేషన్ల ద్వారా లబ్దిపొందిన వారే మళ్లీ మళ్లీ అవకాశాలు అందుకుంటూ తమ వారికి అడ్డుగా మారుతున్నారు. డబ్బు సంపాదనలో ముందున్న కొందరు తమ వర్గంలోని మిగతావారిని పైకి తీసుకుని రాలేకపోతున్నారు. సంపన్నశ్రేణిని గుర్తించి సరిచేయడం ద్వారానే ఈ సమస్యకు పరిష్కారం చూపగలం. అలాగే రిజర్వేషన్లు ఎల్లకాలం అనుభవించే హక్కునుంచి వీరిని దూరం చేయాల్సింది. భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్. గవాయ్ ఓ కార్యక్రమంలో మాట్లాడుస్తూ రిజర్వేషన్ల దగ్గరికి వచ్చినపుడు ఒక ఐఏఎస్ అధికారి సంతతిని, ఒక పేద వ్యవసాయ కూలీ సంతతిని సమానంగా చూడరాదని అన్నారు. ఇది వాస్తవం. నిజానికి రిజర్వేషన్ల నిచ్చెనలు ఎక్కిన ఎందరో మిగతా ఎస్సీల అభ్యున్నతికి పాటుపడుతున్న దాఖలాలు లేవు. అందువల్ల క్రీమిలేయర్ విధానం అమలు జరగాలి. ఒక కుటుంబానికి ఒకటి రెండుసార్లే రిజర్వేషన్లు అమలు కావాలి. అప్పుడే ఎస్సీలు సామాజికంగా ఎదుగగలరు.

# మరోమారు కుత్సిత బుద్దిని చాటుకున్న చైనా

### అరుణాచల్ యువతికి చైనాలో అవమానం -పాస్‌పోర్ట్ ఉన్నా..చెల్లదని వేధింపులు

న్యూఢిల్లీ, నినాదం: చైనా మరోమారు తన కుత్సిత బుద్దిని చాటుకుంది. అరుణాచల్ తమదే అన్న వాదన కోసం ఏ చిన్న అవకాశం దొరికినా వదలడం లేదు. తాజాగా ఇలాంటి ఘటన కలకలం రేపింది. చైనాలో షాంఘై పుడాంగ్ విమానాశ్రయంలో భారత మహిళకు వేధింపులు ఎదురయ్యాయి. అరుణాచల్ ప్రదేశ్ చైనాదే అంటూ తన భారత పాస్‌పోర్ట్‌ను గుర్తించేందుకు ఆ దేశ అధికారులు నిరాకరించారని ఆమె ఆరోపించారు. ఈ మేరకు జాతీయ మీడియా కథనాలు వెల్లడిరచాయి. ఈనెల 21న పెమా వాంగ్‌జోమ్ థాంగ్‌డోక్ అనే మహిళ లండన్ నుంచి జపాన్‌కు వెళ్లే విమానం ఎక్కారు. అయితే ట్రాన్సిట్ హాల్ట్ కోసం అది చైనా నగరం షాంఘైలో దిగింది. అక్కడ తన పాస్‌పోర్ట్‌ను అధికారులు తనిఖీ చేశారని ఆమె చెప్పారు. అందులో తాను పుట్టిన రాష్ట్రం పేరు అరుణాచల్ ప్రదేశ్ అని ఉందని వెల్లడిరచారు. అది చూసిన తర్వాత ఇమిగ్రేషన్ అధికారులు తన పాస్‌పోర్ట్ చెల్లదని ప్రకటించారని ఆమె ఆరోపించారు. వారు ఆ ఈశాన్య రాష్ట్రాన్ని చైనాలో భాగమని పట్టుబట్టారన్నారు. ఇమిగ్రేషన్ అధికారులు, చైనా ఈస్టర్న్ ఎయిర్‌లైన్స్ సిబ్బంది తనవైపు చూసి నవ్వారని, చైనీస్ పాస్‌పోర్ట్‌కు దరఖాస్తు చేసుకోమని హేళన చేశారని ఆమె వాపోయారు. చెల్లుబాటు అయ్యే వీసా ఉన్నా కూడా తన పాస్‌పోర్ట్‌ను స్వాధీనం చేసుకున్నారని, జపాన్ వెళ్లే విమానం ఎక్కనివ్వలేదని మీడియాకు వెల్లడిరచారు. తనను ట్రాన్సిట్ ఏరియాకే పరిమితం చేశారని, మళ్లీ టికెట్లు బుక్ చేసుకోనివ్వలేదని, చివరకు ఆహారం కొనేందుకు కూడా అంగీకరించలేదన్నారు. యూకేలోని ఫ్రెండ్ ద్వారా షాంఘైలోని భారత దౌత్య కార్యాలయాన్ని సంప్రదించిన తర్వాతే తనకు సహాయం అందిందని పేర్కొన్నారు. భారత అధికారుల సహాయంతోనే తాను అక్కడి నుంచి బయట పడినట్లు చెప్పారు. అలాగే దీనిపై తాను ప్రధాని మోదీకి, ఇతర సీనియర్ అధికారులకు లేఖ రాసినట్లు చెప్పారు. ఇదంతా భారత సార్వభౌమత్వాన్ని, అరుణాచల్ ప్రదేశ్ ప్రజలను అవమానించడమేనని ఆ లేఖలో అభివర్ణించారు. ఈ పెమా వాంగ్‌జోమ్ థాంగ్‌డోక్ ప్రస్తుతం యూకేలో నివసిస్తున్నారు.ఈ వ్యవహారంపై అధికారికంగా ఎలాంటి స్పందనా రాలేదు.

# అధికారిక వాహనం వదిలిన మాజీ సిజెఐ గవాయ్

న్యూఢిల్లీ, నినాదం: సుప్రీంకోర్టు 53వ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సూర్యకాంత్ సోమవారం ప్రమాణం చేసారు. ప్రమాణస్వీకార కార్యక్రమం అనంతరం మాజీ సీజేఐ జస్టిస్ గవాయ్ తాను వచ్చిన అధికారిక కారును కొత్త సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ కోసం రాష్ట్రపతి భవన్ వద్ద వదిలివెళ్లినట్లు జాతీయ మీడియా వర్గాలు వెల్లడిరచాయి. నిబంధనల ప్రకారం సీజేఐగా పదవీవిరమణ చేసిన అనంతరం మాజీ సీజేఐలు తాము ఉంటున్న అధికారిక నివాసాలను, సీజేఐకి ప్రభుత్వం ఇచ్చే ఇతర సౌకర్యాలను వీడాల్సి ఉంటుంది. అందులోభాగంగానే జస్టిస్ గవాయ్ కారును సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ కోసం రాష్ట్రపతి భవన్ వద్ద వదిలివెళ్లినట్లు తెలుస్తోంది. అయితే జస్టిస్ సూర్యకాంత్ బాధ్యతలు చేపట్టిన వెంటనే జస్టిస్ గవాయ్ కారును అక్కడే వదిలివేయడం గమనార్హం. ఈ ఏడాది మే 14వ తేదీన 52వ సీజేఐగా బాధ్యతలు చేపట్టిన జస్టిస్ బి.ఆర్.గవాయ్ పదవీకాలం ముగియడంతో సోమవారం నూతన సీజేఐగా జస్టిస్ సూర్యకాంత్ ప్రమాణం చేశారు.

# తెలంగాణ విజ్ఞాన ఖని- ఉస్మానియా విశ్వవిద్యాలయం

**హైదరాబాద్ రాజ్యంలో భారత భాష (ఉర్దూ) లో ఒక విశ్వవిద్యాలయాన్ని నెలకొల్పాలని 1873లో ఇద్దరు ప్రముఖ విద్యావేత్తలు రఫత్ యార్జంగ్, జమీలుద్దీన్ ఆఫ్గనిలు ప్రతిపాదించారు. వారి విన్నపం మేరకు డబ్ల్యు.ఎస్ బ్లంట్ అనే ఆంగ్లేయుడు అప్పటి ప్రధానమంత్రి అయిన రెండవ సాలార్జంగ్ తో కలిసి మాట్లాడారు. యూనివర్సిటీ ఆవశ్యకత గురించి ఒక ప్రతిపాదన తయారు చేయించి అప్పటి నిజాం రాజు మీర్ మహబూబ్ అలీ ఖాన్ కు అందజేయడం జరిగింది. ఆ తర్వాత ఈ విషయాన్ని ఏడవ నిజాం మీర్ ఉస్మాన్ అలీఖాన్ విద్యాశాఖ సలహాదారుడు ఎం టి ఏ మెహియా విద్యాశాఖ మార్పులను గురించి చెబుతూ విశ్వవిద్యాలయ అవసరాన్ని నొక్కి చెప్పారు. ఈ విషయాన్ని మళ్లీ లేవనెత్తి ఏడవ నిజాం మీరు ఉస్మాన్ అలీ ఖాన్ కు విన్నవించారు. 1913లో దారుల్ కాలేజీ విద్యార్థులు ఓల్డ్ బాయ్స్ సంఘంగా ఏర్పడి విశ్వవిద్యాలయ అవసరాన్ని గూర్చి ఒక ప్రతిపాదన నిజాం కు సమర్పించారు. దానితో నిజాం రాజు తన ఆర్థిక మంత్రి తో చర్చించి ఉస్మానియా యూనివర్సిటీ అనే నామకరణం తో అనుమతించాడు.**



:ఉస్మానియా యూనివర్సిటీ:యూనివర్సిటీ 1400 ఎకరాల్లో స్థాపించడానికి ఏడవ నిజాం మీరు ఉస్మాన్ అలీ ఖాన్ ఆగస్టు 28, 1918న ఒక రాజ శాసనాన్ని జారీ చేశాడు. దీని స్థాపనకు కచ్చితంగా నిర్ణయిస్తూ ఆగస్టు 7, 1919న ఇంకొక రాజ శాసనాన్ని జారీ చేశాడు. దీనికి సంబంధించిన తరగతులు కూడా అబిడ్స్ లోని కిరాయి ఇళ్లలో ప్రారంభమయ్యాయి. ఈ యూనివర్సిటీ ఉర్దూ భాషలో బోధన ప్రారంభించినప్పటికీ ఇంగ్లీషును ఒక ఖచ్చితమైన సబ్జెక్టుగా ఆర్ట్స్ సైన్స్ లలో ఎంచుకోవడం యూనివర్సిటీకి ఉర్దూ మీడియం లో కావాల్సిన పాఠ్యపుస్తకాల కోసం 1918 లోనే ఒక ట్రాన్స్లేషన్ కంపైలేషన్ బ్యూరోను స్థాపించాడు. దీనివల్ల ఐరోపా భాషాలోని ఆర్ట్స్ సైన్స్ పుస్తకాలను అనువాదం జరిగి విద్యార్థుల అవసరాలను సకాలంలో తీర్చేవి. ఆ తర్వాత నిజాం రాజు రెండు సమస్యలు ఎదుర్కొన్నాడు మొదటిది యూనివర్సిటీ నిర్మించే ప్రాంతం, రెండవది ఎలాంటి డిజైన్లు యూనివర్సిటీ కాలేజీ నిర్మాణం చేయాలనేవి ప్రొఫెసర్ ఫ్యాట్రిక్ జడస్ అనే ఆంగ్లేయుడు ఎంతో శ్రద్ధతో సర్వే చేసి ఇప్పటి 1400 ఎకరాల యూనివర్సిటీ ప్రాంగణాన్ని నిర్మాణం కోసం ఎన్నుకున్నాడు.

రెండవది ఇద్దరు హైదరాబాద్ ప్రముఖులు శిల్పులు దానిలో ఒకరు నవాబు జై రాజశిల్పి, మరొకరు సయ్యద్ అలీ రాజా ప్రైవేట్ శిల్పి, వీరిద్దరూ ఐరోపా దేశాలు తిరుగుతూ విశ్వవిద్యాలయ నిర్మాణంలో మునిగి ఉన్న బెల్జియన్ శిల్పి జాస్పర్ ను కలిసి అతని డిజైన్ 1933లో అతన్ని హైదరాబాద్ కు రప్పించారు. జాస్పర్ భారతదేశంలోని ప్రధాన పట్టణాలలో ఉన్న కట్టడాలను తిలకించి ప్రాచీన హిందూ మధ్యయుగ ముస్లిం ఆధునిక ఎరోపా కట్టడాలతో పరితమైన డిజైన్లు తయారుచేసి ఉస్మానియా ఆర్ట్స్ కళాశాల నిర్మాణం 1934లో మొదలుపెట్టి 1939లో రూ 36 లక్షల ఖర్చుతో పూర్తి చేశారు. అబిడ్స్ లో నడపబడుతున్న తరగతులను ఇక్కడికి మార్చారు. అదే ఉస్మానియాలలో లా కాలేజీ ఇంజనీరింగ్ సైన్స్ కళాశాలలో నిర్మాణంలో కూడా కనిపిస్తుంది.

యూనివర్సిటీలో విద్యా భాగాలు: తెలంగాణ ప్రాంతంలో స్థాపించిన ఉస్మానియా యూనివర్సిటీతో ఉన్నత విద్యకు ఆదరణ బాగా పెరిగి అనతి కాలంలోనే దీనికి అనుబంధ కళాశాలలో ప్రారంభమయ్యాయి. ఆ విధంగా 1921లో హైదరాబాద్ సిటీ కాలేజ్, అమరసటి సంవత్సరంలో నాంపల్లి లోని జనాన ఇంటర్మీడియట్ బాలికల కళాశాల, ఆ తర్వాత ఏడు సంవత్సరాల లో అంటే 1929 నుండి 30 లలో ఉస్మానియా మెడికల్ కాలేజీ ఇంజనీరింగ్ కాలేజీ, టీచర్ ట్రైనింగ్ కాలేజీలు రెండు ఒకటి బాలురకు చెందినది బాలికలకు చెందింది వరంగల్ ఇంటర్మీడియట్ కాలేజీలు వరుసగా స్థాపించబడ్డాయి. 1935వ సంవత్సరం వరకు హైదరాబాదు రాజ్యంలో తెలంగాణలో నిజాం కాలేజీ మహబూబ్ కాలేజీ సికింద్రాబాద్లో రెండు ఇంగ్లీష్ మీడియం ద్వారా మద్రాస్ యూనివర్సిటీ కింద నిర్వహించబడేవి. మిగిలిన 9 కాలేజీలు ఉస్మానియా పర్యవేక్షణలో ఉర్దూ మాధ్యమంలోనే కొనసాగుతుండేవి. ప్రభుత్వ ఉద్యోగం అర్హతకు ఉర్దూ తప్పనిసరి కావడంతో ఉర్దూ మాధ్యమంతో కొనసాగే ఉస్మానియా యూనివర్సిటీ దారి అనుబంధ కళాశాలకు గిరాకీ పెరిగి క్రమంగా 1949 వరకు హైదరాబాదు రాజ్యంలో కొనసాగే దాదాపు అన్ని కళాశాలలో ఉస్మానియా పర్యవేక్షణలోకి వచ్చాయి. ఈ విధంగా నిజాం పరిపాలన అంతమయ్యే నాటికి ఉస్మానియా యూనివర్సిటీ కింద 11 ఆర్ట్స్ సైన్స్ కళాశాలలో ఏడు వృత్తి విద్యా కళాశాలలో మొత్తం కలిపి 18 కళాశాలలో 6239 మంది విద్యార్థులు ఉన్నసవిద్యను కొనసాగించేవారు.

ఏడవ నిజం కాలంలోని కళాశాలలు: ఉన్నత విద్య గురించి మొట్టమొదట డిగ్రీ కళాశాలలో ఆర్ట్స్ కాలేజ్ ఈ కాలేజీని 1919లో స్థాపించారు. రెండవది సైన్స్ ఫ్యాకల్టీ ఈ కళాశాలను 1923లో స్థాపించారు. మూడవది నిజాం కాలేజీ ఈ కాలేజ్ ని 1887లో స్థాపించారు. టీచర్ ట్రైనింగ్ కాలేజ్ ఫర్ ఉమెన్ ఈ కాలేజ్ ని 1930 సంవత్సరంలో స్థాపించారు. మరొక టీచర్ ట్రైనింగ్ కాలేజ్ ఫర్ ఉమెన్ ఈ కాలేజ్ ని 1930 సంవత్సరంలో స్థాపించారు. ఇంజనీరింగ్ కాలేజ్ 1929లో స్థాపించారు. లా ఫ్యాకల్టీ 1923లో స్థాపించారు .మెడికల్ కాలేజ్ 1846ల స్థాపించారు. అగ్రికల్చర్ కాలేజ్ 1927లో స్థాపించారు. వెటర్నరీ కాలేజ్ 1948లో స్థాపించారు. ఈ యూనివర్సిటీ కింద ఉన్న ఇంటర్మీడియట్ కళాశాలలు సిటీ కాలేజ్ 1921లో స్థాపించారు. చాదర్ ఘాట్ కాలేజీ 1880లో స్థాపించారు 1866లో స్థాపించారు మహబూబ్ కాలేజీ 1062 స్థాపించారు. ఔరంగాబాద్ కాలేజ్ 1930లో స్థాపించారు .గుల్బర్గా కాలేజ్ 1930లో స్థాపించారు. వరంగల్ కాలేజీ 1935 సంవత్సరంలో స్థాపించారు. ఈ విధంగా ఏడవ నిజాం కాలంలో ఉన్నత విద్యాభివృద్ధికి ఏనలేని కృషి జరిగింది.

యూనివర్సిటీ సెకండ్ ఇయర్ విద్య: విద్యాభివృద్ధికి ఉన్నత విద్యనే కాక సెకండరీ ప్రైమరీ విద్య కూడా మంత్రి 21వ సంవత్సరంలో మొత్తం సెకండరీ ప్రైమరీ విద్యను పునర్వ్యవస్థీకరించారు. అన్ని సెకండరీ పాఠశాలల్లో ఇంగ్లీషులో ఒక సబ్జెక్టుగా చేర్చారు. మొత్తం హై స్కూల్స్ ను రెండు విభాగాలుగా విభజించారు. అవి ఒకటి ఇంగ్లీష్ హై స్కూల్ రెండవది ఉస్మానియా హైస్కూల్. మొదటిది ఇంగ్లీష్ మాద్య మంగళ మద్రాస్ యూనివర్సిటీ కి సంబంధించిన కోర్సులతో విద్యార్థులకు హై స్కూల్ లివింగ్ సర్టిఫికెట్ పరీక్షలు బోర్డు కిందికి తెచ్చారు. రెండవది ఉర్దూ మాధ్యమంగా ఉస్మానియా యూనివర్సిటీ కోర్సులతో విద్యార్థులను ఉస్మానియా మెట్రిక్ పరీక్షలకు తయారు చేశారు. ప్రభుత్వ ఉద్యోగానికి ఉర్దూ అర్హత కావడం వల్ల ఉర్దూ మధ్యమంగా గల ఉస్మానియా కోర్సులకు అధిక డిమాండ్ రావడంతో ఉస్మానియా స్కూల్ పెరిగాయి. ఈ విధంగా సెకండరీ విద్య పర్యవేక్షణ రెండు బోర్డుల కిందకి రావడంతో కొన్ని ఇబ్బందులు వచ్చాయి. దానితో 1943లో హైస్కూల్ లివింగ్ సర్టిఫికెట్ బోర్డును రద్దు చేస్తూ మొత్తం పరీక్షలు నిర్వహణ అంతా ఉస్మానియా కింద నడిచే బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ కిందికి తీసుకోవచ్చారు. అయినప్పటికీ లోకల్ బ్రిడ్జి కోర్సులకు దాని ఇంగ్లీష్ మాధ్యమం కింద ఉన్న స్కూల్స్కు కాలేజీల కోర్సులకు అలాగే ఇంగ్లీష్ మీడియం లోనే ఉంచి బోధన కొనసాగించారు. ఈ విధంగా విద్య వ్యవస్థలో ఉస్మానియా యూనివర్సిటీ భారతదేశం లోనే కాక దేశ విదేశాల్లో ఒక ప్రత్యేకమైన స్థానాన్ని సంపాదించుకుంది. ఈ విధంగా ఉస్మానియా యూనివర్సిటీ స్థాపన నిజాం రాజుల చొరవ వల్ల హైదరాబాద్ రాజ్యంలో తెలంగాణ ప్రాంతంలో అభివృద్ధి చెందిన గొప్ప యూనివర్సిటీ మన ఉస్మానియా యూనివర్సిటీ.

**పందిరి శ్రీనివాసులు**

**ఎంఏ( జాగ్రఫీ) బీఈడీ ఎంసీజే( జర్నలిజం) పిజి డిసిజే( జర్నలిజం) ఉస్మానియా యూనివర్సిటీ.**



# బాలీవుడ్ దిగ్గజ నటుడు ధర్మేంద్ర మృతి


### కొంతకాలంగా అనారోగ్యంతో చికిత్స

**ముంబై,నవంబర్24(నినాదం):**

భారత సినిమా రంగానికి అపారమైన సేవలందించిన బాలీవుడ్ లెజెండరీ నటుడు ధర్మేంద్ర కన్నుమూశారు. సోమవారం ఉదయం ఆయన తుది శ్వాస విడిచారు. ఆయన మరణవార్త తెలుసుకున్న పలువురు సినీ ప్రముఖులు ధర్మేంద్ర నివాసానికి చేరుకుని నివాళి అర్పించారు. 89 ఏండ్ల ధర్మేంద్ర గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. పది రోజుల క్రితం ముంబై లోని క్యాండి ఆస్పత్రిలో చేరి చికిత్స పొందారు. అప్పటినుంచి ఆయన ఆరోగ్యంపై రకరకాలుగా వార్తలు వచ్చాయి. ఇప్పటి వరకూ ధర్మేంద్ర వెంటిలేటర్‌పై ఉన్నారంటూ జాతీయ మీడియాలో వరుస కథనాలు వచ్చాయి. ఆరోగ్యం క్షీణించడంతో తుదిశ్వాస విడిచినట్లు తెలుస్తోంది.1958లో దిల్ బీ తేరా హమ్ బీ తేరే చిత్రంతో తెరంగేట్రం చేసిన ధర్మేంద్ర, తన కెరీర్‌లో 'షోలే', 'చుప్కే చుప్కే', 'ధర్మ్ వీర్', 'సీతా ఔర్ గీత', 'యాదోం కి బారాత్' వంటి ఎన్నో క్లాసిక్ సినిమాలతో అభిమానుల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారు. స్క్రీన్‌పై తన పవర్‌ఫుల్ డైలాగ్ డెలివరీ, మాస్ అప్పీల్, అద్భుతమైన స్టైల్‌తో ఆయనకు అభిమానులు 'హీ`మ్యాన్ ఆఫ్ బాలీవుడ్' అనే బిరుదు ఇచ్చారు. ధర్మేంద్ర నటించిన తాజా చిత్రం 'ఇక్కీస్ విడుదలకు సిద్ధమవుతోంది. ఇది పరమవీర చక్ర గ్రహీత లెఫ్టినెంట్ అరుణ్ ఖేతర్‌పాల్ జీవితకథ ఆధారంగా రూపొందిన చిత్రం. ఇందులో ఆయన హీరో తండ్రి పాత్రలో కనిపించనున్నారు. ఈ చిత్రం డిసెంబర్ 25న విడుదల కానుంది. ఇదిలావుంటే బాలీవుడ్ స్టార్ ధర్మేంద్ర అంత్యక్రియలను అత్యంత గోప్యంగా నిర్వహించారు. ముంబైలోని పవన్ హన్స్ శ్మశానవాటికలో ఆయన అంత్యక్రియలు చేపట్టారు. వార్త తెలిసన వెంటనే ధర్మేంద్ర భార్య , ప్రఖ్యాత నటి హేమామాలిని, ధర్మేంద్ర కుమార్తె ఈషా డియోల్.. శ్మశానవాటికకు చేరుకున్నారు.

### ధర్మేంద్ర మృతికి పలువురు సంతాపం

సోమవారం ధర్మేంద్ర ఆరోగ్యం విషమించడంతో ఆయన కన్నుమూశారు.. సినీ ప్రముఖులు ఆయనకు నివాళులర్పించారు. ఆయనతో ఉన్న అనుబంధాన్ని సోషల్ మీడియా వేదికగా గుర్తుచేసుకున్నారు. ధర్మేంద్ర పార్థివ దేహాన్ని కుటుంబ సభ్యులు అంబులెన్స్‌లో స్థానిక విల్లే పార్లీ శ్మశాన వాటికకు తరలించారు. ధర్మేంద్ర కన్నుమూశారన్న సమాచారం తెలుసుకున్న సినీ, రాజకీయ ప్రముఖులు ఆయన భౌతిక కాయాన్ని కడసారి చూసేందుకు శ్మశాన వాటికకే తరలివచ్చి, నివాళులర్పించారు. ధర్మేంద్ర మృతిపట్ల రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని మోదీ సంతాపం వ్యక్తం చేశారు. 'భారతీయ సినిమాలో ఒక శకం ముగిసింది. తన నటనతో అనేక పాత్రలకు వన్నె తెచ్చారు. ఇది ఎంతో విచారకరమైన సమయం. ధర్మేంద్ర కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా. చిత్ర పరిశ్రమకు తీరని లోటు ' అని రాష్ట్రపతి ముర్ము, ప్రధాని మోదీ ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టారు. ధర్మేంద్ర మృతిపట్ల దర్శక, నిర్మాత కరణ్‌జోహార్ కూడా విచారం వ్యక్తం చేశారు. ఒక శకం ముగిసిందన్నారు. 'మెగాస్టార్, గొప్ప అందగాడు, ఇండియన్ సినిమా లెజెండ్ వన్ అండ్ ఓన్లీ ధర్మేంద్రజీ మిమ్మల్ని ఎంతో మిస్ అవుతున్నాం' అని పేర్కొన్నారు.




ధర్మేంద్ర 1935 డిసెంబరు 8న జన్మించారు. ఆయన పూర్తి పేరు ధర్మేంద్ర కెవల్ క్రిషన్ దేవోల్. 1954లో ప్రకాశ్‌కౌర్‌ను వివాహం చేసుకున్నారు. 1980లో బాలీవుడ్ సీనియర్ నటి హేమమాలినిని రెండో వివాహం చేసుకున్నారు. ధర్మేంద్రకు సన్నీ, బాబీ, ఈషా సహా ఆరుగురు సంతానం. బాలీవుడ్ హీ`మ్యాన్‌గా పేరుతెచ్చుకున్న ఆయన నటనకు అనేక అవార్డులు వచ్చాయి. చిత్ర పరిశ్రమకు ఆయన చేసిన సేవలకు గానూ కేంద్ర ప్రభుత్వం 2012లో పద్మభూషణ్‌తో సత్కరించింది. ధర్మేంద్ర రాజకీయాల్లోనూ రాణించారు. 2004లో బికనీర్ నుంచి భాజపా ఎంపీగా గెలుపొందారు. 1960లో 'దిల్ బీ తేరా హమ్ బీ తేరే'తో నటుడిగా కెరీర్‌ను ఆరంభించిన ధర్మేంద్ర. అతని సుదీర్ఘ కెరీర్‌లో సుమధురమైన గీతాలు ఎన్నో ఉన్నాయి. ధర్మేంద్ర నటించిన ఆల్ టైం హిట్ సాంగ్స్ కేటగిరీలో లోఫర్ చిత్రంలోని పాట నిలుస్తుంది. ఓ ఆజ్ మౌసమ్ బడా బేహిమాన్ హై అంటూ సాగే పాటలో ధర్మేంద్ర తన యాక్టింగ్ స్కిల్స్‌తో థ్రిల్ పుట్టిస్తాడు. లవర్ బాయ్ రోల్‌ను చాలా డిఫరెంట్‌గా పర్ఫార్మ్ చేశాడు. పాటలో ఉన్న సాహిత్యాన్ని తన హావభావాలతో ధర్మేంద్ర పలికించిన తీరు ఇప్పటికీ బాలీవుడ్ ప్రేక్షకుల్ని ఆకట్టుకుంటుంది. 1973లో లోఫర్ చిత్రం రిలీజైంది. లక్ష్మీ కాంత్ ప్యారేలాల్ ఆ ఫిల్మ్‌కు మ్యూజిక్ అందించారు. ఆ పాటను ఆనంద్ భక్షీ రాశారు. ఆ వండర్‌ఫుల్ సాంగ్‌ను పాడిరది మహమ్మద్ రఫీ. తన స్వరంతో రఫీ ఆ సాహిత్యంలోని అద్భుతాన్ని చూపించారు.

ఆయన 'అన్‌పఢ్ ', 'బందినీ', 'అనుపమ', 'ఆయా సావన్ జూమ్ కే' తదితర చిత్రాలతో నటుడిగా మంచి పేరు తెచ్చుకున్నారు. ఆ తర్వాత 'షోలే', 'ధర్మవీర్', 'చుప్కే చుప్కే', 'మేరా గావ్ మేరా దేశ్', 'డ్రీమ్ గర్ల్' వంటి చిత్రాలు బాక్సాఫీస్ వద్ద ఘన విజయాన్ని నమోదు చేశాయి. ధర్మేంద్ర కెరీర్‌లో దాదాపు 300లకు పైగా చిత్రాల్లో నటించారు. చివరిగా షాహిద్ కపూర్, కృతి సనన్‌ల 'తేరీ బాతోమే ఐసా ఉల్జా జియా' చిత్రంలో వెండితెరపై కనిపించారు.

### రొమాంటిక్‌తో పాటు.. యాక్షన్ హీరో

బాలీవుడ్ నటుడు ధర్మేంద్ర యాక్షన్ హీరోగానే కాదు.. ఆయన రొమాంటిక్ అపీల్‌తోనూ ప్రేక్షకుల్ని థ్రిల్ చేశాడు. ఆరు దశాబ్దాల ఫిల్మ్ కెరీర్‌లో ఎన్నో హిట్స్ సాంగ్స్‌లో నటించారు



ఇక ధర్మేంద్ర మాత్రం తన నటనతో అందమైన పదాలు పలకలేని భావాన్ని వ్యక్త పరిచారు. చాలా డెప్త్‌గా ఉండే ఆ పాటను.. తన కంటి కదలికలతో ..చాలా స్మూత్‌గా నటిస్తూ ధర్మేంద్ర అప్పటి ప్రేక్షకుల్ని విశేషంగా ఆకర్షించాడు. ఆ క్యారెక్టర్‌లో ఉన్న గాఢత్వాన్ని చాలా నేచురల్‌గా నటిస్తూ ఆ పాటలో ప్రజెంట్ చేశారు. సైలెంట్‌గా వేదనకు గురవుతున్న ఆ భావాన్ని ధర్మేంద్ర తన నటనతో వ్యక్తం చేసిన తీరు అనిర్వచనీయం. ఆనెవాలా కోహీ తూఫాన్ హై అంటూ ఆయన తన యాక్టింగ్‌తో ఆ పాటకు వన్నెతెచ్చారు. 1977లో రిలీజైన డ్రీమ్‌గర్ల్ చిత్రంలోని కిసీ షాయర్ కి గజల్ డ్రీమ్‌గర్ల్ అంటూ సాగే పాట ధర్మేంద్ర కెరీర్‌లో మరో హైలెట్. ఈ ఫిల్మ్‌లో డ్రీమ్‌గర్ల్ పాత్రను హెమామాలిని పోషించింది. అయితే ధర్మేంద్ర, హేమా మాలినీ మధ్య రొమాంటిక్ కెమిస్ట్రీ ఈ ఫిల్మ్‌లో చూడవచ్చు. పల్ పల్ దిల్ కీ పాస్(బ్లాక్ మెయిల్, 1973), హమ్ బెవఫా హర్‌గిజ్ నా తే(షాలిమార్, 1978), ఆప్‌కీ నజరోన్ నే సంజా(అన్‌పడ్, 1962), అబ్ కీ సాజన్ సావన్ మే(చుప్కే చుప్కే(1975), యే దిల్ తుమ్ బిన్ లత్తా నహీ(ఇజ్జత్, 1968), సాతియా నహీ జానా కీ జీ నా లగే(ఆయా సావన్ జూమ్ కే, 1969), యే దోస్తీ హమ్ నహీ తోడేంగే(షోలే, 1975), ఓ మేరీ మెహబూబా(ధరమ్ వీర్, 1977), మై జాత్ యమ్లా పగ్లా దీవానా(ప్రతిజ్ఞ, 1975), అరే రఫా రఫా దేకో(కహానీ కస్మత్ కీ, 1973), జిల్‌మిల్ సితారో కా ఆంగన్ హోగా(జీవన్ మృత్యు, 1970), కల్ హి హసీన్ ములాకత్ కే లియే(చారల్, 1976), కో హసీనా జబ్ రూత్ జాతి హై(షోలే, 1975) లాంటి ఎన్నో హిట్ సాంగ్స్‌లో ధర్మేంద్ర నటించారు.

# పరగడుపున ఉప్పునీళ్లు తాగితే..



ఉప్పు ఆరోగ్యానికి అంత మంచిది కాదనేది చాలామంది నిపుణులు చెబుతున్న మాట. ఉప్పు లేకుండా చేసే పలు వంటలు కూడా వచ్చేశాయి. ఉప్పు వల్ల అధిక రక్తపోటు వంటి సమస్యలు వస్తాయని వైద్యులు కూడా హెచ్చరిస్తున్నారు.అయితే మన శరీరానికి కావలసిన పోషకాలు ఉప్పులో కూడా ఉంటాయి. శరీరంలో సోడియం స్థాయి తగ్గితే చాలా సమస్యలు ఎదురవుతాయి.అయితే రిఫైన్డ్? సాల్ట్? మన ఆరోగ్యానికి హానికరం. రిఫైన్డ్? ఉప్పు కాకుండా హిమాలయన్? సాల్ట్?, రాక్? సాల్ట్?, పింక్? సాల్ట్?, అన్?రిఫైన్డ్? సాల్ట్? వాడటం మంచిది. ఉప్పులోని అయోడిన్? థైరాయిడ్? పనితీరును మెరుగుపరుస్తుంది. అయితే రోజూ పరగడపునే ఉప్పు కలిపిన నీళ్లు తాగడం మన ఆరోగ్యానికి ఎలాంటి ఫలితాలను ఇస్తుందో ఇప్పుడు తెలుసుకుందాం..

**ఎలా పనిచేస్తుంది..**
రోజూ పరగడపున ఒక గ్లాసు ఉప్పు కలిపిన గోరువెచ్చని నీళ్లు తాగడం వల్ల ఆరోగ్యానికి చాలా ప్రయోజనాలు ఉన్నాయంటున్నారు నిపుణులు. ఇది శరీరానికి ఒక పవర్? బూస్టర్?లా పనిచేస్తుందంటున్నారు. ప్రాచీన కాలం నుంచీ ఉన్న ఈ చిట్కాని పాటించడం ఆరోగ్యానికి మంచిదని సూచిస్తున్నారు. ఉప్పు నీరులో సోడియం, పొటాషియం, క్లోరైడ్ వంటి ఎలక్ట్రోలైట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరంలో నీటి సమతుల్యతను కాపాడతాయి.నరాలు, కండరాల పనితీరును మెరుగుపరుస్తాయి. ఉదయాన్నే ఉప్పు నీళ్లు తాగితే డీహైడ్రేషన్ సమస్యలు దూరమవుతాయి. జిమ్‌కి వెళ్ళేముందు తాగితే, వర్కౌట్ ఎనర్జీ డబుల్ అవుతుంది! పరిశోధనల ప్రకారం, ఈ ఎలక్ట్రోలైట్లు మన శరీరంలోని కణాలను రీచార్జ్ చేస్తాయి, ఫలితంగా మొత్తం రోజు ఫ్రెష్‌గా ఉంటాం. ఇది కేవలం ఒక డ్రింక్ కాదు.. శరీరానికి ఒక ఎనర్జీ బూస్టర్?లా పనిచేస్తుంది!ఉప్పు నీళ్లు తాగడం వల్ల జీర్ణవ్యవస్థ పనితీరు మెరుగుపడుతుంది. ఇది కడుపులో హైడ్రోక్లోరిక్ యాసిడ్ (%ఎజశ్రీ%) ఉత్పత్తిని పెంచుతుంది, జీర్ణ ఎంజైమ్‌లను స్టిమ్యులేట్ చేస్తుంది. ఫలితంగా ఆహారం సులభంగా జీర్ణమవుతుంది, పోషకాలు మెరుగ్గా శోషించబడతాయి. గ్యాస్ట్రిక్, మలబద్ధకం, బ్లోటింగ్ వంటి సమస్యలు దూరమవుతాయి. ఉప్పు నీరు శరీరంలోని మైక్రోస్కోపిక్ టాక్సిన్‌లను, ఫెకల్ మ్యాటర్‌ను ఫ్లష్ అవుట్ చేస్తుంది, ఇది నేచురల్ డిటాక్స్ మెథడ్?లా పనిచేస్తుంది!చర్మ సమస్యలు ఎక్జిమా, స్కిన్ పసోరియాసిస్ వంటివి తగ్గుతాయి, మినరల్స్ చర్మాన్ని హైడ్రేట్ చేస్తాయి. గొంతు నొప్పి, దగ్గు, జలుబు, అలర్జీ వంటి శ్వాసకోశ సమస్యలకు ఇది మంచి ఔషధంలా పనిచేస్తుంది. గొంతు నొప్పి ఉన్నప్పుడు ఉప్పునీటితో పుక్కిలిస్తే తక్షణ ఉపశమనం లభిస్తుంది. ఇది రోగనిరోధక శక్తిని కూడా బూస్ట్ చేస్తుంది, ఫలితంగా రోజువారీ ఇన్ఫెక్షన్‌లు తగ్గుతాయి.

**ఎలా చేయాలి..**
1 గ్లాసు గోరు వెచ్చని నీటిలో 1/4 టీస్పూన్ ఉప్పు కలిపి తాగాలి. హిమాలయన్ పింక్ సాల్ట్ లేదా అన్‌-రిఫైన్డ్ సాల్ట్ ఉపయోగిస్తే మంచి ఫలితం ఉంటుంది. ఉదయం పరగడపునే తాగాలి. అయితే అధిక రక్తపోటు, గుండె సమస్యలు ఉన్న వాళ్లు ఉప్పు నీటి జోలికి పోకపోవడమే మంచిది. అధిక మోతాదులో తాగితే దుష్ప్రభావాలు కలుగుతాయి. కావున మితంగా తాగితేనే మంచి ఫలితాన్ని పొందవచ్చు. ఆరోగ్యకరమైన జీవనశైలి కోసం పోషకాహారం, వ్యాయామం తప్పనిసరిగా అలవాటుగా మార్చుకుంటే ఎలాంటి అనారోగ్యం దరిచేరదు.

## ఈ ఆకులను చీప్‌గా చూడొద్దు

-ఆ వ్యాధికి దివ్య ఔషధం.. రోజూ ఒక్కటి తింటే



దొడ్డపత్రి దీన్ని కర్పూరవల్లి అని కూడా పిలుస్తారు. ఇదొక సుగంధ మూలిక మొక్క, దీనిని తమిళంలో కర్పూరవల్లి, కన్నడలో దొడ్డ పత్రి, మలయాళంలో చోమరా అని పిలుస్తారు.ఈ మొక్క ఆకులను సాంప్రదాయ వైద్యంలో దగ్గు, గొంతు నొప్పి, జ్వరం, శ్వాసకోశ సమస్యలు వంటి వాటికి ఉపయోగిస్తారు. ఇది ఆరోగ్యానికి చాలా ప్రభావవంతంగా ఉంటుంది. ఇందులో శోథ నిరోధక, యాంటీ బాక్టీరియల్ లక్షణాలు ఉన్నాయి. దొడ్డపత్రే డయాబెటిక్ రోగులకు అనేక సమస్యలను నివారించడంలో సహాయపడుతుంది.డయాబెటిక్ రోగులలో, షుగర్ లెవెల్స్ ఎక్కువగా ఉండడం కారణంగా శరీరంలోని రక్త నాళాలు దెబ్బతినడం ప్రారంభిస్తాయి. ఇది రక్తపోటు ప్రభావాన్ని పెంచుతుంది. అటువంటి పరిస్థితిలో ఈ దొడ్డపత్రి ఆకును తినడం ద్వారా షుగర్‌తో పాటు రక్తపోటును కూడా నియంత్రణలో ఉంచుకోవచ్చు.మధుమేహం ఉన్నవారిలో మలబద్ధకం ఒక సాధారణ సమస్య. ఎల్డర్‌బెర్రీ మొక్క ఆకులను నమలడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది. ఇది ప్రేగు కదలికలను మెరుగుపరుస్తుంది. అలాగే భేదిమందుగా కూడా పనిచేస్తుంది. ఇది కడుపును శుభ్రపరుస్తుంది. మలబద్ధకాన్ని నివారిస్తుంది.ఒక నిర్దిష్ట వయస్సు తర్వాత న్యూరోపతి సమస్య అన్ని డయాబెటిక్ రోగులను ఇబ్బంది పెట్టడం ప్రారంభిస్తుంది. ఈ ఆకులలోని యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు ఈ సమస్యను తగ్గించడంలో సహాయపడతాయి. అంతేకాకుండా, దాని యాంటీ బాక్టీరియల్, యాంటీ ఫంగల్ లక్షణాలు డయాబెటిక్ రోగులను ఇన్ఫెక్షన్ల నుండి రక్షిస్తాయి.మీకు కూడా డయాబెటిస్ ఉంటే, మీ ఇంటి పెరట్లో ఈ దొడ్డపత్రి ఆకు మొక్కను నాటండి. ఆకులు కాచిన తర్వాత ప్రతి ఉదయం ఖాళీ కడుపుతో పెద్ద ఆకును తీసుకొని నమిలి తినండి. అలా కాకుండే దాని ఆకులతో టీ లేదా కషాయాలను తయారు చేసుకుని త్రాగవచ్చు. ఇది మీ ఆరోగ్యానికి కూడా మేలు చేస్తుంది.

## ఈ జ్యూస్ రోజుకో గ్లాస్ చాలు.. డాక్టర్‌తో పనే ఉండదు..!



యాపిల్ జ్యూస్ విటమిన్లు, యాంటీఆక్సిడెంట్లతో సమృద్ధిగా లభిస్తాయి. ఇది అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. యాపిల్ జ్యూస్‌లో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది.ఇది రోగనిరోధక వ్యవస్థను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. అంటువ్యాధులకు వ్యతిరేకంగా పోరాడటంలో సహాయపడుతుంది.యాపిల్ జ్యూస్‌లో పొటాషియం అధికంగా ఉంటుంది, ఇది రక్తపోటును నియంత్రించడంలో గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది. యాపిల్ జ్యూస్‌లో ఫైబర్ అధికంగా ఉంటుంది, ఇది జీర్ణక్రియను మెరుగుపరచడానికి మలబద్ధకాన్ని నివారించడంలో సహాయపడుతుంది.యాపిల్ జ్యూస్‌లో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి, ఇవి ఫ్రీ రాడికల్స్ వల్ల కలిగే నష్టం నుంచి శరీరాన్ని రక్షించడంలో సహాయపడతాయి, ఇది క్యాన్సర్‌కు కారణమవుతుంది.యాపిల్ జ్యూస్‌లో కాల్షియం అధికంగా ఉంటుంది, ఇది ఎముకలను బలోపేతం చేయడానికి ఆస్టియోపోరోసిస్ ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది.యాపిల్ జ్యూస్ కోసం కావలసినవి 4 పెద్ద యాపిల్స్ తొక్క తీసి, కోర్ తీసేసి ముక్కలుగా కట్ చేసుకోవాలి. తరువాత ఒక జ్యూసర్‌లో ఆపిల్ ముక్కలు, నీరు, నిమ్మరసం, తేనె వేసి బాగా జ్యూస్ చేయండి. ఇప్పుడు ఈ జ్యూస్ ను ఒక గ్లాసులో పోసి కూల్‌గా లేదా అలాగే తీసుకోవచ్చు.

## ఫిష్ ఆయిల్ బెనిఫిట్స్ తెలిస్తే అస్సలు విడిచిపెట్టరు..!



ఫిష్ ఆయిల్ గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. చేపనూనెలో ఒమేగా 3 కొవ్వు ఆమ్లాలు, ఐకోసాపెంటోనోయిక్ ఆమ్లం, డోకోసాహెక్సెనోయిక్ ఆమ్లం. ఇది ట్రైగ్లిజరైడ్స్ స్థాయిని తగ్గించడంలో మెడిసిన్‌లా పనిచేస్తుంది.ఇది గుండె జబ్బుల ప్రమాదాన్ని కూడా తగ్గిస్తుంది. ఫిష్ ఆయిల్ క్యాప్సుల్‌లో 400 నుంచి1000 ఐయూ పరిమాణంలో విటమిన్ డి లభిస్తుంది. ఎముకలను బలంగా మార్చడంలో ఇది సహాయపడుతుంది. విటమిన్ డి కాల్షియం శోషణను కూడా మెరుగుపరుస్తుంది. ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ తీసుకుంటే శ్వాసకోశ సమస్యలు తగ్గుతాయి. ముఖ్యంగా, ఒమేగా 3 కొవ్వు ఆమ్లాలు ఐకోసపెంటెనోయిక్ ఆమ్లం, డోకోసాహెక్సెనోయిక్ ఆమ్లం చాలా లాభాలున్నాయి. ఫిష్ ఆయిల్‌లో విటమిన్ ఎ లభిస్తుంది. ఇది కంటిని ఆరోగ్యంగా మార్చుతుంది. ఫిష్ ఆయిల్ తీసుకుంటే కంటి సంబంధిత సమస్యలు రావు. కణాలు ఆరోగ్యంగా మారుతాయి.ఫిష్ ఆయిల్‌లో ఫిష్ ఆయిల్ సెలీనియం అధికంగా లభిస్తుంది. ఇది ఒక బల మైన యాంటీ ఆక్సిడెంట్. ఇది కణాలను ఆరో గ్యంగా మార్చుతుంది. వ్యాధినిరోధకశక్తిని బలం గా మార్చుతుంది. ఫిష్ ఆయిల్‌లో అతి తక్కువ మోతాదులో కాల్షియం లభిస్తుంది. ఇది ఎముకలను బలంగా మార్చుతుంది.ఫిష్ ఆయిల్‌లో అతి తక్కువ మోతాదులో కాల్షియం లభిస్తుంది. ఇది ఎముకలను బలంగా మార్చుతుంది. ఒక సర్వింగ్‌లో 50 నుంచి 60 మిల్లీ గ్రాముల ఫాస్పరస్ లభిస్తుంది. ఇది ఎముకలను, దంతాలను బలంగా మార్చుతుంది. కో ఎంజైమ్ 10 అనేది షిష్ ఆయిల్‌లో అధికంగా లభిస్తుంది. ఇది కణాలకు కావాల్సిన శక్తిని అందించడంలో సహాయపడుతుంది.




ఇన్వెస్టర్లకు అలర్ట్..

## ఏడాదిలో 1600 శాతం రాబడి ఇచ్చిన సిగరెట్ల కంపెనీ..!



సిగరెట్లు, పొగాకు ఉత్పత్తులను తయారు చేసే స్మాల్ క్యాప్ కంపెనీ అయిన ఎలైట్‌కాన్ ఇంటర్నేషనల్ షేర్లు సోమవారం స్ట్రాంగ్ కమ్‌బ్యాక్ ఇచ్చాయి. ఇటీవలి క్షీణతను తగ్గించి 5 శాతం అప్పర్ సర్క్యూట్‌ను తాకాయి.దాని షేర్లు BSEలో రూ.109.75కి చేరుకున్నాయి. గతంలో ఈ స్టాక్ వరుసగా 11 సెషన్‌లుగా క్షీణిస్తూ వచ్చింది. చాలా రోజులుగా లోయర్ సర్క్యూట్‌లో నిలిచిపోయింది. అయితే స్టాక్ రోజు చివరిలో రూ.105.10 వద్ద ముగిసింది. సోమవారం ర్యాలీకి భారీ కొనుగోళ్లు కారణమని చెబుతున్నారు. గత వారం సగటు వాల్యూమ్ 100,000 షేర్లు, నెలవారీ సగటు వాల్యూమ్ 400,000 షేర్లతో పోలిస్తే, ఈ కాలంలో దాదాపు 1.6 మిలియన్ షేర్లు ట్రేడ్ అయ్యాయి. మొత్తం మీద బలహీనమైన ఆర్థిక ఫలితాలు ఉన్నప్పటికీ, భారీ వాల్యూమ్, పెట్టుబడిదారుల ఆసక్తిలో ఆకస్మిక పెరుగుదల స్టాక్‌ను పునరుద్ధరించాయి.

**ఒక్క ఏడాదిలో 1600 శాతం రాబడి**
ఇటీవలి నెలల్లో ఎలైట్కాన్ ఇంటర్నేషనల్ స్టాక్ చాలా అస్థిరంగా ఉంది. ఈ స్టాక్ ఒక నెలలో 28.5 శాతం పడిపోయింది. 3 నెలల్లో 74.5 శాతం తగ్గుదల కనిపించింది. ఆరు నెలల్లో ఇది 198 శాతం పెరిగింది. ప్రాతిపదికన 960 శాతం పెరుగుదల ఉంది. ఇది ఒక సంవత్సరంలో 1,584 శాతం గొప్ప రాబడిని ఇచ్చింది. అదే సమయంలో ఈ స్టాక్ మూడు సంవత్సరాలలో 9723 శాతం, ఐదు సంవత్సరాలలో 9852 శాతం మల్టీబ్యాగర్ రాబడిని ఇచ్చింది.

**బలహీనమైన ~2 ఫలితాలు**
కంపెనీ ఇటీవల తన రెండవ త్రైమాసిక ఫలితాలను విడుదల చేసింది, ఇది క్షీణతను చూపించింది. కన్సాలిడేటెడ్ నికర లాభం రూ.183.61 కోట్ల నుండి రూ.101.87 కోట్లకు పడిపోయింది. ఆదాయం రూ.3,73 9.87 కోట్ల నుండి రూ.2,1 95.86 కోట్లకు పడిపోయింది. బలహీన మైన ఫలితాలు ఉన్నప్పటికీ, సోమవారం బలమైన కొనుగోళ్లు మార్కెట్‌ను ఆశ్చర్యపరిచాయి. కంపెనీ 50 కంటే ఎక్కువ దేశాలలో కార్యకలాపాలు నిర్వహిస్తోంది.

**డివిడెండ్ ప్రకటన**
2025-26 ఆర్థిక సంవత్సరానికి కంపెనీ ఒక్కో షేరుకు రూ.0.05 మధ్యంతర డివిడెం డ్ ప్రకటించింది. దీనికి రికార్డ్ తేదీ నవంబర్ 12. ఈ స్టాక్ 52 వారాల గరిష్ట స్థాయి రూ.422.65 కాగా ప్రస్తుతం రూ.105.10 వద్ద ట్రేడవుతోంది. కంపెనీ మార్కెట్ క్యాప్ రూ.16,800 కోట్లు.

## రూ.10 లక్షలలోపు బడ్జెట్‌లో ఇండియాలో టాప్ బెస్ట్ కార్లు ఇవే..

**-ఎక్కువ మైలేజ్..**
**లగ్జరీ లుక్**



దీవర్ Budget Cars: కారు కొనాలంటే లక్షలకు లక్షలు ఖర్చు పెట్టాల్సి ఉంటుంది. మధ్యతరగతి ప్రజలు కారు తీసుకోవాలంటే అతి కష్టంతో కూడుకున్న పని. కారు కోసం వెహికల్ లోన్లు అన్నీ బ్యాంకులు ఆఫర్ చేస్తున్నాయి.దీంతో ఉద్యోగులు, వ్యాపారులు కార్ లోన్ తీసుకుని ఈఎంఐ రూపంలో చెల్లిస్తూ ఉంటారు. అలాంటి వారి కోసం మార్కెట్లో రూ.10లక్షల లోపు వచ్చే బడ్జెట్ ఫ్రెండ్లీ కార్లు చాలా అందు బాటులో ఉన్నాయి. పెట్రోల్, డీజిల్‌తో సం బంధం లేకుండా అధిక మైలేజ్ ఇచ్చే సీఎన ్జీ కార్లు ఇప్పుడు ఆటోమొబైల్ మార్కెట్‌ను శాసిస్తున్నాయి. రూ.10 లక్షలలోపు బడ్జెట్‌లో బెస్ట్ సీఎన్‌జీ కార్లు ఏవేవి ఉన్నాయో ఇప్పుడు చూద్దాం.

**టాటా నెక్సాన్**
టాటా నెక్సాన్ భారత్‌లో తొలి , ఏకైక టర్బో-పెట్రోల్ సీఎన్‌జీ ఎస్‌యూవీ కారు. ఇది 17.44 కిమీ/కిలో ఇంధన సామర్థ్యంతో ఉంది. అంతేకాకుండా ఇది పనోరమిక్ సన్‌రూఫ్‌ను కలిగి ఉంది. 1.2-లీటర్, 3-సిలిండర్ టర్బోచార్జ్డ్ ఇంజిన్ CNG మోడ్‌లో కూడా శక్తివంతమైన 100, 170చీఎ%ను ఉత్పత్తి చేస్తుంది. దీని ధర రూ.10 లక్షల కంటే తక్కువ ఉండగా.. అనేక వేరియంట్లలో అందుబాటులోకి వచ్చింది. బడ్జెట్‌లో కారు కొనుగోలు చేయాలనుకుం టే ఇది మంచిగా ఎంపిక

**మారుతి ఎస్-ప్రెస్సో**
ఇది భారత మార్కెట్లో అత్యంత సరసమైన ఫ్యాక్టరీ-ఫిటెడ్ ఎస్‌యూవీలలో ఒకటిగా ఉంది. 1.0-లీటర్ ఇంజిన్‌పై 57పిఎస్, 82.1 ఎన్‌ఎమ్‌లను ఉత్పత్తి చేస్తుంది. ఇరుకైన వీధుల్లో కూడా ఈ కారుతో సులు వుగా వెళ్లవచ్చు. తక్కువ నిర్వహణతో పాటు అధిక మైలేజ్ కూడా ఇస్తుంది. ప్రస్తుతం దీని ఎక్స్-షోరూమ్ ధర రూ.4 లక్షలుగా ఉంది.

**మారుతి వాగన్ ఆర్**
ఈ కారు ఎల్‌ఎక్స్‌ఐ, విఎక్స్‌ఐ వేరియెంట్లలో లభిస్తుంది. 1.0-లీటర్ ఇంజిన్, ఎస్-సిఎన్‌జి కిట్‌తో ఇది వస్తుంది. కిలోకు 34.05 కిమీ వరకు సర్టిఫైడ్ మైలేజీని ఈ కారు అందిస్తుంది. డ్యూయల్ ఎయిర్ బ్యాగ్‌లు వంటి సెక్యూరిటీ ఫీచర్లతో కూడిన 5-సీట్ల మాన్యువల్ కారు ఇది. విశాలమైన క్యాబిన్, మంచి హెడ్‌రూమ్, 341-లీటర్ బూట్ స్పేస్ ఫీచర్లు ఈ కారులో ఉన్నాయి. కుటుంబ రీత్యా కారు వాడాలనుకునేవారికి ఇది మంచి ఎంపికగా చెప్పవచ్చు. దీని ఎక్స్-షోరూమ్ ధర రూ.6.42 లక్షలుగా ఉంది.

**టాటా టియాగో**
CNG విభాగంలో ఆటోమేటిక్ ట్రాన్స్‌మిషన్‌తో వచ్చిన మొదటి కార్లలో ఇది ఒకటి. 1.2-లీటర్ ఇంజిన్ మోడ్‌లో 73, 95 ఉత్పత్తి చేస్తుంది. దీని ఎక్స్-షోరూమ్ ధర రూ.4.99 లక్షలు.

**హ్యుందాయ్ గ్రాండ్ ఐ10 నియోస్**
ఈ కారు 1.2-లీటర్ ఇంజిన్‌తో పనిచేయ డంతో పాటు సీఎన్‌జీ మోడ్‌లో 69, 95.2 టార్క్ ఉత్పత్తి చేస్తుంది. 5-స్పీడ్ మాన్యు వల్ ట్రాన్స్‌మిషన్, శుద్ధి చేసిన క్యాబిన్, సైలెంట్ డ్రైవింగ్ వంటి ఫీచర్లు ఇందులో ఉన్నాయి. దీని ఎక్స్-షోరూమ్ ధర ప్రస్తు తం 7.17 లక్షలగా ఉంది.

**మారుతి బాలెనో**
ఈ కారు 1.2-లీటర్ ఇంజిన్ మోడ్‌లో 78 98 శక్తిని ఉత్పత్తి చేస్తుంది. విశాలమైన క్యాబిన్, స్మార్ట్ డ్రైవ్, అధిక ఇంధన సామర్థ్యంతో ఈ కారు తక్కువ ధరలో ప్రీమియం లుక్‌ను అందిస్తుంది దీని ఎక్స్-షోరూమ్ ధర .7 లక్షలుగా ఉంది.

## మీకు రూ.30 వేల శాలరీ వస్తుందా..?

ఈ పనులు చేస్తే మీ డబ్బులు డబుల్..
నిత్యావసర ధరలు రోజురోజుకు పెరిగిపోతున్నాయి. జీతం ఏ నెలకు ఈ నెల ఖర్చుయిపోతుంది. భార్య, పిల్లలు ఉంటే ఇక తలకు మించిన భారమే. ఖర్చులకు జీతం సరిపోక అప్పులు తెచ్చుకోవాల్సిన పరిస్థితి ఎదుర్కోవాల్సి వస్తోంది.ఈ పరిస్థితుల్లో భవిష్యత్తు కోసం డబ్బులు ఆదా చేయడం అనేది కష్టమే. భారత్‌లో సామాన్య, మధ్యతరగతి ప్రజలు ఎక్కువమంది. రూ.20 వేలు, రూ.30 వేలలోపు జీతంతో బ్రతుకుబండిని నడిపేవారే ఎక్కువమంది. అన్నీ ధరలు పెరిగిన క్రమంలో వచ్చే జీతం ఇంటి ఖర్చులు, ఈఎంఐలకు పోగా.. మిగిలేది చాలా తక్కువ. ఒకవేళ ఎంతోకొంత మిగిలినా.. అంత తక్కువ సొమ్మును ఎలా సేవ్ చేయాలనే అవగాహన చాలామంది ఉండదు.

ఇలా పొదుపు చేసుకోండి..
-మీకు రూ.30 జీతం వస్తుంటే.. అందులో నుంచి మీరు 15 శాతం ఎందులోనైనా పెట్టుబడి పెట్టండి. సిస్టమాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్‌ప్లాన్ కింద నెలనెలా మ్యూచువల్ ఫండ్స్‌లో రూ.6 వేలు పెట్టుబడి పెట్టండి.
-ఇక కేంద్ర ప్రభుత్వ పథకమైన నేషనల్ పెన్షన్ సిస్టమ్‌లో రూ.4 వేల చొప్పున నెల నెలా పొదుపు చేసుకోండి.

## పతంజలి కిసాన్ సమృద్ధి స్కీమ్‌తో

# రైతుల ఆదాయం డబుల్.. ఎలా అంటే..?



వ్యవసాయం భారత ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక వంటిది. రైతు శ్రేయస్సును మెరుగుపరచడానికి, స్థిరమైన సంప్రదాయాలను ప్రోత్సహించడానికి పతంజలి యోగపీఠ్ ఒక ముఖ్యమైన కార్యక్రమాన్ని ప్రారంభించింది.అదే పతంజలి కిసాన్ సమృద్ధి. పురాతన భారతీయ వ్యవసాయ పద్ధతు ల జ్ఞానాన్ని ఆధునిక ఆవిష్కరణల తో అనుసంధా నిస్తూ రైతులను శక్తివంతం చేయడానికి, ఉత్పాదకతను పెంచడానికి, నేల ఆరోగ్యాన్ని కాపాడటానికి ఈ కార్యక్రమం రూపొందించారు.

**సాంప్రదాయ వ్యవసాయాన్ని బలోపేతం చేయడం ఎలా?**
ఈ కార్యక్రమం రైతుల ఆదాయాలను పెంచడానికి, దీర్ఘకాలిక స్థిరత్వాన్ని సాధిం చడానికి బహుళ కోణాల పద్ధతిని అమలు చేస్తోంది.

**శిక్షణ నైపుణ్య అభివృద్ధి:** పతం జలి తరచుగా వర్క్‌షా ప్‌లు, క్షేత్రస్థాయి ప్రదర్శ నలు నిర్వహిస్తుంది. దీని ద్వారా రైతులకు సేంద్రీయ వ్యవసాయం, నీటి సంరక్షణ, సహజ ఎరువులు, మెరుగైన పంట రక్షణ పద్ధతుల గురించి అవగాహన కల్పిస్తున్నా రు. **సేంద్రీయ ఇన్‌పుట్‌ల ప్రోత్సాహం:** రసాయన ఎరువులపై ఆధారపడటాన్ని తగ్గించడానికి, ఈ కార్యక్రమం ఆవు ఆధారిత వ్యవసా య ఇన్‌పుట్‌లు (ఆవు పేడ, ఆవు మూత్రం), బయో ఫెర్టిలైజర్లు, మూలికా పురుగుమందుల వాడకాన్ని ప్రోత్సహిస్తుంది.

**మెరుగైన సరఫరా గొలుసు:** మధ్యవర్తుల ప్రమేయం లేకుండా రైతులు తమ ఉత్పత్తులను నేరుగా పతంజలి ప్రాసెసింగ్ యూనిట్లకు విక్రయించడానికి సహాయప డుతుంది. దీనివల్ల రైతులకు మెరుగైన లాభాలు లభిస్తాయి.

**టెక్ ఇంటిగ్రేషన్:** బిందు సేద్యం, భూసార పరీక్షా పద్ధతులు, సేంద్రీయ ధృవీకరణ ప్రక్రియల గురించి రైతులకు పరిచయం చేస్తున్నారు.

**ఎదురైన సవాళ్లు**
ఈ కార్యక్రమం ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్, హర్యానా, రాజస్థాన్, మధ్యప్రదేశ్‌తో సహా అనేక రాష్ట్రాలకు విస్తరించింది. వేలాది మంది రైతులు పతంజలి కిసాన్ సేవా కేంద్రాలతో అనుబం ధంగా ఉన్నారు. అయినప్పటికీ, అమలులో కొన్ని సవాళు ఎదురయ్యాయి.

**మార్పుకు ప్రతిఘటన:** చాలా మంది రైతులు మొదట్లో రసాయన ఆధారిత వ్యవ సాయం నుండి సేంద్రీయ వ్యవసాయానికి మారడానికి సంకోచించారు.

**మౌలిక సదుపాయాల పరిమితులు:** మారు మూల ప్రాంతాల్లో నీటిపారుదల, నిల్వ, రవాణా సవాళ్లు ఉన్నాయి.సర్టిఫికేషన్‌లో జాప్యం: సేంద్రీయ సర్టిఫికేషన్ అనేది సమయం తీసు కునే ప్రక్రియ, ఇది చిన్న రైతులను నిరుత్సా హపరుస్తుంది.

**అవగాహన లేకపోవడం:** సేంద్రీయ వ్యవసా యం యొక్క ప్రయోజనాల గురించి సమాచారం లేకపోవడం దాని స్వీకరణకు ఆటంకం కలిగిస్తుంది. ఈ సవాళ్లను పతంజలి నిరంతర శిక్షణ, మౌలిక సదుపాయాల మద్దతు, సుల భంగా స్వీకరించగల వ్యవసాయ నమూనాల ద్వారా పరిష్కరిస్తోంది.

**దీని ప్రభావం ఏమిటి?**
పతంజలి కిసాన్ సమృద్ధి కార్యక్రమం యొక్క ప్రభావం బహుముఖంగా ఉంది.

**ఆదాయం పెరుగుదల:** వ్యవసాయ ఇన్‌పుట్‌ల ఖర్చు తగ్గడం, మెరుగైన ధర కారణంగా రైతు ఆదాయంలో పెరుగుదల నమోదైంది.

**నేల ఆరోగ్యం:** సేంద్రీయ పద్ధతులు నేల ఆరోగ్యాన్ని మెరుగుపరచడం ద్వారా దీర్ఘకాలికంగా ఉత్పాదకతను పెంచుతాయి.

**ఉపాధి:** కిసాన్ సేవా కేంద్రాలు, ప్రాసెసిం గ్ యూనిట్ల ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు పెరిగాయి.

**పర్యావరణ సమతుల్యత:** సాంప్రదాయ భారతీయ వ్యవసాయం, పర్యావరణ సమతుల్యత పునరుద్ధరించబడ్డాయి.

మొత్తంమీద, ఈ కార్యక్రమం రైతులను సామాజికంగా, ఆర్థికంగా , పర్యావరణపరంగా సాధికారపరచడం ద్వారా దేశ వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేస్తోంది.

## మహిళల ఆత్మగౌరవానికి ప్రతీక చీరలు



**వికారాబాద్, నవంబర్ 24(నినాదం):** చీరలు మహిళల ఆత్మగౌరవానికి ప్రతీకలని చేవెళ్ళ ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. సోమవారం జిల్లా పరిధిలోని ఎక్ మామిడి లో ఇందిరమ్మ చీరల పంపిణి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం మహిళల కోసం నాణ్యమైన చీరలను అందజేయడం విశేషమన్నారు. మహిళలు నాణ్యత పట్ల సంతోషంగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పి ఏ సి ఎస్ చైర్మన్ పోలీస్ రాంరెడ్డి, నాయకులు చిట్టెపు మల్ రెడ్డి, రావుగారి వెంకట్ రెడ్డి, కందాడ నాగిరెడ్డి, మాజీ జడ్పిటీసి శ్రీకాంత్, ప్రభాకర్, కుమార్, మానయ్య, రఫీ, దేవయ్య, ఎపిఎం దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

## అన్ని వీధులను సిసి రోడ్లుగా మార్చుతాం



**కుత్బుల్లాపూర్, నవంబర్ 24 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజుల రామారం సర్కిల్ చింతల్ డివిజన్ వల్లభాయ్ పటేల్ నగర్ లో రూ 15 లక్షలతో చేపట్టిన సి సి రోడ్డు పనులను మహమ్మద్ రఫీ స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కాలనీలో రెండు వీధులలో సిసి రోడ్డు వేస్తే మొత్తము పనులు పూర్తి అవుతాయన్నారు. రెండు గల్లీలకు కావలసిన సిస్ రోడ్డు పనుల కోసం నిధులు మంజూరు చేయించాలని ప్రతిపాదనలు పంపించామన్నారు. త్వరలో ఆ పనులను ప్రారంబించి వాటిని సకాలంలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తామని మహమ్మద్ రఫీ వివరించారు. ఈ కార్యక్రమం లో కాలనీ బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు శేఖర్ రావు,రామిరెడ్డి,నాయబ్ రసూల్, నరసింహ యాదవ్ ,లక్ష్మా రెడ్డి,ఇబ్రహీం, వరప్రసాద్,షాదుల్ల , సాయి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## పాండుబస్తి బతుకమ్మ బండలో.. మౌనిక సదుపాయాలు కల్పించాలి

### ప్రజావాణిలో ఉప కమిషనర్‌కు వినతి



**కుత్బుల్లాపూర్, నవంబర్ 24 (నినాదం) :** గాజుల రామారం 125 డివిజన్ బతుకమ్మ బండ, కే యం పాండు బస్తీలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని సోమవారం కుత్బుల్లాపూర్ మున్సిపల్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణిలో గాజులరామారం డిప్యూటీ కమిషనర్ మల్లారెడ్డి కి బి ఆర్ఎస్ నాయకులు అడ్వకేట్ కమలాకర్, బతుకమ్మ బండ లీడర్ చెట్ల వెంకటేష్ లు కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బతుకమ్మ బండ, పాండు బస్తిలలో గత కొన్ని సంవత్సరాల నుంచి రోడ్లు లేక స్థానికులు ఇబ్బందులు పడుతున్నారని అనేకసార్లు అధికారుల దృష్టికి తీసుకువెళ్లినా ఎవరు స్పందించ లేదని వినతిపత్రంలో పేర్కొన్నారు. రాత్రి సమయంలో ద్విచక్ర వాహనదారులు జారిపడి గాయాల పాలవుతున్నారని వివరించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మూసాఖాన్, స్థానిక బస్తీ పెద్దలు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం

### పేదల పక్షపాతి తోటకూర వజ్రేష్ యాదవ్

### జెఎంసి కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీకాంత్ యాదవ్

**జవహర్ నగర్, నవంబర్ 24 (నినాదం):** తెలంగాణ ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని, ఆరు గ్యారంటీ పథకాలతో రాష్ట్రం అద్భుతమైన ప్రగతిని సాధిస్తుందని జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్ తెలిపారు. మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా(డి సి సి) తోటకూర వజ్రేష్ యాదవ్ ఎన్నికైన సందర్భంగా జవహర్ నగర్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో వజ్రేష్ యాదవ్ నివాసానికి



వెళ్లి గజమాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ యాదవ్ మాట్లాడుతూ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలో వజ్రేష్ యాదవ్ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ తిరుగులేని శక్తిగా అవతరిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి చేరే విధంగా కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని, పేదల పక్షపాతి, దార్శనికుడు వజ్రేష్ యాదవ్ ఆధ్వర్యంలో జిల్లా సర్వతో ముఖాభివృద్ధిని సాధిస్తుందని జోష్యం చెప్పారు. సమర్థుడైన నాయకుడిగా వజ్రేష్ యాదవ్ పార్టీ కి చేస్తున్న సేవకు గుర్తింపుగానే ఈ పదవి దక్కడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కల్లేపల్లి సదానంద్, మాజీ కార్పొరేటర్లు కుతాడి సాయికుమార్, వెంకటేష్ గౌడ్, బింగి లావణ్య సతీష్ గౌడ్, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు మాట్ల వినయ్ కుమార్, నాయకులు గండి సునీత, రజిత గోపాల్, బొబ్బిలి మంజుల, సుగుణ ,లత, సరిత, జోగి, సునీత, మాట్ల శ్రీనివాస్, అశోక్, నర్సింగరావు, రాజు యాదవ్, బుజ్జి, నాయకం భాస్కర్ పటేల్, యాదగిరి యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## నిజాంపేట్ కమిషనర్‌ను తక్షణమే బదిలీ చేయాలి

### జేఏసీ నాయకులు

**కుత్బుల్లాపూర్ నవంబర్ 24 (నినాదం):** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రస్తుత కమిషనర్ సాబీర్ అలీ అక్టోబర్ 2024లో అర్హతలు లేకుండానే బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి ఇంజినీరింగ్, టౌన్ ప్లానింగ్, రెవెన్యూ విభాగాల్లో భారీ అవినీతి, అక్రమాలు కొనసాగుతున్నాయి. తనకు అనుకూల వ్యక్తులను అధికార పదవుల్లో నియమించుకొని ఉద్యోగుల సిండికేట్‌ను ఏర్పాటు చేసి కార్పొరేషన్‌ను దివాలా తీయించే స్థాయిలో పాలన చేస్తున్నారని కమీషనర్ సాబీర్ అలీని తక్షణమే నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ పదవి నుండి బదిలీ చేయాలని జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు.సానిటేషన్, డ్రైనేజ్, డంపింగ్ యార్డ్ నిర్వహణ పూర్తిగా దుర్భలమై, పార్కులు-రోడ్లు ఆక్రమణల నుంచి కాపాడ డంలో విఫలమైన సాబీర్ అలీ అత్యంత అసమర్థతతో పనిచేస్తున్నారని పేర్కొన్నారు. కార్పొరేషన్‌కు చెందిన ప్రభుత్వ స్థలాలను కూడా రక్షించడంలో నిర్లక్ష్యం వహించడంతో అనేక సమస్యలు నెలకొన్నాయి.ఈ నేపథ్యంలో జేఏసీ తరపున అడిషనల్ కలెక్టర్ విజేందర్ రెడ్డి కి ప్రజావాణిలో ఫిర్యాదు అందజేస్తూ, ప్రస్తుత కమిషనర్ సాబీర్ అలీని వెంటనే బదిలీ చేయాలని కోరారు. తెలంగాణ మున్సిపల్ చట్టం-2019 ప్రకారం గ్రూప్-1 లేదా ఐఏఎస్ అధికారులు మాత్రమే కమిషనర్‌గా నియమించాల్సిందిగా వినతిపత్రంలో సూచించారు.గత ఏడాది కాలంలో జరిగిన అన్ని అవినీతి అక్రమాలపై పూర్తిస్థాయి విచారణ జరిపి ప్రస్తుత కమిషనర్ పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జేఏసీ నాయకులు ఆకుల సతీష్ మాట్లాడుతూ ప్రగతి నగర్‌లో ఇప్పటికే ధర్నా చేసి, సిడిఎంఏ కార్యాలయంలో ఫిర్యాదులు చేసినప్పటికీ అధికారుల నుంచి స్పందన లేకపోవడం విచారకరమన్నారు. సాబీర్



అలీ వంటి అర్హతలేని అధికారిని కొనసాగిస్తే వచ్చే డిసెంబర్‌లో కార్పొరేషన్ ప్రజలతో కలిసి మున్సిపల్ కార్యాలయమును ముట్టడించాల్సి వస్తుందని హెచ్చరించారు.హిందూ వైకుంఠధామం భూకేటాయింపు వివాదంపై 2022లో ప్రభుత్వం హిందూ వైకుంఠధామం కోసం సర్వే నెం.186లో 3.20 ఎకరాలు కేటాయిస్తామని ఉత్తర్వులు ఇచ్చినా, ఇప్పటివరకు కేవలం 1.20 ఎకరాలు మాత్రమే కేటాయిస్తామని అధికారులు చెప్పడం అన్యాయం అని జేఏసీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. అదే సమయంలో ముస్లింలకు మాత్రం రెండు ఎకరాలు అత్యంత వేగంగా కేటాయించి అభివృద్ధి జరపడం పట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తూ, హిందువులపై ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యే వివేకానంద వివక్ష చూపుతున్నారని ఆరోపించారు. సర్వే నెంబరు 186లో భూమి అందుబాటులో లేకున్నా, పక్కనున్న సర్వే నెంబర్లు 343, 346 నుంచి మొత్తం 3.20 ఎకరాలు కేటాయించే వరకు పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అమలేశ్వరి, నల్ల జై శంకర్ గౌడ్, కంది శ్రీరాములు, పులి బలరాం, భీమ్ రాజు, అరుణ్, శ్రీనివాస్, కృష్ణ, శ్రీనివాస్ గౌడ్, శంకర్ రెడ్డి, సంతోష్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ రిజర్వేషన్ల ఖరారు



**వికారాబాద్, నవంబర్ 24(నినాదం):** జిల్లాలోని 594 గ్రామ పంచాయతీలు,5058 వార్డుల రిజర్వేషన్ ప్రక్రియను అధికారులు పూర్తి చేశారు. రిజర్వేషన్ల వివరాలను సోమవారం అధికారికంగా జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్ ఆధ్వర్యంలో ప్రకటించారు. మొత్తం 20 మండలాలకు సంబంధించిన రిజర్వేషన్లను వెల్లడించారు. బంటారం మొత్తం గ్రామ పంచాయతీలు 12, బషీరాబాద్ 39, బొంరాస్పేట 35, చౌడపూర్ 24, దారూర్ 34, దోమ 36, దౌల్తాబాద్ 33, దుద్యాల్ 20, కొడంగల్ 25, కోట్ పల్లి 18, కుల్క చర్ల 33, మర్పల్లి 29, మోమిన్ పేట 29, నవాబుపేట 32, పరిగి 32, పెద్దేముల్ 38,పూడూర్ 32, తాండూర్ 33, వికారాబాద్ 21, యాలల్ 39 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. 92 గ్రామ పంచాయతీలు వంద శాంతం ఎస్టీ జనాభ ఉన్నవి కాగా 27 గ్రామ పంచాయతీలను ఎస్టీ సామాజిక వర్గాలకు, మహిళ, పురుషులు కలిపి రిజర్వు చేశారు. 111 గ్రామ పంచాయతీలను ఎస్సీ లకు, రిజర్వు చేశారు.107గ్రామపంచాయతీలనుబీసీ సామాజిక వర్గానికి పురుషులు, మహిళలకు రిజర్వు చేశారు, 257 గ్రామ పంచాయతీలను సాధారణ స్థానాలుగా పురుషులు, మహిళలకు కెటాయించారు. మొత్తం జిల్లాలో 20 గ్రామ పంచాయతీ ల్లో 5058 వార్డులు ఉన్నాయి. వాటిలో 680 వార్డులు వంద శాతం ఎస్టీ సామాజిక వర్గం ఉన్న గ్రామపంచాయతీలు కాగా 239 వార్డులను ఎస్టీ సామాజిక వర్గానికి పురుషులు, మహిళలకు రిజర్వు చేశారు. 945 వార్డులను ఎస్సీ సామాజిక వర్గానికి పురుషులు, మహిళలకు రిజర్వు చేశారు. 995 వార్డులను బిసీ సామాజిక వర్గానికి పురుషులు, మహిళ లకు రిజర్వు చేశారు. 2199 వార్డులను సాధారణ వార్డులుగా గుర్తించారు. జిల్లా యూనిట్ ఈ రిజర్వేషన్లను ఖారారు చేశారు. ఎన్నికల షెడ్యూల్ రావడమే ఆలస్యం గ్రామాల్లో పూర్తి స్థాయి ఎన్నికల అడవిడి ప్రారంభం కానుంది.

## అన్నదాతలకు అన్నదానం గొప్పకార్యం





**జవహర్‌నగర్, నవంబర్ 24 (నినాదం):** అన్నదాతలకు అన్నదానం చేయడం గొప్ప కార్యక్రమమని ఈ కార్యక్రమాన్ని నాలుగో విడతగా కొనసాగడం మా పూర్వజన్మ సుకృతం అని తెలంగాణ రైతు పరిరక్షణ సమితి అధ్యక్షురాలు ఇంద్రపాల భవాని పేర్కొన్నారు. తెలంగాణ రైతు పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో సోమవారం మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ కార్యాలయపు ఆవరణలో తెలంగాణ రైతు పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో రైతులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టిఆర్పిఎస్ అధ్యక్షురాలు భవాని హాజరై మాట్లాడుతూ, ప్రతి సోమవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి తమ సమస్యల పరిష్కారం కోసం రైతులు, పేదలు తదితరులు ప్రజావాణికి వస్తుంటారని అటువంటి వారికి ఎంతో కొంత సహాయంగా సహకారం అందించాలని ఉద్దేశంతో టిఆర్పిఎస్ సంస్థ తరపున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమానికి రైతులు, యువకులు, తదితరులు పెద్ద సంఖ్యలో హాజరై అన్నదానం స్వీకరించడం మహానంద భరితమన్నారు. ఈ కార్యక్రమానికి దాతలు ఎవరైనా ముందుకు వచ్చి సహకరిస్తే మరి కొంతమందికి ఆహారాన్ని అందిస్తామని అన్నారు.అనంతరం టిఆర్పిఎస్ ప్రధాన కార్యదర్శి ఇంద్రపాల సత్యనారాయణ మాట్లాడుతూ జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వ్యయ ప్రయాసలకు ఓర్చుకొని ప్రజావాణికి అనేకమంది ప్రజలు వస్తుంటారని వారికి సేవ చేయాలనే కోరికతోనే ఈ అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. అనంతరము అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు అంబాల విష్ణు, అంబాల మల్లేష్ ఎండి రెహమాన్, చిక్కుడు నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి కృతజ్ఞతలు



**అల్వాల్, నవంబర్ 24 (నినాదం):** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే డైనమిక్ లీడర్ గౌరవనీయులు మైనంపల్లి హనుమంతరావు ఆదేశాల మేరకు శివనగర్ కాలనీలో సిసి రోడ్లు పనులు ప్రారంభం కాలనీ కమిటీ మెంబర్స్ కొన్ని రోజుల క్రితం సిసి రోడ్లు డ్రైనేజ్ వర్క్స్ గురించి మైనంపల్లి దృష్టికి తీసుకెళ్లగా.. జోనల్ కమిషనర్ మరియు డిప్యూటీ కమిషనర్‌తో చర్చించి సీసీ రోడ్ల పనుల గురించి ఫండ్స్ సాంక్షన్ చేయించడం జరిగింది. కాలనీ కమిటీ మెంబర్స్ అందరూ మైనంపల్లికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శివనగర్ కాలనీ ప్రెసిడెంట్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు జి కృష్ణ గౌడ్, శివానగర్ కాలనీ సెక్రటరీ సత్యనారాయణ, జనార్ధన్, శంకరయ్య, యాదగిరి,కేబుల్ శేఖర్,బాలరాజ్, జోసెఫ్, నరేష్, సత్యం, రాజేందర్, శ్రీనివాస్, నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు

## 'గణపతి వైభవం' కూచిపూడి నృత్యనాటికకు అభినందనలు

**అల్వాల్, నవంబర్ 24( నినాదం):** నృత్య మయూరి కళా నికేతన్ ఆధ్వర్యంలో, గురువర్యులు శ్రీమతి జయంతి నారాయణ గారి సారథ్యంలో నిర్వహించబడిన 'గణపతి వైభవం' కూచిపూడి నృత్యనాటిక బ్రతుకమ్మ పార్క్, HMT కాలనీ, ఓల్డ్ అల్వాల్ వేదికగా సాగింది. సంగీతం, నృత్యం, నటన సమన్వయంతో అందంగా మలిచిన ఈ నృత్య నాటిక ప్రేక్షకులను ముగ్ధుల్ని చేసింది.ప్రధాన అతిథిగా విచ్చేసిన డా. కె. రజని ప్రియ, ఎస్టేట్ మేనేజర్, ప్రెసిడెంట్ సెక్రటేరియట్, ఈ బాలే మీద ప్రశంసలు కురిపించారు. యువకళాకారుల ప్రతిభ, గురువర్యుల పట్టుదల, నాట్య సమర్పణ ప్రశంసనీయం అన్నారు. గౌరవ అతిథులుగా విచ్చేసిన గురువు డా. వి. నీరజా దేవి, శ్రీ మరుమాముల వేంకటరమణ శర్మ, ఆకుల విజయలక్ష్మి ఇతరులు కూడా నృత్యనాటిక




సుందరతను, శిష్యుల అద్భుత ప్రదర్శనను కొనియాడారు.పార్వతి దేవి చేత గణేశుడి అవతరణ, శివుని అపరోక్ష పరీక్ష, గణనాయకుడి మహిమ వంటి పురాణ ఘట్టాలను మనోహరంగా ఆవిష్కరించిన ఈ నృత్యనాటికలో చిన్నా పెద్దా శిష్యులందరూ అద్భుతమైన నైపుణ్యాన్ని ప్రదర్శించారు. ప్రేక్షకులు ప్రతి అంశానికి చప్పట్ల వర్షం కురిపించారు.నృత్య సంకల్పన, రూపకల్పన గురువర్యులు శ్రీమతి జయంతి నారాయణ సుందర దృక్పథంతో సమన్వయమై, ఈ కార్యక్రమం కళాభిమానులందరి మదిలో చిరస్మరణీయంగా నిలిచింది.

## అల్వాల్ ఆబ్కారి (ఎక్సైజ్) పోలీస్‌స్టేషన్ ప్రారంభం

**అల్వాల్, నవంబర్ 24( నినాదం):** మల్కాజ్‌గిరి ఆర్.కే.నగర్, శ్రీ పంచమి హోటల్ సమీపంలో కొత్తగా ఏర్పాటుచేసిన అల్వాల్ ఆప్కారి (ఎక్సైజ్) పోలీస్ స్టేషన్ ను మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే శ్రీ మర్రి రాజశేఖర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై కార్పొరేటర్లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజల భద్రత, చట్టం మరియు న్యాయం పరిరక్షణలో ఎక్సైజ్ శాఖ కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. కొత్త స్టేషన్ ప్రారంభంతో అక్రమ మద్యం రవాణా, వినియోగంపై మరింత కట్టడి సాధ్యమవుతుందని తెలిపారు. ప్రజలకు సేవ చేయడంలో అధికారులు సమర్థంగా వ్యవహరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ విభాగం అధికారులు అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ ముకుంద రెడ్డి, అల్వాల్- మల్కాజ్‌గిరి సర్కిల్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్, ఎస్.ఐ లు కుమార స్వామి, సంధ్య రాణి, ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ సిబ్బంది. కార్పొరేటర్లు శ్రీమతి చింతల శాంతి శ్రీనివాస్ రెడ్డి, సబితా అనిల్ కిషోర్ గౌడ్, మేకల సునీత, రాము యాదవ్, మాజీ కార్పొరేటర్లు జగదీష్ గౌడ్, ఆకుల నర్సింగ్ రావు, జేఏసీ వెంకన్న, మేకల రాము యాదవ్, అనిల్ కిషోర్ గౌడ్, డోలి రమేష్,



చిన్న యాదవ్, సురేష్, శరణ గిరి, హేమంత్ రెడ్డి, సాయి గౌడ్, సంపత్ యాదవ్, ఉపేందర్ , నర్సింగ్ రావు, శ్రీకాంత్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్‌ను ప్రారంభించిన ప్రభుత్వ చీఫ్ విప్



**కాప్రా, నవంబర్ 24 (నినాదం) :** ఉప్పల్ ఎక్సైజ్ కార్యాలయంలో నూతనంగా ప్రభుత్వం మంజూరు చేసిన నాచారం ఎక్సైజ్ పోలీస్ స్టేషన్‌ను ప్రారంభించిన శాసనమండలి సభ్యులు తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఉప్పల్ నియోజకవర్గం ఇన్చార్జ్ పరమేశ్వర్ రెడ్డి, మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా ఎక్సైజ్ ఈఎస్ నవీన్ కుమార్, నాచారం ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ సీఐ ఓంకార్, ఎస్ఐలు నరేష్ రెడ్డి, శ్రీనివాసులు, అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌ను కలిసిన సిపిఐ నాయకులు



**రాజేంద్రనగర్, నవంబర్ 24 (నినాదం):** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ శతజయంతి ఉత్సవాల సందర్భంగా రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ ను సోమవారం కలిసి 100 సంవత్సరాల ఉత్సవాల కరపత్రం అందజేసి సిపిఐ పార్టీ గురించి వివరించిన పుస్తకాల నర్సింగరావు, కన్య గారి నరసింహారెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిపిఐ పార్టీ గొప్పతనం గురించి ఖమ్మంలో శతజయంతి ఉత్సవాల గురించి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కు తెలియజేయడం జరిగిందని వారు అన్నారు. కార్యక్రమంలో సిపిఐ రంగారెడ్డి జిల్లా మాజీ జిల్లా కార్యదర్శి పుస్తకాల నర్సింగరావు రాజేంద్రనగర్ మండల కార్యదర్శి జిల్లా కార్యవర్గ సభ్యులు కన్యగారి నర్సింహ్మారెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎంఏ రియాజ్, జిల్లా సమితి సభ్యులు ఆనంద్ గౌడ్, మైలార్ దేవ్ పల్లి సహాయ కార్యదర్శి మధు తదితరులు కలిశారు.

## ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే



**రాజేంద్రనగర్ నవంబర్ 24 (నినాదం):** తెలంగాణ వ్యాప్తంగా నూతనంగా 14 ఎక్సయిజ్ స్టేషన్లను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిన నేపథ్యంలో రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని గండిపేట మండలం బండ్లగూడ జాగీర్ లో గండిపేట నూతన ఎక్సయిజ్ స్టేషన్ ను ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో డ్రగ్స్ మహమ్మారిని కట్టడి చేసే దిశగా ఎక్సయిజ్ శాఖను బలోపేతం అందుకోసం అనుగుణంగా నూతన ఎక్సయిజ్ రిక్రూట్ మెంట్ తో పాటు నూతన స్టేషన్లను ఏర్పాటు చేస్తున్నామన్నారు. శంషాబాద్ లో జిల్లా ఎక్సైజ్ సూపరిడెంట్ కార్యాలయ భవన నిర్మాణానికి 50 లక్షల రూపాయల నిధులు కేటాయిస్తామని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తెలియజేశారు .కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ఎక్సయిజ్ సూపరి ంటెంట్ కృష్ణప్రియ, డిప్యూటీ ఎక్సయిజ్ సూపరిండెంట్ శ్రీనివాస్ రెడ్డి, స్టేషన్ హౌస్ ఆఫీసర్ దేవేందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## జీహెచ్ఎంసీ కార్పొరేటర్లతో కేటీఆర్ సమావేశం

### హాజరైన మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు ప్రజాప్రతినిధులు

**అల్వాల్, నవంబర్ 24 (నినాదం):** కౌన్సిల్ సమావేశంలో అనుసరించాల్సిన వ్యూహంపై కార్పొరేటర్లకు దిశానిర్దేశం చేయనున్న కేటీఆర్ఈ సమావేశం సందర్భంగా కేటీఆర్ కార్పొరేటర్లకు వివిధ అంశాల పైన మార్గదర్శనం చేశారు. పది సంవత్సరాల పాటు అధికారంలో ఉండి ఎలాంటి అవినీతికి తావు లేకుండా అద్భుతంగా పదవీకాలం పూర్తి చేసుకోబోతున్నారని పార్టీ తరఫున కేటీఆర్ వారికి అభినందనలు తెలిపారు. ముఖ్యంగా రెండవసారి జీహెచ్ఎంసీలో గెలిచిన తర్వాత కరోనా వంటి తీవ్ర సంక్షోభంలోనూ అద్భుతమైన సేవలను అందించిన విషయాన్ని కేటీఆర్ ప్రత్యేకంగా ప్రస్తావించారు. రాష్ట్రంలో ప్రజలు పార్టీకి ప్రతిపక్షంగా బాధ్యత ఇచ్చిన తర్వాత హైదరాబాద్ నగరంలో ఉన్న కార్పొరేటర్లు ఎప్పటికప్పుడు ప్రజా సమస్యల పైన పోరాటం చేసిన పని తీరును ప్రత్యేకంగా ప్రస్తావించారు. మొన్నటికి మొన్న జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కార్పొరేటర్లు బాధ్యతాయుతంగా ఎన్నికలను పోరాడిన తీరుపైన కేటీఆర్ అభినందనలు తెలిపారు. పార్టీ వెంటే నిలబడిన ప్రతి ఒక్క కార్పొరేటర్‌కి భవిష్యత్తులో మరిన్ని పదవులు వస్తాయని హామీ ఇచ్చారు. కార్పొరేటర్లు భవిష్యత్తులో జరిగే ఎన్నికను తమ ఎన్నికగా తీసుకొని పార్టీ అందరినీ తిరిగి గెలిపించుకుంటుందని భరోసా ఇచ్చారు. కార్పొరేటర్లకి రానున్న కాలంలో మహిళా రిజర్వేషన్లు, నియోజకవర్గాల పునర్విభజన వంటి అంశాల నేపథ్యంలో మంచి భవిష్యత్తు ఉంటుందని కేటీఆర్ తెలిపారు.ఈ



సందర్భంగా ఈనెల 29వ తేదీన జరగనున్న దీక్ష దివాస్ ను ఘనంగా నిర్వహించాలని కేటీఆర్ కోరారు. దీక్ష దివాస్ సంబరాలకు సంబంధించి హైదరాబాద్ నగరంలో చేయనున్న ఏర్పాట్లపైన మాజీమంత్రి ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ఈ సమావేశంలో మాట్లాడారు. దశాబ్దాల తెలంగాణ పోరాటంలో ఎన్ని ప్రయత్నాలు జరిగినా, కేసీఆర్ గారి దీక్ష తర్వాతనే తెలంగాణ ఏర్పాటు సాధ్యమైందని ఇంతటి గొప్ప ఘట్టాన్ని ప్రజలందరికీ మరోసారి గుర్తు చేయాల్సిన అవసరం ఉన్నదని ఆ దిశగా ఈనెల 29వ తేదీన హైదరాబాద్ నగరంలో భారీగా దీక్ష దివాస్ ను నిర్వహించనున్నట్లు తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు.

## తోటకూర వజ్రేష్ యాదవ్‌కు అభినందనలు తెలిపిన బొంతు శ్రీదేవి యాదవ్

**కాప్రా, నవంబర్ 24 (నినాదం) :** మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా నూతనంగా నియమితులైన తోటకూర వజ్రేష్ యాదవ్ ని మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేసిన జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యురాలు, చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్. చర్లపల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# బీఆర్ఎస్‌కు పోస్టింగులు... కాంగ్రెస్‌కు డబ్బులు




## రాష్ట్రంలో ఇచ్చుకో పుచ్చుకో వ్యవహారం

### ప్రభుత్వ ఆసుపత్రిలపై ప్రజలకు నమ్మకం కలిగేలా చర్యలు

### కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్

**జమ్మికుంట, నవంబర్ 24 (నినాదం):** బీఆర్ఎస్ పార్టీ నాయకులు పదేళ్లపాటు పోస్టింగ్ ల కోసం తాపత్రయం పడితే రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ డబ్బుల కోసం ఎదురుచూస్తుందని, రాష్ట్రంలో ఇచ్చుకో పుచ్చుకో వ్యవహారం నడుస్తుందని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. జమ్మికుంట, హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో మూడు కోట్ల సి ఎస్ ఆర్ నిధులతో కొనుగోలు చేసిన వైద్య పరికరాలను కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తో పాటు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని అన్ని వార్డులను పరిశీలించడంతోపాటు చికిత్స నిమిత్తం వచ్చిన రోగులతో మాట్లాడి వసతులతోపాటు వైద్యులు చేస్తున్న సేవలను గురించి ఆరా తీశారు. అనంతరం డాక్టర్లతో సమావేశాన్ని ఏర్పాటు చేసి పేద ప్రజలకు సరైన వైద్యం అందించాలని ఆసుపత్రికి కావలసిన అన్ని రకాల వైద్య పరికరాలు అందించడం జరిగిందని వైద్యం కోసం గ్రామీణ ప్రాంతాల నుండి పట్టణాలకు వెళ్లకుండా ప్రభుత్వ ఆసుపత్రులలోనే వైద్యం చేసేలా ప్రతి వైద్యుడు అందుబాటులో ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో బండి సంజయ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వైద్య విషయంలో పేద ప్రజలకు నమ్మకం కలిగే విధంగా ప్రయత్నిస్తే రాష్ట్ర ప్రభుత్వం మాత్రం దానిని ఉపయోగించుకోవడం లేదు అన్నారు. రాష్ట్రంలోని ప్రభుత్వ ఆసుపత్రులలో సరియైన సౌకర్యాలు లేకపోవడంతో పేద ప్రజలకు భరోసా లేకుండా పోయిందన్నారు. వైద్యం విద్యా విషయంలో సదుపాయాలు కల్పించాలని ఉద్దేశంతో కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో సిఎస్ఆర్ నిధుల ద్వారా ఐదు కోట్ల రూపాయల నిధులు తీసుకుని వచ్చి వేములవాడ హుజురాబాద్ ,జమ్మికుంట ప్రాంతాలలోని ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్య పరికరాలు అందించడం జరిగిందన్నారు. జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రికి అవసరమైన అన్ని రకాల పరికరాలను ఎంపీ నిధుల నుండి కేటాయిస్తానని పేద ప్రజలకు పరికరాలు లేవని వైద్యులు ఇతర ప్రాంతాలకు పోయే విధంగా ఉండకూడదనే ఉద్దేశంతో అన్ని ఆంగ్ల తో ఆసుపత్రిని ఆధునికరిస్తామని పేర్కొన్నారు. ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే పేద ప్రజలకు వైద్యులు సేవా దృక్పథంతో పనిచేసే వారికి జీవితంపై భరోసా కల్పించే విధంగా పనిచేయాలని సూచించారు.

#### బీఆర్ఎస్ పాలనలో కాంట్రాక్టర్ల హవా

పదేళ్లు తెలంగాణ రాష్ట్రాన్ని పాలించిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు రాష్ట్రంలో చెక్ డ్యాములు కట్టడానికి కాంట్రాక్టర్లను గుత్తా పట్టి కమిషన్లు తీసుకున్నారని, తనుగుల చెక్ డ్యామ్ ధ్వంసం కావడానికి వారి పాలనే కారణమని ఎద్దేవా చేశారు. టిఆర్ఎస్ పాలనలో పనిచేసిన ఏ ఒక్క సర్పంచ్ కి కూడా డబ్బులు రాలేని పరిస్థితిలో ఉన్నాయని కాంట్రాక్టర్లకు మాత్రం డబ్బులు ఎలా వచ్చాయని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రంలో చెక్ డ్యాముల మీద విచారణ చేసి కాంట్రాక్టర్ల అవినీతిని తేలినట్లయితే డబ్బులు రికవరీ చేసినట్లయితే మిగతా కాంట్రాక్టర్లు అవినీతి అక్రమాలకు పాల్పడకుండా ఉంటారని అన్నారు. జమ్మికుంట పట్టణంలోని రైల్వే స్టేషన్ ను పూర్తిగా ఆధునికరించేందుకు సన్నాహాలు చేయడం జరుగుతుందని, వి కోట్ల రూపాయల నిధులతో జమ్మికుంట పట్టణంలో స్టేడియం ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. కొత్తపల్లి ఫుట్ ఓవర్ నిర్మాణానికి సైతం ప్రణాళికలు సిద్ధం చేశామని త్వరలోనే ఆ పనులను పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, డిసిహెచ్ఓ కృష్ణ ప్రసాద్, ఆర్డిఓ రమేష్, తాహసిల్దార్ వెంకటరెడ్డి, జమ్మికుంట ఆసుపత్రి సూపరిండెంట్ శ్రీకాంత్ రెడ్డి, హుజురాబాద్ ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ నారాయణ రెడ్డి వైద్యులు తోపాటు సిబ్బంది నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## వడ్ల కొనుగోలు విషయంలో
# రైతులు ఇబ్బంది పడవద్దు
### సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**ధర్మపురి ప్రతినిధి, నవంబర్ 24 (నినాదం):** వడ్ల కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు ఇబ్బంది పడకుండా అన్ని చర్యలు తీసుకోవాలని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ధర్మపురి మండలం నేరేళ్ల గ్రామంలో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, సహకార సంఘ్ ఛైర్మెన్ ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి, మార్కెట్ కమిటీ ఛైర్మెన్ చిలుముల లావణ్య తో కలిసి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, రైతులు కష్టపడి పండించిన వడ్లను ఎలాంటి కటింగ్ లేకుండా కొనుగోలు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మద్దతు ధర గ్రేడ్ ఏ కు క్వింటాలుకు 2389/- రూపాయలు, సాధారణ రకం 2369 రూపాయలు గా నిర్ణయించినట్లు తెలిపారు వడ్ల కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సూచించారు. జిల్లా కలెక్టర్, సివిల్ సప్లయ్ అధికారులు ఎప్పటికప్పుడు కొనుగోలు కేంద్రాలను పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని మంత్రి తెలిపారు. “రైతులు మిల్లర్లతో మాట్లాడుకోవాలని ఎవరు చెప్పినా అది తప్పని, మిల్లర్లతో మాట్లాడే బాధ్యత అధికారులదే అని స్పష్టం చేశారు. రైతుల ప్రయోజనాల కోసం ప్రభుత్వం అండగా ఉంటుంది,” అని మంత్రి అన్నారు. “వడ్ల కొనుగోలు కేంద్రాల్లో ఎలాంటి ఇబ్బందులు ఉన్నా తన దృష్టికి తేవాలని మంత్రి రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం వైస్ చైర్మన్ శేర్ల రాజేశం డైరెక్టర్ జాజాల లక్ష్మి-వెంకన్న, పెరుమాండ్ల ఎల్లగౌడ్ మార్కెట్ కమిటి డైరెక్టర్ మెరుగు పరశురాం ,తోట్ల రాజన్న . నాయకులు సంగనబట్ల దినేష్, తదితరులు పాల్గొన్నారు.



## చెక్ డాంను పరిశీలించిన కలెక్టర్, సిపి

### పోలీసుల అదుపులో అనుమానితులు.. నిపుణులతో ప్రత్యేక దర్యాప్తు

**జమ్మికుంట, నవంబర్ 24 (నినాదం):** పెద్దపల్లి జిల్లా గుంపుల గ్రామం నుండి కరీంనగర్ జిల్లాలోని జమ్మికుంట మండలం తనుగుల శంభునిపల్లి గ్రామాల మీదుగా నిర్మించిన చెక్ డ్యామ్ శుక్రవారం రాత్రి ధ్వంసం కావడం జరిగింది. స్థానికంగా ఉన్న రైతులు ప్రజాప్రతినిధులు ఇసుక మాఫియా కు సంబంధించిన వారే చెక్ డ్యామ్ ను బ్లాస్ట్ చేసినట్టు ఆరోపణలు చేయడంతో సోమవారం కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, సిపి గౌస్ అలాంతోపాటు ప్రత్యేక నిపుణుల బృందం చెక్ డ్యామ్ ధ్వంసమైన స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, సిపి గౌస్ అలాం కొద్ది దూరం కాలినడకన ప్రయాణించి స్థానికంగా ఉన్న వారితో చెక్ డ్యామ్ ధ్వంసం విషయమై చర్చించారు. ప్రత్యేక నిపుణుల బృందం ద్వారా ధ్వంసం అయ్యిందా లేక వరద ప్రవాహ నీటికి కొట్టుకొని పోయిందా అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు. చెక్ డ్యామ్ ధ్వంసం కావడంతో అందులో ఉన్న నీరు మొత్తం వృధాగా బయటకు పోతుంది. అక్రమ ఇసుక రవాణా చేసే వారే చెక్ డ్యామ్ ను ధ్వంసం చేసినట్లు స్థానికంగా ఉన్న గ్రామస్తులు ఆరోపించారు. చెక్ డాం విషయంలో ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని బ్లాస్ట్ అయినట్టు నివేదిక వచ్చినట్లయితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని వారు హెచ్చరించారు. దాదాపు గంటపాటు జిల్లా కలెక్టర్ సి పి సంఘటనా స్థలంలోనే ఉండి పూర్తి వివరాలు సేకరించారు. గతంలో ఇసుక వ్యాపారం చేసిన వారిపై పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తూ పలువురిని అదుపులోకి తీసుకొని విచారణ సాగిస్తున్నట్లు తెలిసింది. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ ఏసిపి వాసంశెట్టి మాధవి జమ్మికుంట పట్టణ సిఐ రామకృష్ణ గౌడ్ జమ్మికుంట తహసిల్దార్ నల్ల వెంకటరెడ్డి తోపాటు రెవెన్యూ సిబ్బంది పోలీసులు ఇరిగేషన్ అధికారులు పాల్గొన్నారు.

## 26న అల్ఫోర్స్ స్కూల్‌లో శ్రీ అయ్యప్పస్వామి మహా పడిపూజ



**కరీంనగర్, నవంబర్ 24 (నినాదం):** దైవ కార్యక్రమాలు చేయడం వలన సంతృప్తి కలుగుతుందని భగవంతుని ఆశీస్సులు పుష్కలంగా పొందుతామని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి స్థానిక వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ విద్యాసంస్థల కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసినటువంటి సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, అయ్యప్ప దీక్షాపరులు విధిగా పడిపూజను నిర్వహిస్తారని స్వామివారి యొక్క ఆశీస్సులు పొందుతారని చెప్పారు. పడిపూజ నిర్వాహణ స్వామివారికి మహాభిషేకంగా భావిస్తారని తెలుపుతూ ప్రతి ఒక్కరు స్వామివారి నియమ నిబంధనలు పాటించి ఉత్తమంగా ఎదగాలని ఆకాంక్షించారు. స్వామివారి కార్యక్రమాలలో పడిపూజ మహెూత్సవానికి ప్రత్యేకత ఉన్నదని, మహిమ సైతం దాగి ఉన్నదని చెప్పారు. ప్రతి దిక్షాపరుడు 41 రోజుల పాటు భక్తిశ్రద్ధలతో అయ్యప్ప నామస్మరణ చేసి ఆరోగ్యంగా ఉండాలని సమాజాభివృద్ధికి బాటలు వేయాలని సూచించారు. పూజ అనంతరం విచ్చేసిన వారందరికి అల్పఉంటుందని తెలిపారు. ఈ మహెూత్సవాన్ని పురస్కరించుకొని స్వామివారికి వివిధ రకాల పూలతో, వివిధ రకాల ఫలాలతో, ఫల పంచామృతాలతో, వైభవంగా పుష్పాభిషేకం-పాలాభిషేకం నిర్వహించడం జరుగుతుందని కావున కరీంనగర్ జిల్లాలోని దీక్షాపరులు ఈ కార్యక్రమానికి హాజరై స్వామి యొక్క ఆశీస్సులు పొందాలని చెప్పారు. ఈ సమావేశంలో పలువురు దీక్షాపరులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఐకెపి కొనుగోలు కేంద్రం వద్ద ఆగిన రైతు గుండె



**జమ్మికుంట, నవంబర్ 24 (నినాదం):** ఐకెపి కేంద్రం వద్ద వడ్లు నేర్పుతూ ఉండగా ఓ రైతు గుండెపోటుతో అకస్మాత్తుగా ఆ కుప్పలపైనే మృతి చెందాడు. జమ్మికుంట మండలంలోని గండ్రపల్లి గ్రామానికి చెందిన గండ్ర సత్యనారాయణ(54) అనే వ్యక్తి సోమవారం ఐకెపి కేంద్రానికి వడ్లు తీసుకుని వచ్చాడు. ఐకెపి కేంద్రం వద్ద వడ్లు నేర్పుతూ ఉండగా అకస్మాత్తుగా గుండెపోటు రావడంతో అక్కడికక్కడే కుప్పలపై పడి మృతి చెందాడు. మృతునికి ఇద్దరు పిల్లలు భార్య విజయ ఉన్నారు. ఐకెపి కొనుగోలు కేంద్రంలోనే రైతు మృతి చెందడంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

## మల్లన్న జాతర భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్




**ధర్మపురి ప్రతినిధి, నవంబర్ 24 (నినాదం):** ధర్మపురి నియోజక వర్గ గొల్లపల్లి మండల పోలీస్ స్టేషన్ పరిధిలోని మల్లనపేట గ్రామంలో ఈనెల 26 తేదీ నుండి డిసెంబర్ 17 వ తేదీ వరకు మల్లికార్జున స్వామి (మల్లన్న పేట )జాతర జరగనుంది. జాతర సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పటిష్టమైన భద్రత ఏర్పాట్లు చేయాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం ఎస్పీ అశోక్ కుమార్ శ్రీ మల్లికార్జున స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అధికారులు పోలీస్ అధికారు లతో కలిసి జాతర ఏర్పాట్లపై సమీక్షించారు జాతర సందర్భంగా ఆలయానికి వివిధ ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు వచ్చే అవకాశం ఉందని, దానికి అనుగుణంగా భద్రత ఏర్పాట్లు చేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు. ఏలాంటి నేరాలకు తావు లేకుండా, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఆలయ పరిసర ప్రాంతాలు , క్యూలైన్, వాహనాల రాకపోకలు మొదలైన ప్రదేశాల్లో నిఘా కెమెరాలు ఏర్పాటు చేయాలని, అత్యవసర పరిస్థితులకు స్పందించేందుకు వీలుగా ప్రత్యేక బృందాలను సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. జగిత్యాల డిఎస్పి రఘు చందర్, SB ఇన్స్పెక్టర్ ఆరిఫ్ అలీ ఖాన్,సి.ఐ రవి, ఎస్.ఐ కిషన్ సాగర్ రెడ్డి తదితరులు వెంట ఉన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపు కోసం
# సమిష్టిగా కృషి చేయాలి
### మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్



**జగిత్యాల ప్రతినిధి నవంబర్ 25 (నినాదం):** బీఆర్ఎస్ పార్టీ నేత, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఇటీవల స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలోసోమవారం జగిత్యాల జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం లో ధర్మపురి నియోజకవర్గ పార్టీ నాయకులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ



రాబోయే స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయానికి నాయకులంతా కలిసికట్టుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. గ్రామాల వారీగా పార్టీ పరిస్థితి, అభ్యర్థుల విజయానికి తీసుకోవాల్సిన చర్యలు చర్చించారు. ముఖ్యమైన రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులు ఘన విజయం సాధించాలంటే నాయకులంతా ఐక్యంగా పనిచేయాలని కొప్పుల ఈశ్వర్ పేర్కొన్నారు పార్టీలోని సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకరావాలని కోరారు. బీఆర్ఎస్ పాలనలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించే బాధ్యత ప్రతి నాయకుడిపైనా ఉందని, ప్రతి గ్రామంలో నాయకులు తదుపరి కార్యాచరణపై సిద్ధంగా ఉండాలని సూచించారు గ్రామపంచాయతీల ఓటర్ల తుది జాబితా విడుదల సమయంలో పొరపాటుగా తొలగించిన ఓట్లను గుర్తించి అధికారులకు తెలిపేలా పార్టీ నాయకులు పనిచేయాలని సూచించారు. ప్రజల్లో బీఆర్ఎస్‌పై నమ్మకం ప్రజల్లో ఇంకా బీఆర్ఎస్‌పై ప్రగాఢమైన నమ్మకం ఉందని, నాయకులు ఇప్పుడు నుండే ప్రజల్లోకి వెళ్ళి మమేకత పెంచుకోవాలని తెలిపారు.. అందుకు పార్టీ నాయకులంతా ఎలాంటి తారతమ్య భేదాలు లేకుండా కలిసికట్టుగా నడవాలని ఆయన సూచించారు. బీఆర్ఎస్ పాలనలో చేసిన అభివృద్ధి, సంక్షేమం గురించి ప్రజలకు గడపగడపకు వివరించాలని ఆయన సూచించారు. విభిన్న అంశాలపై దృష్టి కేంద్రం అధికార కాంగ్రెస్ ప్రభుత్వం కొన్ని హామీలను అమలు చేయడంలో విఫలమైన విషయాన్ని ప్రజలకు వివరించాలని సూచనలిచ్చారు బీఆర్ఎస్ హయాంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమం పథకాలు వంటి అంశాలను ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేయాలని సూచించారు.. ఈ కార్యక్రమంలో ధర్మపురి నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



## హుజురాబాద్ బీసీ జేఏసీ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ

### స్థానిక సంస్థలలో బీసీలకు 42 శాతం అమలు చేయాలి బీసీ జేఏసీ డిమాండ్

**జమ్మికుంట నవంబర్ 24 (నినాదం):** బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల లో చట్ట ప్రకారం 42 శాతం రిజర్వేషన్ సాధన క్రమంలో సోమవారం హుజురాబాద్ బీసీ జేఏసీ అధ్యక్షుడు సందేల వెంకన్న ప్రధాన కార్యదర్శి చిలుక మారి శ్రీనివాస్ ఆధ్వర్యంలో హుజరాబాద్ పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరము అంబేద్కర్ కూడలి వద్ద సమావేశం నిర్వహించి నారు ఈ సందర్భంగా అధ్యక్షుడు చందుపట్ల జనార్ధన్ మాట్లాడుతూ బీసీలకు స్థానిక సంస్థలలో 42% రిజర్వేషన్ బిల్లును తాము ఆమోదించినప్పటికీ కేంద్ర ప్రభుత్వము పార్లమెంటులో ఆమోదించనందున తాము పాత రిజర్వేషన్ ప్రకారం ఎన్నికలు నిర్వహిస్తామనడం పట్ల ఆవేదన వ్యక్తపరిచినారు రాష్ట్ర ప్రభుత్వం తాము కామారెడ్డిలో డిక్లేర్ చేసిన విధంగానే బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు చట్ట ప్రకారము సాధించిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీసీలకు స్థానిక సంస్థలలో 42% రిజర్వేషన్స్ చట్ట ప్రకారం అమలు చేయకుండా ఎన్నికలు నిర్వహిస్తే తమ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధించుకునే వరకు తమ పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించినారు. ఈ కార్యక్ర మంలో బీసీ జేఏసీ నాయకులు ఉపాధ్యక్షులు ఓడ్నాల ప్రభాకర్, ఎర్ర బొజ్జ నారాయణ, చల్లూరి రఘుచారి, రావుల సురేందర్, నడిగోటి రమేష్, వన్నాల శివాజీ, సహాయ కార్యదర్శి ఇప్పకాయల సాగర్, గోస్కుల మధుకర్, మాము నూరి ప్రవీణ్, బీసీ జేఏసీ లీగల్ అడ్వైజర్ కామణి సమ్మయ్య న్యాయవాది, ప్రచార కార్యదర్శి భారత రజనీకాంత్, గరవేణి శ్రీకాంత్, జూపాక ఓదెలు, ప్రజా సంఘాల నాయకులు మహాత్మ జ్యోతిరావు పూలే అంబేద్కర్ సంఘాల నేతలు మాదుగుల ఓదెలు ఎర్ర శ్రీధర్ సుమన్ తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.



## రాష్ట్రస్థాయి యస్ జి ఎఫ్ బాస్కెట్ బాల్ పోటీలకు ఎంపిక

**కరీంనగర్, నవంబర్ 24(నినాదం):** ఈ నెల 25 నుండి 27వ వరకు తెలంగాణ పాఠశాల క్రీడా సమాఖ్య ఆద్వర్యంలో కరీంనగర్ జిల్లా లో జరగనున్న 69వ తెలంగాణ రాష్ట్రస్థాయి అండర్-17 బాల, బాలికల బాస్కెట్ బాల్ ఛాంపియన్ షిప్ పోటీలకు స్థానిక పద్మనగర్ పారమిత హెరిటేజ్ పాఠశాలకు చెందిన 10వ తరగతి విద్యార్థి సి.హెచ్.హేమంత్ ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపీకృష్ణ తెలిపారు. అదేవిధంగా ఇటీవల స్థానిక అంబేద్కర్ స్టేడియంలో జరిగిన అండర్-17 బాల, బాలికల ఉమ్మడి జిల్లాస్థాయి ఎంపిక పోటీలలో హేమంత్ అత్యంత ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థి ని పాఠశాల చైర్మన్ డా ఇ. ప్రసాదరావు, డైరెక్టర్స్ ప్రసూన, అనూకర్ రావు, రశ్మిత, రాకేశ్, వియుయం.ప్రసాద్, కె.హన్మంతరావు, ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గోపికృష్ణ, సమన్వయ కర్తలు నాగరాజు, రాము, వ్యాయామ ఉపాధ్యాయుడు సాజన్, రాజు లు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇంటితో నెరవేరిన సొంతింటి కల

### నూతన ఇండ్ల గృహప్రవేశానికి హాజరైన ప్రణవ్...

### అడుగడుగునా బ్రహ్మరథం పట్టిన గండ్రపల్లె గ్రామస్థులు

### ప్రజలకు అండగా ప్రజా ప్రభుత్వం.. నియోజకవర్గం ఇంచార్జి



**జమ్మికుంట, నవంబర్ 24 (నినాదం):** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత బడుగు,బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తున్నా మని, స్వచ్ఛందంగా లబ్ధిదారులు గృహ ప్రవేశాలకు కుటుంబసభ్యుడిగా పిలవడం చూస్తుంటే ఇళ్ళు వారి జీవితంలో ఎంత ముఖ్యమే అర్థంఅవుతుందని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. సోమవారం రోజున జమ్మికుంట మండల పరిధిలోని గండ్రపల్లి గ్రామంలో పైలెట్ ప్రాజెక్ట్ గా తీసుకున్న ఇందిరమ్మ ఇళ్ల నూతన గృహ ప్రవేశాల కార్యక్రమానికి ప్రణవ్ హాజరయ్యారు. భారీ సంఖ్యలో గ్రామప్రజలు పూలమాలలతో, కోలాటాలతో స్వాగతం పలికారు. ప్రణవ్ రాకతో గండ్రపల్లి గ్రామంలో పండగ వాతావరణం నెలకొంది. మొదటి విడతలో 3500 ఇళ్లు నియోజకవర్గానికి మంజూరు చేస్తే,మరో విడతలో మరిన్ని ఇళ్లు కేటాయిస్తామని,గతంలో కాంగ్రెస్ ప్రభుత్వంలోనే ఇందిరమ్మ ఇళ్లు రాగా,మరల పది సంవత్సరాల తరువాత కాంగ్రెస్సే ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వడం మా చిత్తశుద్ధి అన్ని అన్నారు. ఇంటి గృహ ప్రవేశ సమయంలో లబ్ధిదారులు ప్రణవ్ ను చూసి భావోద్వేగానికి లోనయ్యారు. బ్రతకడానికి ఇక్కడికి వచ్చి కూలి పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నామని,జీవితంలో సొంతింటి కల నెరవేరుతుందో లేదో అనుకున్నామని కానీ కాంగ్రెస్ పార్టీ,రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మంత్రులు,పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ వలన సంతోషంగా సొంతింటి కళను నిజం చేసుకున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల,పట్టణ అధ్యక్షులు,మహిళా అధ్యక్షురాల్లు,జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ పాలకవర్గం,మాజీ కౌన్సిలర్లు,సీనియర్ నాయకులు,బ్లాక్ కాంగ్రెస్,ఎన్ఎస్యూఐ,యువజన విభాగం,మైనారిటీ,ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



## స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను దీవించండి

ప్రజల సంక్షేమానికి ముందు వరుసలో ఉండే కాంగ్రెస్ పార్టీ, ప్రభుత్వానికి అండగా ఉండాలని,రాబోయే స్థానిక పోరులో కాంగ్రెస్ అభ్యర్థులను దీవించాలని హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ కోరారు. దేశంలో ఎవ్వరూ ఇవ్వని విధంగా సన్నబియ్యం,రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు,200 యూనిట్ల ఉచిత విద్యుత్,ఇందిరా మహిళా శక్తి ద్వారా చీరల పంపిణీ కార్యక్రమం, రుణమాఫీ,సన్న వడ్లకు బోనస్,మహిళలకు ఉచిత బస్ సౌకర్యం లాంటి ప్రజా ఆమోదిత పథకాలను ప్రవేశపెట్టామని అన్నారు.

# అభివృద్ధిలో కోదాడను అగ్రగామిగా నిలిపేందుకు కృషి

### కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి





**కోదాడ(నినాదం):** అభివృద్ధిలో రాష్ట్రంలోనే కోదాడ నియోజకవర్గాన్ని అగ్రగామిగా నిలిపేందుకు నిరంతరం కృషి చేస్తానని కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి అన్నారు. సోమవారం కోదాడ నియోజకవర్గంలో మునగాల, కోదాడ పట్టణ, కోదాడ రూరల్, చిలుకూరు మండలాలలో ఎమ్మెల్యే అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొన్నారు. మొదటగా మునగాల మండలం కేంద్రానికి చేరుకున్న ఎమ్మెల్యే శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మునగాలలో 100 శాతం రాయితీపై ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించి చేప పిల్లలను చెరువులో వదిలిపెట్టారు. అనంతరం ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమానికి సంబంధించి మహిళలకు చీరలను పంపిణీ చేశారు. తదనంతరం కోదాడ పట్టణంలోని సాలార్జంగ్ పేటలోని సాజ్దా ప్లాట్ ఫారం గ్రౌండ్ లెవెలింగ్, వెడల్పు కాంపౌండ్ వాల్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయంలో వికలాంగులకు ట్రై సైకిల్ పంపిణీ చేశారు. అనంతరం క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ వ్యాప్తంగా 301 లబ్ధిదారులకు 93 లక్షల 86 వేల 500 విలువ గల సీఎంఆర్ చెక్కులను పంపిణీ చేశారు. లక్ష్మీపురం కాలనీ సమీపంలోని మూడు కోట్లతో నిర్మాణం చేపట్టిన షాదీ ఖానాకు శంకుస్థాపన చేశారు. అనంతరం కోదాడ మండల పరిధిలోని కూచిపూడిలో టీజీఎస్పీడీసీఎల్ నిధులు 2.59 కోట్లతో , చిలుకూరు మండలంలోని కొండాపురంలో టీజీఎస్పీడీసీఎల్ 2.58 కోట్లతో 33/11 కేవీ,విద్యుత్ సబ్స్టేషన్లను ప్రారంభించారు. అవినీతి రహిత పాలన అందించడమే తమ లక్ష్యమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. సంక్షేమ పథకాలను ప్రతి లబ్ధిదారులకు అందే విధంగా సంబంధిత అధికారులు కృషి చేయాలని సూచించారు. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ క్యాడర్ సిద్ధంగా ఉండాలని నాయకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో టిపీసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు,కోదాడ మండల అధ్యక్షులు తుమాటి వరప్రసాద్ రెడ్డి, అనంతగిరి మండల అధ్యక్షులు ముస్కు శ్రీనివాస్ రెడ్డి, మోతే మండల అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి, చిలుకూరు మండల అధ్యక్షులు కీత వెంకటేశ్వర్లు, మునగాల మండల అధ్యక్షులు కొప్పుల జైపాల్ రెడ్డి, నియోజకవర్గ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## దంత సంరక్షణపై అవగాహన



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని శ్రీ చైతన్య పాఠశాలలో శనివారం ఫిట్ ఇండియా కార్యక్రమంలో భాగంగా స్థానిక స్మైల్ డెంటల్ హాస్పిటల్ డాక్టర్ నాగజ్యోతి దంతాల సంరక్షణ పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఇందులో భాగంగా విద్యార్థులు ఎక్కువగా ఐస్ క్రీమ్స్ చాక్లెట్స్ తిని సరిగా బ్రష్ చేయకపోవడం వల్ల జీవితాంతం ఉండాల్సిన దంతాలు త్వరగా పాడే అవకాశం ఉందని వివరించారు. బ్రష్ చేసుకునే విధానం దంతాలను సంరక్షించుకునే బాధ్యత గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులకు దంత పరీక్షలు నిర్వహించి సరైన సూచనలు సలహాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ ప్రసాద్, పాఠశాలల చైర్మన్ మల్లంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, డిజిఎం చేతన్, ఎజిఎం పద్మాకర్, కోఆర్డినేటర్ శివ కోటేశ్వరరావు, డీన్ స్వామి పాల్గొన్నారు.

## అంతర్రాష్ట్ర చెక్‌పోస్ట్ ప్రారంభం




**మహాదేవపూర్ నవంబర్ 24, (నినాదం):** ధాన్యం అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసేందుకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం వద్ద అంతర్ రాష్ట్ర చెక్ పోస్ట్ ను డి సి ఎస్ ఓ కిరణ్ కుమార్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహారాష్ట్ర నుండి అక్రమంగా ధాన్యం రాష్ట్రంలోకి చొరబడకుండా అరికట్టేందుకు రెవెన్యూ, వ్యవసాయ , పోలీస్ శాఖల ఆధ్వర్యంలో అధికారులు 24 గంటలు రెండు షిఫ్టులుగా విధులు నిర్వహిస్తారని తెలిపారు. ఇతర రాష్ట్రాల నుండి ధాన్యం మన రాష్ట్రంలోకి అక్రమంగా రాకుండా ఈ చెక్ పోస్ట్ ద్వారా అడ్డుకట్ట వేస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో మహాదేవపూర్ తహసిల్దార్ రామారావు, ఎంఏఓ సుప్ర జ్యోతి, సివిల్ సప్లై డిఎం శ్రీరాములు, కాళేశ్వరం ఎస్సై తమాషా రెడ్డి, ఆర్ఐలు సురేందర్ రెడ్డి, రఘు, జిపిఓ శ్యామ్ తోపాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

## ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ

### ఎమ్మెల్యే మాధవరెడ్డి ఆదేశాల మేరకు కార్యక్రమం

### గ్రామ మహిళల్లో సంతోషం



**నల్లబెల్లి నవంబర్ 24(నినాదం):** వరంగల్ జిల్లా నల్లబెల్లి నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి ఆదేశాలపై నల్లబెల్లి మండలం మామిండ్ల వీరయ్యపల్లి గ్రామంలో సోమవారం ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమం జరుగింది. గ్రామ మహిళల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలలో భాగంగా ఈ పంపిణీ నిర్వహించినట్లు స్థానిక నేతలు తెలిపారు.గ్రామ సభ ప్రాంగణంలో జరిగిన ఈ కార్యక్రమానికి మహిళలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. చీరలు అందుకున్న మహిళలు ప్రభుత్వంపై తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు మండల పార్టీ అధ్యక్షులు చిట్యాల తిరుపతి రెడ్డి, మండల కిసాన్ సెల్ అధ్యక్షులు ఏడకుల సంపత్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు చెంచు కుమారస్వామి, మాజీ ఎంపీటీసీ జిల్లా మునీందర్ పాటు గ్రామ పార్టీ ప్రధాన నేతలు గొనె రాజిరెడ్డి, పెండ్లి గోవర్ధన్, పెంతల నర్సిరెడ్డి, పొన్నల ఆదిరెడ్డి, ఎరుకాల శంకర్, అడ్డగట్ల కోటి, బైరి అశోక్, కదురు విష్ణు, యర వినయ్, గోటుకుల నర్సిరెడ్డి, గొనె రవిలు పాల్గొన్నారు.


## ఒకటో వార్డు..ఒకటే ఓటు..ఏకగ్రీవం.?




**నూతనకల్, నవంబర్ 24 (నినాదం):**రాబోయే గ్రామ పంచాయతీ ఎన్నికల్లో.. గ్రామంలో ఒక కుటుంబానికి చెందిన ఒక్కరే ఎస్టి అభ్యర్థి ఉండడం విశేషం.మండల పరిధిలోని పెదనెమిల గ్రామపంచాయతీ వార్డు రిజర్వేషన్ గ్రామంలోని 10 వార్డులలో ఒకటో వార్డు ఎస్టీ జనరల్ కావడం గమనార్హం.ఎస్సీ,ఎస్టీ 2011 జనాభా ఆధారంగా వార్డులు రిజర్వేషన్ ఖాయం చేశారు.ఈ గ్రామంలోని మొదటి వార్డుకు ఎన్నికలు నిర్వహించకుండానే ఏకగ్రీవం కానుంది.ఎన్నికల ప్రక్రియలో భాగంగా నామినేషన్ దాఖలు తర్వాత ఉన్న ఒకే ఒక్క అభ్యర్థి నామినేషన్ వేశాక పరిశీలన అనంతరం ఏకగ్రీవం అయినట్లుగా అధికారులు ప్రకటించనున్నారు.

# అధికారుల నిర్లక్ష్యం బహిర్గతం

### ఆహ్వానిత సభ్యుల బోర్డు మీద జిరాక్స్ కాపీ




**నల్లబెల్లి, నవంబర్ 24(నినాదం):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న సూపరిడెంట్ ఎండి హబీద్ అలీ పట్ల స్థానిక ఉద్యమకారులు ప్రజా ప్రతినిధులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. అధికారిక పనుల్లో నిర్లక్ష్యం, కార్యాలయ నియమాలు పాటించకపోవడం, ప్రజా ప్రతినిధుల గౌరవాన్ని కాపాడడంలో వైఫల్యం వంటి అంశాలు వెలుగులోకి వచ్చాయి.ఆహ్వానిత సభ్యుల బోర్డు పై తెల్లకాగితం,జిరాక్స్ అతికింపు మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆహ్వానిత సభ్యుల వివరాల బోర్డు పై తెల్లకాగితంపై జిరాక్స్ కాపీ అతికించడం స్థానికులకు ఆశ్చర్యాన్ని కలిగించింది. ప్రభుత్వ కార్యాలయ ప్రతిష్ఠను దెబ్బ తీసే ఈ చర్యపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రజా ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు దాటుతున్న ఈ సమయంలో, పార్లమెంట్ సభ్యుడు బలరాం నాయక్, నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్ వంటి ప్రజా ప్రతినిధుల పేర్లు ఉన్న బోర్డు ఈ విధంగా మార్చడం ప్రమాదకర నిర్లక్ష్యంగా స్థానికులు భావిస్తున్నారు. తెలంగాణ ఉద్యమకారుడు మామిండ్ల ఐలయ్య యాదవ్ మాట్లాడుతూ,కార్యాలయ క్రమశిక్షణ, అధికార ప్రతిష్ఠ అనే భావన సూపరిడెంట్ ఎండి హబీద్ అలీ ఎప్పుడూ లేదని ప్రవర్తన నిరూపిస్తోంది. ఆహ్వానిత సభ్యుల బోర్డును జిరాక్స్ కాపీతోమూసివేయడం గొప్ప నిర్లక్ష్యం. ప్రజల సెంటిమెంట్‌తో పాటు ప్రజాప్రతినిధుల గౌరవాన్ని కూడా హరించే ఈ చర్యపై తక్షణమే చర్యలుతీసుకోవాలి. బాధ్యతా రహితంగా వ్యవహరిస్తున్న సూపరిడెంట్‌ను వెంటనే సస్పెండ్ చేయాలి అని డిమాండ్ చేశారు. ఈ సంఘటన ఇప్పటికే మండలంలో చర్చనీయాంశమైంది. పంచాయతీరాజ్ శాఖ ఉన్నతాధికారులు ఈ విషయంపై విచారణ ఆర్డర్లు జారీ చేసే అవకాశాలు ఉన్నాయని సమాచారం. సూపరిడెంట్‌పై చర్యల విషయంలో త్వరలోనే స్పష్టత రావచ్చని అధికారులు చెబుతున్నారు.

## ముస్లిం, మైనార్టీల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం



**కోదాడ( నినాదం):** ముస్లిం మైనార్టీల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు. సోమవారం ఆమె పట్టణంలోని సాలార్జంగ్ పేట ఈద్గా అభివృద్ధి, లక్ష్మీపురంలో షాదీ ఖానా నిర్మాణం కొరకు 5 కోట్ల రూపాయలతో చేపట్టిన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో పిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, ఆర్డీవో సూర్యనారాయణ, మైనార్టీ నాయకులు అల్తాఫ్ హుస్సేన్, షేక్ జబ్బర్, స్థానిక మాజీ కౌన్సిలర్ మదర్, మదీనా ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ అహ్మద్ మౌలానా, మాజీ సర్పంచ్ ఎర్నేని బాబు, కేఎల్ఎన్ ప్రసాద్, మునావర్, ఫయాజ్, షఫీ, షాబుద్దీన్, బాగ్దాద్,భాజాన్, శమీ, మున్సిపల్ కమిషనర్ రమాదేవి, తాసిల్దార్ వాజిద్, సత్యనారాయణ, సైదిబాబు, అలీ భాయ్, నజీర్, బాబా, రహీం ఖలీల్ తదితర ముస్లిం మైనార్టీ నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలి

### కలెక్టర్ ఇలా త్రిపాఠి



**నల్లగొండ ప్రతినిధి నవంబర్ 24(నినాదం):** స్థానిక సంస్థల ఎన్నికలను మండల ప్రత్యేక అధికారులు ప్రతిష్టాత్మకంగా తీసుకొని పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆమె కలెక్టర్ కార్యాలయంలోని సమావేశం మందిరంలో ప్రజావాణి కార్యక్రమంలో (70) మంది నుండి ఫిర్యాదులను స్వీకరించారు. జిల్లా అధికారులతో వివిధ అంశాలపై జిల్లా కలెక్టర్ సమీక్షిస్తూ జిల్లా అధికారులందరూ తప్పనిసరిగా ప్రజావాణి కార్యక్రమానికి నిర్దేశించిన సమయంలోగా తప్పనిసరిగా హాజరు కావాలని ఆదేశించారు. ఇకపై అన్ని ప్రభుత్వ కార్యాలయాలను తాను ర్యాండంగా తనిఖీ చేస్తానన్నారు. ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా అధికారులకు మినహాయింపు ఉండదని, ఒకవేళ అత్యవసరమైతే ముందుగానే అనుమతి తీసుకోవాలని చెప్పారు. మండలాల ప్రత్యేక అధికారులు రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను ప్రత్యేకంగా తీసుకోవాలని, ఎలాంటి ఇబ్బందులు లేకుండా పర్యవేక్షణ చేయాలని, అవసరమైతే ఎంపీడీవో కార్యాలయంలో కూర్చొని ఎన్నికలు సవ్యంగా జరిగేలా పర్యవేక్షించాలని ఆదేశించారు. అలాగే స్థానిక సంస్థల ఇన్చార్జ్ అదనపు కలెక్టర్, ఆర్డీవోలు, స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో క్రియాశీలక పాత్ర పోషించాలన్నారు. స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ అమిత్ ,రెవెన్యూ అదనపు కలెక్టర్ జె .శ్రీనివాస్, గృహ నిర్మాణ శాఖ పిడి రాజకుమార్, ఆర్డీవోలు వై.అశోక్ రెడ్డి, రమణారెడ్డి, శ్రీదేవి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టరేట్ ఎదుట జర్నలిస్టుల ధర్నా





### మూడు రోజులుగా కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలు

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** గత ప్రభుత్వ హయాంలో పట్టాలిచ్చిన 37 మంది జర్నలిస్టులకు వెంటనే ఇళ్ల స్థలాలు కేటాయించాలంటూ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో జర్నలిస్టులు చేస్తున్న రిలే నిరాహార దీక్షలు మూడో రోజుకు చేరాయి.. ఇందులో భాగంగా సోమవారం జర్నలిస్టులు దీక్ష చేస్తున్న స్థలం నుండి కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి నిరసన వ్యక్తం చేశారు. కలెక్టర్ ఇచ్చిన పట్టాలు చెల్లవంటూ ప్లకార్డులు పట్టుకొని నినాదాలు చేశారు. ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా ఉంటూ ప్రతి క్షణం ప్రజా సమస్యలను ప్రపంచానికి తెలియజేసే జర్నలిస్టులకే అన్యాయం జరిగితే ఎలా అంటూ ప్రశ్నించారు. రెండు సంవత్సరాలుగా ఇళ్ల స్థలాల కోసం అధికారుల చుట్టూ, ప్రజా ప్రతినిధుల చుట్టూ తిరిగి.. విసిగి వేసారి చివరికి రిలే దీక్షలకు కూచున్నట్లు జర్నలిస్టులు తెలిపారు.. అనంతరం అడిషనల్ కలెక్టర్ అశోక్ కుమార్ కు జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని వినతి పత్రం సమర్పించారు..

**పలు సంఘాల మద్దతు...**

జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం ఎదుట జర్నలిస్టులు చేస్తున్న రిలే నిరాహార దీక్షలకు పలు ప్రజాసంఘాల నాయకులు, రాజకీయ పార్టీ నాయకులు మద్దతు తెలిపాయి . సమాజంలో జరిగే ప్రతి విషయాన్ని ప్రపంచానికి తెలియజేసే జర్నలిస్టు లు, తమకు ఇచ్చిన పట్టాలకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని పోరాటం చేయడం దురదృష్ట కరమని ప్రజా సంఘాల నాయకులు అన్నారు. జర్నలిస్టు లు చేసే పోరాటంలో ముందుంటామన్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, భూపాలపల్లి ఎమ్మెల్యే స్పందించి 37 మంది జర్నలిస్టులకు న్యాయం చేయాలన్నారు. మద్దతు తెలిపిన వారిలో బీసీ జాయింట్ యాక్షన్ కమిటీ , బీసీ రాజ్యాధికార పార్టీ, టీఆర్పీ, టిడిపి, సీపీఐ,సీపీఎం న్యూ డెమోక్రసీ, ఏ ఐ ఎస్ ఎఫ్ , ఐఎన్‌టీయూసీ , కురుమ సంఘం నాయకులు, బీఎస్పీ పార్టీ నాయకులు మద్దతు తెలిపారు.

**కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి సంఘీభావం...**

జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేస్తున్న జర్నలిస్టులకు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి గాజర్ల అశోక్ సంఘీభావం ప్రకటించారు..జర్నలిస్టుల సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తనన్నారు..జర్నలిస్టుల సమస్యను పరిష్కరించే విధంగా వారి పక్షాన నిలబడతానన్నారు.

## ప్రాథమిక సహకార సొసైటీల ద్వారా సేవలు అందించాలి

### కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్



**మహబూబాబాద్, నవంబర్ 24(నినాదం):** జిల్లాలో మల్టీ పర్పస్ ప్రాథమిక సహకార సొసైటీల ద్వారా రైతులకు,ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్నారు జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్. సోమవారం మహబూబాబాద్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా స్థాయి సహకార అభివృద్ధి కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో దంతాలపల్లి, పెద్ద వంగర, కంబాలపల్లి, అప్పారాజుపల్లి, గంగారం లలో నూతన సొసైటీ ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరిగిందని, రాష్ట్రస్థాయి కమిటీ ప్రభుత్వ నిబంధనల ప్రకారం (3) సొసైటీలకు ఆమోదం తెలిపి ఒక సొసైటీ కొరకు ప్రాథమిక సహకార సంఘ సభ్యుల కమిటీ ద్వారా క్షేత్రస్థాయిలో సమీక్ష నిర్వహించాలని సూచించారు. ఈ మల్టీపర్పస్ సహకార అభివృద్ధి సొసైటీల ద్వారా రైతులకు,ప్రజలకు యూరియా, ఫెర్టిలైజర్స్, వ్యవసాయ, తదితర సేవలు అందించడం జరుగుతుందని రైతులకు త్వరగా క్షేత్రస్థాయిలో ఇబ్బందులు లేకుండా ఉండేందుకు ఉపయోగపడతాయని అన్నారు. మిగతా సొసైటీల ఎంపిక ప్రభుత్వం సూచించిన జాయింట్ కమిషన్ ద్వారా చర్యలు తీసుకొని ప్రతిపాదించాలని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ)అనిల్ కుమార్,జిల్లా సహకార అధికారి వెంకటేశ్వర్లు, జెడ్పి సీఈవో పురుషోత్తం, జిల్లా వ్యవసాయ శాఖ అధికారిణి విజయనిర్మల, డిసిసిబి సీఈఓ వజీర్ సుల్తాన్, జిల్లా పశు వైద్య అధికారి డాక్టర్ కిరణ్ కుమార్, ఫిషరీస్ జిల్లా అధికారి శివప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## వివిధ గ్రామాల్లో ఇందిరా మహిళాశక్తి చీరలు పంపిణీ






**మునుగోడు నవంబర్ 24 (నినాదం):** మునుగోడు మండలంలోని కిష్టాపురం గ్రామంలో,ఇందిరమ్మ మహిళా శక్తి చీరలు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ సహకారంతో, మహిళా స్వయం సహాయక సంఘం సభ్యులు, అయినటువంటి అక్కా చెల్లెళ్ళకు...ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా గ్రామంలోని ఆడ పడుచులకు ప్రభుత్వం అందించిన నాణ్యమైన చీరలను పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో, మునుగోడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమనపల్లి సైదులు. మాజీ జెడ్పిటిసి జాజుల అంజయ్య గౌడ్, మునుకుంట్ల మల్లయ్య, మునుకుంట్ల గోపాల్,ఉమ్మెత్తల కొండయ్య, నందిపాటి మారయ్య. వి ఓ ఏ మనుకుంట్ల నాగేంద్ర, సురిగి పెంటమ్మ, మునుకుంట్ల సత్తమ్మ, సుక్క లక్ష్మమ్మ, మునుకుంట్ల ప్రేమలత, జాజులు అండాలుతదితరులు పాల్గొన్నారు. అలాగే మండలంలోని రత్తుపల్లి గ్రామంలో కూడా మహిళ స్వయం సహాయక సంఘం సభ్యులు అయినటువంటి అక్కచెల్లెళ్లకు ఇందిర మహిళ శక్తి పథకంలో భాగంగా గ్రామంలోని ఆడపడుచులకు ప్రభుత్వం అందించిన నాణ్యమైన చీరలను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రత్తిపల్లి మాజీ సర్పంచ్ మాధగోని రాజేష్ గౌడ్, పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్, గ్రామ సంఘ బంధం అధ్యక్షురాలు జోష్ణ, విఓఏ సుజాత, రేషన్ డీలర్ రామచంద్రం, ఫీల్డ్ అసిస్టెంట్ సుదర్శన్, అంగన్వాడి టీచర్ మంగమ్మ, రాసమల్ల వెంకన్న, చోల్లేటి వెంకటేశ్వర్లు, గ్రామ ప్రజలు, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కనిపించని దివిస్ కంపెనీ సూపర్వైజర్


### పోలీసులకు ఫిర్యాదు చేసిన అతని తల్లిదండ్రులు

### కేసు నమోదు చేసిన ఎస్ఐ నర్సిరెడ్డి




**మునుగోడు నవంబర్ 20 (నినాదం) :** మునుగోడు నియోజకవర్గం యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ గివిస్ కంపెనీలో పనిచేస్తున్న! బుద్ధెపు ఏడుకొండలు తండ్రి శ్రీనివాస్ గుప్తా, వయస్సు (29) వృత్తి దివిస్ కంపెనీలో సూపర్వైజర్ నివాసం అంకిరెడ్డి గూడెం, జన్మస్థలం సాలూరు, ఆంధ్రప్రదేశ్, రాష్ట్రం అను అతను గత 6 సంవత్సరాల క్రితం దివిస్ కంపెనీలో జాబ్ చేస్తూ అక్కడే హాస్టల్ లో ఉంటూ, సూపర్వైజర్ గా పని చేస్తున్నాడు. తేదీ 9.10.2025 వరకు అతని తల్లిదండ్రులతో ఫోన్లో మాట్లాడినాడు. ఆ తర్వాత రోజు నుండి ఫోన్ కలవడం లేదు.ఇట్టి విషయంపై అతనీ తల్లిదండ్రులు దివిస్ కి వచ్చి అడగగా అతడు తేదీ:5.10.2025 రోజున రోజున ఎవరికీ చెప్పకుండా, వెళ్ళిపోయినట్లు వాళ్లు చెప్పారు, తేదీ 24.11.2025 సోమవారం నాడు అతడి తల్లి రమణమ్మ ఫిర్యాదు మేరకు పోలీసు వారు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు చౌటుప్పల్ ఎస్సై నర్సిరెడ్డి తెలిపారు.

## బ్రహ్మంగారి ఆలయ కమిటీ చైర్మన్‌గా ముంజంపల్లి విద్యాధర్



**చింతపల్లి, నవంబర్ 24 (నినాదం) :** మండలంలోని కుర్మపల్లి గ్రామంలో కొలువుదీరిన శ్రీ పోతు లూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంతో పాటు శ్రీ కాళికాదేవి అమ్మవారి ఆలయ కమిటీ చైర్మన్ గా ముంజంపల్లి విద్యాధర్ చారిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆలయంలో సోమవారం విశ్వకర్మ సభ్యులంతా సమావేశమై ఆలయ అభివృద్ధి కోసం చర్చించారు. ఈ నేపథ్యంలో గత ఏడాది ఆలయ అభివృద్ధి నివేదికను విద్యాధర్ సభ్యులకు సమగ్రంగా వివరించారు. దాంతో సభ్యులు ఎంతో సంతృప్తి వ్యక్తం చేస్తూ రెండోసారి కూడా విద్యాధర చారి ని ఆలయ కమిటీ చైర్మన్గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మిగిలిన సభ్యులను ఎంపిక చేసే బాధ్యతను కూడా విద్యాధర్ కు అప్పగించారు. ఈ సందర్భంగా కమిటీ చైర్మన్ విద్యాధర్ మాట్లాడుతూ ఆలయ అభివృద్ధితోపాటు, విరాట్ నగర్ గేటు వద్ద ఆలయ తోరణం నిర్మించడానికి కృషి చేస్తానన్నారు. సభ్యులు ఆలయ అభివృద్ధికి తనతోపాటు కృషి చేయాలని ఆయన కోరారు.

## పిఎన్‌ఎమ్ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలి



**మిర్యాలగూడ నవంబర్ 24( నినాదం):** ప్రజానాట్యమండలి జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ కోరారు సోమవారం స్థానిక పిఎన్ఎం కార్యాలయంలో మహాసభల కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిసెంబర్ 6 7 తేదీలలో మాడుగుల పల్లిలో ప్రజానాట్యమండలి జిల్లా ఎనిమిదవ మహాసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజానాట్యమండలి ఎంతో కృషి చేస్తుందన్నారు. గ్రామీణ జానపద కళలను తట్టి లేపేందుకు కళాకారులలోని చైతన్యాన్ని పెంపొందించచేస్తున్న పిఎన్ఎమ్ చేస్తున్న కృషి అభినందనీయం అన్నారు.. ఈ మహాసభలకు కళాకారులు పెద్ద ఎత్తున హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, ప్రజా నాట్యమండలి జిల్లా కార్యదర్శి కుమ్మరి శంకర్, జిల్లా నాయకులు పుట్టల సైదులు, పల్ల ప్రసాదు, కుమ్మరి సైదులు బసవరాజు వెంకన్న జడ వెంకటయ్య మంద మోసు పాల్గొన్నారు.

## వందేమాతరం గేయం స్ఫూర్తితో జాతీయ భావాలు పెంపొందించాలి : బీజేపీ నేతలు



**గోదావరిఖని నవంబరు 24( నినాదం):** వందేమాతరం గేయం 150 ఏళ్ల పూర్తి సందర్భంగా వందేమాతరంఏ150 కార్యక్రమాన్ని గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో ఘనంగా నిర్వహించారు. విద్యా ర్థులు దేశభక్తి, జాతీయభావాలు పెంపొందించు కోవాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మెరుగు హన్మంత్ గౌడ్, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోమల్ల మహేష్ కుమార్ పిలుపునిచ్చారు. వంద ేమాతరం గేయం స్వాతంత్ర్య సమరయోధుల్లో దేశ భక్తి జ్వాల రగిలించిన పవిత్ర గీతమని, ఆ స్ఫూర్తి తోనే స్వాతంత్ర్యోద్యమం వేగం పొందిందని వారు అన్నారు. యువతరం దేశ సమగ్రత, జాతీయ ఐక్యత, సౌభ్రాతృత్వం కోసం కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమాన్ని వందేమాతరం 150 జయంతి ఉత్సవాల కమిటీ కన్వీనర్లు ఐత పవన్, జనగామ శివరామకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు ఆకుల శశికుమార్, మిట్టపల్లి సతీష్, నాయకులు ముక్కిరి రాజు, సులువ లక్ష్మి నర్సయ్య, మాధరబోయిన రాకేష్, ఈదునూరి చిరంజీవి, సిరిశెట్టి మల్లేష్, మడికొండ శ్రీనివాస్, కొండపలకల నరేష్, లింగం నాయక్, ఆడేపు కార్తిక్, కందికట్ల రమేష్, శివ, ఐలవేని అనిల్ కుమార్, విద్యార్థులు, ఉపాధ్యాయులు, వ్యాపార సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

## వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన డిసిపి




**గోదావరిఖని నవంబరు 24( నినాదం):** రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి డీసీపీగా బాధ్యతలు స్వీకరించిన డీసీపీ భూక్యా రామ్ రెడ్డి గోదావరిఖని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌ను సోమవారం సందర్శించారు. స్టేషన్ పరిసరాలు, రిసెప్షన్, రికార్డులు పరిశీలించిన ఆయన, స్టేషన్‌కు వచ్చే ప్రజలతో పోలీసు సిబ్బంది మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని సూచించారు. ఫిర్యాదుల పరిష్కారంలో వేగం, పారదర్శకత పాటిస్తేనే పోలీసులపై ప్రజల్లో నమ్మకం పెరుగుతుందని డీసీపీ సూచించారు. స్టేషన్ పరిధిలో నమోదవుతున్న నేరాలు, సెక్టార్‌వారీ సమాచారాన్ని ఇన్‌స్పెక్టర్ నుంచి సేకరించారు. రౌడీషీటర్లు, అనుమానితుల కదలికలపై నిరంతర నిఘా ఉంచాలని, గంజాయి,మత్తు పదార్థాల క్రయవిక్రయాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పట్టణంలో విజిబుల్ పోలీసింగ్ పెంచి నిరంతర పహారా నిర్వహించాల్సిన అవసరాన్ని ఆయన స్టేషన్ అధికారులకు వివరించారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే ఎంతటి వారైనా ఉపేక్షించమని డీసీపీ స్పష్టం చేశారు. ఈ సందర్భనలో ఏసీపీ ఎం. రమేష్, సీఐ ఇంద్రసేన రెడ్డి, ఎస్ఐలు భీమేష్, రమేష్, అనూష తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

**-అదనపు కలెక్టర్ డి.వేణు**



**పెద్దపల్లి ప్రతినిధి,నవంబర్ 24 (నినాదం):** అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని,ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా పరిష్కరించాలని అదనపు కలెక్టర్ డి.వేణు సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్య క్రమం సందర్భంగా అదనపు కలెక ర్ డి.వేణు సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. స్వీకరించిన దరఖాస్తులను తక్షణమే పరిష్కరించాలని అధికారులను ఆదేశిం చారు. ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు ఆర్థికంగా పటిష్టం కావాలి

### ఉచిత కుట్టు శిక్షణ కేంద్రం ప్రారంభించిన మంత్రి శ్రీధర్ బాబు






**మంథని నవంబర్ 24( నినాదం):** మహిళలు ఆర్థికంగా పటిష్టం కావాలని అందుకోసం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమాలు అమలు చేస్తుందని రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నా రు. సోమవారం మంథని మండలం ఎక్లా స్ పూర్ గ్రామంలో రైతు వేదిక వద్ద ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిఆర్డి ఏ ఆధ్వర్యంలో 21 ఉచిత కొట్టు శిక్షణ కేంద్రాలు ప్రారంభించడం సంతోషంగా ఉందని అన్నారు. మహిళలకు ఆదాయం మార్గాలు పెరగాలి, వారి కుటుంబాలు ఆర్థికంగా పటిష్టం కావాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాన్ని ప్రారంభించిందని అన్నారు. మహిళలచే కుట్టు మిషన్ కేంద్రాలు, మొబైల్ క్యాంటీన్, ఆర్టిసి అద్దె బస్సుల ఏర్పాటు, సోలార్ విద్యుత్ ప్లాంట్, పెట్రోల్ బంక్ ఏర్పాటు వంటి వివిధ వ్యాపార యూనిట్ల స్థాపనకు కృషి చేస్తున్నామని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు ఏకరూప దుస్తుల పంపిణీ మహిళా సంఘాలకు ప్రభుత్వం అప్పగించిందని మంత్రి తెలిపారు. మహిళలకు ఉపాధి కల్పించాలని ప్రయత్నంతో మంథని లో ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. మహిళ సోదరీమణులు వ్యాపార విస్తరణలో ఎటువంటి కార్యాచరణ తీసుకున్న ప్రభుత్వం తరపున పూర్తి సహకారం అందిస్తామని అన్నారు. అనంతరం మంథని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నందు 12 లక్షలతో స్కానింగ్ మిషన్, ఒక లక్షల 80 వేల రూపాయలతో ఏర్పాటుచేసిన ఆర్.ఓ వాటర్ ప్లాంట్, లక్ష రూపాయలతో ఏర్పాటు చేసిన ఔట్ పేషెంట్ రూమ్, 5 లక్షల రూపాయలతో నిర్మించిన పేషెంట్ వెయిటింగ్ హాల్, లక్ష రూపాయలతో కొనుగోలు చేసిన పిల్లల వార్మర్స్, 12 లక్షల రూపాయలతో కొత్త ట్రాన్స్ఫార్మర్లు, ఓపీ రిజిస్ట్రేషన్ కౌంటర్, సీసీ కెమెరాలు పనులను ప్రారంభించారు. మంథని ఆర్డీఓ సురేష్, మున్సిపల్ కమిషనర్ మనోహర్, తహసీల్దార్ కుమార స్వామి, డి సి హెచ్ ఎస్ డాక్టర్ శ్రీధర్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రాజశేఖర్, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దళిత క్రైస్తవులకు సామాజిక న్యాయం అవసరం



**మంథని టౌన్ నవంబర్ 24 (నినాదం):** దళిత క్రైస్తవులకు సామాజిక న్యాయం అవసరం అని దానికోసం పది లక్షల గొంతులు ఏకమవ్వాలని ఆల్ ఇండియా క్రిస్టియన్ ఫెడరేషన్ జాతీయ కోఆర్డినేటర్ గద్దపాటి విజయరాజు కోరారు. సోమవారం మంథని పట్ట ణంలోని శ్రీపాదకాలని సీయోను చర్చిలో నిర్వాహకులు అంకరి కుమార్, పల్లె శాంతిరాజ్ ఆధ్వర్యంలో క్రైస్తవ నాయకులతో రౌండ్ టేబుల్ సమావేశం క్రైస్తవ నాయకులతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆల్ ఇండియా క్రిస్టియన్ ఫెడరేషన్ స్థాపకుడు నేషనల్ కోఆర్డినేటర్ గద్దపాటి విజయ రాజు మాట్లాడుతూ రాజు మాట్లాడుతూ 2007లో జస్టిస్ రంగనాథమిశ్రా కమిషన్ నివేదిక ప్రకారంగా దళిత నేపథ్యంలో ఉన్న క్రైస్తవులకు ఎస్సీ హోదాను బేషరతుగా కల్పించాలని అన్నారు. మతానికి కులానికి లంక పెట్టి చూడడం సరైన విధానం కాదని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం జస్టిస్ బాలకృష్ణ కమిటీని వేసి కాలయాపన చేస్తుండడం వల్ల దళిత క్రైస్తవులకు నష్టం జరుగుతుందని తెలిపారు. దేశ శ్రేయస్సు దృష్ట్యా రాజకీయాలలో దళిత క్రైస్తవ యువకులు చురుకుగా పాల్గొనాలని కోరారు. దళిత క్రైస్తవులకు అన్ని రాజకీయ పార్టీలు రాజకీయ అవకాశాలు కల్పించాలని కోరారు. స్థానిక సంస్థల ఎన్నికలలో అన్ని రాజకీయ పార్టీలు దళిత క్రైస్తవులకు సీట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. 75 సంవత్సరాలుగా రాజ్యమే రాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడటం ప్రపంచ చరిత్రలో మరెక్కడా లేదు, కేవలం ఇండియాలోనే ఈ విధంగా జరుగుతుందన్నారు. రాజ్యాంగం యస్.సి. లకు సమానంగా హక్కులు, అవకాశాలు కల్పించాలని సూచిస్తుంది కానీ మతం ఆధారంగా యస్.సి. లకు హక్కులు అవకాశాలు తృణీకరించ బడటం రాజ్యాంగ ఉల్లంఘన కిందకే వస్తుందన్నారు. జస్టిస్ రంగనాథ్ మిశ్రా కమీషన్ నివేదిక ఆధారంగా దళిత క్రైస్తవులకు యస్.సి. హెూదా కల్పించాల్సిన కేంద్ర ప్రభుత్వం, జస్టిస్ కే.జి. బాలకృష్ణన్ కమిటీ వేసికాలయాపన చేస్తుందన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం క్రైస్తవుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని. దళిత క్రైస్తవులపై దాడులను కూడా నివారించాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదే అన్నారు. సబ్ కా సాథ్ , సబ్ కా వికాస్, సబ్ కా విశ్వాస్ అనే ప్రధాని నినాదం కేవలం మాటలకే పరిమితమయ్యిందన్నారు, దళిత క్రైస్తవులకు న్యాయం జరిగించుట ద్వారా మాత్రమే సమసమాజ వికాసం జరుగుతుందని గుర్తించాలన్నారు.

## ఇందిరమ్మ మహిళా శక్తి చీరల పంపిణీ






### ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమం అడ్లూరి

**ధర్మారం నవంబర్ 24 (నినాదం):** మండలంలోనీ స్థానిక ఎంపీడీవో కార్యాల యం వద్ద ఏర్పాటు చేసిన ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మార్వో ఉదయ్ కుమార్ ఎంపీడీవో ప్రేమ్ కుమార్ తో కలిసి పాల్గొన్నారు. మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఈ సందర్భంగా మాట్లాడుతూ ...మహిళల ఆత్మగౌరవాన్ని పెంపొందించే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమం అన్నారు. జిల్లా అధికారులు కూడా మహిళలకు చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రూపుల నాయక్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాగిరెడ్డి తిరుపతిరెడ్డి, కాడే సూర్యనారాయణ బొల్లి స్వామి , బద్దం అజయ్ పాల్ రెడ్డి కొత్త నరసింహులు,అధికారులు, మహిళా సంఘాల ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో మహిళా సోదరీమణులు పాల్గొన్నారు.

## శుభకార్యాలకు విరామం

### అర్చకులు కాండూరి వాసు..



**సుల్తానాబాద్, నవంబర్ 24(నినాదం):** శుక్ర మౌఢ్యమి(మూఢం) ఉన్నందువలన 83రోజు లు శుభకార్యాలు లేవని అర్చ కులు కాండూరి వా సు తెలిపారు. ఈనెల 26నుండి ఫిబ్రవరి 17వర కు శుక్ర మౌఢ్య మి(మూఢం)వలన శుభకార్యాలు లేవని ఆయన చెప్పా రు. శుభాలకు అధిపతి అయిన గురు, శుక్రుడు ఈ మూడాల్లో సూర్యుడికి సమీపంగా రావడంతో శక్తి కోల్పోతాయి వివాహా లు, గృహప్రవేశాలు, బోర్లు తవ్వించడం, పుట్టు వెం ట్రుకలు తీయడం, ఎంగేజ్మెంట్లు చేయడం లాంటి వి చేయకూడదని వారు పేర్కొన్నారు. నిత్య ఆరా ధన సీమంతాలకు ఈ దోషం వర్తించదని,ఈ విష యాలను సర్వజనాలు పాటించాలి అని ఫంక్షన్ హాల్స్, టెంటు షాపు యజమానులు, వాడి దగ్గర పని చేసే వర్కర్స్ కు ఈ వ్యవస్థ పై ఆధారపడ్డ వారికి తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుం దని అర్చకు లు వాసు తెలిపారు.

## పెద్దపల్లి ఎంపీకి ప్రొటోకాల్ పాటించకుండా అవమానిస్తున్నారు

**-అధికారులపై చర్యలు తీసుకోవాలి**

**-కాంగ్రెస్ సీనియర్ నేత గుమ్మడి కుమారస్వామి**




**గోదావరిఖని నవంబరు 24( నినాదం):** పెద్ద పల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణకు జిల్లా అధికారులు ప్రోటోకాల్ పాటించడం లేదని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గుమ్మడి కుమారస్వామి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన ఈ విషయాన్ని ప్రస్తావించారు. ఎంపీని అధి కారిక కార్యక్రమాలకు పిలవకపోవడం ఉద్దేశపూర్వకమని, ఇందులో అధికారులు రాజకీయ పక్షపాతం చూపుతున్నారని ఆరోపించారు. ముందూ ఇలాంటి ఘటనలు జరగడం, ఆ సమయంలో కలెక్టర్ క్షమా పణ చెప్పడం గుర్తుచేశారు. మళ్లీ ఇలాంటి అవమా నకర పరిస్తితి తలెత్తితే కలెక్టరేట్‌ను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఎంపీకి అవమానం జరిగితే కాంగ్రెస్ పార్టీ నిశ్శబ్దంగా ఉండదని స్పష్టం చేశారు. అధికారుల అవినీతి, అక్రమాలను బయటపెట్టే భయంతోనే ఎంపీని పక్కన పెడుతున్నారని విమర్శిం చారు. సోమవారం జరిగిన ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమానికి కూడా ఎంపీకి ఆహ్వా నం ఇవ్వకపోవడం విచిత్రమని అన్నారు. తాజాగా గోదావరిఖని ప్రాంతంలో హిందూ దేవాలయాలు కూల్చివేసిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సింగరేణి ఓపెన్‌కాస్ట్ ప్రాజెక్టులు విస్తరించడం వల్ల ఫైవింక్లైన్ ఏరియా కంపించిపోతుంది, ప్రజలు నిస్సహాయ పరిస్థితుల్లో ఉన్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అవసరమైతే ఈ సమస్యను గ్రీన్ ట్రిబ్యునల్ ఎదుట తీసుకెళతామని పేర్కొన్నారు. దసరా తర్వాత దీపావళికి సింగరేణి వేడుకలు నిర్వహించడం ఎక్కడా కనిపించని విధానమని, ఇందులో అసలు ఉద్దేశం ఏమిటో యాజమాన్యం వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ విలేఖరుల సమావేశంలో రాచకొండ కోటేశ్వర్లు, నర్సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో వ్యక్తికి 3 రోజుల జైలు శిక్ష



**గోదావరిఖని నవంబరు 24( నినాదం):** రామగుండం ట్రాఫిక్ ఇన స్పెక్టర్ బి.రాజేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ ప్రత్యేక తనిఖీల్లో పట్టుబడిన 9 మందిని గోదావరిఖని రెండో అదనపు మేజిస్ట్రేట్ వెంకటేష్ దుర్వ ముందుకు హాజరుపరు చగా, వారిలో 8 మందికి 16,000 జరి మానా విధించారు. ఒక వ్యక్తి రెండోసారి మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడడంతో, కోర్టు అతనికి 3 రోజుల జైలు శిక్ష విధించింది. అనంతరం ఆవ్యక్తిని కరీంనగర్ జిల్లా జైలుకు తరలించారు

## బాధితులను పరామర్శించిన మాజీ మంత్రి

**ధర్మారం నవంబర్ 24 ( నినాదం)** మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నారా ప్రభాకర్ ఇటీవల మృతిచెందగా వారి కుటుంబాన్ని ఈరోజు మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు అలాగే మండల కేంద్రానికి చెందిన అమర పెల్లి చంద్రయ్య ఇటీవల మృతిచెందగా వారి కుటుంబాన్ని కూడా పరామర్శించి ఓదార్పునిచ్చారు. ఆయన వెంట నంది మేడారం ప్యాక్స్ చైర్మన్ ముత్యాల బలరామిరెడ్డి, మాజీ ఎంపిటిసి రాంబాబు నారా ప్రేమ్, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## దళిత క్రైస్తవులకు సామాజిక న్యాయం అవసరం

**-పది లక్షల గొంతులు ఏకమవుదాం**

**-ఏఐసీఎఫ్ జాతీయ కోఆర్డినేటర్ గద్దపాటి**



మంథని, నవంబర్ 24 (నినాదం) దళిత క్రైస్తవులకు సామాజిక న్యాయం అవసరం అని దానికోసం పది లక్షల గొంతులు ఏకమవ్వాలని ఆల్ ఇండియా క్రిస్టియన్ ఫెడరేషన్ జాతీయ కోఆర్డినేటర్ గద్దపాటి విజయరాజు కోరారు. సోమవారం మంథని పట్టణంలోని శ్రీపాదకాలని సీయోను చర్చిలో నిర్వాహకులు అంకరి కుమార్, పల్లె శాంతిరాజ్ ఆధ్వర్యంలో క్రైస్తవ నాయకులతో రౌండ్ టేబుల్ సమావేశం క్రైస్తవ నాయకులతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆల్ ఇండియా క్రిస్టియన్ ఫెడరేషన్ స్థాపకుడు నేషనల్ కోఆర్డినేటర్ గద్దపాటి విజయ రాజు మాట్లాడుతూ రాజు మాట్లాడుతూ 2007లో జస్టిస్ రంగనాథమిశ్రా కమిషన్ నివేదిక ప్రకారంగా దళిత నేపథ్యంలో ఉన్న క్రైస్తవులకు ఎస్సీ హెూదాను బేషరతుగా కల్పించాలని అన్నారు. మతానికి కులానికి లంక పెట్టి చూడడం సరైన విధానం కాదని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం జస్టిస్ బాలకృష్ణ కమిటీని వేసి కాలయాపన చేస్తుండడం వల్ల దళిత క్రైస్తవులకు నష్టం జరుగుతుందని తెలిపారు. దేశ శ్రేయస్సు దృష్ట్యా రాజకీయాలలో దళిత క్రైస్తవ యువకులు చురుకుగా పాల్గొనాలని కోరారు. దళిత క్రైస్తవులకు అన్ని రాజకీయ పార్టీలు రాజకీయ అవకాశాలు కల్పించాలని కోరారు. స్థానిక సంస్థల ఎన్నికలలో అన్ని రాజకీయ పార్టీలు దళిత క్రైస్తవులకు సీట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. 75 సంవత్సరాలుగా రాజ్యమే రాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడటం ప్రపంచ చరిత్రలో మరెక్కడా లేదు, కేవలం ఇండియాలోనే ఈ విధంగా జరుగుతుందన్నారు. రాజ్యాంగం యస్.సి. లకు సమానంగా హక్కులు, అవకాశాలు కల్పించాలని సూచిస్తుంది కానీ మతం ఆధారంగా యస్.సి. లకు హక్కులు అవకాశాలు తృణీకరించబడటం రాజ్యాంగ ఉల్లంఘన కిందకే వస్తుందన్నారు. జస్టిస్ రంగనాథ్ మిశ్రా కమీషన్ నివేదిక ఆధారంగా దళిత క్రైస్తవులకు యస్.సి. హెూదా కల్పించాల్సిన కేంద్ర ప్రభుత్వం, జస్టిస్ కే.జి. బాలకృష్ణన్ కమిటీ వేసి కాలయాపన చేస్తుందన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం క్రైస్తవుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని. దళిత క్రైస్తవులపై దాడులను కూడా నివారించాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదే అన్నారు. సబ్ కా సాథ్ , సబ్ కా వికాస్, సబ్ కా విశ్వాస్ అనే ప్రధాని నినాదం కేవలం మాటలకే పరిమితమయ్యిందన్నారు, దళిత క్రైస్తవులకు న్యాయం జరిగించుట ద్వారా మాత్రమే సమసమాజ వికాసం జరుగుతుందని కేంద్రం గుర్తించాలన్నారు. దళిత క్రైస్తవుల రాజ్యాంగపరమైన హక్కులు సాధించే వరకు పోరాటం ఆపేది లేదు, తెలంగాణ రాష్ట్రంలో పది లక్షల మంది దళిత క్రైస్తవ యువకులు తమ హక్కుల సాధన దిశగా అడుగులు వేస్తున్నారు. దళిత క్రైస్తవులపై దాడులను అరికట్టాలి. కుల సర్టిఫికెట్ జారీ చేసే విషయంలో యస్.సి.లను క్రైస్తవులంటూ సర్టిఫికెట్ నిరాకరిస్తున్న రెవిన్యూ సిబ్బందిపై కఠినచర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐసీఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ శాంతి కుమార్, మిల్లర్ మూన్, అహరోన్, డేవిడ్ మార్క్, మేకల మల్లేశం, ఎలీషా, జాన్ పాల్, శామ్యూల్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే తీరుపై నిరసన వ్యక్తం చేసిన న్యాయవాదులు



**పెద్దపల్లి ప్రతినిధి,నవంబర్ 24 (నినాదం):** జిల్లా కోర్టును ఏర్పాటు చేయాలని పెద్దపల్లి ఎమ్మెల్యేకు వినతి పత్రం సమర్పించేందుకు పెద్దపల్లి క్యాంపు కార్యాలయానికి వెళ్లడం తో ఆ న్యాయవాదులపై ఎమ్మెల్యే తీవ్రంగా అసహనం వ్యక్తం చేస్తూ దురుసుగా ప్రవర్తించారు. వారి తీరుకు నిరసిస్తూ సోమవారం జిల్లా వ్యాప్తంగా న్యాయవాదులు అన్నీ బార్ అసోసియేషన్ లు విధులను బహిష్కరించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ సభ్యులు నల్ల బడ్జిలు దరించి ఎమ్మెల్యే కి వ్యతిరేఖంగా నిరసన తెలిపారు. వెంటనే ఎమ్మెల్యే బార్ అసోసియేషన్ కి వచ్చి వారి చర్యకి ప్రతిగా క్షమాపణ చెప్పేంత వరకు నిరసనలు చేస్తామని హెచ్చరించారు. అదేవిదంగా మంత్రి శ్రీధర్ బాబు ను రాఘవపూర్ వద్ద కలిసి ఎమ్మెల్యే తీరును వివరించారు. పెద్దపల్లిలోనే జిల్లా కోర్టు భవన నిర్మాణం అయ్యేలా చూడాలని మంత్రికి విన్నవించారు.

## ఇండియా క్రికెటర్ తో కలిసిన కాంగ్రెస్ నాయకులు

**చెన్నూర్ నవంబర్ 24 (నినాదం):** చెన్నూర్ పట్టణ కాంగ్రెస్ నాయకులు మొహమ్మద్ ఇబ్రహీం షరీఫ్ హైదరాబాద్ లో ప్రముఖ భారత క్రికెట్ స్టార్ ప్లేయర్ తెలంగాణ తేజం తిలక్ వర్మ ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు చెన్నూర్ కాంగ్రెస్ పార్టీ తరపున ధన్యవాదాలు తెలిపారు రానున్న రోజులలో క్రీడాలో ముందుకు సాగి తెలంగాణ కు మంచి పేరు తేవాలని స్టార్ ప్లేయర్ తెలంగాణ తేజం తిలక్ వర్మను కోరారు....

## కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎస్పి నితిక



**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, నవంబర్ 24(నినాదం):** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాకు నూతన ఎస్పీగా నియమితులైన నితిక పంత్ సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో గల కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే ను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో శాంతిభద్రతలపై దృష్టి సారించి ఎలాంటి నేరాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు.

## చలి కాలంలో ఆరోగ్యం పట్ల శ్రద్ధ అవసరం

**-ఆయుర్వేద వైద్యులు డాక్టర్ ప్రభాకర్**



**సుల్తానాబాద్, నవంబర్ 24( నినాదం):** 2చలికాలంలో ఆరోగ్యం పట్ల అత్యంత శ్రద్ధ అవసర మని ఆయుర్వేద వైద్యులు డాక్టర్ ప్రభాకర్ విశ్రాం త ఉద్యోగులకు సూచించారు. సోమవారం సుల్తా నాబాద్ మున్సిపల్ కేంద్రంలోని పెన్షన్ భవన్ లో ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల ఆధ్వర్యంలో పె న్షన్ ఉద్యోగులకు ఆరోగ్య అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయుర్వేద వైద్య లు డా.ప్రభాకర్ మాట్లాడుతూ, చలికాలం లో వృ ద్ధులు ఆరోగ్యం పట్ల చాలా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఎలాంటి జాగ్రత్తలు పాటించకూడా చలిలో బయటఎక్కువగా తిరగకూడదని,వృద్ధు లలో ఎక్కువగా వచ్చే కీళ్ల నొప్పులు, నడుము, భుజం కండరాల నొప్పులు వచ్చినపుడు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి, వాటికి ఎలాంటి చిట్కా వైద్యం తీసుకోవాలి, మధుమేహం, రక్తపోటు , అధిక కొలెస్ట్రాల్, గుండె సంబంధిత వ్యాధులు, జీర్ణ కోశ సమస్యలు , నరాల బలహీనత, కిడ్నీ సంబంధిత వ్యాధుల గురించి అవగాహన కల్గించి ఆయుర్వేద వైద్యం ఎలా తోడ్పాటు అందిస్తోంది తెలియజేశారు .వ్యాధులు రాకుండా ఉండటానికి ఎలాంటి ఆయుర్వేద పద్ధతులు పాటించాలి అని , సీజనల్ వ్యాధుల పట్ల ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి తదితర విషయాలు తెలియజేశారు. కార్యక్రమంలో పెన్షనర్ ఉద్యోగుల అధ్యక్షులు అల్లం సత్యనారాయణ, మాట్లాడుతూ విలువైన సమయం వెచ్చించి అమూల్యమైన ఆరోగ్య సూత్రాలు, సలహాలు సూచనలు ఇచ్చినందుకు వైద్యులు డా.ప్రభాకర్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయుర్వేద ఫార్మాసిస్ట్ ఉమా మహేశ్వరి, ఎస్ ఎన్ ఓ లచ్చయ్య , పెన్షనర్ ఉద్యోగుల, ఉపాధ్యక్షులు శ్రీమతి అల్లం భాగ్య లక్ష్మీ సత్యనారాయణ, జనరల్ సెక్రటరీ రాజేంద్రప్రసాద్, మైసయ్య, పోలాస సత్యనారాయణ, అబ్దుల్ కాలిక్, ఈసీ మెంబర్ ఉల్లాంగుల శ్రీనివాస్, జగదీశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు వ్యాధులపట్ల అప్రమత్తంగా ఉండాలి

**-డాక్టర్ అనిత ఆర్.బి.ఎస్.కె**



**ధర్మారం నవంబర్ 24 (నినాదం):** విద్యార్థులు వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలనీ, తగిన జాగ్రత్తలు తీసుకొని ఆరోగ్యం కాపాడుకోవాలని డాక్టర్ అనిత అన్నారు. పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం పత్తిపాక ఉన్నత పాఠశాలలో సోమవారం విద్యార్థులకు రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమంలో భాగంగా వైద్య పరీక్షలు నిర్వహించి సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు. విద్యార్థుల ఆహారపు అలవాట్లను అడిగి తెలుకున్నారు. విద్యార్థులు తీసుకునే ఆహారంలో పాలు,పండ్లు, కూరగాయలు ఎక్కువగా ఉండేలా చూసుకోవాలన్నారు. జెంక్ ఫుడ్ మానేయాలని అన్నారు. అలాగే పిల్లలు సెల్ ఫోన్ ఎక్కువగా ఉపయోగించుట వలన వారికి కంటి చూపు సమస్యలు వచ్చే ప్రమాదముందని కావున విద్యార్థులు తక్కువగా ఉపయోగించటం మంచిదని అన్నారు. ఈ సందర్భంగా బలహీనంగా ఉన్న పిల్లలను గుర్తించి బి విటమిన్ మాత్రలు అందించారు. రక్తహీనత గల విద్యార్థులకు బ్లడ్ టెస్ట్ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కేపీ నరేందర్ రావు, రాష్ట్రీయ బాల స్వాస్థ్య డాక్టర్ మల్లేష్,ఏ.ఎన్.ఎం సఫియా, ఫర్మాసిస్ట్ మమత సిబ్బంది పాఠశాల ఉపాధ్యాయులు, క్లస్టర్ రిసోర్స్ పర్సన్ ఎదుల్ల ప్రేమ్ సాగర్ విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు కాలు పైకి ఎక్కిన ట్రాక్టర్

**ధర్మారం నవంబర్ 24 ( నినాదం) :** మండలంలోని మల్లాపూర్ గ్రామంలో హార్వెస్టర్ తో కులం కోయిస్తున్న దీకొండ సుగుణ తన పొలంలో ఆగి ఉన్న ట్రాక్టర్ కింద కూర్చుని ఉండగా డ్రైవర్ గమనించక ట్రాక్టర్ను స్టార్ట్ చేసి కదిలించడంతో ఆమె కాలు పైకి ఎక్కగా, పక్కన ఉన్నవారు గమనించి అరవడంతో ట్రాక్టర్ ఆపి సుగుణను బయటికి తీసి వెంటనే 108కు లో కరీంనగర్ ఆసుపత్రికి తరలించినట్లు స్థానికులు తెలిపారు.



# సాంకేతిక యుగంలోనూ కళలను బ్రతికించాలి

## భక్త రామదాసు కాలక్షేత్రం ఆధునికరణకు కృషి

## నెల నెలా వెన్నెల కార్యక్రమంలో కలెక్టర్ అనుదీప్

**ఖమ్మం ప్రతినిధి,నవంబర్ 23:(నినాదం):** నెల-నెలా నిర్వహించే సాంస్కృ తిక కార్యక్రమాల్లో యువతరాన్ని భాగస్వామ్యం చేయడం ద్వారా సంస్కృతి, ఇతిహాసాల పరిరక్షణ సాధ్యమవుతుందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. భక్త రామదాసు కళాక్షేత్రంలో జరిగిన 100వ నెల-నెలా 'వెన్నెల అభ్యు దయ సాంస్కృతిక కదంబ' కార్య క్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొ న్న కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుత సాంకేతిక యుగంలోనూ మన కళలే మన గుర్తింపు, వాటిని నిలబెట్టుకోవడం సమాజం మొత్తం బాధ్యత అని పేర్కొన్నారు. ఏఐ వీడియోలు కూడా ఖమ్మం కళలను ప్రదర్శిస్తుండటం హర్షణీయమని, అయితే మొబైల్, టీవీ, సోషల్ మీడియా ప్రభావంతో యువతలో సాంప్రదాయ కళలపై ఆసక్తి తగ్గి పోతుందన్నారు. నెల-నెలా వెన్నెల వంటి ప్రత్యక్ష కార్యక్రమా లకు యువతతో పాటు కుటుంబ సభ్యులను తీసుకురావాలని సూచించారు. ఖమ్మం జిల్లాలో ఇతిహాసం తెలిసిన జనాభా అధికంగా ఉండడం గర్వకార ణమని, దేశ ఇతిహాస పరిరక్షణలో మన పాత్ర ముఖ్యమని కలెక్టర్ తెలిపారు. కళలాభివృద్ధి కోసం భక్త రామదాసు కళాక్షేత్రాన్ని ఆధునీ కరించేందుకు చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. కార్యక్రమానికి ముందు కలెక్టర్ అందెశ్రీ చిత్రపటా నికి పూలమాల వేసి నివాళుల ర్పించారు. పది సంవత్సరాలుగా నెల-నెలా నాటకాలు ప్రదర్శిస్తూ కార్యక్రమాన్ని కొనసాగిస్తున్న నిర్వాహకులను అభినందించారు. కీర్తిశేషులు నాగబత్తిని మాలతి జీవిత సాఫల్య పురస్కారాలను డీవీఎస్ నారాయణ, బీరెల్లి సత్యంకు కలెక్టర్ అందజేశారు. అనంతరం చైతన్య కళాభారతి సమర్పించిన 'చీకటి పువ్వు' నాటిక ప్రేక్షకులను ఆలోచింపజేసింది. పూర్తి నాటికను కలెక్టర్ ఆసక్తిగా వీక్షించారు. ఈ కార్యక్రమంలో నాగబత్తిని రవి, రాజా చైతన్య, మోటమర్రి జగన్మోహన్ రావు, అన్నాబత్తుల సుబ్రహ్మణ్య కుమార్, వేల్పుల విజేత, కోన జనార్దన్ రావు, కమర్తపు మురళి, రాపర్తి శరత్, ఈశ్వరప్రగడ రంగనాథ్‌తో పాటు పలువురు కళాకారులు, కళాభిమానులు పాల్గొన్నారు.



# నేడు మహిళా సంఘాలకు మూడవ విడత వడ్డీ లేని రుణాల పంపిణీ

## జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించిన భట్టి విక్రమార్క

**ఖమ్మం ప్రతినిధి, నవంబర్ 24 (నినాదం):** నేడు రాష్ట్రవ్యాప్తంగా ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో మహిళాసంఘా లకు మూడవ విడత వడ్డీ లేని రుణాలను పంపిణీ చేయాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు జిల్లా కలెక్టర్లను ఆదేశిం చారు. చీరల పంపిణీ, వడ్డీ లేని రుణాలు, స్కాలర్షిప్‌లు, పీఎం ఏవై అర్బన్ అంశాలపై సీఎస్ కే. రామ కృష్ణారావుతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావే శం నిర్వహించారు. ఖమ్మం కలెక్ట రేట్ నుంచి జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజత ఈ సమావేశంలో పాల్గొ న్నారు. డిప్యూటీ సీఎం మాట్లాడు తూ ఇందిరమ్మ చీరల నాణ్యతపై మహిళల నుండి మంచి స్పందన వస్తోందని తెలిపారు. గ్రామాలకు చీరలు సకాలంలో చేరేందుకు పనిచేసిన కలెక్టర్లు, సిబ్బందిని అభినందించారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలకు పెద్ద ఎత్తున వడ్డీ లేని రుణాలు అందిస్తున్నామని అన్నా రు. నేడు (నవంబర్ 25న) జరుగనున్న రుణాల పంపిణీ కార్యక్రమంపై



విస్తృత ప్రచారం నిర్వహించాలని సూచించారు. అసెంబ్లీ కేంద్రాల్లో జరిగే పంపిణీ కార్యక్రమాలకు మండల, గ్రామ మహిళా సమాఖ్యల సభ్యులు పెద్ద ఎత్తున హాజరయ్యే విధంగా ఏర్పా ట్లు చేయాలని సూచించారు. వడ్డీ లేని రుణాలకు సంబంధించిన నిధులు విడుదల చేసినట్లు తెలి పారు. ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్‌లో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల వివరాలు స్థానిక ప్రజా ప్రతినిధులకు అందించాలని డిప్యూటీ సీఎం సూచించారు. సీఎస్ కే. రామకృష్ణారావు మాట్లా డుతూ...3వ విడత వడ్డీ లేని రుణాల పంపిణీని ఎమ్మెల్యేల సమన్వయంతో పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్లకు సూచిం చారు. నేడు జరిగే కార్యక్రమం మహిళలకు నమ్మకాన్ని కలిగిం చేలా అమలు కావాలని అన్నారు.

జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్లు ఒక్కోచోట పంపిణీ కార్యక్రమంలో పాల్గొనాలని పేర్కొన్నారు. ప్రీ-మెట్రిక్ స్కాలర్షిప్‌ను 9, 10వ తరగతి విద్యార్థులకు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. విద్యార్థులు దరఖాస్తు చేసుకునేలా కలెక్టర్ ప్రత్యేక కార్యాచరణ రూపొందిం చాలని సూచించారు. పట్టణ ప్రాంతాల్లో నిర్మించిన కానీ పంపిణీ చేయని డబుల్ బెడ్‌రూం ఇళ్లను లబ్ధిదారులకు వెంటనే పంపిణీ చేస్తే పీఎంఏవై అర్బన్ నిధులు పొంద డం సాధ్యమవుతుందని చెప్పారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఖమ్మం జిల్లాకు వచ్చిన ఇందిరమ్మ చీరలను గ్రామీ ణ ప్రాంతాలకు పంపిణీ చేయాలని తగిన ప్రణాళికతో చర్యలు చేపట్టి నట్లు తెలిపారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రత్యేక అధికా రుల ఆధ్వర్యంలో వడ్డీ లేని రుణా ల పంపిణీ కార్య క్రమాన్ని పూర్తి చేయాలని అన్నా రు. సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సన్యాసయ్య, హౌ సింగ్ పీడీ శ్రీని వాస్, మహిళా సంఘాల ప్రతిని ధులు, అధికారులు పాల్గొన్నారు.

# మహిళల ఆర్థికాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

## సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

## ధర్మపురి నియోజకవర్గంలో పర్యటించిన మంత్రి







**ధర్మపురి, ప్రతినిధి, నవంబర్ 24 (నినాదం):** మహిళల ఆర్థికాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ స్పష్టం చేశారు. ధర్మపురి నియోజకవర్గం లోని ఎండపెల్లి మండలంలోని రాజారాంపల్లి , గొల్లపల్లి మండల కేంద్రాల్లో ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ , ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ కార్యక్రమాల్లో జగిత్యాల జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ తో కలిసి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు. రాజారాం పల్లెలో మహిళలకు చీరలు పంపిణీ చేసిన అనంతరం మంత్రి మాట్లాడుతూ మహిళలకు ఆర్థిక చేయూతనిస్తూ వారిని ఉన్నత స్థానంలో నిలుపుట కు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో మహిళా పథకాలు అమలు చేస్తుందనీ వాటిని మహిళలు సంఘాల ద్వారా ఒకటిగా ఏర్పడి సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వడ్డీ లేని రుణాలకు సంబంధించిన వడ్డీని ఇప్పటికే ప్రభుత్వం బ్యాంకులకు చెల్లించిందని తెలిపారు. రైస్ మిల్లులు, సోలార్ ప్లాంట్లు, క్యాంటీన్లు, పెట్రోల్ బంకుల ఏర్పాటు, బస్సుల కొనుగోలు వంటి వ్యాపారంలో మహిళా సంఘాలకు ప్రభుత్వం తోడ్పాటునిస్తూ వారిని ఆర్థికంగా అభివృద్ధి చెందేలా చూస్తోందని అన్నారు. మహిళా సంఘాలు నిర్ణయించిన గ్రామ, మండల సమాఖ్య బాధ్యులు చీరల పంపిణీ బాధ్యతను తీసుకొని ప్రతి మహిళకూ చీరలు అందేలా చూడాలని అన్నారు.

జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ చీరల పంపిణీ కార్యక్రమాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అర్హులైన మహిళలందరికి చీరలు అందే విధంగా అధికారులు సమన్వయం చేసుకోవాలని సూచించారు. ప్రతి రోజు పంపిణీ చేయబడ్డ మహిళల వివరాలను మరియు ఫోటోను మొబైల్ యాప్ లో పొందుపర్చాలని ఆదేశించారు.

### అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇండ్లు మంజూరు అయ్యేలా కార్యాచరణ ఏర్పాటు చేసినట్లు సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. గొల్లపెల్లి మండలం కేంద్రంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులైన ఆవుల సాయమ్మకు మంజూరైన ఇందిరమ్మ ఇల్లు గృహ ప్రవేశం జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ తో కలిసి చేశారు. ఈ సంధర్భంగా మంత్రి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులైన ఆవుల సాయమ్మ వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. మండలంలో ప్రొసీడింగ్స్ వచ్చిన వారందరూ త్వరగా నిర్మాణ పనులు ప్రారంభిచాలని సూచించారు. అనతరం సాయమ్మ కుటుంబ సభ్యులతో కలిసి ప్రజా ప్రభుత్వం ద్వారా అందిస్తున్న సన్నబియ్యం తో వండిన వంటకాలతో సహపంక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మధుసూధన్, ఎమ్మార్వోలు ఎంపిడివోలు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ప్రభాస్ ఇమేజ్‌కు తగ్గట్లుగా రాజాసాబ్

## ఎన్టీఆర్ అభిమానులకు క్షమాపణలు: దర్శకుడు మారుతి



ప్రభాస్ అభిమానులు తనపై పెట్టుకున్న నమ్మకానికి మించి 'ది రాజాసాబ్' ఉంటుందని దర్శకుడు మారుతి అన్నారు. ప్రభాస్ హీరోగా ఆయన దర్శకత్వంలో తెరకెక్కుతోన్న చిత్రం 'ది రాజాసాబ్'. తాజాగా ఈ సినిమా నుంచి 'రెబల్ సాబ్' అనే పాటను విడుదల చేశారు. ఈ సందర్భంగా మారుతి మాట్లాడుతూ.. ఈ చిత్రం విడుదలైన రోజు థియేటర్లు కేరింతలతో మార్మోగిపోవడం ఖాయమన్నారు. అందుకు తనదే హామీ అని చెప్పారు. మాళవిక మోహనన్, నిధి అగర్వాల్, రిద్ధి కుమార్ హీరోయిన్లుగా కనిపించనున్న ఈ చిత్రం జనవరి 9న విడుదల కానుంది. ప్రభాస్ కథానాయకుడిగా మారుతీ దర్శకత్వంలో రూపొందుతున్న రొమాంటిక్ కామెడీ హారర్ ఫిల్మ్ 'ది రాజా సాబ్' సంక్రాంతి కానుకగా జనవరి 9న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో చిత్ర బృందం ఒక్కో అప్‌డేట్ ఇస్తోంది. ఈ సినిమా నుంచి మొదటి పాట 'రెబల్ సాబ్'ను విడుదల చేసింది. తమన్ స్వరాలు సమకూర్చిన పాట ప్రస్తుతం ట్రెండ్ అవుతోంది. ఇకపోతే మారుతి వివాదంలో చిక్కారు. మైక్ ముందు ఉంది కదా అని ఏదో ఒకటి అనేస్తున్నారు.. ట్రోల్స్ కు గురవుతున్నారు.. మళ్లీ తిరిగి క్షమాపణలు కోరుతున్నారు. తాజాగా డైరెక్టర్ మారుతీ.. ఎన్టీఆర్ ఫ్యాన్స్ కు క్షమాపణలు చెప్పాడు. రిలీజ్ డేట దగ్గరపడుతుండడంతో ప్రమోషన్స్ మొదలుపెట్టిన మారుతీ.. రాజా సాబ్ నుంచి రెబల్ సాబ్ అంటూ సాగే సాంగ్ ను రిలీజ్ చేశారు. ఈ సాంగ్ లాంచ్ ఈవెంట్ లో మారుతీ.. ఎన్టీఆర్ ని అవమానించడంటూ ఫ్యాన్స్ రచ్చ చేయడం మొదలుపెట్టారు. ఈ ఈవెంట్ లో మారుతీ మాట్లాడుతూ.. 'కాలర్ ఎగరేసుకుంటారు.. అట్లా చెప్పను. ఎందుకంటే అవ్వన్నీ ఆ కట్ అవుట్ ముందు చాలా చిన్నవి అయిపోతాయి. నేను ప్రస్తుతం రెబల్ యూనివర్సిటీలో చదువుకుంటున్నా. ప్రభాస్ ఫోటో జేబులో ఉంటే చాలు ఎలాంటి డైరెక్టర్ అయిన టాప్ డైరెక్టర్ అయిపోతాడు' అంటూ చెప్పుకొచ్చాడు. వార్ 2 ఈవెంట్ లో ఎన్టీఆర్ ఇలానే కాలర్ ఎగరవేసి తమ సినిమా హిట్ అవుతుందని చెప్పాడు. ఇప్పుడు మారుతీ ఎన్టీఆర్ నే అన్నాడని, తమ హీరోని పొగడడంలో తప్పు లేదు కానీ, వేరే హీరోతో కంపేర్ చేయడం .. ఆ హీరోని అవమానించడమే అని చెప్పుకొస్తున్నారు. ఇక ఈ విషయం పెద్దది కాకుండా మారుతీ ఆదిలోనే తుంచేశాడు. ఫ్యాన్స్‌కి సారీ చెప్పి ఈ వివాదానికి ఫుల్ స్టాప్ పెట్టాడు. ' ముందుగా నేను ప్రతి అభిమానికి హృదయ పూర్వకంగా క్షమాపణలు కోరుతున్నాను. ఎవరినీ బాధపెట్టడం లేదా అగౌరవపరచడం నా ఉద్దేశ్యం కాదు. కొన్నిసార్లు మాటల ప్రవాహంలో మనం అనుకున్న మాటలు అనుకున్నట్లు రాకపోవచ్చు. నేను అన్న మాటలు వేరే విధంగా అర్థం చేసుకున్నందుకు నేను చింతిస్తున్నాను. ఎన్టీఆర్ గారి పట్ల మరియు ఆయన అభిమానులందరి పట్ల నాకు అపారమైన గౌరవం ఉంది. సినిమా పట్ల,మీ హీరో పట్ల మీరు చూపే ప్రేమకు నేను నిజంగా విలువ ఇస్తున్నాను. ఇది నేను ఉద్దేశ్యపూర్వకంగా చేయలేదని మనస్ఫూర్తిగా చెప్తున్నాను. ఈ విషయాన్ని అభిమానులు అర్థం చేసుకుంటారని ఆశిస్తున్నాను' అంటూ చెప్పుకొచ్చాడు.



# విడుదలకు ముందే పెద్ది రికార్డులు

## చికిరి చికిరి పాటకు వందమిలియన్ వ్యూస్

విడుదలకు ముందే రికార్డులను తన ఖాతాలో వేసుకుంటోంది 'పెద్ది'. రామ్ చరణ్ హీరోగా బుచ్చిబాబు దర్శకత్వంలో తెరకెక్కుతోన్న ఈ చిత్రం ప్రస్తుతం సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతోంది. దానికి కారణం ఇటీవల విడుదలైన 'చికిరి చికిరి' పాటనే. ఈ పాట రికార్డు స్థాయిలో వ్యూస్‌ను సొంతం చేసుకుంటోంది. 16 రోజుల్లో అన్ని భాషల్లో కలిపి 100 మిలియన్ల వ్యూస్‌ను (10 కోట్ల వ్యూస్) సొంతం చేసుకున్నట్లు టీమ్ తాజాగా తెలిపింది. దీంతో రామ్‌చరణ్ అభిమానులు సంబరపడుతున్నారు. మరోవైపు ఈ పాటలోని హుక్‌స్టెప్ కూడా బాగా వైరలవుతోంది. దీన్ని ఏకంగా సోషల్ మీడియాలో 5 లక్షల మందికి పైగా రీక్రియేట్ చేసినట్లు నిర్మాణ సంస్థ తెలిపింది. ఇన్‌స్టా, యూట్యూబ్‌లో కలిపి ఇంతమంది దీన్ని రీల్స్ చేసినట్లు వెల్లడించింది. అలాగే హీరో నితిన్ కుమారుడు కూడా ఈ పాటకు చేతులు కదుపుతూ ఎంజాయ్ చేయడం అందరినీ ఆకట్టుకుంటోంది. చికిరి చికిరి... అంటూ సాగే ఈ సాంగ్‌ను ప్రముఖ సంగీత దర్శకుడు ఏఆర్ రెహమాన్ స్వరపరచగా, మోహిత్ చౌహాన్ ఆలపించారు. బాలాజీ సాహిత్యం అందించారు. ఇందులో జాన్వీకపూర్ అచ్చియ్యమ్మగా కనిపించనున్నారు.

NINADAM CINEMA



# నటి శ్రద్ధాకపూర్‌కు గాయం

నటి శ్రద్ధాకపూర్ ప్రస్తుతం 'ఈతా'లో నటిస్తోన్న సందర్భంగా ఇటీవల ఈ సినిమా షూటింగ్‌లో ఆమె కాలుకు గాయమైంది. దీంతో అభిమానులు ఆందోళన చెందారు. తాజాగా తన హెల్త్ అప్‌డేట్‌ను శ్రద్ధా పంచుకున్నారు. విశ్రాంతి తీసుకుంటున్నట్లు తెలిపారు. ఒక అభిమాని గాయం ఎలా ఉందని పోస్ట్ పెట్టగా దానికి ఆమె రిప్లై ఇచ్చారు. 'పెద్ద దెబ్బ ఏం కాదు.. కాలి కండరానికి దెబ్బ తగిలి కొంచెం ఫ్రాక్చర్ అయింది. డాక్టర్లు విశ్రాంతి తీసుకోమన్నారు. నేను క్షేమంగానే ఉన్నా. త్వరలోనే మీ ముందుకు వస్తాను' అని చెప్పారు. లక్ష్మణ్ ఉటేకర్ దర్శకత్వంలో 'ఈతా' తెరకెక్కుతోంది. ఇటీవల నాసిక్‌లో ఒక భారీ సెట్ వేసి షూటింగ్ నిర్వహిస్తుండగా శ్రద్ధా కాలికి గాయమైంది. భారీ కాస్ట్యూమ్స్ ధరించి డ్యాన్స్ వేస్తుండగా ప్రమాదం జరిగింది. ఎడమ కాలుకు గాయం కావడంతో షూటింగ్‌ను కొన్ని రోజులు నిలిపివేశారు. ఈ సినిమా కోసం ఆమె 15 కిలోల బరువు పెరిగినట్లు కూడా వార్తలు వచ్చాయి.



# సంక్రాంతి రేసు నుంచి తప్పకున్న నవీన్ పోలిశెట్టి?

యంగ్ హీరో నవీన్ పోలిశెట్టి, మీనాక్షీ చౌదరి జంటగా మారి దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం అనగనగా ఒక రాజు. సితార ఎంటర్ టైన్మెంట్స్ బ్యానర్ పై సూర్య దేవర నాగవంశీ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నాడు. ఇప్పటికే ఈ చిత్రం నుంచి రిలీజైన పోస్టర్స్, ప్రమోషనల్ కంటెంట్ అంతా మంచి ఆదరణను అందుకున్నాయి. ఎన్నో ఏళ్లగా ఈ సినిమా రిలీజ్ కోసం ఎదురుచూస్తూ ఉంది. ఎట్టకేలకు వచ్చే ఏడాది సంక్రాంతి బరిలో రాజుగారు దిగుతున్నారు అంటూ మేకర్స్ ప్రకటించారు. దీంతో అందరూ ఈ సినిమా కోసం ఎదురుచూస్తూ ఉన్నారు. ఈ మధ్యనే నవీన్ పోలిశెట్టి ప్రమోషన్స్ తో అదరగొట్టాడు. అయితే అది కూడా మూడునాళ్ళ ముచ్చటగా మారిపోయింది. అందుతున్న సమాచారం ప్రకారం ఈ సంక్రాంతి బరిలో కూడా రాజుగారు రావడం లేదని తెలుస్తోంది. చిరంజీవి మన శంకరవరప్రసాద్ గారు, ప్రభాస్ ది రాజా సాబ్, రవితేజ భర్త మహాశయులకు విజ్ఞప్తి, విజయ్ జన నాయగన్, శర్వానంద్ నారీ నారీ నడుమ మురారి లైన్ లో ఉన్నాయి. ఇక ఇన్ని సినిమాలతో పోటీ తట్టుకోలేక రాజుగారు డ్రాప్ అయ్యారని, సంక్రాంతి రేసు నుంచి నవీన్ తప్పుకున్నాడని వార్తలు వస్తున్నాయి. అందుకే ప్రమోషన్స్ కూడా మధ్యలోనే ఆపేశారని సమాచారం. త్వరలోనే ఈ విషయాన్ని మేకర్స్ అధికారికంగా తెలపనున్నారట. మరి ఇందులో నిజమెంత అనేది తెలియాల్సి ఉంది.

Printed, Published & Owned by B.Srinivas, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar Medchel, Malkajgiri Dist. Hyderabad 500037 (T.S)
Published at Plot S11, 3rd Floor, Ballard Estate Margadarshi Building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B.Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, CELL : +91 8333068787